ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

పదహారవ సమావేశము, సంపుటము IV, నంబరు. 21

ఖరనామ సం. చైత్ర శు. 5

**TUESDAY, THE 27TH MARCH , 2012**

**SIXTEENTH SESSION, VOLUME IV, NO.21**

**7 CHAITRA, 1934 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ బి. చెంగల్‌రాయుడు<br>శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ జి. వెంకటక్రిష్ణ<br>శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర్ రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ ఎమ్. విజయరాజు<br>శ్రీ హెచ్.ఎ. షఫీ<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |

| | | |
|---|---|---|
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**అధికార నివేదిక**

**మంగళవారం, మార్చి 27, 2012**

**విషయ సూచిక**

సభా కార్యక్రమం ః

1. ప్రకటన ః

2. వాయిదా తీర్మానముల తిరస్కరణ గురించి.

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

4. ప్రజాస్వామ్య ప్రాముఖ్యం గల విషయాలను కాలింగ్ ఎటెన్షన్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చుట ( కరీంనగర్ మీదుగా హైదరాబాద్ నుండి రామగుండం వరకు నాలుగు లైన్ల రోడ్డు )

5. 37/2005, 1/2005 చట్టాలకు సంబంధించి చర్చ.

6. ప్రత్యేక ప్రస్తావన.

7. పిటీషన్లు.

8. సభాసమక్షంలో ఉంచిన పత్రాలు.

9. ప్రభుత్వ బిల్లులు.

1. ఎల్.ఎ.బిల్ 23, 2012
2. ఎల్.ఎ.బిల్ 2, 2012
3. ఎల్.ఎ.బిల్ 3, 2012
4. ఎస్.సి., ఎస్.టి. వెల్ఫేర్ మరియు సబ్ ప్లాన్‌పై లఘుచర్చ.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2012, మార్చి 27 వ తేది, మంగళ వారం**

**పదహారవ సమావేశపు ఇరవై ఒకటవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

ANNOUNCEMENT

MR. CHAIRMAN: I am to announce to the House that Working Lunch has been arranged at 1.00 P.M. today for the Hon'ble Members in the Dining Hall of the Jubilee Hall. All the Members are requested to take part in the working Lunch. The Press is also invited for the Lunch.

I have received two adjournment motion notices today.

The first adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding the need to discuss about the recognition of IKP Animators as VOA, payment of salary of Rs.3,000/- per month and also issuing identity cards to them, has been disallowed.

The second adjournment motion notice given by Sri K.S. Lakshmana Rao Garu regarding the need to discuss about the problems of employees working under National Rural Employment Guarantee Scheme in the State, has been disallowed.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ చేరుపల్లి సీతారాములు, కె.ఎస్. లక్ష్మణ రావు గార్లు తాము ఇచ్చిన వాయిదా తీర్మానం నోటీసుల మీద మాట్లాడే అవకాశం ఇవ్వాలని తమ, తమ స్థానాలలో నిలబడి కోరసాగారు)

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఐకెపి యానిమేటర్లను విఓఏలుగా గుర్తించాలనీ, అదే విధంగా రు.3వేలకు తగ్గకుండా వేతనం ఇవ్వాలని కోరుతున్నారు. వీరంతా గ్రామాలలో స్వయం సహాయక సంఘాలను నిర్మాణం చేసే వాళ్లు. వీరు దాదాపు 38వేల మంది వరకు ఉన్నారు. వీరికి సంబంధించిన సమస్యల పరిష్కారం గురించి మంత్రి సునీతా లక్ష్మా రెడ్డి గారి సమక్షంలో రెండు సార్లు చర్చలు జరిగాయి. రెండుసార్లు కూడా మంత్రి గారు అంగీకరించారని మీడియాకు కూడా అనౌన్స్ చేశారు. కాని, అక్కడున్న సిఈవో అవసరమైన జీవోలు ఇవ్వడం లేదు. జీవోలు ఇవ్వకపోవడం వల్ల వాళ్లు ఈరోజు చాలా పెద్ద ఎత్తున “ఛలో అసెంబ్లీ” కార్యక్రమం, ఇందిరాపార్క్ దగ్గర ధర్నా కార్యక్రమాన్ని పెట్టుకోవడం జరిగింది. కనీసం వారికి గుర్తింపు కార్డులు కూడా ఇవ్వడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ ః లక్ష్మణ రావు గారూ..

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, ఒక్క రెండు నిమిషాల సమయం కూడా ఇవ్వకపోతే ఎలా?

MR. CHAIRMAN : Seetaramulu garu, I have already disallowed. No mike. Come under Rule 70.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, ఇచ్చినవి ఒక్కటి కూడా రాలేదు. కాల్ అటెన్షన్లు ఇచ్చాం. ఇచ్చినవి ఒక్కటి కూడా రాలేదు.

మిస్టర్ ఛైర్మన్ ః సీతారాములు గారూ.. దీని గురించి ఇచ్చారా?

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, దీని గురించి ఇవ్వలేదు.

మిస్టర్ ఛైర్మన్ ః మరి. I am asking about this. ఎలా ఉందంటే... కాలుకు వేస్తే మెడకు, మెడకు వేస్తే కాలుకి అన్నట్లు ఉంది.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు ( కృష్ణా, గుంటూరు ) ః అధ్యక్షా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద క్షేత్ర స్థాయిలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ గత ఐదు రోజులుగా సమ్మెలో ఉన్నారు. దీని వల్ల గ్రామ స్థాయిలో ఈ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన

పనులన్నీ స్థంభించిపోయాయి. వారు చేస్తున్న సమ్మె గురించి చర్చ జరపడానికి అనుమతించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: We have already discussed it on 21st March. ఈ ప్రశ్న ఇదివరకే వచ్చింది.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : అధ్యక్షా, ఉద్యోగుల సమస్యల గురించి చర్చించలేదు.

MR. CHAIRMAN: That question came on 21.03.2012 as LCQ 6285. దానికి మంత్రిగారు ఆన్సర్ చెప్పారు.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ( అసెంబ్లీ ) : అధ్యక్షా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద క్షేత్ర స్థాయిలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ సమ్మె చేస్తున్నందు వల్ల ఈరోజు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పనులన్నీ ఆగిపోయాయి. ముఖ్యంగా, శ్రీకాకుళం జిల్లాలో పనులన్నీ ఆగిపోయాయి. ఇది సీరియస్ అంశం కాబట్టి చర్చకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : (శ్రీ కె. పార్థసారధిని ఉద్దేశించి) మంత్రి గారు వచ్చారా! మోహన్ రెడ్డి గారు నిన్నటి నుండి మీ గురించి అదే పనిగా అడుగుతున్నారు.

శ్రీ కె. పార్థసారధి : అధ్యక్షా, భయమేసి రావడం లేదు.

(సభలో నవ్వులు)

మిస్టర్ ఛైర్మన్ : మీరు 37 యాక్ట్‌కు సంబంధించి రిపోర్ట్ ఇస్తామన్నారంట. ఇంతవరకు ఇవ్వలేదని వాళ్లు అడుగుతున్నారు. యాక్ట్ 37 గురించి మోహన్ రెడ్డి గారు నిన్న నాకు గుర్తు చేశారు కాబట్టి నేను మీకు గుర్తు చేస్తున్నాను.

శ్రీ కె. పార్థసారధి : అధ్యక్షా, దాని గురించి తరువాత చెబుతాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ..

MR. CHAIRMAN: The suggestion came from the Chair, you agree with me.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, మీ మీద మాకు పూర్తి విశ్వాసం ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : మోహన్ రెడ్డి గారూ.. మీరు చెప్పింది జ్ఞప్తికి పెట్టుకొని యాక్ట్ 37 గురించి గుర్తు చేశాను కదా. ఇంకా అంత కన్నా ఏమి చెప్పాలి. Minister immediately replied. He is very prompt. Promptness is there, but solution…

శ్రీ కె. పార్థసారధి : అధ్యక్షా, సొల్యూషన్ కొద్దిగా కష్టతరమైంది.

MR. CHAIRMAN: Always busy, turnover nil అనే సామెత ఉంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఏమీ లేదు. వాళ్ల పే తగ్గకుండా చూడమని మీ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN : Now, Question No.1, Mohan Reddy garu put your Question.

## పాఠశాల మరియు కళాశాలల్లో చెట్లు నాటడం

ప్రశ్న నెం.6427 (151)

సర్వశ్రీ బి. మోహన్ రెడ్డి, కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన మాధ్యమిక విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ముఖ్యంగా పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ మొక్కల పెంపకాన్ని చేపట్టడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తీసుకున్న చర్యలు ఏమిటి ;

ఆ) పాఠశాలలు, కళాశాలల్లో నాటిన చిన్న మొక్కలు ఆయా పాఠశాలల్లో నీటి సదుపాయం లేనందువల్ల సరిగా పెరగడం లేదన్న విషయం వాస్తవమేనా ;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన మాధ్యమిక విద్యా శాఖ మంత్రిగారు **(శ్రీ కె. పార్థసారథి)**

అ) కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూ అంటే, ఎన్‌జిసి ఎకో-క్లబ్‌ల సహకారంతో 5750 ఉన్నత పాఠశాలలకు వర్తింపజేస్తూ ప్రతి జిల్లాలోనూ 250 పాఠశాలల్లో జాతీయ గ్రీన్ కార్ప్స్ (ఎన్‌జిసి) కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. పాఠశాల పిల్లల్లో "పర్యావరణ క్రమశిక్షణ" ను పెంపొందించి పాఠశాలల్లోనూ, సమాజంలోనూ క్రమం తప్పకుండా పర్యావరణ సంబంధిత కార్యకలాపాలలో వారు పాల్గొనేలా చేయడంపై జాతీయ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమం శ్రద్ధ వహిస్తున్నది.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ ఛైర్మన్ : మోహన్ రెడ్డి గారూ.. సభ్యుల హాజరు చాలా తక్కువగా ఉందని, నిన్న ఎవరో అన్నారు కవరేజ్ చాలా తక్కువగా ఉందని అన్నారు. ఈరోజు కూడా సభ చాలా పలుచగా ఉంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ) : అధ్యక్షా, పాఠశాలల్లో, కళాశాలల్లో మొక్కలు నాటే దినోత్సవం అని చెప్పి రాష్ట్రమంతా ప్రతి సంవత్సరం లక్షలాది మొక్కలను నాటడం ఆనవాయితీగా వస్తుంది. ఆరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా ప్రత్యేకంగా ఒక ప్రాంతానికి వెళ్లి మొక్కలను నాటడమనేది జరుగుతోంది. ఈ విధంగా పాఠశాలల్లో, కళాశాలల్లో ప్రతి సంవత్సరం నాటే మొక్కలలో దాదాపు 70-80 శాతం మొక్కలు నీటి వసతి లేకపోవడం వల్ల పెరగడం లేదు. నిరంతర నీటి సరఫరా ఉంటేనే ఆ మొక్కలు పెరగడానికి తద్వారా పాఠశాలల్లో, కళాశాలల్లో పచ్చటి వాతావరణం రావడానికి అవకాశం ఉంటుంది. మంత్రి గారి సమాధానంలో ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు, లేదు అని అంటే, ప్రతి సంవత్సరం నాటే మొక్కలన్నీ బ్రతికితే అసలు రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉంటుందో, ఏ విధంగా ఉంటుందో మనం ఊహించవచ్చు. ఈ ప్రశ్నకు లేదండీ, ఉత్పన్నం కాదండీ అని అనడానికి ప్రభుత్వం పేటెంట్ ఏమైనా తీసుకుందా లేకపోతే అలా చెప్పడమనేది ఆనవాయితీగా వస్తుందా? నాటిన నాలుగు మొక్కలైనా.. అవి బ్రతకడానికి, అక్కడ పర్యావరణం మంచిగా రావడానికి, మంచి గాలి రావడానికి నీటి వసతిని కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. పార్థసారధి ( పెనమలూరు ) : అధ్యక్షా, మోహన్ రెడ్డి గారు చెప్పిన సూచన చాలా సబబుగా ఉంది. పాఠశాలల్లో నీటి వసతిని కల్పించాలనే ఉద్దేశంతో ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కొన్ని వందల కోట్ల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగింది. మోహన్ రెడ్డి గారు చెప్పిన దానిని కూడా తప్పకుండా దృష్టిలో పెట్టుకొని, ఇంకా నీటి వసతిని ఏ విధంగా కల్పించాలి, నాటిన మొక్కలను సంరక్షించడానికి ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ఆలోచించి తగిన చర్యలను తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ విషయంలో ఎం.ఎల్.సీలు కూడా మానిటర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) : అధ్యక్షా, ఎకో క్లబ్ మరియు ఎన్.జి.సి ద్వారా 5750 పాఠశాలల్లో జాతీయ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా సపోర్ట్ చేస్తుందో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా, మొక్కలను నాటడమనేది కరెక్టే. కాని, ఆ మొక్కలను సంరక్షించడానికి వాచ్‌మన్లు లేకపోవడం వల్ల నాటిన మొక్కలు నిర్వీర్యమవుతున్న పరిస్థితులున్నాయి. వాటిని పోషించడానికి వాచ్‌మన్లను నియమించే ఆలోచన ఏమైనా ఉందా అనే విషయాన్ని తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.10.10

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : అధ్యక్షా, పాఠశాలల్లో జాతీయ గ్రీన్ కార్ప్స్‌ను పెట్టాలి. రాష్ట్రంలో దాదాపు 10వేల ఉన్నత పాఠశాలలుంటే కేవలం రెండు, మూడు వేల పాఠశాలల్లో మాత్రమే జాతీయ గ్రీన్ కార్ప్స్ (ఎన్‌జిసి) ఉంది. దీని ద్వారా ప్రజలలో పర్యావరణంపై చైతన్యాన్ని పెంపొందించే అవకాశం ఉంది కాబట్టి మిగిలిన పాఠశాలల్లో కూడా ఒక ఉపాధ్యాయుడిని ఇన్‌ఛార్జ్‌గా పెట్టి జాతీయ గ్రీన్ కార్ప్స్‌ను పెట్టాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కచ్చా జార్జ్ విక్టర్ ( తూర్పు, పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, మొక్కలనైతే పెంచుతున్నారు కాని వాటిని రక్షించడానికి ప్రహరీ గోడలు ఏ పాఠశాలలకు లేవు. దూడలను అక్కడే మేపడం వల్ల అవి మొక్కలను తినేసి వెళ్లిపోతున్నాయి. మొక్కలను నాటడం వరకు చాలా చక్కగా ఉంది. ప్రహరీ గోడలను ఏర్పాటు చేసినట్లయితే ఆ మొక్కలకు రక్షణ కల్పించిన వారమవుతాం. రాష్ట్రంలో ఏ పాఠశాలలకు కూడా ప్రహరీ గోడలు లేవు. యస్.యస్.ఎ పథకంలో నిధులున్నాయి కాని వాళ్లు ఇవ్వడం లేదు. దయజేసి, ఆ నిధులను ఇచ్చే ఏర్పాటు చేయవలసిందిగా మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ( వరంగల్, ఖమ్మం, నల్గొండ ) : అధ్యక్షా, పాఠశాల ఆవరణ లోపల, అదే విధంగా, రోడ్డు ప్రక్కన లక్షలాది మొక్కలను నాటుతున్నారు. కాని, వాటికి తగిన నీటి సదుపాయం లేక మొక్కలు పెరగకపోవడం వల్ల ప్రతి సంవత్సరం రిపీట్ చేయాల్సిన పరిస్థితి వస్తుంది. కాబట్టి ఆ మొక్కలకు షెల్టర్‌ను ప్రొవైడ్ చేసి, నీటి సదుపాయాన్ని కల్పిస్తేనే ఆ మొక్కలు బ్రతుకుతాయి.

రెండవది, ఇది ఈ మంత్రి గారికి సంబంధించినది కాదు కాని ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. ప్రభుత్వ భవనాల నిర్మాణంలో, పాఠశాల భవనాల నిర్మాణంలో టింబర్‌ను నిషేధించాలి. ప్రభుత్వ భవనాలలో మనం టింబర్‌ను వాడకపోతే ఒక ఎగ్జాంపుల్‌ను సెట్ చేసిన వాళ్లమవుతాం. గతంలో ప్రతి పాఠశాలలోనూ పెద్ద, పెద్ద వేప చెట్లు ఉండేవి. అఖరికి, ఆ చెట్లను కూడా నరుక్కుపోయి టింబర్ క్రింద వాడుకుంటున్నారు కాబట్టి దీనిపై ఆలోచించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వ భవనాల నిర్మాణంలో టింబర్ వాడకాన్ని నిషేధించినప్పుడే మనం పర్యావరణాన్ని రక్షించుకున్నవాళ్లమవుతాం కాబట్టి దీనిపై ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కె. పార్థసారథి : అధ్యక్షా, ఈ మొక్కలను సంరక్షించడానికి, తరువాత ఎన్‌జిసి ప్రోగ్రామ్‌ను సపోర్ట్ చేయడానికి ప్రతి సంవత్సరం ప్రతి పాఠశాలకు రు.2,500లు నిధులు కూడా ఇవ్వడం జరుగుతోంది. అంతే కాకుండా, గౌరవ సభ్యులు లక్ష్మణరావు గారు చెప్పినట్లు.. 3,000 పాఠశాలల్లో కాదు, దాదాపు 5750 పాఠశాలల్లో ఈ ఎన్‌జిసి ప్రోగ్రాం నడుస్తుంది. వారు చెప్పినట్లు.. రాష్ట్రంలో ఉన్న 10వేల పాఠశాలలకు ఈ పథకాన్ని విస్తరింపచేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

తరువాత, పాఠశాలల్లో కాని, రోడ్డు ప్రక్కన కాని నాటే మొక్కలు తక్కువ నీటి ఆధారంగా పెరిగే జాతి మొక్కలు. నీరు పోయాల్సిన అవసరం లేదని నేను చెప్పను కాని, ఎక్కువగా వర్షాధారంగా పెరిగే జాతి మొక్కలను మాత్రమే నాటడం జరుగుతోంది. అయినా, గౌరవ సభ్యులు సూచించిన విధంగా, వాటికి నీటి అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. అదే విధంగా, పాఠశాలలకు ప్రహరీ గోడలను కట్టమని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. దీని గురించి ప్రభుత్వం కూడా తీవ్రంగా ఆలోచిస్తున్నది. రాబోయే రెండు, మూడు సంవత్సరాలల్లో దశల వారీగా అన్ని పాఠశాలలకు ప్రహరీ గోడలను కట్టాలని గౌరవ సభ్యులు కోరుతున్నారు. ఈ సందర్భంగా గౌరవ శాసన మండలి సభ్యులను కోరేదేమిటంటే.. వారికి ఇచ్చే కోటి రూపాయలలో కనీసం పది, పదిహేను శాతం నిధులను పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణానికి, పాఠశాలల ఇతర అవసరాలకు వినియోగిస్తే బాగుంటుందని నేను వారికి వినయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

మిస్టర్ ఛైర్మన్ : ఆ నిధులను ఖర్చు పెట్టడానికి గైడ్‌లైన్స్ ఉన్నాయి కదా. ఆ గైడ్‌లైన్స్‌లో ఉంటే ఆ విధంగానే ఇస్తారు. కొత్త గైడ్ లైన్స్ ఎందుకు?

శ్రీ కె. పార్థసారధి : అధ్యక్షా, ఇప్పుడున్న గైడ్‌లైన్స్ ప్రకారం ఇవ్వవచ్చు.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం మాకు ఇస్తామన్న కోటి రూపాయలలో రు.50లక్షలు మాత్రమే ఇస్తున్నారు.

శ్రీ కె. పార్థసారధి : అధ్యక్షా, రు.50లక్షలలో రు.5 లక్షలు ఇవ్వడానికి వారు ఒప్పుకుంటే, మిగతా రు.5 లక్షలు ఇన్‌ఛార్జ్ మంత్రుల దగ్గర కూడా ఇదే విన్నపం చేసి వారి దగ్గర నుండి కూడా తీసుకుంటాం.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ) : అధ్యక్షా, మాకు వచ్చే నిధులలో నూటికి నూరు శాతం నిధులను పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణానికి తప్ప వేరే వాటికి ఇవ్వడం లేదని మంత్రి గారికి విన్నవించుకుంటున్నాం. మిగిలిన రు.50లక్షలు కూడా ఇప్పిస్తే, వాటిల్లో ఒక్క రూపాయి కూడా వేరే అవసరాలకు ఖర్చు పెట్టకుండా పాఠశాలల కోసం వెచ్చిస్తామని తెలియజేస్తూ, మాకు ఆ అవకాశం ఇప్పించాల్సిందిగా మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాం.

శ్రీ కె. పార్థసారధి : అధ్యక్షా, ప్రత్యేకంగా గౌరవ సభ్యులకు నేను ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఒకవేళ నిజంగా, వారికి వచ్చే ప్రతి పైసా పాఠశాలల కోసం ఖర్చు పెడుతుంటే.. డిపార్ట్‌మెంట్ తరపున కూడా పది శాతం నిధులను ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

## రాష్ట్ర ంలో కల్తీ ఔషధాల విక్రయం

ప్రశ్న నెం.6120 (152)

సర్వశ్రీ రుద్రరాజు పద్మరాజు, ఎం.ఎస్. ప్రభాకర్ రావు, డి. రాజేశ్వర్ రావు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కొంతమంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు కుమ్మక్కై పరీక్షించకుండా, రాష్ట్రంలోని మార్కెట్లలో అనేక రకాల నకిలీ ఔషధాలు / మందులను విక్రయిస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ) మార్కెటులోని నకిలీ మందుల బెడదను అరికట్టే పనిని బెంగళూరులోని ఐటి కంపెనీకి అప్పగించిన విషయం కూడా వాస్తవమేనా ;

ఇ) అయితే, ఆ విధివిధానాలేమిటి ;

ఈ) ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

గౌరవనీయులైన వెద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రిగారు **(శ్రీ కొండ్రు మురళీ మోహన్)**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు మేము అడిగినటువంటి ప్రశ్నకు సమాధానం చాలా రొటీన్‌గా లేదండీ, లేదండీ, ఉత్పన్నం కాదని చెప్పారు.

మీ ద్వారా మంత్రి వర్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో నకిలీ మందులు స్వైర విహారం చేస్తున్నాయి. నగరాలలో, పట్టణాలలో, గ్రామాలలో ఎక్కడ చూసినా, ముఖ్యంగా నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న మారు మూల ప్రాంతాలలో ఈ నకిలీ మందుల బెడద చాలా ఎక్కువగా ఉంది. ఈ కల్తీ

మందుల వల్ల రాష్ట్ర ప్రజల ఆరోగ్యం చాలా దయనీయంగా, ఇబ్బందికరమైన పరిస్థితులలో ఉందని అనేకమైన ఆర్టికల్స్ అనేక పత్రికలలో వచ్చిన సంఘటనలను చూశాం. రాష్ట్రంలో లభించే మందులలో దాదాపు 40 శాతం కల్తీ మందులేనని అనేక పత్రికలలో అనేక మంది ఘోషించినటువంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఇంకా రాలేదనడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది. ఏది ఏమైనప్పటికీ, ఈ నకిలీ మందుల కేసుల విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వచ్చిన వాటి మీద ఏ విధమైన చర్య తీసుకున్నారని అడుగుతున్నాను. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడే వ్యక్తులను కఠినంగా శిక్షించాలి. ఎవ్వరైతే కల్తీ మందుల నిరోధానికి కృషి చేయాల్సిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్లే .. కంచే చేను మేసిన విధంగా, అటు డ్రగ్ ఇనిస్టిట్యూషన్లతో మిలాఖత్ అయి ఇటువంటి కల్తీ మందులకు కారణభూతులవుతున్నారు. ఇది చాలా ప్రమాదకరం. ప్రజల ఆరోగ్యంతో చెలగాటాడటం వంటి ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మంత్రివర్యులు దీని మీద శ్రద్ధ వహించి ఖచ్చితమైన, స్థిరమైన చర్యలు వారిపై తీసుకోకపోతే రాబోయే రోజులలో పరిస్థితి చాలా దయనీయంగా ఉంటుందని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః ప్రభుత్వ విప్ గారే నకిలీ మందులు చాలా ఉన్నాయని చెబుతున్నారు. మంత్రి గారు లేదని చెబితే ఎలా?

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు ః అధ్యక్షా,..

మిస్టర్ ఛైర్మన్ ః ప్రభాకర్ రావు గారూ.. దయచేసి కూర్చోండి. ముందు మంత్రి గారిని రిప్లై ఇవ్వనివ్వండి. తరువాత సప్లమెంటరీ ప్రశ్నలు అడగవచ్చు.

శ్రీ కొండ్రు మురళీ మోహన్( రాజాం ) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామాలలో, పల్లెటూర్లలో ఈ నకిలీ మందుల బెడద ఎక్కువగా ఉందని చెబుతున్నారు. మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే, నకిలీ మందుల నిరోధానికి మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు చాలా పటిష్టంగా ఉన్నాయని చాలా గర్వంగా చెప్పుకోవచ్చు. డా.మలేష్కరన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా చూచుకున్నా.. నకిలీ మందుల బెడద జాతీయ సగటు 0.47 శాతం ఉంటే మన రాష్ట్రంలో కేవలం 0.21 శాతంగా నమోదైంది. అలాగే, నాట్ స్టాండర్డ్స్ (ఎన్.ఎస్.) మందులకు సంబంధించి కూడా జాతీయ సగటు 8 ఉంటే మన రాష్ట్రంలో కేవలం 1.87 శాతంగా ఉంది. ఇది మనం చేసిన రిపోర్ట్ కాదు. కేంద్ర ప్రభుత్వం చేయించిన కమిటీ రిపోర్ట్ ప్రకారం ఈ విధంగా ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే, గౌరవ సభ్యులు చెప్పినట్లు గ్రామాలలో అమ్మేది నకిలీ మందులు కాదు. జెనరిక్స్ మందులు. మనం డైరెక్ట్‌గా చెప్పకపోయినా, బ్రాండెడ్‌వి ప్రామోట్ చేస్తేనే డాక్టర్లకు కొంత కమీషన్ లాంటివి ఎక్కువగా వస్తాయి. గ్రామాల్లో జెనరిక్ మందులు కొంచెం ఎక్కువగా అమ్ముతున్నారు. మన రాష్ట్రంలో మందుల శాంపిల్స్ విషయాన్ని తీసుకుంటే అంటే 2005 వ సంవత్సరం నుండి నకిలీ మందులకు సంబంధించి బుక్ చేసిన కేసుల సంఖ్యను చూస్తే..2005 వ సంవత్సరంలో 7, 2006 వ సంవత్సరంలో 9 కేసులను పట్టుకోవడం

జరిగింది. 2007 వ సంవత్సరంలో 5 కేసులు, 2008వ సంవత్సరంలో 1 కేసు, 2009 వ సంవత్సరంలో 5 కేసులు, 2010వ సంవత్సరంలో 1 కేసు పట్టుకోవడం జరిగింది. 2011 వ సంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు ఎక్కడా పట్టుకున్నట్లు కన్‌ఫర్మ్ కాలేదు. ఈ నకిలీ మందుల అదుపు కోసం చాలా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. దానిలో భాగంగా, లేబొరేటరీలను కొత్తగా మోడరైనేజేషన్ చేయడం, పబ్లిక్ అవేర్‌నెస్ ప్రోగ్రాంలను పెట్టడం, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలపరచడం, సిబ్బందిని పెంచడమనే చర్యలను తీసుకోవడం జరిగింది. విజయవాడ, హైదరాబాద్ నగరాలలో ఈ డ్రగ్ కంట్రోల్ లేబొరేటరీలను మోడరనైజ్ చేయడానికి కావలసిన భవనాలను, దానికి సంబంధించిన ఆధునిక పరికరాలను కూడా సమకూర్చుకోవడం జరిగింది.

ఉ.10.20

ప్రస్తుతం సంవత్సరానికి 4500 శాంపుల్స్ చెక్ చేస్తున్నాము. అయితే సంవత్సరానికి 25000 శాంపుల్స్ చెక్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ సంవత్సరం డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్‌ను కూడా చాలవరకు నియమించాము. ఇంకా కొత్తగా 58 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల నియామకానికి ఎ.పి.పి.ఎస్.సి ద్వారా ఈ రోజు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. మొత్తం 130 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. వారి ద్వారా ఖచ్చితంగా ఎక్కడా కూడా నకిలీ మందులు లేకుండాను, మందులలో నాణ్యత ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ఇప్పటికే మన రాష్ట్రంలో నకిలీ మందులకు సంబంధించి 542 కేసులు గుర్తించి వారి డ్రగ్స్‌ను లేబరేటరీకి పంపించిన తర్వాత, తప్పు చేసినట్లు నిర్ధారించిన 28 కేసులకు కోర్టులో శిక్షలు కూడా పడ్డాయి. అలాగే మందుల తయారీదారులు 1551 మంది ఉన్నారు. వారి మీద కూడా విజిలెన్స్ చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అందర్నీ బలోపేతం చేసి ప్రజలకు మంచి మందులు అందించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నాము. మా శాఖ కూడా చాలా బాగా పనిచేస్తున్నదని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ మా డ్రగ్ వ్యవస్థ అంతా చాలా చక్కగా పనిచేస్తుందని చెబుతున్నారు. ఎక్కడో గ్రామాలలో కాదు మన హైదరాబాద్ నగరంలోనే 80 శాతం మెడికల్ షాప్స్‌లో నకిలీ మందులు అమ్ముతున్నారు. వీటిని ఎలా అమ్ముతున్నారనే విషయాన్ని కూడా మంత్రిగారికి చెప్పాలనుకుంటున్నాను. ఇందిరాపార్కు, కోటి దగ్గరకు వెళ్ళి చూస్తే అక్కడ వీధి మొత్తం హోల్‌సేల్‌గా మెడికల్ షాప్స్ ఉన్నాయి. వాళ్ళు మందుల తయారీ దారులు కూడా. వీళ్ళంతా కూడా చైనా, హాంగ్‌కాంగ్‌లో ఉపయోగపడని, పాడై పోయిన ముడిసరుకును కొనుగోలు చేసి దాని ద్వారా మందులను తయారుచేస్తున్నారు. మందులు తయారైన తేదీ, ఎక్స్‌పైర్ అయ్యే తేదీ మాత్రమే ట్యాబ్లెట్స్‌లో కనబడుతుంది. కానీ ముడి సరుకు ఎప్పుడు తీసుకువచ్చినదీ రాయడం లేదు. ముడిసరుకు పాడై పోయి, పనికిరాకుండా ఉన్నా వాటి వివరాలు ఇవ్వకుండా మందు తయారైన తేదీని మాత్రం తెలుపుతున్నారు. ఇదే కాకుండా టానిక్స్ అంతా రీసైకిలింగ్ చేస్తున్నారు. అలాగే సిరెంజ్

నీడిల్స్‌ను, వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను ముఖ్యంగా మలక్‌పేటలోని యశోదా హాస్పిటల్‌కు వెళ్ళి చూస్తే పక్కనే ఉన్న నివాసిత ప్రాంతాలలో పారబోస్తున్నారు. దాని వల్ల బ్యాక్టీరియా మొదలవుతుంది. నకిలీ మందులకు అడ్వయిజర్స్‌గా డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ పనిచేస్తున్నారు తప్ప కేసులు బుక్ చేయడంలేదు. నామ మాత్రంగా సంవత్సరానికి ఒకటో, రెండో కేసులు బుక్ చేస్తున్నారు. వీటి నియంత్రణకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కాకుండా ఏదైనా టాస్క్‌ఫోర్స్ వేసే ఆలోచన ఉందా? మనమందరమూ కూడా బి.పి, షుగర్ ట్యాబ్లెట్స్ వేసుకుంటున్నాము. అధ్యక్షా, మీరు కూడా బి.పి, షుగర్ ట్యాబ్లెట్ వేసుకుంటున్నారు కదా?

(సభలో నవ్వులు)

మిస్టర్ ఛైర్మన్ ః నాకు ఏమీ లేదు. మొన్ననే డాక్టర్‌తో చెక్ చేయించుకున్నాను. నాకు బి.పి 130/80.

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు ః అధ్యక్షా, మీరు చాలా అదృష్టవంతులు. ట్యాబ్లెట్ వేసుకుంటున్న మంత్రులను అడిగితే తెలుస్తుంది. టాస్క్‌ఫోర్స్ వేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

శ్రీ డి.రాజేశ్వర రావు ః అధ్యక్షా, శాసనమండలి సభ్యులలో చాలామందికి బి.పి, షుగర్‌లు ఉన్న మాట వాస్తవమే. కానీ ఈ రోజు గ్రామాలలో గానీ, మండలాలలోగానీ యం.బి.బి.ఎస్ డాక్టర్స్ లేరు. ఆర్.ఎం.పి డాక్టర్స్ ఉంటున్నారు. కొన్ని మండలాలలో మాత్రమే యం.బి.బి.ఎస్ డాక్టర్స్ ఉన్నారు. నకిలీ మందుల అమ్మకం ఎక్కువగా జరుగుతోంది. మిగిలిన రాష్ట్రాలతో మన రాష్ట్రాన్ని పోలిస్తే నకిలీ మందులు చాలా తక్కువని మంత్రిగారు చెప్పారు. కానీ మన రాష్ట్రంలో ఎక్కువ కేసులు బుక్ చేసి, ఎక్కువ టెస్ట్ చేస్తే ఎక్కువగా ఉన్నట్లు నివేదిక వస్తుంది.

మిస్టర్ ఛైర్మన్ ః ఇలా డిస్కషన్ చేద్దామంటారా?

శ్రీ డి.రాజేశ్వర రావు ( నామినేటెడ్ ) ః అధ్యక్షా, రాక రాక ఒక్కసారి అవకాశం వస్తే మాట్లాడనివ్వకపోతే ఎలా? బి.మోహన్ రెడ్డిగారికి అయితే నిమిష నిమిషానికి అవకాశం ఇస్తారు.

(సభలో నవ్వులు)

డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ డ్రగ్ కంపెనీలతో మిలాఖత్ అయ్యి సరిగా విచారించడం లేదు. కేసులు బుక్ చేయడం లేదు. గ్రామాలలో ప్రతి చోటా మెడికల్ షాపులుంటున్నాయి. విచారించి సరియైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః మీరేమో లేదన్నారు. మళ్ళీ చర్యలు తీసుకుంటామన్నారు. లేనపుడు చర్యలు ఎందుకిస్తారు?

శ్రీ కొండ్రు మురళీ మోహన్ ః అధ్యక్షా, సమాధానం చెప్పినపుడు 99 శాతం గురించి మాట్లాడుతాము కానీ ఒక్క శాతం ఎక్స్‌ప్లనేషన్ గురించి మాట్లాడతామా?

మిస్టర్ ఛైర్మన్ ః ఇది వాస్తవమే కానీ పరిశీలించడం జరుగుతుందని మీరు అన్నారు. You need not go by the note received from the Department, but you may go practically, since you are a field worker. మీకు మంచి పేరు ఉంది. మీ నియోజకవర్గంలో నేను కేంపైన్ కూడా చేశాను, when I was not the Chairman of the Legislative Council.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ ః అధ్యక్షా, ఎం.ఎస్.ప్రభాకర్ రావుగారు చెప్పినట్లు యశోదా హాస్పిటల్ మీద ఈ రోజే దాడి చేస్తాము. అలాంటివి ఏవైనా నిజంగా ఉంటే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాము. అలాగే టాస్క్‌ఫోర్స్ గురించి అడిగారు. దానిని కూడా వేయడం జరుగుతుంది. అలాగే సిరంజిల నియంత్రణ విషయాన్ని ఎ.పి పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు వెంటనే తెలియజేయడం జరుగుతుంది. బ్రాండెడ్ మందులు లభించని సమయంలో, వాటికి సమానమైన మందులు ఇచ్చినపుడు అవి నకిలీ మందులని భావించడం జరుగుతోంది. చాలా మందికి ఎక్కువగా ఇక్కడే కన్‌ఫ్యూజన్ వస్తుంది. అలాగే చైనా నుంచి సమయం అయిపోయిన ముడిసరుకును పంపుతున్నారని ఎం.ఎస్ ప్రభాకర్‌రావుగారు అన్నారు. అయితే మనం దిగుమతి చేసుకోవడంలేదు. మనమే ముడి సరుకును ఎగుమతి చేస్తున్నాము. ప్రపంచంలోనే ఎక్కువ మన దగ్గర నుండి సరఫరా అవుతుంది. అలాగే మన వద్ద చాల తక్కువ ధరకు బల్క్ డ్రగ్స్ తయారు చేస్తున్నాము. దానిలో ఏ మాత్రం కన్‌ఫ్యూజన్ అవసరం లేదు. టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి దాని ద్వారా తప్పు చేసిన వాళ్ళ మీద తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(సభ్యులు శ్రీ ఎం. ఎస్. ప్రభాకర్ రావు, శ్రీ బి.మోహన్‌రెడ్డిలు మాట్లాడడానికి అవకాశమివ్వాలని గౌరవ ఛైర్మన్‌ను కోరసాగారు)

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః ఎంత సేపు చర్చిస్తారు. I go by the consensus. 11 గంటలకు ప్రశ్నోత్తర సమయాన్ని పూర్తి చేసిన తదుపరి, అజెండాలోని తరువాతి ఐటెమ్‌కు వెళ్తామని నిన్న రాజస్థాన్ స్పీకర్‌గారు కూడా చెప్పారు. మనమేం చేస్తున్నాము చెప్పండి. కొంత వరకు డిస్కస్ చేశారు.

మంత్రిగారు అంగీకరించారు. మరీ అరగంట చర్చనా? మీరే చెప్పండి. I will allow everyone. But, exactly after one hour, I am going to close the Question Hour and take-up the next item listed in the Agenda.

శ్రీ ఎం. ఎస్.ప్రభాకర్ రావు : అధ్యక్షా, మెడికల్ షాప్స్ అన్నీ లైసెన్స్ లేకుండా, ఫార్మసిస్ట్ లేకుండా నడుపుతున్నారు. దానిని ఆపేస్తారా? మందుల ప్రిస్క్రిప్షన్ ఒకటి ఇస్తే మందులు వేరొకటి ఇస్తున్నారు. అక్కడ అర్హత కలిగిన వ్యక్తులు ఎవరూ ఉండడం లేదు. బోగస్ డిగ్రీలు, డిప్లొమాలు పెట్టి లైసెన్స్‌లు తీసుకుంటున్నారు. లైసెన్స్ లేని వాళ్ళని సీజ్ చేసే విధానమేమైనా ప్రభుత్వం వద్ద ఉందా?

మిస్టర్ ఛైర్మన్ : చర్యలు తీసుకుంటామని చెప్పారు కదా?

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు : ఏ చర్యా లేదు. అన్ని షాప్‌లు ఓపెన్‌గానే ఉన్నాయి. ఒక్క ఫార్మసిస్ట్ లేరు. వారి ఫోటో కానీ, లైసెన్స్ కానీ ఉండదు.

మిస్టర్ ఛైర్మన్: చెప్పిందే చెప్పడం. 11 గంటలకు అడగండి.

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు : చర్యలు ఏమైనా తీసుకుంటారా?

ఉ.10.30

మిస్టర్ ఛైర్మన్ : kindly bear with me, I am closing at 11.00 a.m.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్టు. ఇది అందరి ఆరోగ్యానికి సంబంధించినది. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో రెండు ప్రశ్నలకు లేదండి అని, ఒక ప్రశ్నకు సంబంధించి ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నారు. కానీ, ఇందులో చాలా అంశాలు ఉన్నాయి. అసలు కల్తీ మందులు అమ్మడమే నేరం. కల్తీమందులు అమ్మడం ఎంత నేరమో, కాలం చెల్లిన మందులు ఇవ్వడం కూడా అంతే నేరం. ఓల్డ్ ఎం.ఎల్.ఎ. క్వార్టర్సులో సర్కారు దవాఖానాలో కాలం చెల్లిన మందులను ఎం.ఎల్.ఎ., ఎం.ఎల్.సి.లకు ఇచ్చారా, లేదా చెప్పమనండి.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ : లేదండీ..

శ్రీ బి. మోహన్ రెడ్డి : వాస్తవం కాదా, వాస్తవం కాకపోతే అందరినీ మూకుమ్మడిగా ఎందుకు బదిలీ చేస్తున్నారో మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అధ్యక్షా, నేను ఎందుకు

చెబుతున్నానంటే, కాలం చెల్లిన మందులను ఇవ్వడం వల్ల కల్తీ మందులకన్నా ఎక్కువ ప్రమాదం జరుగుతుంది కాబట్టి దానిని కూడా కంట్రోలు చేయవలసిన అవసరం ఎంతో ఉన్నది. ఆ మందులను తిరిగి కంపెనీ వారికి వాపసు చేసిన ట్లయితే, మందుల షాపుల వారికి కొంత డబ్బులు కూడా ఆ కంపెనీలవారు ఇస్తారు. కాబట్టి, కాలం చెల్లిన మందులను ఇవ్వవలసిన అవసరం ఏం ఉందో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య ( వరంగల్, ఖమ్మం, నల్గొండ ) ః అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో సర్కారీ ఆసుపత్రులలో మందులు లేకపోవడం వలన వారు చెట్ల మందులు త్రాగుతున్నారు. దానిగురించి ప్రభుత్వానికి ఎటువంటి సమాచారమైనా అందిందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

డా. దేశాయ్ తిప్పారెడ్డి ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, మామూలు మందులలో కనీసం 40 శాతం మేర కల్తీ మందులే ఉన్నాయి. అసలు కల్తీ మందులను ఒక శాతం మేర అనుమతించడమే చాలా దారుణం. మన రాష్ట్రంలోనే సుమారు 8,500 ఫార్మాస్యుటికల్ కంపెనీలు ఉన్నాయి. వాటిల్లో చాలావరకూ రిజిస్ట్రేషన్లు కూడా లేవు. వాటిల్లో కూడా ఎక్కువగా జనరిక్ డ్రగ్సునే వాడుతున్నారు. గ్రామాలలో కూడా ఎక్కువగా జనరిక్ డ్రగ్సే ఉన్నాయి. వాటికి రేషను కాంబినేషన్లు కూడా లేవు, అవన్నీ కూడా ఇర్రేషనల్ కాంబినేషన్‌తోనే ఉంటున్నాయి. It is harmful to the body. వాటన్నింటినీ కూడా ప్రభుత్వం గమనించవలసిన అవసరం ఉంది. సాధారణ కంపెనీలలో చాలా బ్రాండెడు మందులకు సంబంధించి ఎక్కువగా హైక్ ఉంది. 10 పైసలు మాత్రను మూడు రూపాయలకు అమ్ముతున్నారు. ఇది కూడా సీరియస్ డ్రగ్సు క్రిందే లెక్క వస్తుంది. కాబట్టి ఈ విషయాలను కూడా మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను.

MR. KAPILAVAI DILEEP KUMAR: Thanks for giving this opportunity...

MR. CHAIRMAN: No, I am closing at 11.00 a.m.…
శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః నేను మంత్రిగారిని మీ ద్వారా కోరేదేమిటంటే...

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, 11.00 గంటలలోపల మీరు ప్రశ్నలను అన్నింటినీ క్లోజ్ చేసినట్లయితే, చాలా ముఖ్యమైన ....

MR. CHAIRMAN: You tell me, you guide me... నిన్న ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌కు సంబంధించి కొంత చర్చ జరిగింది. బిల్సు కూడా ఉన్నాయి. మొత్తం హౌస్‌కు సంబంధించి you are the Witness No.1. Am I not trying to save the time?

శ్రీ దాడి వీరభద్ర రావు ః మీ ప్రయత్నం మీరు చేస్తున్నారు... సభ్యులు కూడా సహకరించాలి.

మిస్టర్ ఛైర్మన్ ః అందరూ థియరీ చెబితే ఎలా సార్? మంత్రిగారు చెప్పారు. The matter was focused sufficiently and adequately. The Minister took note of this. ఒకసారి ఇలా అంటారు, మరొకసారి అలా అంటారు. మంత్రిగారు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు కదా. The question was put for some purpose. సుమారు ఒక శాతం లోపే నకిలీ మందులను అమ్ముతున్నారనీ, అయినా పనిష్మెంట్ ఇచ్చామని చెప్పారు. It has gone to his notice. ఆయనకు ఈ విషయాలు తెలుసు. ఇంకా సభలో మాట్లాడవలసిన వారు చాలా మంది ఉన్నారు. వీరందరూ మాట్లాడితే డిస్కషన్ అయిపోతుంది. మీ వలన నేను డిస్టర్బ్ అవుతున్నాను....

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః అధ్యక్షా, మీరు నాకు మాట్లాడడానికి అనుమతిచ్చారు.

మిస్టర్ ఛైర్మన్ ః రైట్ సార్, నేను 11.00 గంటలకల్లా క్వశ్చన్ అవర్ ముగిస్తాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః అధ్యక్షా, మంత్రిగారు ఒక స్క్వాడ్‌ను పెట్టి వెరిఫై చేయిస్తామని చెప్పారు. మొత్తం మన నగరం చుట్టుప్రక్కల 2 బెడ్‌రూమ్ అపార్టుమెంట్లో కూడా మందుల సిరప్‌లు తయారు చేస్తున్నారు. వారు కనీస హైజిన్‌ను కూడా ఫాలో అవడం లేదు. ఆ హైజిన్ వలనే మందులు బాగా తయారవుతాయి. మీరు ఎన్ని మందుల కంపెనీలకు పర్మిషన్లు ఇచ్చారు? ఇటువంటి ఫార్మనేషన్ కంపెనీలు ఎన్ని ఉన్నాయి? టాబ్లెట్ల కంపెనీలకు ఎన్నింటికి పర్మిషన్లు ఇచ్చారు? అసలు వారి దగ్గర హైజిన్ ఉందా, లేదా? అసలు అక్కడ ఫెసిలిటీలు ఉన్నాయా, లేదా? వాళ్లు కనీస స్టాండర్డ్స్ పాటిస్తున్నారా, లేదా అనే విషయాలను హెల్త్ స్క్వాడ్ ద్వారా పరిశీలించినట్లయితే, మీకే విషయాలన్నీ అర్థమవుతాయి. మనం ఏ రకమైన మందులను వాడుతున్నామో తెలుస్తుంది.

మిస్టర్ ఛైర్మన్ ః ఒక సభ్యులు సుల్తాన్ బజారులో రోడ్ల మీదే మందులు ఇస్తున్నామని చెప్పారు...

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః సార్, నేను చెప్పేది వాస్తవం. I have personally seen that half a dozen Companies are functioning, which they are not supposed to. ఒక పెద్ద ప్రిమిసెస్‌లో వరల్డ్ స్టాండర్డ్స్‌తో తయారు చేసే మందులకు, మన హైదరాబాదులోనే డూప్లికేటు మందులు తయారు అవుతున్నాయి. అందుకే మేము ఇంత ఆందోళన చెందుతున్నాము. దయచేసి మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే ఒక స్క్వాడ్‌ను పంపించి ఎంక్వైరీ చేయించమని కోరుతున్నాము.

శ్రీ కె. పార్థసారథి ః ఆ అపార్టుమెంట్ ఎక్కడ ఉందో చెప్పండి...

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః సార్, ప్రభుత్వం చేయవలసిన డ్యూటీని మాకు అప్పగిస్తే... తప్పకుండా నేను అడ్రసు ఇస్తాను. కానీ, ప్రభుత్వం దగ్గర యంత్రాంగం ఉంది, అధికారులు ఉన్నారు. మీరు ఒక్క క్షణంలో ఆర్డర్ ఇస్తే, రేపు సాయంత్రానికల్లా రిపోర్టు వస్తుంది. నేను అడ్రస్ ఇవ్వడానికి అభ్యంతరం లేదు, కానీ, రేపు మా ఇంటి ముందర వాళ్ళందరూ ధర్నా చేస్తారు...

డా. ఎం. గేయానంద్ ( కడప, అనంతపూర్, కర్నూలు ) ః అధ్యక్షా, సభ్యులు శ్రీ తిప్పారెడ్డి గారు చెప్పినట్లుగా 25 నుండి 45 శాతం మేర నకిలీ మందులు ఉన్నాయి. హైకోర్టులోనూ, టాస్కుఫోర్సు కమిటీలు చెప్పిన మాటలనే నేను చెబుతున్నాను. మీ ద్వారా నేను మంత్రిగారిని అడిగేదేమిటంటే, మెడికల్ షాపులకు సంబంధించి అవన్నీ ప్రాపర్‌గా జరగాలంటే, ఎన్ని మెడికల్ షాపులకు ఒక డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అవసరం అవుతారో తెలియజేయాలి. మన రాష్ట్రంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్య ఎంత? ఎప్పటిలోగా ఆ పోస్టులను భర్తీ చేస్తారు? ఎందుకంటే, నకిలీ మందులను కనుగొనడంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పాత్ర చాలా కీలకం. నాకున్నటువంటి సమాచారం ప్రకారం మన రాష్ట్రంలో సుమారు 200-250కి మించి ఎక్కువ మంది లేరు.

ఎస్. ఇంద్ర సేన్‌రెడ్డి ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారికి తెలియకుండా సమాధానం వచ్చిందో, లేక అది ఆఫీసర్ల వద్ద నుండి వచ్చిన తప్పు సమాచారమా? డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు సంబంధించి అందరికీ తెలుసు. They earn the highest income. Even more than what the Excise Inspectors earn i.e. if the Excise Inspector earns Rs.10 Lakhs per annum, they earn about Rs.50 Lakhs per annum. నేను ఎన్నో సార్లు ప్రభుత్వంలో ఉండి, ఎంతోమందిని పట్టించాను, వారు జైళ్ళల్లోకి కూడా వెళ్ళారు. మంత్రిగారు టాస్కుఫోర్సు అని ఒక మంచి మాట చెప్పారు. The task force should be under the control of the Government. అప్పుడు వారి నిజస్వరూపం అందరికీ బయటపడుతుంది.

శ్రీ ఎం. సుధాకర్ బాబు ( అసెంబ్లీ ) ః ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా వేరే రాష్ట్రాలకు సంబంధించిన వ్యక్తులు ఈ డ్రగ్సు అన్నింటిని వాళ్ళ గుప్పిట్లో పెట్టుకుని ఇష్టం వచ్చినట్లుగా అమ్ముతున్నారు. ఇప్పుడే సోదర సభ్యులు చెప్పినట్లుగా వారి పేర్లతో లైసెన్సులు కాకుండా, వేరే పేర్లతో లైసెన్సులను తీసుకుని, అక్కడ ఎలాంటి ఫోటో, లైసెన్సులు ఉండవు, అటువంటి షాపులపై రైడ్ చేసి వారిని పట్టుకోవాలి. అంతేగాకుండా, లైసెన్సులు ఉన్న వ్యక్తులే వ్యాపారాలు చేయాలని, మిగిలిన వారు చేయకూడదని కఠినంగా వ్యవహరిస్తే తప్ప ఇవన్నీ కంట్రోలు కావు. కాబట్టి ఈ అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రకారం మందుల షాపులలో ఫార్మాసిస్టులు ఖచ్చితంగా ఉండాలనే ఒక రూలు ఉంది. దానివల్ల మనం రీసెంటుగానే నవంబరు 2011 నుండి వీటికి సంబంధించి కఠినంగా చర్యలు తీసుకోవడం మొదలు పెట్టాము. మొట్టమొదటగా వీటిని మేజర్ సిటీలలో అనగా హైదరాబాదు, విశాఖపట్టణాలలో ఈ షాపులకు సంబంధించి రైడ్ చేయడం జరిగింది. సుమారు 911 షాపులను ఇన్‌స్పెక్ట్ చేసి, రైడ్ చేస్తే, అందులో 496 షాపులలో ఫార్మాసిస్టులు లేరని తాము కనుగొనడం జరిగింది. అందువలన ఈ షాపులకు సంబంధించిన లైసెన్సులను మూడు రోజులపాటు రద్దు చేయడం జరిగింది. తిరిగి రెండవ సారి అదే తప్పు జరిగితే, 15 రోజుల పాటు లైసెన్సులను రద్దు చేయాలని నిర్ణయించాము. మూడవసారి ఇన్‌స్పెక్షను చేసినప్పుడు కూడాఅదేవిధంగా జరిగితే, కంటిన్యూగా ఆ షాపులను మూసివేద్దామనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇందులో పెద్ద పెద్ద షాపులు అనగా హెట్రో డ్రగ్స్ గానీ, అపోలో మొదలైన షాపులకు సంబంధించి అక్కడక్కడా కొన్ని దొరికాయి. కాబట్టి ఈ విషయమై ప్రభుత్వం కొంచెం కఠినంగానే ఉన్నాము. అయితే, సభ్యులు కూడా కొన్ని వాస్తవాలను తెలుసుకోవాలి. మన గ్రామాలలో ఫార్మాసిస్టులు ఉంటేనే గానీ, మందుల షాపులలో మందులను అమ్మలేమంటే, మన ప్రభుత్వానికీ, ప్రజాప్రతినిధులుగా మనకూ చెడ్డపేరు రావడం జరుగుతుంది. ఇది ఒక సిస్టమేటిక్‌గా ముందు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనూ, తరువాత మండలాల హెడ్‌క్వార్టర్లలోనూ, మొదలైన చోట్ల సుమారు రెండు సంవత్సరాల లోపల ఈ విషయాన్ని సర్దుబాటు చేయాలనే ఆలోచనలో తాము అధికారులతో కూర్చుని ఒక నిర్ణయం తీసుకున్నాము. ఈ విషయాలన్నీ సభ్యులు అడగకముందే చేయడం జరిగింది.

సభ్యులు శ్రీ చుక్కారామయ్యగారు అడిగినట్లుగా జిల్లాలలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు అందుబాటులో ఉన్నాయి. ఆలాగే ఏ ఆసుపత్రులలో కావలసిన మందులు అందుబాటులో లేవో, వాటికి కావలసిన డబ్బులను కూడా సుమారు 20 శాతం మేర సంబంధింత సూపరెంటెండెంట్ ఖర్చు పెట్టేవిధంగా తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. అన్ని ఆసుపత్రులలో కూడా మందులు సక్రమంగానే ఉన్నా, ఇంకా అదనంగా ఆ ఆసుపత్రులలో 140 కోట్ల రూపాయల వరకూ అదనంగా మందులు ఉన్నాయి.

సభ్యులు శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ అడిగిన ప్రశ్నకు సంబంధించి కూడా ఖచ్చితంగా వాటి మీద ఎన్‌ఫోర్స్‌మెంటు వేసి, చెక్‌చేయడం జరుగుతుంది. మిగిలిన సభ్యులు చెప్పినట్లుగా మేము ప్రతి సంవత్సరం మందుల షాపులలోని సుమారు 20,000 శాంపుల్సు వరకూ చూస్తున్నాము. వాటిపై నేను గర్వంగా కూడా చెప్పగలను. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకన్నా, మన రాష్ట్రంలో ఉన్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు

అంటే, మన ఆఫీసు, మన డిపార్టుమెంటయితే చాలా బలంగా ఉంది. అందులో అందరూ కరెక్టుగానే పనిచేస్తున్నారు.

***ఉ.10.40***

అయితే Drug Inspectors తక్కువగా ఉన్నారని చెప్పారు. అందుకోసం ప్రభుత్వం చర్యలు తీసుకొని, మొత్తం 138 Drug Inspector లకు గానూ, ప్రస్తుతం 78 మంది పని చేస్తున్నారు. మిగిలిన వాటికి నోటిఫికేషన్లు ఇచ్చాము. అయితే సభ్యులు కోరిన విధంగా Drug Inspectors మీద కూడా చెకింగ్ చేసి, వారిలో ఎక్కడైనా కానీ, ఏ లోపాలు ఉన్నాకూడా మా దృష్టికి వస్తే, ఖచ్చితంగా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం, ఈ డిపార్టుమెంటు ముందు ఉంటుందని, డిపార్టుమెంటు ట్రాన్సపరెంట్‌గా చేస్తుందని మాట ఇస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రజలందరికీ కూడా మంచి మందులు ఇవ్వాలనీ, 0.01% కూడా క్వాలిటీ తగ్గకుండా, మంచి మందులు ఇవ్వడానికి అన్ని విధాలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియచేస్తున్నాను.

## వాహన పన్ను వసూలు

ప్రశ్న నెం.6307(153)

సర్వశ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వి, సయ్యద్ అమినుల్ హసన్ జాఫ్రి, ఎం.ఎల్.సి. లు,

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్ర ప్రభుత్వం మోటారు వాహన పన్నును విధించి, వసూలు చేస్తూ, దానిలో నామ మాత్రపు భాగాన్ని మునిసిపలు సంస్థలకు కేటాయిస్తున్న విషయం వాస్తవమేనా :

ఆ) రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసిన మోటారు వాహన పన్నులో 10 శాతాన్ని జిహెచ్ఎంసితోపాటు పట్టణ స్థానిక సంస్థలకు ఇవ్వాలని రెండవ ఆర్థిక సంఘం సిఫారసు చేసిందన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

## సమాధానం

**గౌరవనీయ మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి**
**(శ్రీ ఎం.మహీధర్ రెడ్డి)**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) మంత్రి మండలి ఉప-సంఘం చేసిన సిఫారసుల ఆధారంగా, రాష్ట్ర రెండవ ఆర్థిక సంఘం గ్రాంట్ల నిమిత్తం ఏక మొత్తంలో సంవత్సరానికి పట్టణ స్థానిక సంస్థలకు రూ.100 కోట్లను, పంచాయితీరాజ్ సంస్థలకు రూ.200 కోట్లను బదలాయింపు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

جناب سید الطاف حیدر رضوی (Sri Altaf Hyder Razvi): صاحب! آپ کے ذریعہ میں منسٹر صاحب سے یہ پوچھنا چاہوں گا کہ پچھلے پانچ سال میں GHMC کو Motor Vehicle Tax کے ذریعہ جو رقم وصول ہوئی، اس میں سے کتنی رقم GHMC کو دی گئی؟

Because in Greater Hyderabad Municipal Corporation limits, Greater Hyderabad Municipal Corporation is responsible to maintain the roads in good condition. Not just maintaining the roads in good condition, even road widening and Junction Improvement works are being taken up by the Greater Hyderabad Municipal Corporation.

اس میں Motor Vehicle Tax کس وجہ سے وصول کیا جاتا ہے، اس کا proper definition دیا جانا چاہئے۔ Motor Vehicle Tax حکومت کو حاصل ہوتا ہے اور تمام سڑکوں کے maintenance کی ذمہ داری GHMC کی ہوتی ہے۔ تو اس طرح سے GHMC کو proper share ملنا چاہئے۔

Sufficient amount should be provided to the Greater Hyderabad Municipal Corporation so that they can maintain the roads properly.

صاحب! یہاں پر ہوتا یہ ہے کہ جن سڑکوں کی توسیع کی جاتی ہے، وہاں سے electric poles کو نہیں ہٹایا جاتا، سڑکوں کی مناسب توسیع نہیں کی جاتی، کچھ اوارڈس پاس ہوتے ہیں، جن کے پاس ہونے کے بعد باقی سڑک کی توسیع نہیں کی جاتی، یہ صرف فنڈس کی کمی کی وجہ سے ہوتا ہے۔

My humble request to the Government is to provide suitable grants to the Greater Hyderabad Municipal Corporation. My question is, if the Government is really serious about this matter, whether the Government is going to allocate sufficient funds to the Greater Hyderabad Municipal Corporation from the Motor Vehicle Tax.

శ్రీ ఎం.మహీధర్‌రెడ్డి ( కందుకూరు ) : అధ్యక్షా! గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం స్పష్టంగా చెప్పడం జరిగింది. రెండవ ఆర్థిక సంఘు ఏదైతే సిఫారసు చేసిందో, ఈ సిఫారసులను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలించడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్: జిహెచ్ఎంసి కోటా ఎంత అని అడుగుతున్నారు.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి: అందులో నుంచి జిహెచ్ఎంసి విషయం వస్తుంది... దీనిని పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలించిన దానిలోనే మంత్రివర్గ ఉపసంఘం రెండవ ఆర్థిక సంఘం చేసిన ప్రతిపాదనలకు అణుగుణంగా, పంచాయితీరాజ్ వ్యవస్థకు, మునిసిపల్ శాఖకు సుమారు రూ.300 కోట్లను ఇవ్వడానికి అంగీకరించింది. ఇందులో రూ.200 కోట్లు పంచాయితీ రాజ్ సంస్థలకు, రూ.100 కోట్లు మునిసిపల్ నగర పాలనకు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. పంచాయితీరాజ్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ అంతా జరుగుతుంది కాబట్టి, అప్పటి పంచాయితీరాజ్ శాఖా మాత్యులు శ్రీ నాగం జనార్ధన్ రెడ్డి గారు గతంలో ఈ నివేదికను అసెంబ్లీలో పెట్టడం జరిగింది. మూడవ రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫారసులకు సంబంధించి ప్రతిపాదనలు ఉన్నాయి. అయితే 10% మోటర్ వెహికిల్ పన్నును లోకల్ బాడీలకు ఇచ్చే విధంగా వారు సిఫారసు చేయడం జరిగింది. కేబినెట్ సబ్‌కమిటీ యొక్క పరిశీలనలో ఈ అంశం ఉంది. 10 % పన్నుకు సంబంధించి మొరాలిటీస్‌కూడా వర్కవుట్ చేయడం జరుగుతుంది. అదే విధంగా ముఖ్యమంత్రిగారి యొక్క ....

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్: అధ్యక్షా! మంత్రిగారు చెప్పేది, 2008వ సంవత్సరంలో ఆర్థిక సంఘం వారు ఇచ్చిన రిపోర్టు గురించి.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి: రెండవ ఆర్థిక సంఘం వారు ఇచ్చిన రిపోర్టు గురించి చెప్పాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్: మంత్రిగారు పరిశీలనలో ఉన్న మూడవ ఆర్థిక సంఘం అనేది 2008వ సంవత్సరంలో ఇచ్చారు. ఇప్పటికి నాలుగేళ్ళు అయింది.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి: అవును, వాస్తవమే. పరిశీలనకు ఇప్పుడు వచ్చింది కాబట్టి చెపుతున్నాను. పరిశీలనలో లేదని అనలేదు కదా. పంచాయితీ రాజ్ శాఖా వారి ఆధ్వర్యంలో సబ్‌కమిటీ నడుస్తుంది.

మిస్టర్ ఛైర్మన్: ఆ 10% ఎలా అలోకేట్ చేస్తారు.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి: అధ్యక్షా! ఈ 10% కు సంబంధించి, ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి గారి సమక్షంలో ఒక మీటింగు జరిగింది. 10% వాహన పన్నును ఇవ్వలేక పోతే రోడ్ల నిర్వహణా కార్యక్రమం జిహెచ్ఎంసి వారికి చాలా భారంగా ఉంటుంది కాబట్టి ఈ విషయాన్ని పరిశీలించమని

ముఖ్యమంత్రిగారిని, అధికారులు కోరడం జరిగింది. అయితే ముఖ్యమంత్రిగారు స్పందించి, దీనికి సంబంధించిన మొరాలిటీలను వెంటనే వర్కవుట్ చేయమని ఫైనాన్సు డిపార్టుమెంటువారికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ ప్రక్రియ జరుగుతూ ఉంది. గత ఐదు సంవత్సరాల కాలంలో జిహెచ్ఎంసిలో ఎంత మేరకు నిధులు రిలీజ్ చేసినారు అని సభ్యులు అడిగారు. వాటికి సంబంధించిన వివరాలు, 2004-05 లో, రూ.60 లక్షలు, 2005-06లో రూ.24లక్షల65 వేలు, 2006-07లో రూ.29 లక్షలు, 2008-09 లో రూ.15 లక్షలు, 2009-10లో రూ.45 లక్షలు, 2010-11 లో రూ.60 లక్షలు జిహెచ్ఎంసికి సంబంధించిన నిధులను విడుదల చేయడం జరిగింది. ఇప్పుడు కూడా మూడవ రాష్ట్ర ఆర్థిక సంఘం కూడా 10% ఖచ్చితంగా ఇవ్వాలని ఆలోచనలో ఉన్నారు. తదణుగుణంగా మంత్రివర్గ ఉపసంఘం, పంచాయితీ రాజ్ శాఖావారు పూర్తి స్థాయిలో పరిశీలించి, త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ఫైనాన్సు డిపార్టుమెంటు వారుకూడా దీనికి సంబంధించిన మోరాలిటీలను తయారు చేస్తున్నారు. తొందరలోనే మూడవ రాష్ట్ర ఆర్థిక సంఘం ఇచ్చే నివేదికను ప్రవేశ పెట్టడం జరుగుతుంది.

SRI SYED AMINUL HASAN JAFRI: Sir, I would like to know from the Hon'ble Minister that what are the collections of Motor Vehicle taxes in the Greater Hyderabad Municipal Corporation area. During the last two years, the collection of Motor Vehicle taxes was around Rs.600 Crores. In the current year, the collection of Motor Vehicle taxes appear to be Rs.700 Crores and in the next year collection of Motor Vehicle taxes would be around Rs.800 Crores or even more. So, 10% of that not comes to Rs.60 lakhs or Rs.10 Crores or Rs.20 Crores. Therefore, I would like to know from the Hon'ble Minister that when the Second State Finance was constituted? When the Cabinet Sub Committee has been passed and when you have taken the decision with regard to the implementation of recommendation of 10% assignment of tax to the local bodies.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా! మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో, రూ.100 కోట్లు, రూ.200 కోట్లను మంత్రిమండలి అంగీకరించింది అన్నారు. కానీ విడుదల చేసింది మాత్రం రూ.లక్షలలో చెపుతున్నారు. గవర్నమెంటు అంగీకరించిన దానికి, విడుదల చేసిన దానికి ఇంత వ్యత్యాసం ఉండటానికి గల కారణాలు ఏమిటి.

మిస్టర్ ఛైర్మన్: జిహెచ్ఎంసికి ఇచ్చింది చెప్పారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అవును సార్, ప్రభుత్వం, స్థానిక సంస్థలకు రూ.100 కోట్లు, పంచాయితీరాజ్ సంస్థలకు రూ.200 కోట్లు ఇవ్వడానికి అంగీకరించింది. కానీ అంగీకరించిన దాంట్లో ఎంత పర్సంటేజ్ ఇస్తున్నారు. అంటే వచ్చేది వందలకోట్లు, అందులో అంగీకరించింది 10 శాతము, ఇచ్చేది మాత్రం శూన్యం. ఇంత వ్యత్యాసం ఉంటే ఎలా సార్.

10.50AM

శ్రీ యం. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, పంచాయతీ రాజ్ ఇనిష్టిట్యూషన్స్‌కి సంబంధించి మంత్రి వర్గ ఉప సంఘం రూ.200 కోట్లకు చేసిన సిఫారసులను కూడా ఆమోదించడం జరిగింది. దీనికి సంబంధించి జిల్లా పరిషత్‌లకు రూ.40కోట్లు, మండల పరిషత్‌లకు రూ. 25 కోట్లు, గ్రామ పంచాయతీలకు రూ.135 కోట్లను ఇవ్వడం జరిగింది. మున్సిపల్ బాడీలకు సంబంధించి, మున్సిపాలిటీలకు రూ.80 కోట్లు, మున్సిపల్ కార్పోరేషన్ లకు రూ.20 కోట్లు. అలాగే దీనిలో మున్సిపల్ కార్పోరేషన్‌లకి సంబంధించి జి.హెచ్.ఎం.సి.కి ఎంత కేటాయించింది. వాటిలో గత ఐదు సంవత్సరాలలో ఏ మేరకు ఎంతెంత విడుదల చేసిన వివరాలు చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు గత రెండు సంవత్సరాల కాలం నుంచి మోటర్ వెహికల్స్ టాక్స్ ఎంత వరకు ఉన్నాయనే వివరాలు అడిగారు. మోటర్ వెహికల్ డిపార్ట్‌మెంటు వారు అందజేసిన వివరాలు 2009-10 సంబంధించి రూ.522.16కోట్లు, 2010-11 కు వచ్చేసరికి మొత్తం రూ.594.99 కోట్లు ఉన్నాయి.

## UNDERGROUND CABLING IN G.H.M.C AREA

LCQ No. 5958 (154)

Sri K.R. Amos, MLC

Will the Chief Minister be Pleased to State:

a) Whether it is a fact that the underground Cable system of 220 KV and 132 KV Works are taken up in GHMC area with Japanese Bank International Co-operation Agency Funds and Power Finance Corporation (PFC) Funds;

b) Whether that the cable laying programme will be completed by March 2012; and

c) the reason for not taking up the works by GHMC?

**DEPUTIZING FOR THE CHIEF MINISTER:**

**MINISTER FOR INFORMATION TECHNOLOGY & COMMUNICATIONS (SRI PONNALA LAKSHMAIAH) –**

a) Yes Sir.

b) No Sir.

c) A.P. TRANSCO in consultation with GHMC has taken up the 220 KV & 132 KV Cable laying works for connecting it to the 220/132 KV Sub-stations for improving the reliability of Power Supply in GHMC Area.

శ్రీ కె.ఆర్. అమోస్ ః అధ్యక్షా, క్వశ్చన్స్‌కి సమాధానాలు ఎస్ సార్, నో సార్ అని అనకుండా you must come to our rescue రూ. 10లు రైట్ టు ఇనఫర్ మేషన్ యాక్టు క్రింద కడితే మొత్తం వివరాలు ఇస్తారు. ఇక్కడ సప్లిమెంట్‌లో జవాబు చెబుతారు, ఆ మెటీరియల్ మొత్తం హౌస్‌కి ఇస్తే ఏమౌతుంది. మొత్తం మెటీరియల్ ఇస్తే, House will be able to understand the real situation సప్లిమెంటరీస్ తగ్గుతాయి. కాబట్టి ఈ ఎస్ సార్, నో సార్ అనేది ఇక ముందు డిస్‌కార్డ్ చేసుకోవాలి. యాక్చువల్ రిపోర్టు కరెక్టుగా రావాలండీ. దీనిలో మంత్రి గారికి నా సప్లిమెంటరీ, ఈ కేబుల్ లైనింగ్ ట్రాన్స్‌కో చేయాలనేది ఉంది.

MR. CHAIRMAN: Mohan Reddy Garu. Please, take your seat. You are directly standing in the House, sit in your place and talk.

శ్రీ కె.ఆర్. అమోస్ ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, కేబుల్ లైన్స్ వేయడానికి ట్రాన్స్‌కోకి డైరెక్ట్‌గా లేదు కాబట్టి, జి.హెచ్.ఎం.సి. ద్వారా ఈ అండర్ గ్రౌండ్ కేబుల్స్ వేస్తున్నారు. జపానీస్ కంపెనీస్ ఫైనాన్స్ ఎయిడ్ తో గాని, పవర్ కార్పొరేషన్ ఫైనాన్స్ ద్వారా డబ్బులు వచ్చినాయి అని చెబుతున్నారు. ఇది 2012 లో పూర్తి చేయాలి. మళ్లీ వారితో మాకు ఒక అవగాహన వచ్చింది. It is the co-operation between the GHMC and Transco వీరిద్దరి కో-ఆపరేషన్ సరిగా లేక వర్క్ ఇలా డిలే అయిపోతే, జపానీస్ కంపెనీస్ ఫైనాన్స్ ఎయిడ్‌తో మరియు పవర్ కార్పొరేషన్ ఫైనాన్స్ ద్వారా డబ్బులు వచ్చినాయి. వారి ద్వారా ఎన్ని డబ్బులు వచ్చినాయి? ఎంత వరకు పని చేశారు? ఎప్పటిలోగా పని పూర్తి అవుతుంది? ఈ పని పూర్తి చేయడంలో అడ్డంకులు ఏమి వస్తున్నాయనేది మంత్రి గారు చెప్పాలని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ( జనగాం ) ః అధ్యక్షా, వివరాలు ఇవ్వడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరము ఎప్పుడూ లేదు, ఇప్పుడు కూడా లేదు. డిటైయిల్స్ అంటే ఇచ్చేవాడిని, ఇప్పుడు కూడా పంపిస్తాను. గౌరవ సభ్యులు నాణ్యత విషయంలో ఈ కో-ఆర్డినేషన్ సరిగా లేదనేది మరియు ఎంత సాంక్షన్ అయిందనే వివరాలు చెప్పమని అడగడం జరిగింది. ఫేస్-I లో జపానీస్ ఎయిడ్ తో రూ.580 కోట్ల 40 లక్షలతో 4 పనులు అవార్డు చేయబడ్డాయి. ఇందులో సీమెన్స్ జర్మనీ కంపెనీకి రూ.60కోట్లతో పని ఇవ్వడం జరిగింది, ఈ పని గత మాసమైన ఫిబ్రవరి 2012 లో పూర్తి చేయవలసి ఉంటే, కొన్ని అనివార్య కారాణాల వల్ల పూర్తి కాలేదు, కాని, జులై 2012 లో పూర్తి కావచ్చు అని చెబుతున్నాను. రెండవ కంట్రాక్టు అండర్ గ్రౌండ్ కేబుల్స్ రెండు, 222 కె.వి. లైన్స్, 25కిలో మీటర్లు తరువాత నాలుగు 132 కె.వి లైన్స్, 20 కిలో మీటర్ల మేరకు హిందూ ప్రాజెక్ట్ లిమిటెడ్, హైదరాబాద్ వారికి రూ.482కోట్ల 79 లక్షలతో ఇవ్వబడింది, దీని అగ్రిమెంట్ తేదిః17-09-2009 న జరిగింది, దీనిలో అడ్వాన్స్ పేమెంట్ ఒప్పందము మేరకు నవంబరు, 2009లో జరిగింది. దీనిని 18 మాసాల కాలంలో పూర్తి చేయాల్సిన అవసరం ఉంది, కాని కొంత ఆలస్యము జరగడం వల్ల ఈ సంవత్సరం జులై మాసానికి పూర్తి అవుతాయని తెలియజేస్తున్నాను. అలాగే గౌరవ సభ్యులు కో-ఆర్డినేషన్ లేదనే విషయం దృష్టికి తీసుకు వచ్చారు. మామూలుగా వ్యవస్థలో ఉన్న లోపాలు తెలియంది కాదు, అయినా కూడా ప్రభుత్వం అధికారులు వెంటబడి ఈ పనిని పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నారు. గతంలో ఈ హౌజ్‌లో ఇచ్చిన హామీ మేరకు ఈ కేబుల్ నిర్వహణను విజిలెన్స్ వారికి ఇవ్వమని చెప్పారు. అయితే సీనియర్ ఆఫీసర్లకు ఇచ్చి క్వాలిటీ విషయంలో లోటు పాట్లు లేకుండా చేయడం జరిగింది. ఆ రిపోర్టు కూడా హౌజ్‌లో పెట్టడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## STUDENTS IN ENGINEERING COLLEGES

LCQ No. 6370 (155)

Sri Potla Nageswar Rao
Sri Yalamanchili Venkata Babu
Sri Gangadhar Goud Vullolla,
MLC's

Will the Deputy Chief Minister be Pleased to State:

a) Whether there are sufficient students in Engineering, Polytechnic and PG Colleges;

b) Number of seats vacant in Counseling, Management & NRI quota in 2010-11 & 2011-12;

c) Particulars of Colleges or courses closed during the last 3 years; and

d) Whether fee has been reimbursed in full without dues?

**DEPUTY CHIEF MINISTER FOR HIGHER EDUCATION, TECHNICAL EDUCATION (SRI C. DAMODAR RAJA NARASIMHA)**

a) Yes Sir.

b) The details are placed on the table of the House as Annexure- I.

c) The details are placed on the table of the House as Annexure – II.

d) No sir. The details are placed on the table of the House as Annexure – III.

## ANNEXURE- I to LCQ NO: 6370 (2010-11)

| Programme | No.of Colleges | Total seats sanctioned | Category 'A' (counseling) | | | Category 'B' | | | Total Filled | Total Vacant | % Vacant |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | Seats | Filled | Vacant | Seats | Filled | Vacant | | | |
| **Engineering** | 705 | 269175 | 189484 | 151145 | 38339 | 79691 | 43058 | 36633 | 194203 | 74972 | 27.85 |
| **Polytechnic** | 221 | 62246 | 62246 | 51518 | 10728 | No category B seats in Polytechnics | | | 51518 | 10728 | 17.23 |
| **Post Graduation** | | | | | | | | | | | |
| a) M.Tech | 220 | 16279 | 10853 | 8342 | 2511 | 5426 | 3371 | 2055 | 11713 | 4566 | 28.05 |
| b) MBA | 937 | 78340 | 54838 | 44883 | 9955 | 23502 | 18432 | 5070 | 63315 | 15025 | 19.18 |
| c) M.Pharmacy | 98 | 4245 | 2972 | 2523 | 449 | 1273 | 954 | 319 | 3477 | 768 | 18.09 |
| d) MCA | 664 | 50148 | 35104 | 13046 | 22058 | 15044 | 2391 | 12653 | 15437 | 34711 | 69.22 |
| TOTAL PG courses | 1919 | 149012 | 103767 | 68794 | 34973 | 45245 | 25148 | 20097 | 93942 | 55070 | 36.96 |

Annexure-I Contd.

(2)

## ANNEXURE- I to LCQ NO: 6370

(2011-12)

| Programme | | No.of Colleges | Total seats sanctioned | Category 'A' (counseling) | | | Category 'B' | | | Total Filled | Total Vacant | % Vacant |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | Seats | Filled | Vacant | Seats | Filled | Vacant | | | |
| **Engineering** | | 707 | 306309 | 217407 | 134377 | 83030 | 88902 | 44450 | 44452 | 178827 | 127482 | 41.62 |
| **Polytechnic** | | 251 | 69201 | 69201 | 57272 | 11929 | No category B seats in Polytechnics | | | 57272 | 11929 | 17.24 |
| **Post Graduation** | | | | | | | | | | | | |
| a) | M.Tech | 357 | 23880 | 16142 | 11332 | 4810 | 7738 | 5416 | 2322 | 16748 | 7132 | 29.87 |
| b) | M.Pharmacy | 236 | 9077 | 6354 | 6136 | 218 | 2723 | 2587 | 136 | 8723 | 354 | 3.90 |
| c) | MBA | 943 | 92475 | 64733 | 41853 | 22880 | 27742 | 15635 | 12107 | 57488 | 34987 | 37.83 |
| d) | MCA | 638 | 47455 | 33219 | 9542 | 23677 | 14236 | 4783 | 9453 | 14325 | 33130 | 69.81 |
| TOTAL PG courses | | 2174 | 172887 | 120448 | 68863 | 51585 | 52439 | 28421 | 24018 | 97284 | 75603 | 43.73 |

| ANNEXURE - II to LCQ NO: 6370 | | |
|---|---|---|
| CLOSUE OF COURSES | | |
| ENGINEERING AND P.G.COLLEGES | | |
| **Year** | **Course** | **No.of Colleges where course is closed** |
| **2009-10** | IT | 87 |
| | Chemical | 2 |
| | EIE | 6 |
| | MCA | 2 |
| | MBA | 1 |
| | **TOTAL** | **98** |
| **2010-11** | CIVIL | 1 |
| | CSE | 1 |
| | EEE | 1 |
| | ICE | 1 |
| | IT | 9 |
| | MECH | 5 |
| | MCA | 23 |
| | MBA | 8 |
| | **TOTAL** | **49** |
| **2011-12** | BIO -TECH | 3 |
| | CHEM | 3 |
| | EIE | 2 |
| | IT | 21 |
| | M.Tech.- CAD / CAM | 1 |
| | M.Tech.- Embedded Systems | 2 |
| | M.Tech.- Image Processing | 1 |
| | MCA | 9 |
| | MBA | 1 |
| | **TOTAL** | **43** |
| **No colleges are completely closed by AICTE so far in last three years.** | | |

(M)

(4)

| ANNEXURE - III to LCQ NO: 6370 | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | The details of fee reimbursed for the year 2011-12 | | | Fin Fig in Rs. Crores |
| Course | No. of students applied | No. of applications verified | Total demand | Verified demand | Amount sanctioned | Balance to be sanctioned |
| Engineering | 410950 | 344370 | 1391.26 | 1001.98 | 371.87 | 630.11 |
| Polytechnic | 121351 | 74216 | 116.30 | 69.79 | 18.28 | 51.51 |
| PG Courses | 169503 | 98932 | 371.21 | 217.41 | 67.08 | 150.33 |
| MBA | 69058 | 49976 | 207.17 | 149.93 | 45.52 | 104.41 |
| MCA | 33214 | 29096 | 99.64 | 87.29 | 26.15 | 61.14 |
| Pharmacy | 36177 | 33526 | 109.25 | 101.49 | 40.50 | 60.99 |
| Total | 840253 | 630116 | 2294.83 | 1627.89 | 569.40 | 1058.49 |

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, మనము ఎప్పుడు ఈ సబ్జెక్ట్ వచ్చినా కూడా, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఉన్నటువంటి అరకొర వసతుల గురించి మాట్లాడుకుంటున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ఫీస్ రీఇంబర్స్‌మెంట్ ఇచ్చేటువంటి విషయంలో అకాడమిక్ ఇయర్ పూర్తి అయినప్పటికీ, మీరు 25 శాతం ఫీస్ రీఇంబర్స్‌మెంట్ ఇవ్వనటువంటి విషయం వాస్తవమేనా? కొత్త కళాశాలల మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ రిజల్యూషన్ చేసి AICTE కి పంపితే, దానిని పరిశీలిస్తోందని ఛైర్మన్ గారు రియాక్ట్ అయ్యారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకున్నటువంటి చర్యలు ఏమిటి? దానికి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చినటువంటి జవాబు మరియు తదుపరి తీసుకున్నటువంటి చర్యల గురించి వివరించమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజ నరసింహ (ఆందోల్ ) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినటువంటి రిపోర్టుని రేపు హౌస్‌లో పెడతాను. శాచ్యురేషన్ పద్ధతిలో 2008-09 లో ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ అనే కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది. 2008-09, 2009-10, 2010-11 కి సంబంధించి అన్ని ఎరియర్స్ కూడా క్లియర్ చేయడం జరిగింది. ఇకపోతే 2011-12కు సంబంధించి మొత్తం రూ.3600కోట్లు కావలసి ఉంది. ఇంజనీరింగ్‌కు సంబంధించి రూ.1620 కోట్లు కావలసి ఉంటే, సుమారు రూ.600కోట్లు క్లియర్ చేయడం జరిగింది. మిగతా రూ.1000కోట్లు వచ్చే రెండు, మూడు మాసాలలో క్లియర్ చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది. AICTE సంబంధించి కొత్త కాలేజీలు నియమించకుండా క్యాబినెట్ రిజల్యూషన్ ఏమన్నా పాస్ చేసారా? అని అడిగారు. అలాంటి

ఆలోచన ఏమి లేదు. కాని ముఖ్యమంత్రి గారు రెండవ సారి అనుమతి ఇవ్వకండని AICTE కి లేఖ వ్రాయడం జరిగింది. భవిషత్తులో కూడా కొత్త కాలేజీలు AICTE పరిధిలో ఉంటాయి. అనుమతి ఇచ్చేదంతా వారి పరిధిలో ఉంటుంది, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఏమి ఉండదు.

11.00 a.m

చైర్మన్ః ఇప్పుడు 11.00 గంటలైంది. Now, I am going to close the Question Hour. We will take tea break and come back for discussion on SC,ST Sub-Plan.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, సిగ్నేటరీస్ వరకు పరిమితం చేసే విధానం పెడితే బాగుంటుంది. అలా చేస్తే క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకోవచ్చు.

శ్రీ గంగాధర్ గౌడ్ ఉళ్లోళ్లః సార్, మేము కొత్తగా వచ్చాం, మాకు కూడా అవకాశం ఇవ్వాలి కదా!

చైర్మన్ః 11.00 గంటలకు అవకాశం ఇస్తారా?

శ్రీ గంగాధర్ గౌడ్ ఉళ్లోళ్ల ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, ప్రభుత్వం నియమించిన కమిటీ – నాలుగు జిల్లాలలో ఇంజినీరింగ్ కళాశాలలు జనాభా ప్రకారం తక్కువగా వున్నాయని చెప్పిన మాట వాస్తవమా? నిజామాబాదు జిల్లాలో 26 లక్షల జనాభా వుంటే 11 ఇంజినీరింగ్ కళాశాలలున్నాయి. ఆదిలాబాదు జిల్లాలో రెండు వున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో పది వున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో పది వున్నాయి. మా నిజామాబాదు జిల్లాలో 26 లక్షల జనాభా వుంది. ఇంకా పది కళాశాలలకు అర్హత వున్న నిజామాబాదు జిల్లాలో ముఖ్యంగా జెయన్‌టియు ఆధ్వర్యంలో ప్రభుత్వపరంగా ఏదైనా కాలేజీ మంజూరు చేయడానికి అవకాశం వుందా? దయచేసి తెలియజేయాలని మీద్వారా డెప్యూటీ సియం గారిని కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనర్సింహః సార్, ఇంతకు ముందు మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేశాను. ఈ త్రిసభ్య కమిటీ యొక్క సిఫారసులను రేప్పొద్దున హౌస్‌లో పెట్టబోతున్నాను. నిజామాబాదు, ఆదిలాబాదు జిల్లాలకు సంబంధించి ప్రభుత్వపరంగా జెయన్‌టియు ద్వారా ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలు స్థాపిస్తారా అని గతంలో గౌరవ సభ్యులు అడిగారు. వారి డిమాండు, కోరికను, ఆ ప్రాంతాల ప్రజల కోరికను ప్రభుత్వం ఎగ్జామిన్ చేసి తగు నిర్ణయం తీసుకుంటుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Question No. 5917 (156) is postponed at the request of the Member. Now, it is already 11.00 a.m., we will take a tea break. After the tea break, we will take up discussion on SC,ST Sub-Plan.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, టీ బ్రేక్ తర్వాత మిగిలిన క్వశ్చన్స్‌ను టేకప్ చేస్తామంటే ఫర్వా లేదు.

మిస్టర్ ఛైర్మన్ః టైము ఎక్కడ వుంది? యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్ మీద చర్చ వుంది.

శ్రీ దాడి వీరభద్రరావుః ఎలాగూ లంచ్ ఏర్పాటు చేశారు కదా సార్. ఇక రెండు రోజులు మాత్రమే మిగిలి వుంది. ఈ క్వశ్చన్స్ పూర్తి చేస్తే బాగుంటుంది.

ప్రశ్న నెం . 6469(157) ... సర్వశ్రీ దాడి వీరభద్రరావు, నిమ్మకాయల చినరాజప్ప, బొడ్డు భాస్కర రామా రావు-ఎంఎల్‌సి లు

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజే స్తారా?

అ) అనధీకృత స్వాధీనం క్రింద సింహాచలం దేవస్థానం భూములను క్రమబద్ధీకరించాలని ప్రతిపా దించడమయిందా?

ఆ) అయితే, భూముల వివరాలు, క్రమబద్ధీకరణ ప్రక్రియ స్థితి ఏమిటి?

ఇ) మిగిలిన దేవాలయ భూములను పరిరక్షిస్తూ, అర్హత గల ఆక్రమణలను క్రమబద్ధీకరించాలనే దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్య ఏమిటి?

దేవాదాయ శాఖ మంత్రి ( శ్రీ సి. రామచంద్రయ్య)

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) దేవాలయాల భూముల విక్రయాన్ని నిషేధిస్తూ 07-06-2005 తేదీ గల డబ్ల్యు.పి.నెం .11812/2005 లో డబ్ల్యు.పి.ఎం .పి.నెం .15065/2005 లో గౌరవ హైకోర్టు మధ్యంతర స్టే ఉత్తర్వులను మంజూరు చేసింది. శ్రీ జి. ప్రభాకరాచార్యులు దాఖలు చేసిన పిల్‌లో తదుపరి ఆదే శాలు వెలువడే వరకు గౌరవ హైకోర్టు అనుమతి లేకుండా దేవాదాయ చట్టంలోని 89వ విభాగం క్రింద ఎటువంటి 'రాజీ' ని వర్తింప చేయరాదు. సింహాచలం భూమి ఆక్రమణకు సంబంధించి విశాఖపట్నం జిల్లా కలెక్టరు, విశాఖపట్నం జివియంసి కమీషనరు, ఉడా వైస్ ఛైర్మన్, విశాఖ పట్నం జాయింట్ కలెక్టర్, సింహాచలం దేవాలయం కార్యనిర్వాహక అధికారితో ఒక కమిటీని ఏర్పాటు చేయడమయింది. నివేదిక అందవలసి వుంది.

ఆక్రమణల నుండి మిగిలిన భూములను పరిరక్షించడానికి ఈ క్రింది చర్యలను తీసుకోవడమయింది.

i) దేవస్థానం ఒక సహాయ కార్యనిర్వాహక అధికారి, ఇద్దరు సూపరింటెండెంట్లు, 50మంది సెక్యూరిటీ గార్డులతో ఒక డెప్యూటీ కలెక్టర్ అధ్యక్షతన దేవస్థానం ఒక భూపరిరక్షణ విభాగాన్ని ఏర్పాటు చేసింది. దేవాలయాల భూములను నిశితంగా పర్యవేక్షించడానికి మూడు జీపులను వారికి సమకూర్చడమయింది.

ii) దేవాలయ భూముల రిజిస్ట్రేషన్‌ను తగు విధంగా నిషేధిస్తూ, రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఎ(1)(సి) విభాగం క్రింద దేవాలయాల భూములను నోటిఫై చేయడమయింది.

iii) దేవాలయాల భూములలో ప్రధానమైన, ఆక్రమణకు ఆస్కారం గల ప్రదేశాలలో నోటీసు బోర్డులను ఏర్పాటు చేయడమయింది.

శ్రీ దాడి వీరభద్రరావు ( స్థానిక సంస్థలు ) : సార్, చాలా కాలంగా పెండింగులో ఉన్నటువంటి సమస్య ఇది. ఇదే సభలోనే తమరు కూడా ఈ అంశంపై చర్చను ఎలౌ చేశారు. అప్పుడు కూడా ఈ స్థలాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. చాలా కాలంగా ఒక వంద సంవత్సరాల నుంచి వాళ్లు ఆ భూములను అనుభవిస్తున్నారు. తర్వాత వాటిని వాళ్లు కొనుక్కున్నారు. కొనుక్కుని ఎంజాయ్ చేస్తున్నారు. అది వాళ్లకు fore-fathers నుంచి వచ్చిన ల్యాండు. అవి వాళ్ల సొంత భూములు కాదు, జరాయితీ భూములు కాదని ఎండోమెంట్స్ డిపార్టుమెంటుకు రైత్వారీ పట్టా ఇవ్వడం జరిగింది. రైత్వారీ పట్టా ఇచ్చారు కాబట్టి అక్కడ అప్పటి వరకు ఎవరైతే కన్‌స్ట్రక్షన్స్ చేసుకున్నారో, ఎవరైతే ఎంజాయిమెంటులో వున్నారో అటువంటి రెసిడెంట్స్‌కు, రైతులకు రెగ్యులరైజ్ చేయాలని గవర్నమెంటు గతంలో డెసిషన్ తీసుకోవడం జరిగింది. దాని మీద అనేక రకాలుగా కోర్టు లావాదేవీలు కూడా జరిగాయి. ఇంతవరకు 2485 పర్సన్స్‌కు రెగ్యులరైజ్ చేయడం జరిగింది. వెయ్యి వరకు అప్లికేషన్స్ పెండింగులో వున్నాయి. రూ.15కోట్లు ఇప్పటి వరకు చెల్లించారు. దాన్ని ఎవ్వరూ ఎవిక్ట్ చేయలేరు. రమారమి 13వేల స్ట్రక్చర్స్ వున్నాయి. దీన్ని ఎవిక్ట్ చేయడం సాధ్యం కాదు. ఇవన్నీ వంద ఏళ్ల నుంచి వుంటున్న ఇళ్లు/నివాస గృహాలు. కమర్షియల్‌గా వున్నవి చాలా తక్కువ. 70శాతం, 100శాతం చొప్పున కంపెన్సేషన్ చెల్లిస్తే వాళ్లకు రెగ్యులరైజేషన్ జరుగుతుందని గతంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాని మీద కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది, దీన్ని ఆక్షన్ వేయాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. Without the permission of the Hon'ble High Court, ఏ నిర్ణయం తీసుకోకూడదని హైకోర్టు వాళ్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఎందుకంటే ఓపెన్ ఆక్షన్ వేయాలని వాళ్లు చెప్పారు. అయితే ఓపెన్ ఆక్షన్ జరపడం సాధ్యం కాదు. ఇంత ల్యాండ్ వున్న దేవుడు రాష్ట్రంలో ఎక్కడా లేడు. Richest temple, richest God. కానీ ధూప, దీప నైవేద్యానికే ఇబ్బంది పడే పరిస్థితి ఈరోజుంది. వాళ్లకు డబ్బు రావడం లేదు. ఈ రెగ్యులరై

జేషన్ చేస్తే దేవస్థానానికి వెయ్యి కోట్లు రావడం జరుగుతుంది. ఆ డబ్బును ఎందుకు వదులుకోవాలి? ఆక్యుపై చేసుకున్న వాళ్లు ఎలాగూ ఆ మొత్తాన్ని free of cost enjoy చేస్తున్నారు. ఆ రకంగా గవర్న మెంటు తీసుకోవాలి. ఏదో లిటిగేషన్ పెట్టి దాన్ని ఆపేస్తే ప్రయోజనం వుండదు. వాళ్లను అక్కడి నుంచి తొలగించలేం, లీజుకు ఇవ్వడానికి అవకాశం లేదు. వాళ్లకు లీజు acceptable కాదు. ఉన్న దాన్ని తొల గించలేము కాబట్టి వాళ్లందరికీ రెగ్యులరైజ్ చేయడానికి మీరు చర్యలు తీసుకోండి. హైకోర్టు పర్మిషన్ కోసం మీరు అప్లై చేయాలి. మీరు ఆల్‌రెడీ ఇంప్లీడ్ అయ్యారు. దానికి అడ్వాన్స్ పిటిషన్ పెట్టించి, హైకో ర్టులో పర్మిషన్ తీసుకోండి. కనీసం వెయ్యి గజాల లోపు వున్న నివాస గృహాలు ఏవైతే ఉన్నాయో, లేక కమ ర్షియల్ కన్‌స్ట్రక్షన్స్ ఏవైతే వున్నాయో వాళ్లందరికీ రెగ్యులరైజ్ చేయడం కోసం మీరు హైకోర్టు నుంచి పర్మి షన్ తీసుకుంటారా?

రెండోదేమంటే – అంతకు మంచి ఖాళీ స్థలాలున్నాయి. చాలా వరకు అవి రైతుల చేతుల్లో లేవు. మిగిలిన స్థలాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఇంటర్‌ఫియర్ అయిపోయారు. రైతుల తాలూకు పేర్ల మీద బినామీ ట్రాన్సాక్షన్స్ చేసి వాళ్లు ఆ ల్యాండ్ ఓనర్స్ అయిపోతున్నారు, వాళ్లందరూ కూడా ఇప్పుడు కోర్టులో ఇంప్లీడ్ అయ్యే పరిస్థితి వుంది కాబట్టి వాటిని రెగ్యులరైజ్ చేయమని మేము అనడం లేదు. ఖాళీ స్థలాలు ఏవైతే వున్నాయో వాటిని దేవస్థానానికే ఉంచండి. అవసరమైతే దేవస్థానం నుంచి ఆక్షన్ వేయండి, లేదంటే వాటిని లీజుకు ఇవ్వండి. ఖాళీ స్థలాలను రెగ్యులరైజ్ చేయమని అనడం లేదు. ఏవైతే కన్‌స్ట్రక్షన్స్, ఇళ్లు వున్నాయో వాటిని రెగ్యులరైజ్ చేయడానికి ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య ( అసెంబ్లీ ): సార్, అపోజిషన్ లీడర్ గారు ఇచ్చిన narrationలోనే ఆన్సర్స్ వున్నాయి. The Government is fully sympathetic towards the encroachments more especially the persons who occupied 100 and 200 Sq. Yards for construction. The Government has already initiated one effort and they have succeeded in regularizing 2,485 persons and they have got their occupations and the Devasthanam has got revenue around Rs.50 Crores. But, there was a cut of date up to 30th April, 2004, those who can apply and they were entitled to get it and after the cut of date the department has not regularized. Even on the cut of date 719 applications were still pending. They were not paid the amount and the department had said that they were not eligible for regularization. Around 12,149 structures are there which has occupied 419 acres of land. Sir, the Government has got its own constraints. In this connection, I want to bring to the notice of the august House that the Temple lands are not the Government lands. The Temple lands are the private properties that have been endowed with a focus. The Temple lands which has been endowed with a purpose. So, the main objective of the endowed the Government to ensure that those objectives are achieved. But, here the Leader of Opposition has stated that there is no possibility of getting evicted. This is a naked proof. Unfortunately, one PIL ( Public Interest Litigation) has been filed in the matter and the Hon'ble Court has imposed ban on alienation of the property. They said that without permission of the Court you cannot do it. Still if you want to do, do it in a public auction. So, these all are constraints the Government is facing. But, the Government had filed a Writ Petition in the Hon'ble High Court. It was partly heard and

the same was pending in the Court. Most probably, in the next month the Judgment in the matter may likely to be delivered. Here, I want to make it very clear that the vacant lands at any point of time are not going to be regularized.

ఉ.11.10

ఏ స్థలంలో అయితే, స్ట్రక్చర్స్‌ని ఎరెక్ట్ చేశారో, ఆ స్థలాన్ని మాత్రమే మేము రెగ్యులరైజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. సాధారణంగా, దేవాలయాల భూములు ఇచ్చేయండి అంటున్నారు, కానీ అవి ప్రభుత్వ భూములు కావు సార్. దయచేసి నేను అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నాను....

శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు ః మరి అవి ప్రైవేటు భూములు కూడా కాదు కదా! ప్రైవేటు భూములు అనే పదం కూడా కరక్ట్ కాదు.

SRI C. RAMACHANDRAIAH: When it is not a Government land, as a layman I feel it is a private land. The Government is a regulator. We have to ensure that the objectives are achieved.

SRI K.S. LAXMAN RAO: Totally wrong.......

శ్రీ సి. రామచంద్రయ్య ః ఎవరైనా, ఒక ప్రాపర్టీని దేవస్థానానికి గానీ, బీద పిల్లలు చదువుకోవడానికి ఇచ్చినప్పుడు, ఆ పర్పస్ సర్వ్ అయ్యేలా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిది.

MR. CHAIRMAN: Hon'ble High Court Stay is there against the alienation of the property.

SRI C. RAMACHANDRAIAH: Chairman Sir, the Hon'ble High Court of Andhra Pradesh is against the alienation of the property. Even for the public purposes we should get the consent of the Hon'ble Court. If at all, the Department wants to dispose of the land it has to be made by an open auction. It will not be possible for regularization of the structure, which were already erected. So, we are fully sympathetic in the matter and the Leader of Opposition also suggested in the matter. We are also pursuing the matter Legally. We will get it vacated.

శ్రీ దాడి వీరభద్రరావు ః అక్కడ ఉన్నటువంటి వారు ఆందోళన చేసి సుమారు మూడు రోజులపాటు నిరాహార దీక్ష చేయడం జరిగింది. అప్పుడు ఈ సభలో కూడా నేను ప్రస్తావించడం జరిగింది. సంబంధిత జిల్లా మంత్రిగారు కూడా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఒకసారి మంత్రిగారు ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తవగానే, సింహాచల దేవస్థానం భూముల వద్దకు వచ్చి బాధితులతో సంప్రదింపులు చేసి, వారికి సరైన న్యాయం చేయడానికి ముందుకు రావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, మరో విషయమేమంటే – దేవాదాయ భూముల విషయంలో కార్యనిర్వహణాధికారి సెలవులో ఉండగా, అసిస్టెంట్ ఈ.వో. ఆథరైజేషన్ తీసుకొని మొత్తం 15 ఎకరాల స్థలాన్ని సొసైటీ పేరుతో

ఎవరెవరికో  అమ్మేయడం జరిగింది. ఆ స్థలాలు కొనుక్కున్న వారు నిజంగా దేవస్థానం ఉద్యోగులు కూడా కారు.  దానిమీద ఏ విధమైన చర్యలు తీసుకుంటారని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం వాస్తవమే.  రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ అధికారి సెలవులో ఉన్నప్పుడు, ఇన్‌ఛార్జి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తనకు ఇష్టం వచ్చినట్లు అలాట్‌మెంట్స్ చేయడం జరిగింది. దానిమీద  నోటీసులను జారీ చేశాము. We are trying to recover those lands.  If my visit serves the purpose, definitely I will visit that area along with the Officers concerned.

శ్రీ కె. ఆర్. ఆమోస్ః  ఈ ల్యాండ్ కి సంబంధించిన అంశం ట్రిబ్యునల్‌లో పెండింగ్‌లో  ఉన్నది. మంత్రిగారి రిక్వెస్ట్ మేరకు దానిని పోస్ట్‌పోన్ చేయడం జరిగింది.  ఆ విషయమై వారు స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నారు.  ఈ రెండు రోజులలో ఎప్పుడైనా ఈ సభలో చర్చకు తీసుకువస్తే బాగుంటుందని తమద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్యః  ఎల్లుండి స్టేట్‌మెంట్ చేస్తాము సార్.

## హోటళ్లలో సర్వీసు ఛార్జీలపై వ్యాట్

ప్రశ్న నెం. 6299(158)

శ్రీ డి. రాజేశ్వర  రావు, ఎం.ఎల్.సి

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) రాష్ట్రంలోని అనేక హోటళ్లు ముఖ్యంగా హైదరాబాదులోని స్టార్ హోటళ్లు కస్టమర్ల నుండి ఆహార పదార్థాలపై సర్వీసు ఛార్జీలను వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) సర్వీసు ఛార్జీలపై కూడా వ్యాట్‌ను విధించిన విషయం వాస్తవమేనా;

ఇ)అయితే, అందుకు గల కారణాలేమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి  తరపున  రోడ్లు మరియు భవనాల శాఖామాత్యులు ః

(శ్రీ ధర్మాన ప్రసాదరావు )

అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) సర్వీసు ఛార్జీలతోపాటు ఆహార పదార్థాల విక్రయ ధరను విక్రయ బిల్లులో వేసినట్లయితే, వాటికి ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టంలోని 2 (29) విభాగంతో పాటు 4 (9) విభాగం క్రింద వ్యాట్‌ను విధించడమవుతున్నది.

శ్రీ డి. రాజేశ్వర రావు ః అధ్యక్షా, హైదరాబాదులో రోడ్ నెం.12, ఓరిస్ హోటల్‌లో నేను ఒక బిల్లు చేయడం జరిగింది. అందులో సర్వీస్ ఛార్జి కట్టడం జరిగింది. సాధారణంగా ఎవరైనా హోటల్‌కు వెళ్లగానే ఒక మెనూ కార్డు ఇస్తారు. దానిమీద ఆయా పదార్థాలకు సంబంధించిన రేట్లు కూడా ఉంటాయి. ఆ వ్యక్తి జేబులో డబ్బులు ఉన్నదాన్ని బట్టి , ఆ కార్డు మీద ఉన్న రేట్లను బట్టి డబ్బులు కట్టడం జరుగుతుంది. అయితే, మనం ఇచ్చిన టిప్ ను కూడా వారు బిల్లులో వేసే అధికారం ఎక్కడున్నది. ఆహార పదార్థాలపై ఉన్న రేటు కట్టడానికి వీలవుతుంది కానీ, టిప్ మీద కూడా వ్యాట్ వేశారు. ఈ విధంగా చేస్తే సామాన్యులు ఎలా బ్రతకాలి. కాబట్టి, వారిమీద చర్యలు తీసుకోవాలి.

శ్రీ ధర్మాన ప్రసాద రావు ( శ్రీకాకుళం ) ః ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టం సెక్షన్ 2(39) ప్రకారం టాక్సబుల్ టర్నోవర్ అంటే పన్ను పరిధిలోకి వచ్చే వస్తువుల అమ్మకం ధరలని నిర్వచనం. పై చట్టం లోని సెక్షన్ 2 (29) ప్రకారం అమ్మకం ధర అంటే సేల్ బిల్లులో చూపించిన మొత్తం అని అర్థం. అందులో కొనుగోలు దారుల నుండి వసూలు చేసిన అన్ని మొత్తాలు చేరతాయి. దీనికి మినహాయింపులు లేక ధరల నుండి తగ్గించిన ఇతర డిస్కౌంట్లు, కొనుగోలు చేసినతరువాత వాపసు చేయబడిన వస్తువుల ధరను కొనుగోలుదారులు చెల్లించిన సందర్భంలోనే అది ఎక్స్‌క్లూడ్ చేయబడుతుంది తప్ప సర్వీసు ఛార్జి ఈ మినహాయింపు పరిధిలోనికి రాదు. బిల్లులో చూపించి, మొత్తంలో ఏదైతే చూపిస్తారో, అది అంతా టాక్స్ పరిధిలోకి వస్తుంది. సర్వీసు ఛార్జిమీద పన్ను వేయడం జరుగుతుంది గనక దానిని కలెక్ట్ చేయడం జరుగుతుంది. చట్టం ఈ విధంగా చెబుతోంది. సర్వీస్ ఛార్జికి మినహాయింపును ఇచ్చినట్లయితే, సర్వీసు ఛార్జి ఎక్కువ చూపించి, వస్తువు ఖరీదును తక్కువ చూపిస్తారు. తద్వారా పన్నును అవాయిడ్ చేసే పరిస్థితులు వస్తాయి. అందుకని, ఇటువంటి స్కోప్ ఉండకూడదని, చట్టంలో ఈ విధంగా పెట్టడం జరిగింది.

శ్రీ డి. రాజేశ్వరరావు ః సర్వీసు ఛార్జి వేయడంలోనూ, దానిపై వ్యాట్ వేయడంలోనూ అభ్యంతరం లేదు. కానీ, టిప్ ఇచ్చినప్పుడు ..... నా దగ్గర బిల్లు ఉంది సార్..... (తమ వద్ద ఉన్న బిల్లును చూపించారు.)

మిస్టర్ ఛైర్మన్ః టిప్ మీరు ఎంతిస్తే అంత ఉంటుంది కదా!

శ్రీ డి. రాజేశ్వరరావుః టిప్ ఇవ్వడమనేది మా ఇష్టమే కదా సార్. రెండు రూపాయలు గానీ, అయిదు రూపాయలు గానీ, పది రూపాయలు గానీ ఎంతైనా ఇవ్వచ్చు. దానిమీద పది శాతం టాక్స్ ఎలా వేస్తారు?

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః సార్, చట్టం చెబుతున్నదేమంటే - బిల్లులో చూపించిన సొమ్ముకు, టోటల్ మీద టాక్స్ ఉంటుంది. అది వెల్ఫేర్ ఫండ్ గానీ, సర్వీసు టాక్స్ గానీ ఏదైనా సరే. బిల్లు టోటల్ మీద టాక్స్ ఉంటుంది. ఈ విషయంలో వినియోగదారులు ప్రశ్నించాలని నేను కోరుతున్నాను. టిప్ ఇవ్వడమనేది మా ఇష్టం అని హోటల్ వారిని ప్రశ్నించాలి.

మిస్టర్ ఛైర్మన్ ః అది బిల్లులో ఇన్‌క్లూడ్ కాదు కదా!

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః బిల్లులో ఇన్‌క్లూడ్ అయితే, టాక్స్ కలెక్ట్ చేస్తారు. దానికి నేను బాధ్యుడిని కాను, హోటల్ వాళ్లు చేయాలి. వినియోగదారులు ప్రశ్నించాలి.

(ప్రతిపక్ష సభ్యుల వైపు నుండి అంతరాయం)

(సభ్యులు శ్రీ డి. రాజేశ్వర రావు బిల్లును ప్రధాన ప్రతిపక్ష నేతకు గౌరవ ఛైర్మన్ అమమతితో పంపించారు.)

శ్రీ బి. మోహన్ రెడ్డి ః టిప్ అనేది అనధికారం కాబట్టి, బిల్లులో రావడానికి వీలు లేదు. దానిని ప్రశ్నించాలి.

శ్రీ దాడి వీరభద్రరావు ః గౌరవ సభ్యులు నాకు ఈ రశీదు పంపించారు. ఇందులో బిల్లు అమౌంట్ అని ఇచ్చారు. ఏదో సమోసా, కాఫీ అని వ్రాసి బిల్లు మొత్తం వేశారు. సర్వీసు టాక్సు మరియు వ్యాట్ అని వేశారు. అవి కాకుండా ఎస్-ఛార్జెస్ అని పది శాతం వేశారు. సర్వీసు టాక్సు వేరే ఉంది. ఈ ఎస్-ఛార్జి అనేది ఏమిటి? మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. Is he authorized to collect such charges ?

మిస్టర్ ఛైర్మన్ ః సర్వీసు ఛార్జి వేరు, టిప్ వేరు కదా!

శ్రీ దాడి వీరభద్రరావు ః ఎస్ -ఛార్జి అనేది ఏమిటి? దానిని ఆ విధంగా వసూలు చేయడానికి ఏ చట్టంలో అనుమతించారు?

(బిల్లును ప్రధాన ప్రతిపక్ష నేత వద్ద నుండి గౌరవ ఛైర్మన్ అనుమతితో శ్రీ ధర్మాన ప్రసాదరావు గారి వద్దకు పంపడమైనది.)

ఉ. 11.20

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి బిల్లు మొత్తం మీద టాక్స్ చెల్లించాలని చట్టం చెబుతుంది. ఈ బిల్లులో హోటల్ వారు కలెక్ట్ చేసినవి, సర్వీస్ ఛార్జ్ ఒకటి, సర్వీస్ టాక్స్ మరొకటి. ఎస్.ఛార్జెస్ అంటే సర్వీస్ ఛార్జెస్ అని అర్థం. సర్వీస్ ఛార్జెస్ అనే ప్రొవిజన్ ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, సర్వీస్ గురించి బిల్లులో రెండు టాక్సెస్ ఎలా వేస్తారు?

మిస్టర్ ఛైర్మన్ : ఈ బిల్లులో సర్వీస్‌కి సంబంధించి రెండు ఐటెమ్స్ ఉన్నాయి. సర్వీస్ ఛార్జెస్ వేశారు, సర్వీస్ టాక్స్ వేశారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఆ విధంగా వేస్తే, మేము ఆ హోటల్ వారినుంచి ఆ రెండింటిపై పన్ను మాత్రం కలెక్ట్ చేస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, సర్వీస్ టాక్స్ మరియు వాల్యూ యాడెడ్ టాక్స్ రెండూ కేంద్ర ప్రభుత్వ పరిధిలోనివి. ఈ రెండింటినీ వారు వసూలు చేస్తున్నారు. మళ్లీ ఎస్. ఛార్జెస్ వేయడానికి ఏ చట్టం దీనికి అనుమతినిస్తుంది ? మనం అది సర్వీస్ ఛార్జెస్ అని అనుకుంటున్నాము కానీ వారి ఉద్దేశ్యం ఏమిటో తెలియదు.

శ్రీ డి. రాజేశ్వర రావు : అధ్యక్షా, నేను ఆ హోటల్ వారిని, స్టాఫ్‌ను పిలిచి ఎస్.ఛార్జెస్ అంటే ఏమిటని అడిగాను. ఈ 10% సర్వీస్ ఛార్జ్‌ను స్టాఫంతా కలసి పంచుకుంటామని, ఉదాహరణకు అది టిప్ అని అనుకోండని నాకు చెప్పారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, టిప్ అయినా సరే బిల్లులో ఉంటే హోటల్ వారి వద్ద నుంచి టిప్ మీద కూడా పన్నును మేము వసూలు చేస్తాం.

(సభలో నవ్వులు)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారు ప్రభుత్వం తరపున చక్కగా మాట్లాడుతున్నారు. మీరు ఏమైనా మీ యిష్టం వచ్చినట్లు వినియోగదారుల నుంచి వసూలు చేసుకోండి, మాకు మాత్రం వాటిపై పన్ను చెల్లించండని చెబుతున్నారు. అటువంటి అన్‌ఆథరైజ్‌డ్ ఛార్జెస్ వసూలు చేయడానికి

వీల్లేదు. తప్పకుండా ఇటువంటి వాటిపై చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, హోటళ్లలో డీవియేషన్స్ జరుగుతున్నాయి, వినియోగదారులనుంచి దోపిడీ జరుగుతుందనే ప్రశ్నను సభ్యులు శ్రీ డి. రాజేశ్వర రావు వేయడం జరిగింది. డీవియేషన్స్ లేకుండా, వినియోగదారుల నుంచి దోపిడీ జరగకుండా ఒక మానిటరింగ్ వ్యవస్థ మరియు రెగ్యులరైజేడ్ వ్యవస్థను నియమించవలసిందిగా మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, అందరికీ ఆమోదయోగ్యమైన ఒక చట్టాన్ని ప్రభుత్వం తీసుకురాగలదు. కానీ, ప్రతి సందర్భంలోనూ వినియోగదారుడు చైతన్యవంతంగా ఉండాలి. సర్వీస్ ఛార్జెస్ వేయడమనేది, వేశాక చెల్లించడమనేది నిజంగా తప్పు. ఈ విషయంలో కమర్షియల్ టాక్సెస్ డిపార్టుమెంట్ కంట్రోల్ చేయడానికి వారికి అధికారం లేదు. ఇటువంటివి వినియోగదారులు చేయాలి. విజిలెన్సు డిపార్టుమెంటుకు కూడా వినియోగదారులు తెలియజేయవచ్చు. కానీ బిల్లు మొత్తం మీద టాక్సును వసూలు చేయాలని చట్టం చెబుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారూ, ఈ విషయాన్ని మీరు పరిశీలించండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ( అసెంబ్లీ ): అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన విషయంలో ఒక విషయం గమనించాలి. వ్యాట్ అనేది వ్యాపారస్థులకు సంబంధించిందని అనుకుంటున్నారు. కానీ వినియోగదారులకు నష్టం వస్తుందని మనం ఎప్పటినుంచో చెప్పుకుంటున్నాము. రెండవది, మంత్రిగారు చెప్పిన సమాధానంలో వారు హోటల్ యాజమాన్యానికి అనుకూలంగా చెబుతున్నారా లేక మంత్రిగా చెబుతున్నారా లేక కమర్షియల్ ఆఫీసర్‌గా చెబుతున్నారో అర్థం కావడం లేదు.

మరొక విషయం, బార్ మరియు రెస్టారెంట్లలో టాక్స్‌లు ఎక్కువగా పెంచడం జరిగింది. టాక్స్‌లు పెంచడం వల్ల వినియోగదారులకు బిల్లు ఎక్కువ వస్తుంది. బిల్లు ఎక్కువ అవడం వల్ల వినియోగదారులకు మరియు ప్రజలకు నష్టం ఎక్కువగా వస్తుంది. మహిళల జీవితాలు కూడా నాశనమవుతున్నాయి. మంత్రిగారు వ్యాపారస్థులపై పన్ను విధిస్తున్నామని అనుకుంటున్నారు. కానీ ప్రజలపై పన్నులు ఎక్కువ వేస్తున్నారనే విషయాన్ని గమనించాలి.

MR. CHAIRMAN: Question No.159. Balasubramanyam Garu, please put your question.

## ఉద్యోగులకు హెల్త్ కార్డ్ పథకం

ప్రశ్న నెం.6093 (159)

శ్రీ బాలసుబ్రమణ్యం విటపు, డా. ఎం. గేయానంద్, ఎల్లారెడ్డి శివరామి రెడ్డి, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఈ) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆరోగ్య కార్డు పథకాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం అంగీకరించిందా ;

ఉ) సదరు పథకాన్ని స్థానిక సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు విస్తరింపజేయడమవుతుందా ;

ఊ) వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్టు / ఔట్ సోర్సింగ్ / తాత్కాలిక ప్రాతిపదికపై పని చేస్తున్న ఉద్యోగులను కూడా ఈ పథకంలో చేర్చడమవుతుందా ;

ఎ) సదరు పథకాన్ని అమలు పరచడంలో జాప్యానికి గల కారణాలేమిటి ?

గౌరవనీయులైన వెద్య విద్య, ఆరోగ్య శ్రీ శాఖ మంత్రిగారు **(శ్రీ కొండ్రు మురళీ మోహన్)**

ఈ) అవునండీ.

అ), ఇ), ఈ) జారీ చేసే "గుర్తింపు కార్డుల" స్వభావంతోపాటు సదరు పథకాన్ని అమలు చేయడానికి సంబంధించిన వర్తింపు పరిధి, ఇతర విధివిధానాలను రూపొందించేందుకు ఒక రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయడమయింది. ఈ విషయాన్ని చురుకుగా పరిశీలించడమవుతున్నది.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు చాలా ముఖ్యమైనవి. నిజానికి ఈ విషయంలో జాప్యం ఎందుకు జరుగుతుందని మేము ప్రశ్న అడిగాము. కమిటీ వేయడం వల్ల జాప్యం జరుగుతుందని మంత్రిగారు తమ సమాధానంలో చెప్పారు. ఈ కమిటీ ఎన్ని సార్లు సమావేశమయింది, ఎప్పటిలోగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీ చేస్తా రో స్పష్టంగా చెప్పండి. అదే విధంగా ఎయిడెడ్ స్కూళ్లలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వమే వేతనాలు యిస్తుంది కాబట్టి వాళ్లకు కూడా హెల్త్ కార్డులు జారీ చేయడానికి ప్రభుత్వం ఆలోచించాలి. కమిటీకి సంబంధించిన విషయాలను చెబుతూ ఎప్పటిలోగా ఈ విషయాన్ని సెటిల్ చేస్తారో తెలియజేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళి మోహన్ : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మెడికల్ రీఎంబర్స్‌మెంట్ ముందు నుంచి అందుబాటులో ఉంది. మూడు మాసాల నుంచి ఆరు మాసాలలోపు రాష్ట్ర ప్రభుత్వ

ఉద్యోగులకు మెడికల్ రీఎంబర్స్‌మెంట్ చెల్లించడం జరుగుతుంది. ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన తరువాత ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మరియు వారి కుటుంబ సభ్యులకు, అటువంటి కార్డులు కావాలని అడగడం జరిగింది. కాష్‌లెస్ పద్ధతి పెట్టాలని వారు అడగడం, హెల్త్ కార్డులగురించి విధివిధానాలు తయారుచేయడానికి టెక్నికల్ కమిటీని నియమించడం జరిగింది. కమీషనర్, కుటుంబ సంకేమశాఖ వారి ఆధ్వర్యంలో ఈ టెక్నికల్ కమిటీ రిపోర్టు యిచ్చిన తరువాత ఒక స్టేట్ లెవల్ కమిటీని నియమించడం జరిగింది. తేది 22.11.2010 నాడు మరియు తేది 19.01.2012 నాడు ఈ కమిటీ ఇప్పటికే రెండు సార్లు సమావేశమవడం జరిగింది. కమిటీ అన్ని విషయాలు చర్చించిన తరువాత దీనిని విస్తరించి పెన్షనర్లు, గెజిటెడ్ అధికారులు, ప్రతినిధుల వరకూ ఎవరినీ తీసుకోవాలో ఈ కమిటీలో ఏ నిర్ణయం తీసుకోవడం జరిగింది 19.01.2012 నాడు జరిగిన స్టేట్ లెవల్ కమిటీ సమావేశంలో ఆరోగ్య శ్రీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి స్కీముకు సంబంధించిన వివరాలను సభ్యుల ముందుంచడం జరిగింది. సభ్యుల సలహాలు ఆహ్వానించడం ఇదే సమయంలో ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించడం జరిగాయి. డైరక్టర్ ఆఫ్ ట్రెజరీ అక్కౌంట్స్ ఉద్యోగులకు సంబంధించిన ఫొటోలు మరియు అడ్రస్‌లు సేకరించడం జరిగింది. ఇప్పటికే స్టేట్ లెవల్ కమిటీ తీసుకున్న నిర్ణయం ప్రకారం హెల్త్‌కార్డులకు సంబంధించిన అన్ని పూర్తి వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలని వారిని ఆదేశించడం జరిగింది. ఈ మొత్తం ప్రక్రియను నాలుగు మాసాలలో పూర్తి చేస్తామని సి.ఇ.వొ. ఆరోగ్య శ్రీ స్టేట్ లెవల్ కమిటీ తరపున చెప్పడం జరిగింది. పూర్తి వివరాలన్నీ వస్తే గానీ దీనిని పూర్తి చేయడం జరగదు కాబట్టి ఖచ్చితంగా సభ్యులు అడిగిన విధంగా హెల్త్ కార్డుల జారీ ప్రక్రియను మూడు, నాలుగు నెలల లోగా పూర్తి చేస్తామని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

కాంట్రాక్టు మరియు అవుట్‌సోర్సింగు, తాత్కాలిక ఉద్యోగులు ఇ.ఎస్.ఐ.లో కవర్ అవుతారు. వారిని కూడా హెల్త్ కార్డుల జారీ ప్రక్రియలోకి తీసుకోవడం జరుగుతుంది. ఎయిడెడ్ మరియు స్థానిక సంస్థల సిబ్బందికి కూడా జి.వో.నెం.72 వర్తిస్తుంది. వారికి పెద్ద సమస్యేమీ లేదు. ఏదైనా సమస్య ఉంటే దానిని మా దృష్టి కి తీసుకువస్తే తప్పకుండా మళ్లీ సమావేశం జరిపి నిర్ణయం తగిన చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ 11.30

MR. CHAIRMAN: Question No.160. Sri Rayapati Srinivas, put your question.

## గుంటూరు నుండి ఒంగోలుకు హైవే రోడ్డు

ప్రశ్న నెం.6400 (160)

సర్వశ్రీ డా. రాయపాటి శ్రీనివాస్, కె.ఎస్. లక్ష్మణ్‌రావు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఏ) గుంటూరు నుండి పత్తిపాడు, పర్చూరు, ఇంకొల్లు మార్గాన ఒంగోలుకు వెళ్లే పాత మద్రాస్ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

ఐ) అయితే, ఎప్పటిలోగా పనులను ప్రారంభించడమవుతుంది ?

**(సమాధానం)**

**గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి**
**(శ్రీ ధర్మాన ప్రసాదరావు)**

అ) లేదండీ. పాత మద్రాసు ఎన్.హెచ్ 214-ఎ లోని గుంటూరు నుండి ఒంగోలు దిగమద్రు నుండి ఒంగోలు వరకు గల రోడ్డు, ఓవర్ లాప్ అయిన భాగానికి సంబంధించినది కాదు. ఎన్.హెచ్ 214-ఎ రోడ్డులోని 240/4 నుండి 254/235 ఒంగోలు వరకు గల చైనేజ్ నుండి 13.835 కి.మీ పొడవు ఓవర్ లాప్ అయిన నిడివిగా ఉంది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ( స్థానిక సంస్థలు ): అధ్యక్షా, దానిని ఓల్డ్ మద్రాస్ రహదారి అంటారు. అది జాతీయ రహదారికి పక్కనే సమాంతరంగా వెళ్తుంది. దీనిని నాలుగు లైన్స్ రహదారిగా చేయడం వల్ల ప్రధాన రహదారిపై ఒత్తిడి తగ్గడానికి అవకాశం ఉంటుంది. ఈ రహదారి గ్రామాలనుండి పోతుంది. ఆ గ్రామాల దగ్గర చాలా కాలం నుండి పరిశ్రమలు పెట్టుకున్నారు. వారికి కూడా ఉపయోగకరమైన రహదారి. గతంలో చాలాకాలం మంత్రిగారు మా జిల్లాకు ఇన్‌ఛార్జి మంత్రిగా కూడా చేసి ఉన్నందున వారికి అవగాహన ఉంది. గుంటూరు నుండి వయా సత్తెనపల్లి మీదుగా పిడుగురాళ్ళకు వెళ్ళే రహదారిని నాలుగు లైన్స్ రహదారిగా చేయమని గతంలో కూడా ఆర్ అండ్ బి వాళ్ళకి కూడా తెలిపాము. మంత్రిగారు కూడా గతంలో సభలో చెప్పారు. దానిపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి నాలుగు లైన్స్ రోడ్డుగా చేయమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ కె.ఎస్.లక్ష్మణ రావు : అధ్యక్షా, గుంటూరు ఒంగోలు ఎన్.హెచ్-9 రహదారి చాలా ఒత్తిడిగా ఉంటుంది. పర్చూరు, గుంటూరు రహదారిని నాలుగు లైన్లు చేస్తే అక్కడ ఒత్తిడి తక్కువ అవుతుంది కనుక దీనిని పరిశీలించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, డాక్టర్ రాయపాటి శ్రీనివాస్‌గారు చెప్పినట్లుగా గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ రహదారి చాలా ఇరుకుగా ఉంటోంది. చాలా సంవత్సరాల నుండి విజయవాడ, హైదరాబాద్ రహదారిని పూర్తి చేయడంలో ఆలస్యం అవుతున్నందున, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ రహదారిని అత్యవసరంగా, యుద్ధ ప్రాతిపదికపై చేయాలని కోరుతున్నాము. అలాగే కె.ఎస్.లక్ష్మణరావుగారు చెప్పినట్లుగా పరుచూరి రహదారి కూడా చాలా అవసరం. పల్లెటూళ్ళలో పరిశ్రమలు చాలా ఎక్కువగా ఉన్నాయి. సభ్యులు ఇద్దరూ చెప్పింది చాలా సబబు. మంత్రిగారు మా జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా చేసి ఉన్నారు కాబట్టి వారికి కూడా తెలుసు. నేను కూడా మంత్రిగారిని కోరుతున్నాను. దెబ్బతిన్న రహదార్లు బాగు చేయడంలేదు. అది కూడా మంత్రిగారు గమనించాలి. దెబ్బతిన్న రహదార్లను, పడిపోయిన వంతెనలు బాగుచేసి, నాలుగు లైన్ల రహదార్లను వేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఎన్.హెచ్.214-ఎ రహదారిని, 240/4 నుండి 254/235 వరకు నేషనల్ హైవే డెవలప్‌మెంట్ ప్రోగ్రాం-IV కింద పేవ్‌డ్ షోల్డర్స్‌తో రెండులైనుల రోడ్డుగా అభివృద్ధిపరిచే ప్రతిపాదన ప్రస్తుతానికి పరిశీలనలో ఉంది. దాని ప్రకారం కన్సల్టెంట్లు ఒక ఆరంభ నివేదిక కూడా ఇచ్చారు. రోడ్ కంగ్రెస్ ఇచ్చిన పారామీటర్స్ ప్రకారం, ఈ రహదారికి రెండువైపులా ఉన్న హైవేల మీదనే వాహనాలు ఎక్కువగా వెళ్తున్నాయి. వాహనాలు తక్కువగా వెళ్తున్న ఈ రహదారిని నాలుగు లైన్లుగా

చేయడానికి అనువుగా లేదని అందులో తెలిపారు. ఆ మార్గదర్శకాల ప్రకారం ఈ రహదారిని ఎప్పుడు వేయడానికి వీలవుతుందో అప్పుడు మాత్రమే వేయడం జరుగుతుంది. ఇలాంటి పిపిపి మోడల్‌లో టేకప్ చేయాలంటే వయబిలిటీ రాదు, పెట్టుబడిదారులు కూడా రారు. వీటన్నింటికీ అక్కడ వాహనాల రద్దీ అనేది ముఖ్యం. పేవ్‌డ్ షోల్డర్స్‌తో రెండు లైన్‌లుగా అభివృద్ధి చేసి, మరి కొంత ఇంప్రూవ్ చేయడానికి ఉన్న ప్రతిపాదనను త్వరగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాము.

డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ః పిడుగురాళ్ళ గురించి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః పిడుగురాళ్ళ గురించి చెప్పారు. అది కూడా నేను పరిశీలిస్తాను.

MR. CHAIRMAN: Now, Tea Break for 15 minutes.

(The House then adjourned at 11.35 a.m. for 15 minutes Tea Break.)

మ. 12.00

(THE HOUSE REASSEMBLED AFTER TEA-BREAK AT 12.07 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Now, we will go with the next item listed in the Agenda.

డా. రాయపాటి శ్రీనివాస్ ః అధ్యక్షా, షార్ట్ నోటీసులను చేపట్టండి. ఇంకా రెండు రోజులే వ్యవధి ఉంది...

డా. వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ః మినిస్టర్ గారు కూడా సభలో ఉన్నారు...

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, మేము వాయిదా తీర్మానం ఇస్తే, అది వాయిదా పడింది, తిరిగి ఇంకా రాలేదు...

MR. CHAIRMAN: I will go by the names only.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.39-ఓ (160-ఎ)

డా. రాయపాటి శ్రీనివాస్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలోని ఆర్ఎంపిలు / పిఎంపిలకు కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి 2009-2010 సంవత్సరంలో ప్రభుత్వం రూ.4.32 కోట్లను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా ;

ఆ) సదరు కార్యక్రమం క్రింద శిక్షణ పొందుతున్న ఆర్ఎంపిలు / పిఎంపిల సంఖ్య, శిక్షణ పొందేందుకు మిగిలివున్న ఆర్ఎంపిలు / పిఎంపిల సంఖ్య ఎంత ;

ఇ) 2010-2011, 2011-2012 సంవత్సరాలకు ఈ కార్యక్రమాన్ని కొనసాగించకపోవడానికి గల కారణాలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి )

అ) ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డు అభ్యర్ధన మేరకు 2009-2010 ఆర్థిక సంవత్సరంలో ఆర్ఎంపి / పిఎంపిల శిక్షణకు సంబంధించిన ఒక పైలెట్ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ఆరోగ్య నిర్వహణ పరిశోధన సంస్థ (హెచ్ఎంఆర్ఐ)తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం క్రింద 6-10-2009 తేదీగల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ (కె1) శాఖ జి.ఓ.ఆర్.టి.నెం.1273లో రూ.2.88 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసింది.

ఆ) రాష్ట్రంలోని 22 కేంద్రాలలో ఇప్పటివరకూ 6600 మంది శిక్షణ పొందడం జరిగింది.

ఇ) ఆరోగ్య నిర్వహణా పరిశోధన సంస్థ (హెచ్ఎంఆర్ఐ)తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని విరమించుకోవడమయింది. శిక్షణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

డా. రాయపాటి శ్రీనివాస్ ః అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే సుమారు 30, 40 సంవత్సరాల నుండి చేస్తున్నటువంటి యాజిటేషన్స్ సందర్భంగా ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు దీనికి సంబంధించి ఒక నిర్ణయం చేయడం, దానికి అధికారులతో ఒక కమిటీని కూడా వేయడం జరిగింది. ఆ కమిటీ వారు స్టడీ చేసిన తరువాత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. మంత్రిగారు చెప్పిన ప్రకారం సుమారు 6,600 మంది ఈ శిక్షణకు సంబంధించిన థియరీ గానీ, ప్రాక్టికల్స్ మరియు ఫీల్డు వర్కులు కూడా పూర్తి చేసుకున్నారు. వారికి సంబంధించి ఫర్దర్గా టెస్టులు కండెక్టు చేసి, అందులో ఉత్తీర్ణులు అయినవారికి సర్టిఫికేట్లు ఇవ్వాలి. అంతేగాకుండా, సుమారు 24,000 అభ్యర్థులు థియరీ, ప్రాక్టికల్స్ పూర్తి చేసుకున్నారు, ఇంకా ఫీల్డు వర్కు మాత్రం పూర్తి చేయలేదు. మొత్తం 56,000 మంది ఈ సంస్థలో రిజిస్టర్ చేసుకున్నారు. అంతేగాకుండా, ఈ కార్యక్రమాన్ని ఆపు చేస్తున్నామని ప్రభుత్వం ఈ మధ్యన ఒక మెమో కూడా జారీ చేయడం జరిగింది. మీ ద్వారా నేను గౌరవ మంత్రిగారిని

కోరేదేమిటంటే, ఈ అంశం చాలాకాలం నుండి పెండింగులో ఉంది. ఈ కార్యక్రమంపై మొదట్లోనే అధికార యంత్రాంగంతో ఒక కమిటీగా ఏర్పడి, ఆ కమిటీ బాగా స్టడీచేసిన కార్యక్రమం ఇది. కాబట్టి ఈ కార్యక్రమాన్ని ఆపివేయకుండా కొనసాగించాలనీ అదేవిధంగా, నిలుపుదల చేసినటువంటి ఆర్డరును కూడా తిరిగి తీసుకోమని కోరుతున్నాను. ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులు అయినవారికి సర్టిఫికేట్లు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా పూర్తిచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

*మ.12.10*

డా ఎం.గేయానంద్: సార్, సార్.. .

మిస్టర్ ఛైర్మన్: నేను చెప్పాను కదా, I go with the names అని. You are not hearing. You don't follow rules and you don't hear also. I don't understand this.

డా ఎం.గేయానంద్: అధ్యక్షా! గ్రామీణ ప్రజలకు సంబంధించిన విషయం.

మిస్టర్ ఛైర్మన్: నేనూ గ్రామీణ ప్రాంతం నుంచే వచ్చాను. నాకు గ్రామాల గురించి, గ్రామీణ ప్రజల గురించి బాగా అనుభవం ఉంది.

డా ఎం.గేయానంద్: అధ్యక్షా! మంత్రిగారు చాలా అనుభవం ఉన్నవారు. ఆర్.ఎం.పిలకు, పి.ఎం.పిలకు శిక్షణ ఇచ్చి సరైన వైద్యం గ్రామాలలో అందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. మన రాష్ట్రంలో ఈ కార్యక్రమం చాలా యూనిక్‌గా జరుగుతుంది. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే, ఈ శిక్షణను మరింత బలోపేతం చేస్తే, ఎంసిఐ నిబంధనలలో కొద్దిగా అడ్డంకులు ఉన్నా కూడా, శిక్షణను ఇచ్చి శాస్త్రీయమైన వైద్యం చేయడానికి బేర్‌ఫుట్ డాక్టర్లుగా వారిని రూపొందించే అవకాశం ఉంది. ఈ కార్యక్రమాన్ని విరమించుకున్నామని ప్రభుత్వం చెప్పింది. కానీ అలా కాకుండా, ఆర్.ఎం.పిలను, పి.ఎం.పిలను strengthen చేసే పద్ధతులలో వారికి శిక్షణ ఇచ్చి, గ్రామీణ ప్రజలకు సరైన వైద్యం అందించేందుకు ఒక అవకాశాన్ని ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచించాలని నేను కోరుతున్నాను.

డా డి.ఎల్. రవీంద్రారెడ్డి ( మైదుకూరు ): అధ్యక్షా! డా. శ్రీనివాస్‌గారు ఈ విషయాన్ని నాతో డిస్కస్ చేశారు. అసలు ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటంటే, అనాటమీ ఫిజియాలజీ చదువుకున్న తరువాత, ఇండియన్ మెడిసన్, ఆయుర్వేదం, యునానీ ఇవన్నీ ట్రీట్‌మెంట్ పార్ట్‌లో ఉంటే బాగుంటుందని ఆలోచన

చేశాము. ఆ ఆలోచనలో భాగంగానే, గతంలో ఉన్న 1273 జి.ఓలో హెచ్.ఎం.ఆర్.ఎ క్రింద ఒక అవగాహనను, ఒప్పందాన్ని కుదుర్చుకొని, 104 ఉద్యోగుల విషయంలో ఆ ఒప్పందాన్ని విరమించుకోవడం జరిగింది. ఎందుకంటే, practically, I have seen so many cases, where the cases that were handled by the RMPs ended in failure. అంటే, ఒక వ్యక్తి జ్వరం వచ్చి ఆర్.ఎం.పి డాక్టరు దగ్గరికి వెళితే . . .

డా ఎం.గేయానంద్: అందుకనే శిక్షణ ఇవ్వాలి అంటున్నాము సార్.

డా డి.ఎల్.రవీంద్రా రెడ్డి: శిక్షణ అవసరమే, కానీ శిక్షణతో పాటూ వారు అనాటమీ ఫిజియాలజీ కూడా చదివి ఉండాలి. జ్వరం వస్తే ఎం.బి.బి.ఎస్ డాక్టరు ఏమి చేస్తారంటే కొన్ని మెడికల్ ఎథిక్స్ ప్రకారం చికిత్సను ఇస్తారు. అదే ఒక ఆర్.ఎం.పి దగ్గరకు వెళితే కార్టిజాన్ ఇస్తారు. వెంటనే జ్వరం తగ్గిపోతుంది. ఆర్.ఎం.పిలకు ప్రాక్టీస్ పెరుగుతుంది. ఎం.బి.బి.ఎస్ డాక్టర్లకు ప్రాక్టీస్ ఉండదు. In the process, so many complications are coming. Government of India three years' course ఒకటి ప్రవేశపెట్టింది. ఆ కోర్సులో అనాటమీ ఫిజియాలజీ చదివిన తరువాత, ఫార్మకాలజీ మెడిసన్ చదవాలని ప్రతిపాదించింది. ఇది ఒకటి దీనికి ప్రత్యామ్యాయంగా పరిశీలనలో ఉంది. సభ్యులు శ్రీ రాయపాటి శ్రీనివాస్‌గారు చాలా ఆలోచించి, రాష్ట్రంలోని ఆర్.ఎం.పిలకు, పి.ఎం.పిలకు శిక్షణ ఇచ్చి వారికి ఒక సర్టిఫికెట్ ఇవ్వాలని ప్రయత్నం చేసారు. చాలా సార్లు నన్ను కలవడం కూడా జరిగింది. అయితే సభ్యులు డా.గేయానంద్ గారు చెప్పినట్లు ఎం.సి.ఎ తోని సమస్య ఉంది. The Medical Council of India says that, they cannot give the Certificate. How can you allow a quack to practice on the basis of the Certificate so issued. So, there are many such problems. అయినా కానీ, సభ్యుల యొక్క అభ్యర్ధన మేరకు మళ్ళీ ఫ్రెష్‌గా ఎక్స్‌పర్ట్ కమిటీని వేసి ఎగ్జామిన్ చేస్తామని తెలియచేస్తున్నాను.

MR CHAIRMAN: Next Question. Rajendra Prasad garu, please put your question.

54వ నియమం క్రింద

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.6466(160 **బి**)

సర్వ శ్రీ

యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్,

చిగురుపాటి వర ప్రసాద్,

నిమ్మకాయల చినరాజప్ప, ఎం.ఎల్.సి. లు,

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) విజయవాడలో ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించడం కోసం ఏదైనా ప్రతిపాదన ఉన్నదా :

ఆ) విజయవాడ నుంచి మచిలీపట్నం వెళ్ళే ఎన్‌హెచ్-9 రోడ్డును 4 లైన్ల రోడ్డుగా విస్తరించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

**సమాధానం**

**గౌరవనీయ రోడ్లు, భవనాల శాఖ మంత్రి**

**(శ్రీ ధర్మాన ప్రసాదరావు)**

అ) లేదండీ. విజయవాడలో ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించడానికి సంబంధించిన అట్టి ప్రతిపాదన ఏదీ రోడ్లు, భవనాల శాఖలో లేదు.

ఆ) అవునండీ.

| | | |
|---|---|---|
| ఇ) 4 లైన్ల రోడ్డు పొడవు | : | విజయవాడలోని బెంజ్ సర్కిల్ వద్ద ప్రారంభమవుతూ 64.5 కి.మీ.లతో మచిలీపట్నం వద్ద ముగుస్తుంది. |
| ప్రాజెక్టు వ్యయం | : | రూ. 618.00 కోట్లు |
| రాయితీ ఒప్పందపు స్థితి | : | 3-2-2012 తేదీన సంతకాలు చేయడమయింది. |

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ ( స్థానిక సంస్థలు ): అధ్యక్షా! విజయవాడ నగరం యొక్క ప్రాధాన్యత ఏంటో వేరే చెప్పనవసరంలేదు. అంత ముఖ్యమైన విజయవాడ నగరం లోపల నుంచి, ఎన్.హెచ్-5, ఎన్.హెచ్-9లు క్రాస్ అవుతున్నాయి. జనాభా, వాహనాలు విపరీతంగా పెరిగిపోయి రద్దీ ఎక్కువ అయింది. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వం ఇప్పటివరకూ కూడా అవుటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదనను తీసుకురాకపోవడం చాలా విచారకరం. ఒక అవుటర్ రింగ్ రోడ్డు మద్రాసు హైవే నుంచి హైదరాబాదు హైవే మీదుగా తీసుకువచ్చి, కలకత్తా హైవేకు కలపడానికి ఒక హాఫ్ రింగ్ మాత్రమే త్వరలో పూర్తవుతుంది అంటున్నారు. మిగతా హాఫ్ మచిలీపట్నం హైవే నుంచి తీసుకువెళ్ళి మద్రాసు హైవేకు కలపడానికి ఇంకా ప్రయత్నాలు చేయడం లేదు. ఆ అవుటర్ రింగ్ రోడ్డు పనులను ఏ డిపార్టుమెంట్ టేకప్ చేస్తుంది. దుర్గ గుడి దగ్గర ఎన్.హెచ్-9 చాలా ఇరుగ్గా ఉండి, విపరీతంగా ట్రాఫిక్ జాం అయ్యి ప్రజలందరూ ఇబ్బంది పడుతున్నారు. మీరు కూడా స్వయంగా చూశారు. ఆ ట్రాఫిక్ జాంలో మీ వాహనం ఒకటి, రెండు సార్లు ఉండిపోవడం కూడా జరిగింది. అందుకని, దుర్గ గుడి దగ్గర ఒక ఫ్లై ఓవర్ వేయడమా లేదా రోడ్డును విస్తరించడమా లేకపోతే అవుటర్ రింగ్‌రోడ్డును ప్రతిపాదించి వాహనాలు అటు వెళ్ళకుండా చేయడమా. ప్రభుత్వం ఈ విషయంలో ఎమైనా సీరియస్‌గా ఆలోచిస్తుందా. గత రెండు నెలల నుంచి పెద్దఎత్తున ఉద్యమాలు జరుగుతున్నాయి. నిరాహార దీక్షలు చేస్తున్నారు, ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుంది. దీనికి ప్రభుత్వం ఏ రకంగా స్పందిస్తుంది. విజయవాడ నుంచి మచిలీపట్నంకు వెళ్ళే హైవే ది.3.12.2012న ఒప్పందం జరిగిందని అన్నారు. సంతోషం. విజయవాడ నుంచి హైదరాబాదు, నాలుగు లైన్ల రోడ్డు దగ్గర అనేక గ్రామాలల్లో బైపాస్ రోడ్డును ఏర్పాటు చేసే విషయంలో అనేక వివాదాలు ఉన్నాయి. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి సారించిందా. ముఖ్యంగా ఉయ్యూరు పట్టణానికి సమీపాన ఉన్న గండిగుంట గ్రామం వద్ద బైపాస్ రోడ్డు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కానీ నేషనల్ హైవే వారు కానీ ఏ విధమైన అలైన్‌మెంట్ ఇస్తున్నారో దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు ( అసెంబ్లీ ) : అధ్యక్షా! నాలుగు లైన్ల రోడ్డు వేస్తున్నారు సంతోషం. మా వూరిలో ఎన్.టి.ఆర్ విగ్రహం, ఆ విగ్రహానికి ఎదురుగా కాకాని విగ్రహం ఉంది. మా సొంత మేనల్లుడు ఎన్.టి.ఆర్ విగ్రహం పక్కనుండి టర్న్ తీసుకుంటున్నాడు, బస్సు వచ్చి తగలడంలో, యాక్సిడెంట్‌లో చనిపోయాడు. అందుచేత విజయవాడ నుంచి మొదలు పెడితే, బందరు వెళ్ళే వరకు మధ్యలో ఏ గ్రామాలు ఉన్నాయో కూడా మీకు తెలియదు. ఎందుకంటే రోడ్డు ప్రక్క కంటిన్యూగా గ్రామాలు ఉన్నాయి. ఏ గ్రామమో కూడా తెలియదు. మీరు బైపాస్, బైపాస్ అన్ని ఎన్ని వేల ఎకరాలు భూమిని తీసుకుంటారో నాకు అర్థం కావడంలేదు. ఉదాహరణకు పంజాబ్‌ను తీసుకుంటే, ఢిల్లీ నుంచి పంజాబ్ వెళ్ళే దారిలో ఒక 20 కిలోమీటర్ల వరకు ఎక్కడా కూడా కర్వ్ లేదు. అందుకని ఎక్కడా యాక్సిడెంట్లు కావు. కాబట్టి మీరు ఏదైనా స్ట్రిక్ట్ రూల్సు పెట్టుకొని చేస్తే ప్రయోజనం ఉంటుంది. లేకపోతే జంతువులు రోడ్డుకు మధ్యలో వెళుతుంటాయి. అందువల్ల ఖచ్చితంగా we have to enforce something. లేకపోతే, పెద్ద పెద్ద

ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంటుంది. కాబట్టి రోడ్డు లైను వేసేటప్పుడే కొన్ని రూల్స్ ఫ్రేం చేయాల్సి ఉంటుంది. కాబట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, కర్వ్ ఎక్కడ, ఎలా ఇస్తారో ఒక ప్రణాళిక ప్రకారం చేయాలని కోరుతున్నాను.

12.20PM

శ్రీ సింగం బసవ పున్నయ్య ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, మద్రాసు హైవే నుంచి గుంటూరు మీదుగా అమరావతి దగ్గర నుంచి బ్రిడ్జి కట్టేస్తే నందిగామ చేరుతాము. అమరావతి వరకు కూడా చాలా రోడ్డు వేసి ఉంది, అది కూడా చారిత్రాత్మకమైన స్థలము. అందుచేత అమరావతి దగ్గర బ్రిడ్జి వేస్తే విజయవాడలో ఇరుకుగా ఉండకుండా ఉంటుంది. మద్రాసు నుంచి హైదరాబాద్‌కు, గుంటూరుకు వచ్చే వారికి కూడా 60 నుండి 70 కిలో మీటర్ల మేరకు తగ్గే అవకాశం ఉంది. కనుక దానికి వేరే విధంగా కూడా ఆలోచించమని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః అధ్యక్షా, విజయవాడకు అవుటర్ రింగ్ రోడ్డు అవసరం, వేయాలనేదానికి నేను కూడా ఏకీభవిస్తున్నాను. అవుటర్ రింగ్ రోడ్డు అనేది పట్టణాభివృద్ధికి సంబంధించినటువంటి అంశము. ఇప్పుడు రోడ్లు వేసే డిపార్ట్‌మెంట్‌లు అంటే, హైవే అథారిటీ గాని, నేషనల్ హైవేస్ డిపార్ట్‌మెంట్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో రోడ్లు చూసేటువంటి వారు గాని వారి ట్రాఫిక్‌ని ఫ్రీగా పాస్ కావడానికి అవసరమయ్యే అవసరాలను వారు చూస్తారు. నగరాన్ని అభివృద్ధి చేయాలనే అంశము ఈ పరిధిలోకి రాదు. అది పట్టణాభివృద్ధి సంస్థ గాని, పట్టణాభివృద్ధి శాఖ వారి క్రిందకు వస్తుంది. వారే చేస్తారు, దాని మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. విజయవాడలోని బెంజ్ సర్కిల్ నుండి మచిలీపట్నం వరకు రోడ్డు వేసే దానికి ఇప్పటికే అగ్రిమెంట్ మీద సంతకం చేశారు. చాలా విషయాల మీద అవగాహనకు వచ్చిన తరువాత అగ్రిమెంట్‌కి ఎంటర్ అయ్యాము. ఎంటర్ అయిన తరువాత ఏమైనా ప్రతిపాదనలు వస్తే, అగ్రిమెంట్‌లో ఈ ప్రతిపాదనలు మళ్లీ పెట్టడం అనేది జరుగదు. కాని గౌరవ సభ్యులు ఇచ్చినటువంటి సూచనలని, సలహాలని తీసుకొని ఎంత వరకైతే చేసే అవకాశం ఉంటే, అంత వరకు చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఈ రోడ్డుకి కన్‌షెషన్ పిరియడ్ 20 సంవత్సరాలు ఉంటుంది. భూసేకరణ 207 హెక్టార్లు చేయవలసి ఉంది. ఇందులో డిడి నోటిఫికేషన్ మొత్తం భూమికి చేయడం జరిగింది. చాలా తొందరగా 74 హెక్టార్లకి అవార్డు కూడా చేయడం జరిగింది. దీని పొడవు 63.853 కిలో మీటర్లు అయితే సవరించిన పొడవు 64.660 కిలో మీటర్లు. దీనిని 0.00 నుంచి ఎటువంటి

పటిష్టం చేయాల్సిన అవసరం లేదు. కిలో మీటరు 4.00 నుంచి 8.400 కిలో మీటర్ల వరకు 45 కిలో మీటర్లు అంటే 108 అడుగులు వెడల్పు చేస్తే సరిపోతుంది. అలాగే 8.400 నుండి 64.500 కిలో మీటర్ల వరకు 60 మీటర్లు, అంటే 200 అడుగులు వెడల్పు చేస్తే సరిపోతుంది. కన్‌సైనర్ M/s Vijayawada, Machilipatnam Express ways Limited అనే పేరుతో ఎంటర్ అవ్వడం జరిగింది. నిర్మాణ కాలం రెండు సంవత్సరాలతో కలుపుకొని 20 సంవత్సరాలు మొత్తం వారికి కన్‌సైషెనల్ పిరియడ్ ఉంటుంది. దీనిలో రూ.209 కోట్లు గ్రాంట్ల రూపేణ, సివిల్ నిర్మాణానికి రూ.606 కోట్లు. ఇందులో మేజర్‌గా నాలుగు బైపాస్‌లు ఇవ్వడం జరిగింది. రీ అలైన్‌మెంట్ కంకిపాడు బైపాస్ ఎడమ చేతి వైపు 3.2 కిలో మీటర్లు. వుయ్యూరు, మంటాడ బైపాస్ ఎడమ చేతి వైపు 3.0 కిలో మీటర్లు. పామర్రు బైపాస్ 7.650 కిలో మీటర్లు ఎడమ చేతి వైపు, సుల్తాన్ నగర్ బైపాస్ 2.00 కిలో మీటర్లు కుడి చేతి వైపు. NH-5 and NH-9 ఒక గ్రేట్ సెంటర్ సెపరేషన్ ప్రతిపాదించడం జరిగింది. పెద్ద బ్రిడ్జిలు ఇందులో నాలుగు ఉన్నాయి. ఒకటి వుయ్యూరు, మంటాడు బైపాస్ దగ్గర 100 మీటర్ల పొడుగుతో 6 లైన్ల క్రొత్త బ్రిడ్జి నిర్మాణం జరుగుతుంది. 37.343 కి లో మీటర్ల వద్ద పామర్రు బైపాస్ దగ్గర 60.60 ఎత్తు మీటర్ల పొడవుతో 6 లైన్ల క్రొత్త బ్రిడ్జి నిర్మాణం జరిగింది. 42.366 కిలో మీటర్ల దగ్గర పామర్రు బైపాస్ దగ్గర 60.60 మీటర్ల పొడవుతో 6 లైన్ల క్రొత్త బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది. అలాగే 64.148 కిలో మీటర్ల దగ్గర, సుల్తాన్ నగర్ దగ్గర ఇంకొక బైపాస్ 60.60 మీటర్ల పొడవుతో 6 లైన్ల క్రొత్త బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది. మైనర్ బ్రిడ్జ్‌లు నాలుగు కొత్తవి ఒకటి పాతది కలిపి ఐదు ఉన్నాయి. కల్‌వర్ట్‌లు 107, మేజర్ ఇంటర్ సెక్షన్స్ 2 ఉన్నాయి, మైనర్ ఇంటర్ సెక్షన్స్ 22 ఉన్నాయి. సర్వీసు రోడ్లు రోడ్లకు ఇరువైపులా 4.307 కిలో మీటర్ల మేర వేయడం జరిగింది. అండర్ ప్రాసెస్ మూడు ఉన్నాయి. ఫోటో బ్రిడ్జిలు 4 ఉన్నాయి. టోల్ ప్లాజా 18.00 వద్ద ఒకటి ఉంది. ట్రక్ లే బేస్ రెండు ఉన్నాయి, బస్ షెల్టర్స్ 34 ఉన్నాయి వీటితో అగ్రిమెంట్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు కొన్ని సూచనలు చేశారు. ఇతరత్రా సంధర్బాలలో అది సాధ్యమైతే పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ కె. పార్థ సారథి : అధ్యక్షా, విజయవాడ, మచిలీపట్నం రోడ్డు నిర్మాణం అనేది నా నియోజక వర్గంలో దాదాపు 30 కిలో మీటర్ల మేరకు వస్తుంది. ముఖ్యంగా గలిగొండ దగ్గర ఒక పెద్ద సమస్య ఉంది. ఎప్పుడైతే ఈ ప్రాజెక్టు ప్రతిపాదన వచ్చిందో అప్పుడు వుయ్యూరు శాసన సభ్యుడుగా ఉన్నాను, అప్పుడే ఆ రోడ్డు రూటు ఎటు తీసుకోవాలని ఆర్.డి.వో. గారి నాయకత్వంలో నేషనల్ హైవే అధికారులతో ఒక పబ్లిక్ హియరింగ్ కూడా పెట్టడం జరిగింది. దాని తరువాత జాయింట్ కలెక్టర్, కలెక్టర్ దగ్గర కూడా ఒక మీటింగ్ పెట్టాము. జాయింట్ కలెక్టర్, కలెక్టర్ మరియు నేషనల్ హైవే అధికారులతో కలిసి మినిట్స్ కూడా ఎంటర్ చేశాము. దానిలో చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. నందికొండ గ్రామంలో ఒక స్టీప్ కర్వ్ తీసుకుంటుంది. నేషనల్ హైవే నార్మ్ ప్రకారంగా కూడా స్టీప్ కర్వ్స్ చేయకూడదు. నేషనల్ హైవే కన్సల్టతో నేరుగా వెళ్లే ఒక రూటు చూపించాము. వీరు మొదటగా ప్లాన్ చేసిన రూటు కంటే ఇది 350 కిలో

మీటర్లు తక్కువ. కేవలం వారు వన్ సైడెడ్‌గా చేశారు. అయితే దాదాపు 137 ఇళ్లు తీసివేయాల్సిన పరిస్థితి ఉంది. ఆ విషయం చాలా దారుణం. జాయింట్ కలెక్టర్ గారు కూడా నేషనల్ హైవే కన్సల్టెంటు చూపించిన రూటునే ప్రపోజ్ చేశారు. ఇది రోడ్లు, భవనాల శాఖ వారు చూపించిన రూటు కంటే దాదాపు మూడు వందల మీటర్లు తక్కువ. ఒకవేళ నిజంగా ఇప్పుడు ప్రతిపాదన చేసిన రూటు ప్రకారం వెళితే, నేను చెప్పచ్చో, చెప్పకూడదో నాకు తెలియదు గాని ప్రజలు అక్కడ ఆందోళనలు చేసే అవకాశాలు ఉన్నాయి. అదే విధంగా అక్కడ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం కూడా వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. ఒకవేళ వేరే మార్గం లేకపోతే మనము ఇళ్లను కూలగొట్టి, రోడ్డును నిర్మాణం చేయవచ్చు. కాని పూర్తిగా చాల స్పష్టమైన అవకాశం ఉన్నా కూడా అక్కడ ఉన్నటువంటి కన్సల్టెన్సీ వారు కానివ్వండి, అధికారులు కానివ్వండి చాలా తప్పుడు నిర్ణయం తీసుకున్నారు. దయచేసి రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు నేషనల్ హైవే అథారిటీ వారికి ఈ విషయమై చాలా స్పష్టంగా చెప్పాలని చెబుతున్నాను. రూటు అలైన్‌మెంట్ ఫైనలైజ్ చేసేటప్పుడు రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ అభిప్రాయాలను కూడా తీసుకోమని కేంద్ర ప్రభుత్వం వారు ఒక మెమో కూడా ఇవ్వడం జరిగింది. కన్సల్టెన్సీ వారు గాని, నేషనల్ హైవే అథారిటీ వారు గాని కనీసం రాష్ట్ర చీఫ్ ఇంజనీరు వారి అభిప్రాయాలను కూడా తీసుకోలేదు. నేను అప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారితో నేషనల్ హైవే అథారిటీ వారికి ఒక లేఖను కూడా వ్రాయించడం జరిగింది. దయచేసి రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారిని కోరేది ఏమిటంటే, నేషనల్ హైవే అథారిటి వారికి ఏ విధంగా తెలియజేస్తారో తెలియదు కాని అక్కడ సమస్య ఉత్పన్నం అయ్యే అవకాశం ఉంది కాబట్టి, దానిని పునః పరిశీలించి తప్పకుండా మార్చాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః అధ్యక్షా, సహచర మంత్రి వర్యులు చెప్పిన దాని గుర్తించాను. నేను నేషనల్ హైవే అథారిటీ నుంచి పూర్తి వివరణ కోరుతాను, వారితో సంప్రదించిన తరువాత వాటి సాధ్యాసాధ్యాలను గౌరవ సభ్యులకు తెలియజేస్తాను.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, గౌరవనీయ మంత్రి పార్థ సారథి గారు చెప్పినట్లు అక్కడ తీవ్రమైన సమస్య ఉంది. మంత్రి గారు చెప్పిన దానికి పూర్తిగా కాకుండా కొంత వరకు ఏకీభవిస్తూ ఊర్ల మధ్యలోంచి కాకుండా ఊరు బయట నుంచి వెళ్తే బాగుంటుందనేది నా అభిప్రాయం. ఇందాక గౌరవ సభ్యులు పాలడుగు వెంకట్రావు చెప్పినట్లు, ఈ 64 కిలో మీటర్లు చాలా తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఉంటాయి. విజయవాడ నుండి మచిలీపట్నం వరకు ఇప్పుడు ఉన్నటువంటి హైవేకు ఎడమ వైపు గాని, కుడి వైపు గాని ఊరు మధ్యలో కాకుండా ఖాళీగా ఉన్న పొలాల్లో నుంచి వెళ్లేటువంటి అవకాశం ఉంది. పూర్తిగా బయటనుండి వెళితే అందరికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే గౌరవనీయ మంత్రి శ్రీ పార్థ సారథి గారు చెప్పినట్లు, ఊరు మధ్యలోంచి వేస్తే చాలా సమస్యలు, ఆందోళనలు వస్తాయి. కాబట్టి గండికోట ఊరు బయట నుంచి వేయమని కోరుతున్నాను. గౌరవనీయ రోడ్లు, భవనాల

శాఖామాత్యులు అసలు అవుటర్ రింగు రోడ్డు అవసరము లేదు, నేషనల్ హైవేనుంచి వాహనాలు వెళ్లకపోతే అప్పుడు ఆలోచిస్తామని చెబుతున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు దుర్గ గుడి దగ్గరే ఆగి పోతున్నాయి.

12.30pm

హైదరాబాదు నుంచి వచ్చే వెహికిల్స్ వెళుతున్నాయా దుర్గ గుడి దగ్గర? వెళ్లడం లేదు కదా! ఈ నేషనల్ హై వే ప్రాబ్లం వుంది కదా . దానికి బైపాస్ రోడ్డని పేరు పెట్టుకోండి, లేకపోతే అవుటర్ రింగ్ రోడ్డని ఎందుకు పెట్టుకోలేరు? మద్రాసు నుండి కలకత్తా వెళ్లే వెహికిల్స్ విజయవాడ సిటీ నుంచి హై వేకు వెళుతున్నాయా? మీ డిపార్టుమెంటు అధికారులను అడగండి, వెళ్లడం లేదు కదా ! కేవలం వుడా వాళ్లో, లేక కార్పోరేషన్ వాళ్లో అంత పెద్ద రోడ్డు వేయాలంటే వాళ్లకు ఆర్థిక ఇబ్బందులు ఉంటాయి. వాళ్లు చేయలేరు కదా . కనుక నేషనల్ హై వే ఈ అవుటర్ రింగు రోడ్డును చేపడుతుందా లేదా? దుర్గా గుడి దగ్గర ఫ్లైఓవర్ వేస్తారా లేదా? స్పష్టంగా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః సార్, నేను ముందే చెప్పాను. కొన్ని పనులకు సంబంధించి కొన్ని డిపార్టుమెంట్లు అదే పనిలో వుంటాయి. ఒక పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో తీసుకునే నిర్ణయం ఏదైనా అది అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ క్రింద తీసుకుంటారు. రోడ్డు ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు వాళ్లు ట్రాఫిక్‌ను సాఫీగా తీసుకెళ్లడానికి ఇన్వెస్ట్‌మెంటు పెడతారు. ఆ అర్బన్ డెవలప్‌మెంటు పనిని వీళ్లు చేయ లేరు, ఆ ఇన్వెస్ట్‌మెంటును వీళ్లు తీసుకురాలేరు. ఆ ఇస్యూకు సంబంధించి ముఖ్యమంత్రిగారితో సీరియస్‌గా మాట్లాడుతున్నారు, ఆయన కూడా సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నారు. చూద్దాం, అది కూడా అవసరమని భావిస్తున్నాం గానీ ఏ డిపార్టుమెంటు చేయాలి, ఏవిధంగా ఫండింగ్ చేయాలి అనే అంశాన్ని తర్వాత పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, item No. II of the Agenda.

**CALLING ATTENTION TO THE MATTERS OF URGENT PUBLIC IMPORTANCE**

SRI T. BHANU PRASAD RAO: Chairman Sir, I beg to move:

“that the calling attention of the Hon’ble Minister for Roads & Buildings regarding ‘Work relating to Four Lane Road from Hyderabad to Ramagundam’ be taken-up for discussion.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“that the calling attention of the Hon’ble Minister for Roads & Buildings regarding ‘Work relating to Four Lane Road from Hyderabad to Ramagundam’ be taken-up for discussion.”

Now, statement by the Minister for Roads & Buildings.

**"కరీంనగర్ మీదుగా హైదరాబాదు నుండి రామగుండం వరకు 4 లైన్ల రోడ్డు"కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు లోని 70వ నియమం క్రింద శ్రీ టి. భాను ప్రసాదరావు, తదితర శాసనపరిషత్తు సభ్యులు ఇచ్చిన నోటీసుపై రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ ధర్మాన ప్రసాదరావు గారు ఇచ్చిన వివరణ :**

---

పిపిపి విధానం క్రింద బిఒటి టోల్ కాంట్రాక్టుగా 28.200 కి.మీ (తూముకుంట గ్రామం) నుండి 235.058 కి.మీ (ఎన్‌హెచ్ -16 మంచిర్యాల పట్టణం దగ్గర) వరకు హైదరాబాదు - కరీంనగర్ - రామగుండం రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా ఏర్పాటు చేసే పనిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టింది. ప్రాజెక్టు రోడ్డు మొత్తం పొడవు 206.858 కి.మీలు కాగా ఈ ప్రాజెక్టు కోసం రూ. 1466.24 కోట్లకు ప్రభుత్వం పరిపాలక మంజూరును ఇవ్వడమయింది. కన్సల్టెంట్లు సమర్పించిన సాంకేతిక ఆర్థిక సాధ్యాసాధ్యత నివేదిక ఆధారంగా అంతర్జాతీయ పోటీ బిడ్డింగ్ ప్రాతిపదికన పని అంశాలను చేపట్టడమయింది. రూ. 454 కోట్ల వయోబిలిటీ గ్యాప్ ఫండింగ్‌తో మెసర్స్ డిఎల్ఎఫ్ - గాయత్రి కన్సార్టియంకు పనిని అప్పగించడమయింది. 2010, ఆగష్టులో మెసర్స్ హెచ్‌కెఆర్ రోడ్‌వేస్ లిమిటెడ్ అనే గుత్తేదారుతో రాయితీ ఒప్పందాన్ని కుదుర్చుకోవడమయింది. ఆర్థిక ముగింపును సాధించిన తర్వాత 2011, ఏప్రిల్‌లో గుత్తేదారు పనిని ప్రారంభించారు. 2012, ఫిబ్రవరి చివరి నాటికి దాదాపు 33 శాతం ప్రగతిని సాధించడమయింది.

ప్రాజెక్టులో అనుసరించిన ప్రమాణాలు, స్పెసిఫికేషన్లు కేంద్ర ప్రభుత్వపు ప్రణాళిక సంఘం జారీ చేసిన ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) ద్వారా రహదారులను నాలుగు లైన్ల రహదారులుగా ఏర్పాటు చేయడానికి నిర్దిష్టపరచిన స్పెసిఫికేషన్లు, ప్రమాణాల నియమ సంపుటి ప్రాతిపదికన ఉంటాయి. అందులో నిర్దిష్టపరిచినట్లుగా స్పెసిఫికేషన్లు, డిజైన్‌లకు అనుగుణంగా ఖచ్చితంగా పనిని అమలు పర్చడమవుతున్నది.

206.858 కి.మీ పొడవుగల ప్రాజెక్టు రీచ్‌లో, ప్రస్తుత రోడ్డులో, 390 సమాంతర వంపులున్నాయి. వీటిలో, నిర్దిష్టపరచిన ప్రమాణాలను అనుసరించి 274 వంపులున్నాయి. ఎలాంటి తదుపరి అభివృద్ధి పనులు లేకుండా వాటిని వెడల్పు చేసి, పటిష్టపరచడమవుతున్నది. దాదాపు 110 వంపులు నాసిరకంగా ఉన్నాయని గుర్తించడమయింది. అందుచేత, అవసరమయిన చోట అదనపు భూమిని సేకరించడం ద్వారా నిర్దిష్టపరిచిన ప్రమాణాల ప్రకారం డిజైన్ చేయబడిన గంటకు 80-100 కిలోమీటర్ల వేగం కోసం వాటిని మెరుగుపర్చడమవుతున్నది. 6 వంపులను గంటకు 80 కిలోమీటర్ల కంటే తక్కువ వేగం కోసం డిజైన్ చేయడమయింది, ఇవి జంక్షన్లకు సమీపంగా ఉన్నందున వీటిని మెరుగుపర్చడం కోసం ప్రతిపాదించలేదు.

కేంద్ర ప్రభుత్వ ప్రణాళిక సంఘం మార్గదర్శకాల ప్రకారం, రాయితీ ఒప్పందపు నిబంధనలకు అనుగుణంగా పనుల నాణ్యతను తనిఖీ చేయడానికి, అలాగే పనులను పర్యవేక్షించడం కోసం పోటీ బిడ్డింగ్ ప్రాతిపదికన లూయిస్ బెర్గర్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో యుఎస్ఏకి చెందిన మెసర్స్ లూయిస్ బెర్గర్ గ్రూప్ ఐఎన్‌సి ని ఒక స్వతంత్ర ఇంజనీర్‌గా నియమించడమయింది. పిపిపి విధానంపై బిఒటి టోల్ కాంట్రాక్టుగా పనిని చేపట్టినందున, నాణ్యత నిర్వహణ ప్రాధమికంగా గుత్తేదారు బాధ్యతగా ఉంటుంది, వీరు నిర్మాణం పూర్తయిన తర్వాత 22 1/2 సంవత్సరాల కాలం వరకు నిర్వహణ, అమలును కూడా చేపడతారు. కాంట్రాక్టు స్పెసిఫికేషన్లను పాటించేటట్లు చూడటానికి తన సిబ్బందితోపాటుగా స్వతంత్ర ఇంజనీర్ అప్పుడప్పుడూ తనిఖీలు చేపట్టాలి.

హైదరాబాదు - కరీంనగర్ - రామగుండం రోడ్డు ప్రస్తుతం రాష్ట్ర రహదారిగా ఉంది. ఈ రోడ్డును 1990 వ దశకంలో ఆసియా అభివృద్ధి బ్యాంక్ రుణంతో పేవ్డ్ షోల్డర్లతో 2-లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేయడమయింది. ఈ రోడ్డును సాధారణంగా ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ నిర్దిష్టపరిచిన ప్రమాణాల ప్రకారం, గంటకు 80-100 కిలోమీటర్ల డిజైన్ వేగం కోసం సమాంతర, నిలువు రేఖాగణితాలతో డిజైన్ చేసి, రూపొందించడమయింది.

కేంద్ర ప్రభుత్వ ప్రణాళిక సంఘం జారీ చేసిన ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) ద్వారా నాలుగు లైన్ల రహదారులను ఏర్పాటు చేయడం కోసం స్పెసిఫికేషన్లు, ప్రమాణాల నియమ సంపుటిలో నిర్దిష్టపరచిన ప్రమాణాలు, స్పెసిఫికేషన్లకు అనుగుణంగా ప్రస్తుతం ఈ రోడ్డును 4-లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేయడమవుతున్నది. ఈ నియమ సంపుటి ప్రకారం, అనుసరించాల్సిన డిజైన్ వేగం గంటకు 80-100 కిలోమీటర్లు మాత్రమే. గంటకు 80-100 కిలోమీటర్ల డిజైన్ వేగాన్ని తగువిధంగా అనుసరిస్తూ అన్ని మెరుగుదల పనులను చేపట్టడమవుతున్నది. హైదరాబాదులోని నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు వంటి ప్రవేశ నియంత్రిత ఎక్స్‌ప్రెస్‌వేలకు మాత్రమే గంటకు 120 కిలోమీటర్ల వేగంగా డిజైను చేయడమయింది.

2013, ఆగస్టు నాటికి 4 - లైన్ల రోడ్డును పూర్తి చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

శ్రీ టి. భాను ప్రసాదరావు ( స్థానిం సంస్థలు ) ః అధ్యక్షా, ఈ హైదరాబాదు-కరీంనగర్-రామగుండం రోడ్డుకు సంబంధించి మంత్రిగారు స్టేటుమెంటు ఇస్తూ - ఇందులో ఏమీ లేదు,ఇదంతా ప్రమాణాల ప్రకారంగా జరుగుతోందని చెప్పడం జరిగింది. మంత్రిగారు ఇచ్చినటువంటి స్టేటుమెంటులోనే 390 కర్వ్స్ వున్నాయని చెప్పారు. 110 sub-standard curves వున్నాయని చెప్పారు. రాతపూర్వకంగా ఇచ్చిన దాంట్లో కూడా వుంది. 110 sub-standard curves లో ఎక్కడైతే అవకాశం వుందో, ఎక్కడైతే అవసరమనుకుంటామో అక్కడ మాత్రం మేము దాన్ని straighten చేయడానికి లేక land acquisition చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని చెబుతున్నారు గానీ ఎక్కడ ఆల్‌రెడీ ఈ sub-standard curves వున్నాయో వాటిని వర్క్‌లో as it is గా కంటిన్యూ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా వున్నాయి. ఈ టోటల్ కాంట్రాక్టే ఒక పెద్ద బోగస్. ఈ కాంట్రాక్ట్ మొత్తం అధికారులు, రాజకీయగణం పూర్తిగా కుమ్మక్కై చేసింది. ఈ రాష్ట్రంలో జరిగినటువంటి కుంభకోణాలలో ఇదొక పెద్ద కుంభకోణం. రూ .735కోట్లతో ఎస్టిమేట్స్ తయారైనా, ఈ కాంట్రాక్ట్‌ను రూ. 1466కోట్లకు ఎస్కలేట్ చేయడం జరిగింది. ఈ

రూ.1466కోట్లలో రూ.454కోట్లను గ్రాంటుగా ఇవ్వడం జరిగింది. ఈరోజు అక్కడ జరుగుతున్న పనులను మనం ఒకసారి గమనిస్తే – ఈ రూ.454కోట్లతోటే ఈ పనిని కంప్లీట్ చేయాలని కాంట్రాక్టర్ అనుకుంటు న్నట్లుగా అర్థమవుతుంది. ఏదైతే గవర్నమెంటు రూ.454 కోట్లను ఇస్తోందో ఆ డబ్బుతోటే ఆ రోడ్డును కంప్లీట్ చేయాలని కాంట్రాక్టర్ ఉద్దేశ్యం అనే విధంగా అక్కడ వర్క్ నడుస్తోంది. ఇంత sub-standard road ఎక్కడా ఉండదు. ఇదే రాష్ట్రంలో, ఇదే తెలంగాణా ప్రాంతంలో హైదరాబాదు–వరంగల్ రోడ్డు వర్క్ కూడా నడుస్తోంది . హైదరాబాదు–వరంగల్ రోడ్డు ఏవిధంగా నడుస్తోంది, హైదరాబాదు–కరీంన గర్–రామగుండం రోడ్డు ఏవిధంగా నడుస్తోందో ఒకసారి గమనించినట్లయితే ఇందులో జరుగుతున్న అవకతవకలు స్పష్టంగా అర్థం అవుతాయి. వయబిలిటీ గ్యాప్ క్రింద రూ.454కోట్లను ఇవ్వడానికి గాను ట్రాఫిక్ సెన్సెస్, ట్రాఫిక్ సర్వేస్ చేయడం జరిగింది. వాటిని సరైన రీతిలో చేయకుండా మసిపూసి మారేడు కాయ చేసే విధంగా సర్వే చూపెడుతూ ఈ వయబిలిటీ గ్యాప్‌ను చూపెట్టడం జరిగింది.

12.40pm

దాదాపు25 సంవత్సరాల పాటు టోల్ గేట్ వసూలు చేసుకునేదానికి సదరు కాంట్రాక్టరుకు అనుమతి ఇచ్చారు. గౌరవ మంత్రిగారు చెప్పినట్లు 1990 వ సంవత్సరంలో వేసిన రోడ్డును అప్పుడు 80 నుండి 100 కిలోమీటర్లకు డిజైన్ చేయడం జరిగిందని చెప్పారు. కానీ, కాంట్రాక్టరు ఇచ్చిన రిపోర్టులో మాత్రం 50 నుండి 60 కిలోమీటర్లకే డిజైన్ చేసినట్లుగా ఉన్నది. మరి, మంత్రిగారు చెప్పినది అందుకు భిన్నంగా ఉన్నది. కాంట్రాక్టరు ప్రస్తుతం ఉన్న రోడ్డును అలాగే ఉంచి, ఇటూ, అటూ రోడ్డును వేసి వంద కిలోమీటర్ల రోడ్డుగా అభివృద్ధి చేస్తున్నారు. అంతకుముందు తక్కువ స్పీడుకు సరిపోయే రోడ్డు ఇప్పుడు వంద కిలోమీటర్లకు ఏ విధంగా సరిపోతుంది? కొత్తగా అటూ, ఇటూ వేసే రోడ్డును బలోపేతం చేస్తున్నారు, కానీ ఎగ్జిస్టింగ్ రోడ్డును బలోపేతం చేయడం లేదు. కాబట్టి, మొత్తం రోడ్డును స్ట్రెంగ్తెన్ చేయవలసిన అవసరమున్నది. మూడు, నాలుగు రోజుల క్రితం ఈ రోడ్డు మీద పెద్ద యాక్సిడెంట్ జరిగి దాదాపు 6గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. మంత్రి శ్రీ డి. శ్రీధర్‌బాబుగారు కూడా వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో అత్యంత ఎక్కువ ట్రాఫిక్ ఉన్నటువంటి రోడ్డు ఇది. సింగరేణి కాలరీస్‌కు సంబంధించిన లారీలన్నీ ఇదే రోడ్డు మీద వెడుతూ ఉంటాయి. హైదరాబాదు నగరానికి సంబంధించి దాదాపు 35 శాతం ఇసుక లారీలు ఈ రోడ్డు మీదనే వెళ్లడం జరుగుతోంది. కాబట్టి, దీనిపై సభాసంఘం వేయాలి. సభాసంఘం ద్వారా దీనిపై విచారణ చేయాల్సిన అవసరమున్నదని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వి. భూపాల్ రెడ్డి : అధ్యక్షా, నేను తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే .....

శ్రీ టి. భానుప్రసాద రావుః అధ్యక్షా, ఇది పెద్ద కుంభకోణం సార్.... తెలంగాణా ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం.....

మిస్టర్ ఛైర్మన్ ః భానుప్రసాద్‌గారూ! కూర్చోండి. నేను లిస్టు ప్రకారం పేర్లు చెబుతున్నాను. శ్రీ వి. భూపాల్‌రెడ్డి గారూ! మీరు మాట్లాడండి.

శ్రీ వి. భూపాల్ రెడ్డి ( స్థానిం సంస్థలు ) ః నేను స్థానిక సంస్థలనుండి ఎన్నుకోబడిన ఎం.ఎల్.సిని. స్థానికసంస్థల ప్రతినిధులు ఇచ్చిన రిపోర్టు ప్రకారం నేను మాట్లాడుతున్నాను. నేను ఆ రోడ్డుపై ఎక్కువగా తిరగలేదు. కానీ, స్థానికంగా ఉన్న ఎమ్.పి.టి.సిలు, జడ్.పి.టి.సిలు మున్నగువారంతా రోడ్డు ప్రమాణాలు బాగుండలేదు, గట్టి వ్యక్తి ఎవరైనా కొడితే రోడ్డు కూలిపోయే పరిస్థితి ఉన్నదని తెలిపారు. గతంలో 50 నుండి 60 కిలోమీటర్ల వేగానికి పరిమితమైన ఆ రోడ్డు ఇప్పుడు వంద కిలోమీటర్ల వేగానికి ఎలా సరిపోతుంది? ప్రస్తుతం ఉన్న కండిషన్ ప్రకారం రోజుకు మూడు, నాలుగు యాక్సిడెంట్లు అవుతున్నాయి. ఒకవేళ 80, 90 కిలోమీటర్ల వేగానికి పెంచినట్లయితే పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని అక్కడి ప్రజలు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అధ్యక్షా, మీ ద్వారా ఈ విషయాన్ని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి, ఆ రోడ్డును సరిచేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా, ప్రస్తుతానికి 30 శాతం రోడ్డు పూర్తయింది. బి.టి. రోడ్లను ఎగ్జామిన్ చేయాలని మేము ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కానీ, ఈ మధ్య నేను సిద్ధిపేట వెళ్లడం జరిగింది. మధ్యలో ఎన్ని hurdles ఉన్నాయో చెప్పలేను. మేము ఎగరడం కూడా జరిగింది. అంత పెద్ద రోడ్డు మీద మా వాహనం ఎగిరితే, లారీల గతి ఏమిటి? ఆటోల గతి ఏమిటి? రోడ్డు వేయడంలో సరైన ప్రమాణాలు లేవు, చేసిన పనిలో నాణ్యత లేదని స్థానిక సంస్థల నాయకులు తెలియజేయడం జరిగింది. దానిపైన కఠిన చర్యలు తీసుకోవాలి. దీనిపై సభా సంఘం వేయాలి. దీనిపై సభా సంఘం వేయకపోతే, ఆ రోడ్డు వేసినా ఒకటే, వేయకపోయినా ఒకటే. రూ.1400కోట్ల రూపాయలు ఏట్లో పోసినట్లే తప్ప ఎటువంటి ప్రయోజనం ఉండదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రశయన్ రెడ్డి ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఇది పెద్ద కుంభకోణం. దీనిపై ఎంత విచారణ జరిపినా తక్కువే. పి.పి.పి.లో అతి పెద్ద దోపిడీ ఇది. ఇంతవరకూ ఇటువంటి దోపిడీ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో జరగలేదు. మేము ఎన్నోసార్లు సిద్ధిపేట పలు కార్యక్రమాలకు వెళ్లడం జరిగింది. రూ.730 కోట్లను రూ. 1400కోట్లకు పెంచారంటే అర్థం చేసుకోవచ్చు. ఈ విషయమై సభా సంఘం గానీ, సి.బి.ఐ దర్యాప్తుగానీ వేసినట్లయితే తప్పకుండా దొంగలంతా బయట పడతారు. ఈ సభ మొత్తం ఏకగ్రీవంగా దీనిని ఆమోదించింది. నేను అందరితోనూ మాట్లాడాను. The complete House is unanimous Sir. Everybody is supporting and Nobody is against it. So, Hon'ble Chairman Sir, you have to pass orders for constituting a House Committee and also for conducting CBI enquiry in the matter.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇది మా నియోజకవర్గంలో ఉన్నది. ఈ రోడ్డుపైన వెడుతుంటే మలుపులు, వంపులు ఎన్ని వస్తాయో చెప్పలేను. యాక్సిడెంట్లు జరగడానికి ఈ మలుపులే కారణమని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. వీటిని స్ట్రెయిట్‌గా చేయలేకపోవడానికి కారణమేమిటి? స్ట్రెయిట్‌గా చేయలేమా? వంపులు వచ్చినచోట పూర్తిగా తిరిగితే తప్ప రోడ్డు కనబడదు. ఇటువంటివి నాలుగు ఉన్నాయి. రోజూ పేపర్లలో ఆ ప్రాంతాలలో యాక్సిడెంట్లు కూడా ఎక్కువగా జరుగుతున్నాయనే వార్తలు చదువుతున్నాము. ఇది వాస్తవం. ఎందుకిలా జరుగుతున్నది. నాలుగు లైన్ల రోడ్డు పూర్తవడానికి ఎంత సమయం పడుతుంది. కాబట్టి, దీనిమీద త్వరగా ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

SRI KOMPALLI YADAVA REDDY ( అసెంబ్లీ ) : I don't want to repeat the points raised by the other Members. ముఖ్యంగా ఇందులో రెండు అంశాలు ప్రస్తావించాలి. ఒకటి – రెండింతలు ఎస్టిమేషన్ ఏ విధంగా పెరిగింది? దానికి ఏ ప్రామాణికాలను ఆధారంగా తీసుకున్నారనే విషయాలను మంత్రిగారు చెప్పాలి. రెండవది – viability gap fund లో పెద్ద స్కాము ఉన్నది. ఏ లెక్కల ప్రకారం చూసినా రూ.150 నుండి 200కోట్ల కంటే ఎక్కువ ఇవ్వవలసిన అవసరం లేదు. Total manipulations ద్వారానే దీనిని రూ. 450కోట్లకు పెంచడం జరిగింది. మూడవ అంశం ఏమిటంటే – మన రాష్ట్ర హైవేకు ఒక రకమైన ప్రామాణికాలు ఉంటాయి, జాతీయ హైవేకు ఒక రకమైన ప్రామాణికాలు ఉంటాయి. వాహనాలు స్పీడ్‌గా వెళ్లడానికి గాను ఆ రోడ్లు ఎత్తుగా ఉంటాయి మరియు వాటికి వాడవలసిన మెటీరియల్స్‌కు సంబంధించి కొన్ని ప్రామాణికాలు ఉంటాయి. పోనీ, సభా సంఘం వేయడానికి ఇబ్బంది ఉంటే మీ అధ్యక్షతన ఆ రోడ్డును తనిఖీ చేయడానికి టెక్నికల్ టీంను తీసుకుని వెడదాము. అందుకు సంబంధించిన ప్రమాణాలను పరిశీలిద్దాము. ఇది పెద్ద స్కాము సార్. కనీసం వెయ్యి కోట్ల స్కాము ఇందులో ఉన్నది.

మిస్టర్ ఛైర్మన్ : నేను లా గ్రాడ్యుయేట్‌ని, ఇంజనీర్‌ని కాదు.

శ్రీ టి. భానుప్రసాద రావు : అధ్యక్షా, నేను ఇంజనీరింగ్ పట్టభద్రుడిని. ఏమైనా సాంకేతిక విషయాల గురించి నేను చెప్పగలను.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : అధ్యక్షా, సాంకేతిక బృందాన్ని తీసుకువెడదాము. అక్కడికక్కడ తనిఖీ చేయించి, లేబరేటరీ ఎక్స్‌పరిమెంట్ చేయిద్దాము. వెయ్యి కోట్ల కుంభకోణానికి సంబంధించిన అంశమిది. తమరు స్పందించి తప్పకుండా సభా సంఘం వేయాలి.

( సర్వశ్రీ డా. కె. నాగేశ్వర్, బి. వెంకటేశ్వర్లు, నారదాసు లక్ష్మణరావు తదితరులు తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసిందిగా గౌరవ ఛైర్మన్‌ను కోరసాగారు. )

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఇది చాలా ముఖ్యమైన అంశం. ఇందులో దాదాపు వెయ్యి కోట్లు కుంభకోణం ఉన్నట్లు అర్థమవుతోంది. సభ్యుల తాలూకు అభిప్రాయాలకు కాస్త సమయం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు: హైదరాబాదు నుండి రామగుండం, వయా కరీంనగర్ నాలుగు లైన్ల రోడ్డు వేస్తున్నారు. ఇంతకంటే నాసిరకమైన రోడ్డును ఎక్కడా చూడలేదు. గ్రామాలలో వేసే రోడ్లు కూడా ఇంతకంటే బాగున్నాయి సార్. ఇందుకు సంబంధించి సి.ఈ. గారికి ప్రతిపాదనలు పంపించాము. ఇందులో 22 వంపులు ఉన్నాయి. ఎక్కడా ఒక్క ఒంపును కూడా సరి చేయలేదు. రేణిగుంట దగ్గర under-pass కట్టాలి, సర్వీసు రోడ్డు వేయాలి అని ఆందోళన చేసి మెమొరాండం ఇస్తే , ఇప్పటివరకూ సమాధానం లేదు. మొన్న అదే రేణిగుంట దగ్గర ఒక మలుపు వద్ద జీపు బోల్తా పడి ఆరుగురు చనిపోయారు. కరీంనగర్ దగ్గర బైపాస్ కట్టాలని ప్రతిపాదన చేశాము. ఇది వెయ్యి కోట్ల రూపాయల కుంభకోణం. 2 జి స్పెక్ట్రమ్ కుంభకోణం కంటే పెద్ద కుంభకోణంగా కనిపిస్తున్నది.

(సభ్యుల హర్షధ్వానాలు)

ఇది నరకాని దారి వలె కనిపిస్తున్నది. మేము రోజూ కరీంనగర్ నుండి హైదరాబాదు రావడానికి ఈ రోడ్డు వెంట ప్రయాణిస్తూ ఉంటాము. ఈ విషయంలో మాకు ప్రత్యక్ష అనుభవం ఉన్నది. దీనిని 4 లైన్ రోడ్డుగా చేసినప్పటినుండి మూడు ఫీట్ల డివైడర్ చేయడమైనది. ఏమన్నా అంటే స్టేట్ హైవే వేరు, నేషనల్ హైవే వేరు అంటున్నారు. దీనిపై సభా సంఘాన్ని వేయాలి. మొత్తం ఇందులో జరిగిన అవినీతిని బయటకు తీయాలి. 4 లైన్ నేషనల్ హైవేలాగా దీనిని తీర్చి దిద్దాలని డిమాండ్ చేస్తున్నాము.

మ. 12.50

మిస్టర్ ఛైర్మన్ : ఏదైనా క్రొత్త పాయింట్ చెప్పండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, సభ్యులు శ్రీ టి. భాను ప్రసాద రావు గారు చెప్పిన వివరాలను చూస్తే ఇది ఒక పెద్ద స్కామ్‌గా ఉన్నది. 25 సంవత్సరాలు తర్వాత టోల్‌గేటు వసూలు చేసే విధానం పెడితే యిది చాలా అన్యాయం. మూడు తరాల వరకూ డబ్బు కట్టవలసి ఉంటుంది. అందుచేతనే, ఆ కాలాన్ని 25, 30 సంవత్సరాలుగా కాకుండా ఏమైనా తగ్గించే అవకాశం ఉన్నదా? అదే విధంగా రూ. 735 కోట్లు నుంచి రూ. 1466 కోట్ల ఖర్చుకు పెంచడానికి గల కారణాలు ఏమిటి?

వ్యయాన్ని పెంచదలచుకుంటే 10% లేక 15% పెంచడం సబబు కాని 100% పెంపు ఎక్కడైనా ఉంటుందా? ఆ విధంగా పెంచడమనేది చాలా దారుణమైన విషయం. ఆ రోడ్డు వంకర గానీ నాణ్యత ప్రమాణాలు గానీ చాలా దారుణంగా ఉన్నాయి. అందుచేత ఈ విషయంలో ఒక సభాసంఘాన్ని నియమించవలసిందిగా తమరిని కోరుతున్నాను.

డా. కె.నాగేశ్వర్ ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు ): అధ్యక్షా, మీ నాయకత్వంలో వెళతామని ఎందుకు అన్నామంటే మీ వెర్సటాలిటీ మీద మాకు చాలా నమ్మకం. ఈ విషయంలో ఏమీ పెద్ద ఇంజనీర్ల అవసరం లేదు. ఆ రహదారి మా ఊరికి వెళ్లే రూటు, కొన్ని వందల సార్లు మేము ఆ రూట్లో వెళ్లేవాళ్లం. మీరు కారులో ఒకసారి ఆ రహదారిపై వెళ్లండి. మీరు కారు అద్దాలన్నీ మూసి కారులో కూర్చుంటే, కారు నడుస్తుంటే ఆ రోడ్డు క్వాలిటీ మీకు అర్థం కాకపోతే అపుడు వచ్చి చెప్పండి, మేము వింటాము. ఆ రహదారి విషయంలో అంత దుర్మార్గం జరిగింది. యిదొక క్రొత్త కాపిటలిజమ్, యింతవరకూ ఈ విధంగా లేదు. ఆ రహదారి కొరకు బడ్జెటును రూ 735 కోట్లను రూ. 1466 కోట్లకు పెంచి, రూ. 454 కోట్లను ప్రభుత్వం వద్ద తీసుకుని, రూ. 200 కోట్లతో ఆ రహదారి పనులు చేస్తున్నారు. అసలు వారు పని చేయకముందే రూ. 250 కోట్లు మిగులుతున్నాయి. కార్ల్ మార్క్స్ కనుక మళ్లీ పుడితే రాజీవ్ రహదారి ప్రక్కన కూర్చుని దోపిడీ ఈ విధంగా కూడా ఉంటుందని నేను ఊహించలేదని, ఆయన దాస్ కాపిటల్ ను రివైజ్ రేటు షేప్‌లో అమ్మేస్తాడు. మీరు సభాసంఘం వేయకపోతే యింకా రెండు రోజుల సమయమే ఉంది కనుక మీముందు మొత్తం డాక్యుమెంట్లు పెట్టమనండి. సభాసంఘం అడగడానికి కూడా ఒక కారణం ఉంది. వయబిలిటీ గాప్ ఫండ్‌కు క్రైటీరియా ఏమిటో చెప్పమని సభముందు మేము అడుగుతున్నాము. ఆ క్రైటీరియా దీనిని మీట్ అవుతుందా ? ఆ నివేదిక సభ ముందు పెట్టమనండి ? రెండవది, ఈ రహదారి కొరకు బడ్జెటును రూ 735 కోట్లనుంచి రూ. 1466 కోట్లకు పెంచడానికి ప్రాతిపదిక ఏమిటి ? అది మీట్ అయిందా ? మూడవ విషయం, ప్రస్తుతం జరుగుతున్న పనుల యొక్క క్వాలిటీ ఏమిటి ? ఇంజనీర్లకే కొరత లేదు. ఇండిపెండెంట్ ఇంజనీర్స్ ఇన్‌వెస్టిగేషన్‌కు, సోషల్ ఆడిట్‌కు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా ? ఒక అంతర్జాతీయ నిపుణుడిని పిలిచి ఆ రోడ్డుపై వెళదాము. యిది ఖచ్చితంగా గాయత్రీ కన్‌స్ట్రక్షన్స్ దోపిడీ. ఆ దోపిడీని అనుమతిస్తే కాంగ్రెసు పార్టీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. దీనికి సిద్ధపడుతున్నారా అని తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి ( అసెంబ్లీ ) : అధ్యక్షా, మిమ్మల్ని ఎందుకు వచ్చి చూడమంటున్నామంటే దానిలో ఏమీ ఇంజనీరింగు టెక్నాలజీ లేదు. ఉదాహరణకు సింగరేణి కాలరీలలో ఒక క్యూబిక్ మీటరు మన్ను వంద మీటర్ల లోతు నుంచి రెండు కిలోమీటర్లు బయటకు పోయడానికి ఒక క్యూబిక్ మీటర్‌కు రూ. 22 లు. ప్రక్కకు వస్తే రూ. 300 లు ధర ఉన్నది. ఇదేమి న్యాయం? రోడ్డు క్రొత్తగా వేస్తున్నపుడు ఆ రోడ్డును ఒక లెవెల్ ప్రకారం త్రవ్వి దానిని ఫిల్ చేయాలి. అసలు త్రవ్వకుండానే ఫిల్ చేసి రోడ్డు వేస్తున్నారు. అంతా పొలిటికల్ మేనేజ్‌మెంట్ చేస్తున్నారు. ప్రతి పార్టీని మేనేజ్ చేస్తూ ఈ కాంట్రాక్టర్లు

నడిపిస్తున్నారు. దీనిపై నిజంగా సి.బి.ఐ. ఎంక్వైరీ వేస్తే దేశంలో జరిగే ప్రతి కాంట్రాక్టరు గురించి తెలుస్తుంది. వాళ్లే నేడు రాజకీయాలను శాసిస్తున్నారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని సభాసంఘాన్ని వేయవలసిన బాధ్యత మీపై ఉన్నది.

శ్రీ బి. వెంకట రావు ( నామినేటెడ్ ): అధ్యక్షా, మా కానిస్టిట్యుయన్సీ వరకూ కూడా ఈ రోడ్డు ఉంది. ఆ రోడ్డుపై నెలకు నాలుగైదు సార్లు వెళుతూ ఉంటాము. ఈ రోడ్డు అత్యంత ప్రాధాన్యమైనటువంటి రహదారి. రాజీవ్ రహదారిని ఫోర్‌లేన్ రోడ్డుగా నిర్మించడానికి చేస్తున్నటువంటి అగ్రిమెంటులో అనేకమైనటువంటి అవకతవకలున్నాయి. దీనికి వయెబిలిటీ గాప్ ఫండ్ రూ. 450 కోట్లు యివ్వడం అనేది సరైనటువంటి పద్ధతి కాదు. అగ్రిమెంటులో పేర్కొన్న విధంగానే 267 డేంజరస్ కర్వ్‌లు, 51 మోస్ట్ డేంజరస్ కర్వ్‌లున్నాయి. అక్కడ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదు కాబట్టి ప్రతీరోజూ ఆ రహదారిపై అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఆ ప్రాంత ప్రజా ప్రతినిధులకు పెద్ద ఎత్తున ముడుపులిచ్చారు కాబట్టే వారెవరూ మాట్లాడడం లేదని ప్రజలు చెప్పుకుంటున్నారు. This road is not as per the specifications mentioned in the agreement. కాబట్టి దీనిపై సభాసంఘాన్ని నియమించవలసిందిగా నేను తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఫరూఖ్ హుస్సేన్ : అధ్యక్షా, నేను సిద్ధిపేట వాసిని కాబట్టి ఆ రోడ్డుపై ప్రతి రోజూ సిద్ధిపేట వెళుతూ ఉన్నాను. కాబట్టి ఈ రహదారి గురించి సభ్యులు చెప్పిన విషయాలు నూటికి నూరు శాతం వాస్తవం. ఈ కుంభకోణాన్ని హెచ్.ఎమ్.టి.వి. వారు దాదాపు పది రోజులు టోటల్ రోడ్డు మీద తిరిగి 24 గంటలూ టివిలో చూపించినారు. పాత రాజీవ్ రహదారి రోడ్డు ఏదైతే ఉన్నదో ఆ రోడ్డును లోతుగా త్రవ్వి, దాంట్లో మట్టి క్రొత్తగా నింపకుండా అదే రోడ్డుపె మట్టి వేసుకుంటూ వెళుతున్నారు. ఇది వాస్తవం. రూ. 735 కోట్లను రూ. 1466 కోట్లు పెంచడమనేది వాస్తవం. తుర్కపల్లి , తిమ్మారెడి, కొమిరెల్లి కమాన్ వద్ద చాలా పెద్దపెద్ద టర్నులున్నాయి. బైపాస్ కూడా వేస్తామన్నారు, అది కూడా తుర్కపల్లి వద్ద ఆపేశారు. దయ చేసి దీనిపై సభాసంఘం వేస్తే వాస్తవాలు బయటపడతాయని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, ఇది సీరియస్ క్రైమ్‌గా కనపడుతుంది. దీనిలో ఎకనమిక్ క్రైమ్ మరియు టెక్నికల్ క్రైమ్ రెండూ కనపడుతున్నాయి. Even though I am a Congress Legislator, I need not own anything in this. కాబట్టి సభా సంఘాన్ని వేయాలి. First of all, you have to stop it. We should be free. I am requesting the Hon'ble Minister let the people know what is what.

శ్రీ అరికెల నర్సారెడ్డి ( అసెంబ్లీ ) : అధ్యక్షా, ఈ విషయంలో స్కామ్ జరిగింది నూటికి నూరు శాతం వాస్తవం. కానీ ముడుపులు తీసుకున్న వారెవరో, యిచ్చిన వారెవరో మాకయితే అర్థం కావడం లేదు.

ఈ విషయంలో సభా సంఘం వేయవలసిందే. ఈ విషయాన్ని తేల్చవలసిందిగా తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, రాజీవ్ రహదారి అని పిలవబడే ఆ రహదారిపై విపరీతమైన మలుపులుండడం వల్ల అవి తగ్గించడానికి ఈ రోడ్డు క్రొత్తగా శాంక్షన్ అవడం జరిగింది. ఆ పనుల్లో సరైన క్వాలిటీ లేదు. పత్రికలు కూడా ప్రతిరోజూ కాకై కూస్తున్నాయి. ఈ ప్రభుత్వం ఏ విధంగా పట్టించుకోవడం లేదు. కాబట్టి గౌరవ సభ్యులు శ్రీ పాలడుగు వెంకట్రావు మరియు శ్రీ ఎం. రంగారెడ్డి గారు చెప్పినట్లు సభాసంఘాన్ని వేయాలని అవసరమయితే సిబిఐ ఎంక్వైరీ కూడా వేయాలని తమ ద్వారా డిమాండు చేస్తున్నాను.

మ.1.00

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, హౌజ్‌లో ఉన్నటువంటి అన్ని పక్షాల నుంచి, అందరూ కూడా ఏకగ్రీవంగా ఈ విషయాన్ని ప్రస్తావిస్తున్నారంటే దీనికొక ప్రత్యేకత ఉంది. ఆంధ్రరాష్ట్రంలో 206 కిలోమీటర్లు ఉన్న రహదార్లకు 390 మలుపులు ఉన్నాయి. బహుశా కిలోమీటరుకు రెండు మలుపుల చొప్పున ఉండవచ్చు. ఎక్కడా కూడా మలుపులు తగ్గేటట్లు చేయడం కానీ, నాణ్యతా ప్రమాణాలు పాటించడం కానీ జరగలేదు. ఇది రు.1000 కోట్ల విలువైనది. గ్లోబల్స్ కుంభకోణంలో కూడా ఈ విధంగా జరగలేదు. అందుకే హౌజ్‌లో సభ్యులందరూ ఏకగ్రీవంగా సభా కమిటీ వేయమని, సి.బి.ఐ ఎంక్వయరీ వేయమని మీ ద్వారా కోరుతున్నాము.

MR. CHAIRMAN: LOP Garu.. are you recommending any name?

శ్రీ దాడి వీరభద్రరావు ః మంత్రిగారు సమాధానం ఇచ్చాక మేము మాట్లాడతాము.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, ఇందులో రెండు స్టేజ్‌లు. ఒకటి బిడ్ ప్రాసెస్ ఒక స్టేజ్. బిడ్ ప్రాసెస్ అయ్యి అగ్రిమెంట్ టెండర్ అవడం అనేది ఒక స్టేజ్. 2010లో జరిగిపోయింది. బిడ్ ప్రాసెస్‌కు చాలా సుదీర్ఘమైన ప్రొసీజర్ ఉంటుంది. కాంపిటీటివ్ బిడ్డింగ్‌లో ఒకరికి వస్తుంది. ఫలానా వారికి ఇచ్చేసారు. వాళ్ళు ఇంత మొత్తం ఇచ్చేశారు అని అనడానికి అవకాశం ఉండదు. అది అంతర్జాతీయ బిడ్డింగ్ ప్రాసెస్. చాలా పద్ధతి ప్రకారం జరుగుతుంది. దాని ప్రాసెస్ ఒకసారి చెప్తాను. కన్సల్టెంట్స్‌ను అపాయింట్ చేసిన తరువాత వారు టెక్నో ఎకనమిక్ ఫీజిబులిటీ స్టడీ నివేదికను ఇస్తారు. Request for qualification is invited upon concessions received from Government of India for pre-qualification of the bidders." ఆ లెవల్‌నుంచి స్టార్ట్ అవుతుంది. "Proposals submitted to the Government of India for in-principle for Viability Gap Fund" "Government accorded in-principle approval for the Viability Gap Fund." 10 bidders were short listed by the

Technical Evaluation Committee. ఎనిమిది మంది బిడ్డర్స్ డాక్యుమెంట్స్‌ను కొని ఇందులో పాల్గొన్నారు. అందులో నుండి ముగ్గురు బిడ్డర్స్ మాత్రమే బిడ్స్ సబ్మిట్ చేశారు. ఫైనాన్షియల్ ఎవాల్యూయేషన్ కమిటీ దానిని ఎవాల్యుయేట్ చేసింది. DLF-Gayatri Consortium is the lowest bidder with a grant of 529 crores under Viability Gap Fund. The grant was negotiated with the bidder and finally Government accorded approval for a grant of 454 crores. వాళ్ళు అడిగింది రు.529కోట్లు అయితే, నెగోషియన్ చేసిన తరువాత ప్రభుత్వం రు.454 కోట్లకు ఒప్పందం చేసుకుంది. Concession agreement was concluded with the Concessionaire HKR Roadways Limited. ఇది 20.8.2010న జరిగింది. ఒక పద్ధతి ప్రకారం జరిగినటువంటి ప్రొసీజర్. దానిని మనం ఇప్పుడు ప్రశ్నించలేము. రెండవది నాణ్యత గురించి అంటున్నారు. అలాగే సబ్ స్టాండర్డ్ వర్క్ జరుగుతుందని అంటున్నారు. దీనిపై కొన్ని ఆరోపణలు ఉన్నాయి. గతంలోని ముఖ్యమంత్రిగారు ఉన్నపుడు శాసనసభలో రెండు, మూడు సార్లు వారి దృష్టికి కూడా తీసుకువచ్చారు. వారు సమాధానం చెప్పడం జరిగింది. కన్సెషన్‌తో అగ్రిమెంట్ జరిగిన తరువాత అదనంగా వచ్చిన స్ట్రక్చర్స్ కానీ, ఇన్‌వెస్ట్‌మెంట్ కానీ ఏది వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం నేరుగా వాటిని భరించాల్సి ఉంటుంది. రెండు, మూడుసార్లు శాసనసభ్యులతో, శాసనమండలి సభ్యులతో సమావేశం జరిగినపుడు వారు చేసిన సూచనలతో అదనంగా వర్క్ చేయాల్సిన వాటికి రాష్ట్ర ప్రభుత్వం ఇంకొక రు.100 కోట్లు ఖర్చు పెట్టడానికి అంగీకరించింది.

శ్రీ టి.భానుప్రసాద రావు : శాసనమండలి సభ్యులతో సమావేశం జరగలేదు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : (శ్రీ టి.భానుప్రసాద రావును ఉద్దేశించి) మీరు కూడా వచ్చారు కదా?

(అంతరాయం)

(సభ్యులు సర్వశ్రీ పోట్ల నాగేశ్వరరావు, బలసాని లక్ష్మీనారాయణ, అరికెల నర్సారెడ్డి, బోడకుంటి వెంకటేశ్వర్లు, శ్రీ ఎం.రంగారెడ్డి, శ్రీ టి.భాను ప్రసాదరావు తదితరులు లేచి నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

శ్రీ ధర్మాన ప్రసాద రావు : నేను చెప్పింది విన్న తరువాత మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : ఇన్ని ప్రొసీజర్స్ పాటించినప్పటికీ, ఒక్కొక్క ఎం.పి.కి ఒక్కో రోడ్డు అంటున్నారు. కేవలం ఎం.పీ.లకు మాత్రమే రోడ్డు ఉంటుందా? ఈ రోడ్డు కాంట్రాక్టులన్నీ ఎం.పిలకు

మాత్రమే ఎందుకు వస్తున్నాయి? వీరికంటే పెద్ద కాంట్రాక్టర్లు మన దగ్గర లేరా? అందుచేతనే మేము స్కామ్ జరిగిందని ఆరోపిస్తున్నాము. దాని కొరకే హౌస్ కమిటీ కావాలంటున్నాము.

(అంతరాయం)

శ్రీ అరికెల నర్సారెడ్డి ః శాసనసభలో ఈ విషయం గురించి అడిగితే ఎదురుదాడి చేసి తప్పించుకున్నారు.

(అంతరాయం)

డాక్టర్ కె.నాగేశ్వర్ ః ఇందులో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా ఇన్‌వాల్వ్ అయ్యింది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః బిడ్డింగ్ ప్రాసెస్ గురించి సభ్యులకు తెలుసన్నారు. సభ్యులు ఇలా అంతరాయం కలిగిస్తే కష్టం. టెక్నికల్ సబ్జెక్ట్ ఇది. ఒక స్వతంత్ర్య ఇంజనీర్‌ను నాణ్యతను పర్యవేక్షించడానికి నియమించడం జరిగింది. ఇలాంటి వర్క్స్ జరిగినపుడు దేశ వ్యాప్తంగా ఇలాంటి సాంప్రదాయాన్నే పాటిస్తున్నారు. ఆ నాణ్యతలో ఎక్కడెక్కడ అభ్యంతరాలు ఉన్నాయో వాటిని వెరిఫై చేయడం జరుగుతుంది. ఇప్పటివరకు 33 శాతం మాత్రమే పనులు జరిగాయి. ఇంకా 67 శాతం పనులు జరగాల్సి ఉంది కనుక ఇప్పుడు ఆ రహదారి మీదకు వెళ్తే ఎవరికీ సంతృప్తి ఉండదు. మిగిలిన పనులు జరిగేటప్పుడుఈ అంశాలన్నీ అడ్రస్ చేయడం జరుగుతుంది. ఇప్పుడు సెంటర్ మీడియా గురించి అడిగారు. అది 1.5 మీటర్స్ ఉంది. అది పూర్తి అయ్యి, దానిలో ప్లాంటేషన్ వచ్చి ఒక పద్ధతి ప్రకారం చేస్తే అక్కడ ప్రమాదాలు చాలావరకు తగ్గుతాయి. సాంకేతికంగా పరిశీలించిన తరువాత మాత్రమే ఇంకా అవసరమైన వంపుల్ని వెడల్పు చేయడం, సరిచేయడం జరుగుతుంది. రహదారి ఇంకా పూర్తికాక ముందే దాని మీద అసంతృప్తి వ్యక్తం చేస్తే ఏమీ చేయలేము. ఇంకా ఎక్కడైనా నాసిరకం పనులు జరుగుతున్నాయంటే సభ్యులు ఇచ్చిన సూచనల్ని తప్పక తీసుకోవడం జరుగుతుంది.

(అంతరాయం)

డాక్టర్ కె.నాగేశ్వర్ ః మొత్తం అయిపోయాక ఏమి చేస్తాము?

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః వాళ్ళు మాట్లాడుతున్నారు, మీరూ మాట్లాడుతున్నారు. మంత్రిగారు ఇంకా సమాధానం పూర్తి చేయలేదు.

శ్రీ టి.భానుప్రసాదరావు ః అధ్యక్షా, ఆ రోజు జరిగిన సమావేశంలో నేను కూడా ఉన్నాను. ఆ రోజు జరిగిన సమావేశంలో స్పష్టంగా మేము మా అభ్యంతరాలను వ్యక్తం చేయడం జరిగింది. ఆ అభ్యంతరాలకు మాకు తరువాత సమాచారం ఇస్తామని, సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. కానీ ఆ విషయంలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి సమావేశం నిర్వహించకుండా ముందుకెళ్ళారు. తరువాత దానిపై ఏ రోజూ కూడా మాకు చిన్న సమావేశం నిర్వహించలేదు. కానీ మేము అభ్యంతరాలను వ్యక్తం చేయడం మాత్రం జరిగింది. మేం వ్యక్తం చేసిన ఏ అభ్యంతరం విషయాన్ని కూడా పట్టించుకున్న దాఖలాలు లేదు. మళ్ళీ మాకు సమాధానం కూడా రాలేదు. అప్పుడు మంత్రిగారు కూడా ఉన్నారు.

(అంతరాయం)

శ్రీ ఎం.రంగారెడ్డి ః సాంకేతికంగా మాట్లాడుతున్నాము. వాస్తవికంగా అక్కడ కాంట్రాక్టర్ పని చేయడం లేదు. బిట్లు, బిట్లుగా సబ్ కాంట్రాక్టర్‌కి అమ్ముకున్నాడు. అది నిజమా, కాదా చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః పిపిపి మోడల్ లో రానున్నది పూర్తి చేసిన తర్వాత ఇరవై సంవత్సరాల టోల్ దాని మీద తీసుకోవచ్చు. రహదారి ఒకసారి సబ్‌స్టాండర్డ్ అయితే ఇంకొక ఇరవై సంవత్సరాలు అతను రహదారిని మెయింటైన్ చేయాలి. ఇందులో పెట్టుబడిని మనం పెట్టడం లేదు.

(అంతరాయం)

ఇది మంచి పద్ధతి కాదు. ఇలా అయితే చెప్పడం కష్టం.

(అంతరాయం)

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి ః దీనిలోనే ఆయనకు ఎక్కువ మిగులుతున్నాయి.

(అంతరాయం)

శ్రీ టి.భానుప్రసాద రావు ః కాంట్రాక్టర్ కుటుంబ సభ్యులు ఆ రోడ్డు మీద తిరగడంలేదు. ప్రజలు తిరుగుతున్నారు. చచ్చేది ప్రజలు.

(అంతరాయం)

శ్రీ వి.భూపాల్ రెడ్డి ః స్థానికంగా అనుభవం లేని కాంట్రాక్టరుకి అంత పెద్ద పనిని ఎలా అప్పగించారు?

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః ముందు మంత్రిగారిని పూర్తి చెయ్యనివ్వండి.

శ్రీ ఫారూక్ హుస్సేన్ ః ప్రభుత్వానికి మంచి పేరు రావాలనే ఉద్దేశ్యంతోనే మాట్లాడుతున్నాము.

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః పిపిపి మోడల్‌లో పెట్టుబడి పెట్టి రహదారి నిర్మాణం చేసిన తర్వాత అతను టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్న ఇరవై సంవత్సరాలు కూడా అతనే మెయింటైన్ చేయాల్సి ఉంటుంది.

(అంతరాయం)

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డిః మెయింటైన్ చేయకుండా ఏమి చేస్తాడు?

(అంతరాయం)

మ. 1.10

శ్రీ కె. పార్థసారధి ః అధ్యక్షా, మంత్రిగారు పూర్తిగా సమాధానం చెప్పినివ్వకపోవడం చాలా తప్పు...

(అంతరాయం)

శ్రీ పితాని సత్యనారాయణ ( ఆచంట ) ః అధ్యక్షా, గౌరవసభ్యులు అనేకమంది మాట్లాడుతున్నారు. మంత్రిగారు వివరణ ఇచ్చిన తరువాత అందులో ఏవైనా అనుమానాలు ఉంటే తరువాత అడగడమనేది జరుగుతుంది. ఈ విషయమే ఇంతకు ముందు ఎల్.ఓ.పి. గారు కూడా చెప్పారు. ప్రస్తుతం టెక్నికలు బిట్టు మీద క్లారిటీని మంత్రిగారు ఇస్తున్నారు. ఇవన్నీ మీకు తెలియదని కాదు. మనం ఏదన్నా ఒక సబ్జక్టును డిబేట్ చేసేటప్పుడు సభ్యులు వెలిబుచ్చిన అపోహలు గానీ, లేదంటే ... మీరు చెప్పేవి నిజమే అయి ఉండవచ్చు, అందుకు నేనేమీ కాదని చెప్పడం లేదు. We are not denying it, we are not going to support anyone. The Government is always for the clarity of mind.

ప్రభుత్వం క్లారిటీతో ముందుకు వెళ్ళాలి. అన్ని విషయాలు సభ్యులకు కూడా తెలియాలి అన్న ఉద్దేశ్యంతో మంత్రిగారు ఇస్తున్న వివరణను అర్ధం చేసుకున్న తరువాత తప్పకుండా whatever you ask...

(అంతరాయం)

SRI PALADUGU VENKAT RAO: You are clean. People also should know that. That is our request.

శ్రీ పితాని సత్యనారాయణ : ఇప్పుడు కారణాలు చెప్పే పరిస్థితిల్లో మేము లేము. ఒకసారి వివరణ తీసుకున్న తరువాత... అధ్యక్షుల వారు తీసుకున్న నిర్ణయానికి మేము కట్టుబడి ఉంటాము.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఒక్క నిముషం నాకు అవకాశం ఇవ్వండి...

మిస్టర్ ఛైర్మన్ : ముందు మంత్రిగారి వివరణను పూర్తిగా చెప్పనివ్వండి...

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, వివరణలో ఒక చిన్న డౌటు ఉంది. మంత్రిగారు టెక్నికల్ వివరణ ఇస్తే మేము వింటాము. ఫైనాన్షియల్ వివరణ ఇస్తే మేము వింటాము. కానీ మంత్రిగారు మధ్యలో ... 33 శాతం రోడ్డు పూర్తి అయినప్పుడు క్వాలిటీ ఎట్లా తెలుస్తుంది అన్నారు. క్వాలిటీ గురించి తెలియాలంటే ఇప్పటివరకూ అయింది కేవలం 33 శాతమే కదా...

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, 33 శాతం రోడ్డు పని మాత్రమే జరిగినప్పుడు ఒక రోడ్డు గురించిన అవగాహన పూర్తిగా ఎలా వస్తుంది అని నేను అడుగుతున్నాను. ఆ 33 శాతంలో అవగాహన రాదు. అందులోనే ఇంకా పూర్తి కాని అంశాలు చాలా ఉంటాయి...

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : ఈ 33 శాతాన్నే వెళ్ళి పరిశీలిద్దాము, దానిలోనే తెలిపోతుంది...

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, నా అభిప్రాయం చెప్పాను ...

(అంతరాయం)

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, నాకు ఒక్క నిముషం సమయం ఇవ్వండి...

మిస్టర్ ఛైర్మన్ : డా. కె. నాగేశ్వర్ గారు నాకు ఒక అర నిముషం టైం ఇవ్వండి ...

(సభ్యుల నవ్వులు)

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, 33 శాతం రోడ్డు పై అవగాహన కావాలంటే...

మిస్టర్ ఛైర్మన్ ః మీరు నాకు కూడా టైం ఇవ్వరు...

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, రోడ్లకు సంబంధించి జరుగుతున్న క్వాలిటీ కన్‌స్ట్రక్షన్ తెలియడానికీ, రోడ్డు మొత్తం పూర్తి అవడానికీ సంబంధమే లేదు. ఇది నేను ఒక లేమ్యాన్‌గా చెపుతున్నాను. ఈ విషయంలో మంత్రిగారు ఇంజనీరింగ్‌లో పండితులేమో నాకు తెలియదు. రోడ్డు మీద అవగాహన రావడానికి రోడ్డు మొత్తం పూర్తి కావాలని నేను కూడా ఒప్పుకుంటున్నాను. కానీ, క్వాలిటీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌కి సంబంధించి రోడ్డు 10 మీటర్లు వేసినా అది కరెక్టుగా వేశారా, లేదా అనే విషయం చెప్పవచ్చు. కానీ మంత్రిగారు ఈ విషయమై సమర్థించే రీతిలో మాట్లాడారు కనుక మేము లేచి మాట్లాడవలసి వచ్చింది. ఇక రెండవది...

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః అధ్యక్షా, ఒక ప్రాజెక్టు చేసినప్పుడు దేశంలో అనుసరించే పద్ధతి ఏమిటంటే, ఒక ప్రైవేటు స్వతంత్ర్య ఇంజనీరింగు సంస్థకు థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోలు క్రింద వేయడం జరుగుతుంది. ఇందులో కూడా అటువంటి పాలసీని అనుసరించడం జరిగింది. ఈ థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోలులో కూడా ఏదైనా లోపం జరిగిందంటే, అటువంటి వాటిని కూడా పరిశీలించడం జరుగుతుంది. కాబట్టి ఒకరిని సమర్థించవలసిన అవసరం నాకే మి ఉంటుంది. సభ్యులు అడిగిన విషయాలకు సంబంధించిన ప్రొసీజర్సును చెప్పగలను గానీ, అందులో నాకేమీ అవసరం ఉంటుంది...

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, మీరు నాకు 30 సెకన్లు సమయం ఇచ్చారు...

మిస్టర్ ఛైర్మన్ ః మంత్రిగారి స్టేట్‌మెంటు పూర్తి అయిన తరువాత ఏదన్నా ఉంటే అప్పుడు మాట్లాడండి.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, నేను చెప్పేది దయచేసి వినండి, మంత్రిగారు సమాధానంలో చెప్పేదానిలో రెండు స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అందులో ఒకటి రోడ్డు మొత్తం పూర్తి కానిదే, అందులో క్వాలిటీ ఎలా తెలుస్తుందని అన్నారు, which is technically untenable argument. రెండవది, రోడ్లను ఆ కాంట్రాక్టర్లే మెయిన్‌టైన్ చేస్తారు కనుక, క్వాలిటీ తక్కువ ఉంటే ఏమిటీ అనే రీతిలో మాట్లాడారు. రోడ్లను వారే మెయిన్‌టైన్ చేయవచ్చు, అందులో పూర్ క్వాలిటీ, గుడ్ క్వాలిటీ రోడ్లు కూడా ఉంటాయి. అందులో ఏవైతే ఉంటాయో, వాటిని మెయిన్‌టైన్ చేయవచ్చు. ఇక మూడవ అంశం, మేము చెప్పింది Viability

Gap Fundను ఏ ప్రాతిపదికపై మీరు ఇచ్చారో వివరణ చెప్పండి. మేము అడుగుతున్నదేమిటంటే... If every thing is in order, what prevents the Government from going for House Committee, especially when the Ruling Party Members are vociferously demanding for it?

(సభ్యుల చప్పట్లు)

శ్రీ. కె. పార్థసారధి : అధ్యక్షా, దాదాపు అన్ని పార్టీల సభ్యులు గంట, గంటన్నర పాటు మాట్లాడారు. ప్రతి సభ్యులు చెప్పిన అంశాలను మంత్రిగారు నోట్ చేసుకుని సమాధానాలు చెబుతారు. ఆయన సమాధానం చెబుతుంటే, మధ్యలోనే అడ్డుపడి ఆయన వారికేదో సపోర్టు చేస్తున్నట్లుగా మాట్లాడుతున్నారంటే, అది చాలా అన్యాయం. చాలామంది అడిగిందేమిటంటే సభా సంఘం వేయమని అన్నారు. నేను చెప్పేదేమిటంటే, మంత్రిగారు వివరణ పూర్తిగా ఇచ్చేంతవరకూ వినవలసిన బాధ్యత సభ్యులకు ఉంది.

(అంతరాయం)

అధ్యక్షా, ఇంతకు ముందు కొంతమంది సభ్యులు, మంత్రిగారు సమర్థించే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఆ విధంగా అట్రిబ్యూట్ చేయడమనేది చాలా తప్పు.

(అంతరాయం)

అధ్యక్షా, ఇది పబ్లిక్ ఇంపార్టెన్సుకు సంబంధించిన అంశం. సభ్యులందరూ ఏకాభిప్రాయంతో ఉన్నారు. మంత్రిగారు పూర్తిగా వివరణ ఇచ్చిన తరువాత మిగిలిన సభ్యులు మాట్లాడాలి. ఇది ఒక ప్రొసీజర్. దేశంలో ఇది ఒక్క రోడ్డే కాదు అధ్యక్షా... విజయవాడ – హైదరాబాదు, విజయవాడ – విశాఖపట్టణం మొదలైన రోడ్లు ఎన్నో వేస్తున్నారు...

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : ఆ రోడ్ల గురించి మాట్లాడడం లేదు...

(అంతరాయం)

శ్రీ కె. పార్థసారధి : అధ్యక్షా, మేము చెప్పేది పూర్తిగా వినకుండా ఎలా?... మంత్రిగారికి అందరి సభ్యులు మాట్లాడిన దానికి సమాధానం చెప్పే అవకాశం ఇవ్వవలసిందే. వారిని పూర్తిగా చెప్పనివ్వకుండా మధ్యలో అట్రిబ్యూట్ చేయడమనేది చాలా అన్యాయం....

(అంతరాయం)

శ్రీ అరికెల నర్సారెడ్డి ః ఆయన సీనియర్ మంత్రి, ముందు ఆయన్ని చెప్పనివ్వండి ...

(అంతరాయం)

శ్రీ కె. పార్థసారధి ః అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీ సభ్యులు లేవనెత్తిన వాటిని ఎక్కడా డిస్ప్యూట్ చేయడం లేదు. మంత్రిగారు సమాధానాలు చెప్పే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన చెప్పిన సమాధానంలో మీకు ఎటువంటి అభిప్రాయ భేదాలు ఉన్నా, తిరిగి అడగవచ్చు...

(అంతరాయం)

అధ్యక్షా, మంత్రిగారి సమాధానం ఇంకా పూర్తి కాలేదు, కేవలం టెక్నికల్ ప్రాసెస్ చెప్పారు. ఆయన పూర్తిగా సమాధానం చెప్పిన తరువాత అందులో తప్పు జరుగుతున్నదా, లేదా అన్న విషయం అప్పుడు చెప్పండి... తప్పు జరగకపోయినా, తప్పు జరుగుతున్నదని చెప్పడానికి మేము ఇక్కడ సిద్ధంగా లేము అధ్యక్షా. అక్కడ తప్పు జరుగుతున్నదో, లేదో మీరు విషయం తెలుసుకుని చెప్పండి....

(అంతరాయం)

శ్రీ అరికెల నర్సారెడ్డి ః ముందు మంత్రిగారిని ...

శ్రీ కె. పార్థసారధి ః అధ్యక్షా, మంత్రిగారిని మాట్లాడనివ్వకుండా సభ్యులందరూ లేచి నిలబడి మాట్లాడుతుంటే ఎలా ... మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి.

MR. CHAIRMAN: Let the Minister complete his reply with no interference or intervention.

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః అధ్యక్షా, ఇందులో రెండు భాగాలున్నాయి. కొంతమంది సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రాసెస్ అంతా ఇటువంటి వర్క్సులో జరుగుతోందని సభ్యులకు వివరించాను. రెండవది క్వాలిటీకి సంబంధించి మరొక ఆరోపణ ఉంది. క్వాలిటీ బాగుండడం లేదని అన్నారు. దేశంలో ఇటువంటి ప్రాజెక్టులు ఎక్కడ తలపెట్టినా, అనుసరించవలసిన పద్ధతి ఒకటి ఉంది. ఇదంతా కలిపి ప్లానింగ్ కమీషన్ ఒక హై లెవెల్‌లో కమిటీలలో సూచించిన పద్ధతిలోనే ఈ రిపోర్టులను తీసుకోవడం జరిగింది. ప్రత్యేకంగా కరీంనగర్ జిల్లాలోని రాజీవ్ రహదారికి ఉండే ఒక పద్ధతిని ఈ

ప్రభుత్వం అడాప్ట్ చేయలేదు. అందులో క్వాలిటీ తక్కువ ఉందా, ఎక్కువ ఉందా అనే అంశానికి తరువాత వద్దాము. ఈ అంశం పై ఒకరికి ప్రత్యేకంగా ఎక్కువ డబ్బులు ఇవ్వడం అనేది ఇక్కడ జరగలేదనేది ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. నేను కేవలం 33 శాతంతో ఉండే క్వాలిటీ గురించి నేను చెప్పలేదు. రోడ్డు అధ్వాన్నంగా ఉందని కొంతమంది సభ్యులు అన్నారు. వారికి నేను మనవి చేసేదేమిటంటే, అసలు రోడ్డు 33 శాతమే పూర్తి అయింది కనుక, రోడ్డు మొత్తం పూర్తి అవకుండా ఒక అభిప్రాయానికి రావడం కరెక్టు కాదేమోనని నా అభిప్రాయం చెప్పాను. 33 శాతం రోడ్డు పూర్తి అయిన దానిలో నాణ్యత తక్కువ ఉందనే అంశం థర్డ్ పార్టీ కన్‌సల్టెంట్ దేశంలో ఇతర ప్రాజెక్టులకు కూడా స్వతంత్ర్య ఏజన్సీగా పనిచేసింది. ఆ సంస్థ మన రాష్ట్రంలో ఇక్కడ కూడా పని చేస్తుంది. ఈ రోడ్లకు సంబంధించిన అంశంలో సభ్యుల ఆవేదన ఉంది. ఈ రోడ్లు మన రాష్ట్ర ప్రజల ఆస్థి. చక్కగా నిర్మాణాలు జరగాలి. ఇందులో నేను వెనకేసుకురావడం కాదు, ఒక కన్‌సేషనర్ దీనిని టోల్ టాక్సు కలెక్టు చేయడానికి ఈ రోడ్డును 20 సంవత్సరముల పాటు మెయిన్‌టైన్ చేయాలి. దానిని మెయిన్‌టైన్ చేయడానికి మనతో సహా అతనికి కూడా బాధ్యత ఉందని అంటున్నాను. అక్కడ రోడ్డు వేసేసి, అతను వెళ్ళిపోవడం కాదు కదా? ఆ రోడ్లను అతను మెయిన్‌టైన్ చేస్తూ, టోల్ కలెక్షన్ చేయవలసిన అవసరం ఉంది. అందుకోసం అతనికి కూడా బాధ్యత ఉంటుందని అంటున్నాను...

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః దీనికి సంబంధించి ఒక హౌస్ కమిటీని వేయండి..

(అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః అధ్యక్షా, నేను ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. ఇంతమంది సభ్యులకు క్వాలిటీ మీద అనేక అపోహలున్నాయి. ఈ అపోహలకు సంబంధించి అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి అత్యున్నతమైనటువంటి ఇంజనీర్లతో ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేద్దాం. ఈ సభలో వచ్చిన టెక్నికల్ అంశాలపై, ప్రత్యేకంగా క్వాలిటీకి సంబంధించిన అంశాలను చూడమని కోరదాము. ఈ స్టేజిలో ఇంతకంటే ఎక్కువగా ప్రభుత్వం వైపు నుండి నేను చెప్పలేను. మీరు క్వాలిటీకి సంబంధించిన అంశంలో రోడ్లను త్రవ్వేసి, మరలా రోడ్లను వెయ్యడం లేదంటున్నారు. ఇప్పుడు రోడ్లు త్రవ్వేసి వేయమని అగ్రిమెంట్లలో ఉందా? రోడ్ల కండీషన్ బాగుంటే, వాటిని అలాగే వేస్తారు. ఇదంతా బిడ్డింగ్ ఎవరికో ఒకరికి వెళ్ళిపోతుంది. తరువాత ఇలా త్రవ్వాలని అంటే, వారు వినరు. కాబట్టి ఇవన్నీ క్వాలిటీ కంట్రోలు వారు చూడవలసిందే. నేను మీ అందరి తాలూకు అభిప్రాయాలను తీసుకున్నాక నాకు ఏమనిపిస్తున్నదంటే అత్యున్నత స్థాయి అధికారులతో ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేద్దాము.

*మ.1.20*

నాలుగు డిపార్టుమెంట్లకు సంబంధించిన హైయ్యస్ట్ లెవల్ ఇంజనీర్లతో ఒక కమిటీని constitute చేద్దాం. ఇప్పుడు వచ్చినటువంటి ఆరోపణల మీద  స్టడీ చేసి, ఒక నివేదిక ఇవ్వమని ఆ కమిటీని అడుగుదాము. ఇంత కంటే ముందుకు వెళ్ళడం సాధ్యం కాదని మనవి చేస్తున్నాను.

డా కె.నాగేశ్వర్: అధ్యక్షా! హౌజ్ కమిటీ వేసి, ఆ కమిటీకి అసిస్టెంట్‌గా ఇంజనీర్ కమిటీ పెట్టమని కోరుతున్నాను.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి: అధ్యక్షా! అధికారులు, కాంట్రాక్టర్లతోని కుమ్ముక్కు అయ్యారు. అదే అధికారులతో ఇన్వెస్టిగేషన్ చేయిస్తే, అసలు విషయం ఏమిటో తెలుస్తుంది. మా రిక్వెస్టు ఏమిటంటే, హౌస్ కమిటీ వేయడానికి అభ్యంతరం ఏంటి?

MR CHAIRMAN: He is suggesting Expert Committee.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి: లేదు సార్. ఎక్స్‌పర్ట్ కమిటీ వాళ్ళు రిపోర్టు కరెక్టుగా ఇవ్వరు. ఆ ఎక్స్‌పర్ట్ కమిటీ వాళ్ళే కుమ్ముక్కు అయ్యారు. బిఒటి బేస్ మీద ఎవరికైతే కాంట్రాక్టు వచ్చిందో, ఆయనే అన్నీ మెయింటేయిన్ చేయాలి. నేను రెగ్యులర్‌గా మా వూరు వెళ్ళే రోడ్డును చూస్తున్నాను. ఎన్నో గుంతలు ఉన్నాయి. ఆ గుంతలతోనే మెయింటేయిన్ చేస్తున్నారు కానీ కాంట్రాక్టరు దానిని బాగుచేయడానికి ఖర్చు పెడ్డడు. ఇప్పుడు దాన్ని కరెక్టు చేయకపోతే, ఎవరు చేస్తారు?

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్: టోల్ టాక్స్ మాత్రం వసూలు చేస్తున్నారు.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి: అవును, టోల్ టాక్స్‌లు వసూలు చేస్తారు, కానీ రోడ్లు బాగు చేయరు. ఇనీషియల్ స్టేజ్‌లోనే కరెక్టు చేస్తే బాగుపడుతుంది ప్రభుత్వానికి మంచి పేరువస్తుందని నా ఆవేదనను వ్యక్తం చేస్తున్నాను. అంతకు మించి మంత్రిగారి మీద ఆరోపణ మాత్రం కాదు.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: ఆరోపణలు చేస్తే తప్పేమీ లేదు కానీ, బెటర్‌గా ఏమి చేయగలము అంటే . .

(సభ్యులు సర్వశ్రీ డా కె.నాగేశ్వర్, కొంపల్లి యాదవరెడ్డి తదితరులు తమ స్థానాలల్లో లేచి నుంచుని, ఈ విషయమ్మై హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్ చేయసాగారు.

(అంతరాయం)

రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క ఇంజనీరు నిజాయితీపరుడు కాదు అంటే, అది కరెక్టు కాదు. ఆంధ్రప్రదేశ్ లో మిగతా డిపార్టుమెంట్లలో ఉండే ఇంజనీర్లకు కూడా కలుపుకొని, ఒక స్టడీ చేసి, కమిటీని కాన్స్టిట్యూట్ చేద్దాము. వాళ్ళు చాలా లోతుగా స్టడీ చేస్తారు. ఇంకా లీగల్ విషయాలు కూడా చాలా ఉన్నాయి. వెంటనే కాన్సిలు చేయడానికి వీలు పడదు. దయచేసి అన్నీ ఆలోచించాలని కోరుతున్నాను. ఈ కాంట్రాక్టు వెంటనే మూసి వేయడానికి అవదు కదా.

(హౌజ్ కమిటీ విషయమ్మై అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాద రావు: హౌస్ కమిటీ విషయాన్ని ప్రక్కన పెట్టి, రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి ఇంజనీర్ డిపార్టుమెంటే కాక, అదర్ డిపార్టుమెంట్ influence కూడా కొంత తీసుకొని, డిపార్టుమెంట్లతో కమిటీ వేసి, దీని మీద కొన్ని అంశాలను పరిశీలించడానికి, నివేదికను కోరడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. మరింత నాణ్యతగా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సభ్యుల ఆవేదనను నేను తీసిపారేయడం లేదు. అర్థం చేసుకున్నాము. మీ అబ్జర్వేషన్లను స్టడీ చేసి ఇంకా బెటర్ గా చేయడానికి అగ్రిమెంట్‌లో ఉన్న కండిషన్లు అన్నీ అమలు అయ్యే విధంగా పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వర్: అధ్యక్షా! I.A.S అధికారులు జైలుకు వెళుతుంటే ఇంకేమి చేస్తాం?

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి: అధ్యక్షా! ఈ హైవేలలో సగం కంకర, సగం దుమ్ము పోసి ఉంది. కావాలంటే ఇప్పుడే మంత్రిగారికి చూపిస్తాము. కాబట్టి హౌస్ కమిటీ వేయడానికి ఒప్పుకోండి.

శ్రీ ఎం.రంగారెడ్డి: అధ్యక్షా! డివైడర్లు రెండు ఫీట్లు కూడా లేవు. అది చూసి అనుభవం మీద .....

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: మీ ఫర్మ్ వేరే విధంగా ఉంటుంది. అసలు సబ్ కాంట్రాక్టరు తోనే ఈ సమస్య అంతా వచ్చి క్వాలిటీ మెయింటెయిన్ చేయక, వంకర టింకరలు తిప్పి, బదనామ్ చేసి, బ్లాక్ మెయిల్ చేసి కొంతమంది సబ్ కాంట్రాక్టు తీసుకున్నారు అదీ అసలు సమస్య. కానీ ఏది ఏమైనా, రాజీవ్ గాంధీ పేరుమీద ఉన్నటువంటి రాజీవ్ రహదారి కాబట్టి ఏ స్టాండ్ అయినా, ఎంత దూరం అయినా వెళ్ళి, హౌస్ కమిటీ వేస్తారా, లేదా ఎక్స్‌పర్ట్ కమిటీ వేస్తారో. అక్కడ వున్నటువంటి అవకతవకలు సరిదిద్దండి, క్వాలిటీ మెయింటెయిన్ చేయమని మీ ద్వారా గౌరవ మంత్రిగారుని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! ఇంతవరకు 33 శాతము రోడ్డు పూర్తి అయింది అని చెపుతున్నారు. ఆ 33 శాతము పూర్తయిన దాంట్లోనే చాలా అవకతవకలు జరిగాయి, క్వాలిటీ లేదని సభ్యులందరు ప్రత్యక్ష పర్యవేక్షణలో చెప్పడం జరిగింది. క్వాలిటీ డిసైడ్ చేయలేమని మంత్రిగారు చెప్పడం కరెక్టు కాదు. ఎందుకంటే, ప్రారంభ దశలోనే అవకతవకలను సరిదిద్దుకున్నట్లయితే, మిగిలిన బ్యాలెన్సు ఆఫ్ వర్క్ కరెక్టుగా చేయడానికి వీలుంటుంది. అంతా పూర్తి అయిన తరువాత ఏమి చేస్తారు. అప్పుడు రెక్టిఫై చేయడానికి అవకాశం ఉంటుందా? ఏ రకంగా ఉపయోగపడుతుంది. కొంత పని ప్రారంభం అయింది, క్వాలిటీ డిసైడ్ చేయలేము అని చెప్పడం సరైన విధానం కాదు.

రెండవది, ఇందులో సుమారు రూ.700 కోట్లు పెట్టుబడి పెట్టారని సభ్యులు ఆరోపణ చేస్తున్నారు. రూ.700 కోట్లది, రూ.1400 కోట్లు ఎలా అయింది. ఏ రకంగా రిలీజ్ చేయడం జరిగింది. PPP (Public Private Partnership (PPP) Build, Operate and Transfer (BOT) సిస్టంలో కాంట్రాక్టరు చెప్పిందే వేదం. వాళ్ళు రాష్ట్ర ప్రభుత్వ సంపదను దోచుకు తింటున్నారు. ఎంతైతే డబ్బు ఖర్చు పెడుతున్నారో, అందులో రూ.450 కోట్లు బిల్ట్ ఫండ్. రూ.450 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం తన ఇంజనీర్లతో రోడ్లు ఫార్మేషన్ చేస్తే, రూ.450 కోట్లతో మొత్తం రోడ్డే పూర్తయి ఉండేది. ఇంకా కొంత డబ్బు మిగిలేది కూడా. అది కాక ఇంకా అదనంగా రూ.1000 కోట్లు ఇచ్చాము అని చెపుతున్నారు. ఇవన్నీ ఎందుకండీ? 22 సంవత్సరాలలో ఇంకా రూ.5,6 కోట్లు వసూలు చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మీద భారం వేసే విధానం కాదా ఇది. కాంట్రాక్టరు పెట్టుబడి పెడుతున్నాడని సంతోషపడుతున్నామే తప్ప, అతను పెట్టే పెట్టుబడి ఏమాత్రం కూడా లేదు. పది మందికి సబ్ కాంట్రాక్టు ఇచ్చి, ఏమాత్రం అనుభవం లేనివారితోని పనులు చేయిస్తుంటే, 3rd Party Committee ఏమి చేస్తుంది. ఇంజనీర్లు ఎక్స్‌పర్టులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీర్లు నిద్రపోతున్నారా? R&B సెక్రటరీలు, ప్రభుత్వ యంత్రాంగం ఏమయిపోయింది. ఇవన్నీ తనిఖీ చేయరా? 22 సంవత్సరాలు మెయింటేన్ చేసే బాధ్యత వారిది అంటున్నారు, ఎవరు మెయింటేన్ చేస్తున్నారు సార్. National High Way నే ఎవరూ మెయింటెయిన్ చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వం దగ్గర నుంచి మెయింటెయినెన్సు చార్జీలు మాత్రం వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ, మధ్యలో డివైడర్లను బాగుచేసి, గోతులు పూడ్చే పరిస్థితి ఏమాత్రం కనపడటంలేదు. కాంట్రాక్టర్లు కూడా మెయింటెయినెన్సుకు

డబ్బులు తీసుకుని, పనిని సబ్ కాంట్రాక్టరుకు ఇస్తారు. అందుచేత ఇవన్నీ జరిగే పనులు కావు. సభ్యులందరూ ఈ విషయంలో యునానిమస్‌గా ఉన్నారు. ఇటువంటి వాటిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎక్స్‌పర్టు కమిటీ ఇంజనీర్లు అంటున్నారు, వాళ్ళే బాగుంటే మనకు సమస్యే లేదు. ఇంజనీర్లని కొనేసే పరిస్థితిలో కాంట్రాక్టరు ఉన్నాడు. కాంట్రాక్టర్లకు బానిసలుగా ఇంజనీర్లు బతుకుతున్నారు. 3rd Party Quality Control Organization ని ఏర్పాటు చేశామని గతంలోనే చెప్పారు. కానీ 3rd Party Quality Control Organization ని అపాయిమెంట్ చేయించుకున్నది కూడా కాంట్రాక్టు తాలుకు మనిషే అయి ఉంటారు. కాబట్టే అరాచకాలు జరుగుతున్నాయి. ఈ రకంగా ప్రభుత్వంలో దోపిడీలు జరుగుతూ ఉన్నాయి కాబట్టే ఉద్యమాలు వస్తున్నాయి. తెలంగాణా కావాలి, అది కావాలి, ఇదికావాలి అంటున్నారు. తెలంగాణాలో ఉన్న ప్రజల సంపదని దోచుకు తింటుంటే చూస్తూ ఊరుకున్నారు. ఇంకేం చేస్తాం. మా సంపదను దోచుకు తింటున్నారని ప్రజల గుండెలు మండి పోతున్నాయి. దేనికోసం ప్రభుత్వం ఈ విధంగా చేస్తుంది.

1.30PM

ప్రభుత్వం అవినీతిని, అక్రమాలని, దోపిడీలని అరికట్టలేదా? అరికట్టడానికి మీ తరపున లాలూచీ ఎందుకని అడుగుతున్నాను? దయచేసి దీనిని సి.బి.ఐ. ఎంక్వైరీకి అప్పజెప్పండి లేదా సభా సంఘం వేయండి. రెండింట్లో ఏది వేస్తారనేది ప్రభుత్వం చెప్పాలి.

డా.కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, ఒకవేళ సభా సంఘం వేయక పోతే, ఎందుకు వేయడం లేదనేది కూడా చెప్పాలి.

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః అధ్యక్షా, ఈ రోడ్డు పనులు 2010 లో మొదలైనాయి. టెండర్ బిడ్డింగ్ ప్రాసెస్ మీద ఇచ్చాము. దేశ వ్యాప్తంగా అనుసరిస్తున్న ఒక ఇంటర్నేషనల్ బిడ్డింగ్ ప్రాసెస్‌లో ఈ వర్క్ అనేది ఇవ్వడం జరుగుతోంది. ఏదో రాష్ట్ర ప్రభుత్వం, కొద్దిమంది అధికారులు కలిసి అడాప్ట్ చేసిన ప్రొసీజర్‌లో చేసినటువంటిది కాదని నేను మనవి చేస్తున్నాను. రెండవది 30 శాతం వర్క్ క్వాలిటీ విషయంలో నేను సమర్థిస్తున్నాను అనేది సరైనది కాదు. అసలు ఒకరిద్దరు గౌరవ సభ్యులు రోడ్డు గురించి అసంతృప్తి వ్యక్తం చేశారు. దానికి నేను ఏమన్నానంటే, రోడ్డు పనులు 33 శాతం మాత్రమే జరిగాయి, 67 శాతం ఇంకా జరగవలసింది ఉంది, వీటన్నింటి మీద మనము ఇప్పుడే ఒక అభిప్రాయానికి రాలేము అని అన్నాను. అది వక్రీకరించడం కరెక్ట్ కాదు. అలాగే ఇది మెయింటెయినెన్స్ చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్ పైన ఉంది. కన్‌స్ట్రక్షన్ పూర్తి అయిన తరువాత, కంట్రాక్టర్ రానున్న 20 సంవత్సరాలు టోల్ టాక్స్ వసూలు చేయవలసి ఉంది. ఎంతో కొంత తాను క్వాలిటీ మీద శ్రద్ధ

వహించవలసి ఉంది. దేశంలో ఇలాంటి ప్రాజెక్టులు ఎక్కడ టేకప్ చేసినా, స్వతంత్ర్య ఇంజనీరింగ్ సంస్థ చేత మరియు యు.ఎస్. కు చెందిన సంస్థ చేత ఇదే పద్ధతిలో చేయబడుతుంది. ఈ రోజు మచిలీపట్నం రోడ్డు పనులు ఇచ్చినా, విజయవాడ దగ్గర బై పాస్ రోడ్డు పనులు ఇచ్చినా లేదా ప్రకాశం జిల్లా కనెక్ట్ చేసినటువంటి రోడ్డు పనులు చేసినా, ఇదే పద్ధతిలో జరుగుతున్నాయి. ఇక్కడ అంశమంతా ఏమిటంటే నాసి రకమైనటువంటి పనులు జరుగుతున్నాయి అనేటువంటిది అందరు సభ్యులు చెప్పారు. వారి అభిప్రాయాలతో నేనేమి విభేదించడం లేదు. నేనేమి అంటున్నానంటే ఇలాంటి సాంకేతిక పనులు స్టడీ చేయడానికి, గుర్తించడానికి సాంకేతిక నిపుణులు కావాలి. కాని రాష్ట్రంలో ఉన్నటువంటి ఇంజనీర్లు అంతా దొంగలే అనడం కరక్ట్ పద్ధతి కాదు, దానిని నేను సమర్థించలేను, అందుకే రోడ్లు, భవనాల శాఖ డిపార్ట్‌మెంట్‌తో సహా మిగతా అన్ని డిపార్ట్‌మెంట్స్ ఏవి ఉన్నాయో, అందులో మంచి సీనియర్ ఇంజనీర్లను తీసి వారితో ఒక కమిటీ కాన్‌స్టిట్యూట్ చేద్దాము. ఇంజనీర్స్‌ని అందరినీ అవమానించడం కరెక్ట్ కాదు, అది మంచి పద్ధతి కాదు. ఇన్ని నిర్మాణాలను మనమే చేశాం. వాటన్నింటికి కూడా మనమే లీడర్ షిప్ ఇచ్చాము. మంచి ఇంజనీర్స్‌తో ఒక కమిటీని వేద్దాం. అందులో వచ్చిన అంశాలు ఘోరమైనవి ఉండి ఉంటే, అందులో చాలా డీవియేషన్స్ ఉండి ఉంటే, further course of action కోసం అడగడం బాగుంటుంది. ఇప్పుడే సి.బి.ఐ. కి అప్పజెప్పడం అలాగే సభా సంఘం వేయమని అడగడమనేది ధర్మం కాదు. ప్రభుత్వం దానిని అంగీకరించదని మనవి చేస్తున్నాను.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో చాలా రోడ్లు వచ్చాయి, వేరే వాటి మీద ఇటువంటి ప్రత్యేకమైనటువంటి ఆరోపణలు రాలేదు. ఈ రోడ్డు మీద ప్రత్యేకమైనటువంటి ఆరోపణలు వస్తున్నాయి. కాబట్టి దీని మీద సభా సంఘం వేయాలని అడుగుతున్నాము.

( గౌరవ అధికార, ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభా సంఘం వేయాలని కోరసాగారు.)

---interruption---

MR. CHAIRMAN: Now, the House is adjourned for 15 Minutes.

(Then the House adjourned at 1.35 p.m. for 15 Minutes)

మ.2.40

(THE HOUSE REASSEMBLED AT 02:47 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, ఇప్పుడు సబ్-ప్లాన్ మీద డిస్కషన్ ఉంది.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి ః అధ్యక్షా, సబ్-ప్లాన్ మీద చర్చించడానికి సభ్యులెవరికీ అభ్యంతరాలు లేవు కాబట్టి అవసరమైతే రాత్రి 10 గంటల వరకైనా కూర్చొని చర్చిద్దాం. ఇంకా అవసరమైతే ఇంకొక రోజు కూడా దీనిపై చర్చించవచ్చని ముందుగా గౌరవ సభ్యులను రెక్వెస్ట్ చేస్తున్నాను.

హౌస్ కమిటీ ఏర్పాటు విషయంపై ప్రభుత్వం కాటగారికల్‌గా రావలసిన అవసరం ఉంది. హౌస్ కమిటీ వేయడానికి ప్రభుత్వం ముందున్న ఇబ్బందులేమిటో మాకైతే అర్ధం కాలేదు. ఈ విషయంలో హోల్ హౌస్ యునానిమస్‌గా ఉంది. ఇంత యునానిమస్‌గా ఉండటమనేది కౌన్సిల్లో కాని, మరే సభలో కాని గతంలో ఎప్పుడూ జరగలేదు. పార్టీలకు అతీతంగా, అందరూ ఒకే అభిప్రాయంతో ఉన్నప్పుడు హౌస్ కమిటీ వేయడానికి ప్రభుత్వం ఒప్పుకోవాలని కోరుతున్నాను. అవసరమైతే, ఎక్స్‌పర్ట్స్‌ను దానిలో ఇన్‌వాల్వ్ చేసి వాళ్ల అసిస్టెన్స్‌తోనే ఏర్పాటు చేయమని కోరుతున్నాం. ఒకవేళ అలాచేయకపోతే, ఈ హౌస్ సభ్యులపై నమ్మకం లేదనే అపవాదు వచ్చి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది కాబట్టి ఈ హౌస్ కమిటీని వేయడానికి వెనుకంజ వేయవద్దని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మిగతా ఏ అంశాలనైనా డిస్కస్ చేద్దాం. దానికంటే ముందు హౌస్ కమిటీకి ఒప్పుకొని, ఎక్స్‌పర్ట్స్‌ను దానిలో ఇన్‌వాల్వ్ చేయమని కోరుతున్నాను. వాళ్లను ఈ ప్రభుత్వమే గైడ్ చేయమనండి. ఎక్స్‌పర్ట్స్‌తోనే విచారణ జరగనివ్వండి కాని, సభకు సంబంధించిన సభ్యులు మాత్రం కమిటీలో ఉండాలి.

శ్రీ టి. భాను ప్రసాద రావు ః అధ్యక్షా, ఈ ప్రాంతానికి సంబంధించినటువంటి ఒక ముఖ్యమైన రోడ్డు ఇది. ఒక రోజుతో అయిపోయేది కాదు ఇది. 25 సంవత్సరాలపాటు నిరంతరాయంగా టోల్ ఫీజును వసూలుచేసే నిర్ణయం ఇది. ప్రతి రోజూ కొన్ని వందలాది మంది చనిపోయే పరిస్థితి ఉన్న రోడ్డు ఇది. దీనికి ప్రాముఖ్యత అంత ఉంది కాబట్టి కేవలం రాజకీయ ప్రయోజనాల కొరకు కాకుండా, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అన్ని రాజకీయ పక్షాలు ఈ ఇష్యూ సీరియస్‌నెస్‌ను గమనించి యునానిమస్‌గా ఈ హౌస్ మొత్తం అడుగుతుంది కాబట్టి ఈ సందర్భాన్ని గౌరవ మంత్రి గారు యాక్సెప్ట్ చేసి సభా సంఘాన్ని నియమించాల్సిందిగా మరొకసారి మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నాగపురి రాజలింగం ః అధ్యక్షా, నేను ఈ రోడ్డు మీద జరిగే సంఘటనలను ప్రతిరోజూ చూస్తున్నాను కనుక మీరు అనుమతిస్తే మాట్లాడతాను.

మిస్టర్ ఛైర్మన్ ః రాజలింగం గారూ.. మాట్లాడండి.

శ్రీ నాగపురి రాజలింగం ( అసెంబ్లీ ) ః థాంక్యూ. అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావు గారు చాలా సౌమ్యుడు. విషయాన్ని పరిపుష్టిగా అర్థం చేసుకొనే స్థితి ఉన్న వ్యక్తి. ఏ విధంగా సర్ది చెప్పడానికి ప్రయత్నించకుండా, ఎటువంటి పట్టింపులకు పోకుండా సభా సంఘాన్ని వేయడానికి వెనుకంజవేయవద్దని కోరుతున్నాను. నేను ఒక్కటే విషయం చెబుతాను. రోడ్డు కొత్తది వేసేటప్పుడు ఎప్పుడైనా రెండు ఫీట్లు త్రవ్వి దానిని కంకరతో నింపుతారు. కాని, ఈ కంకరలో సగం కంకరు, సగం మట్టి ఉంది. దానిని ఎమ్మైనా సరి చేసే స్థితి ఉంటుందా?

2.50pm

దానిని సరిచేసే అవకాశం ఉంటుందా అని గౌరవ మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. అన్ని చోట్లా నాణ్యతా లోపం కనిపిస్తున్నది. నాలుగు జిల్లాలకు సంబంధించిన రోడ్డు ఇది. శ్రీ పి.వి. నరసింహారావుగారు 206 కిలోమీటర్ల పొడవు రోడ్డును వేయించారు. దాన్ని ఇప్పుడు పెంచారు. ఇందులో పచ్చి దోపిడీ విధానం స్పష్టంగా కనిపిస్తున్నది. కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్లు ఇష్టంవచ్చినట్లు చేస్తున్నారు. ఈ అన్యాయాన్ని, అనర్థాన్ని ఆపవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. శ్రీ ధర్మాన ప్రసాదరావుగారు ఈ సభ యొక్క స్పందన చూసి సానుకూలంగా స్పందిస్తారని భావిస్తున్నాను. అధ్యక్షా, తమ పలుకుబడి ఉపయోగించి సౌమ్యులైన మంత్రిగారికి నచ్చజెప్పి ఈ విషయంలో తగు చర్యలు తీసుకుంటారని భావిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః నాకు పలుకుబడి ఏమున్నదండీ. I am a part of this August House.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ( అసెంబ్లీ ) ః చాలామంది సభ్యులు ఈ రోడ్డు విషయంలో నాణ్యత లేదు అనే విషయాన్ని చెబుతున్నారు. కానీ వాస్తవంగా ఇది నాణ్యతకు సంబంధించిన సబ్జెక్ట్ కాదు. స్టాండర్డ్స్ కు సంబంధించిన అంశం. NHSS standard ప్రకారం మలుపులు తీసివేయాలి, మిగతావన్నీ యూనిఫామ్‌గా ఉండాలి. అందుకు రూ.1100 కోట్లు సరిపోతాయి. కానీ, ఇప్పుడు జరుగుతున్న కార్యక్రమంలో రోడ్డుకు రెండువైపులా మెటల్ ఫిల్లింగ్ చేస్తున్నారు. ఈ రకమైన కార్యక్రమానికి మీరిస్తున్న వయొబిలిటీ ఫండ్ కూడా మిగిలిపోయే అవకాశమున్నది. ప్రభుత్వం ఇస్తున్న సొమ్ములో కూడా కాంట్రాక్టర్ మిగుల్చుకుని అదనంగా 25 సంవత్సరాలు ప్రజలనుండి టోల్ టాక్స్ కలెక్ట్ చేసుకోవడం జరుగుతున్నది. సభా సంఘం వేస్తే ఈ విషయాలన్నీ అవగతమవుతాయి. Standard Schedule of Rates ప్రకారం ఈ కాంట్రాక్టర్ ఎంత మట్టి పని చేస్తున్నాడు, ఎంత మెటలింగ్ చేస్తున్నాడు, తదితర పనులకు ఎంత ఖర్చు అవుతుందనే విషయాలను బేరీజు వేసినట్లయితే ఇంకా తక్కువ మొత్తానికే పూర్తయ్యే పరిస్థితి ఉన్నది. ఈ రోడ్డు ఒక్కటే కాదు. We are concerned about all such projects

throughout the State….. there should be a check……. ప్రజల సంపదను ఈ రకంగా కాంట్రాక్టర్లకు దోచి పెట్టడం మంచి పద్ధతి కాదు.

మిస్టర్ ఛైర్మన్: అందుకు ప్రభుత్వం సమాధానం చెబితే సరిపోతుంది. పొద్దున ఈ విషయాలన్నీ ఆన్ రికార్డ్‌గా మాట్లాడడం జరిగింది. Considering the view, take the view… raising the status of this August House.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, ఈ సభ యొక్క గౌరవం నిలబడాలి. పర్‌పస్ సర్వ్ కావాలి. అందుచేతనే నేను ప్రభుత్వం తరపున ముందుకు వచ్చి చెప్పేదేమంటే – ఇది పూర్తిగా టెక్నికల్ యాస్పెక్ట్స్ ఉన్నటువంటి అంశం. క్వాలిటీ, సబ్‌స్టాండర్డ్ వర్క్, కర్వ్స్, తదితర అంశాలన్నీ సాంకేతికపరమైనవి. అగ్రిమెంట్‌లో ఎంటరయిన అంశాలన్నీ పరిశీలించవలసి ఉన్నది. నేను గౌరవ సభ్యుల చెప్పిన విషయాలపై నేను విభేదించడం లేదు. రాష్ట్రం వెలుపల ఉన్న పేరు ప్రఖ్యాతులు గల ఒక ఐఐటి కి ఈ ఇష్యూని ఎన్‌ట్రస్ట్ చేద్దాము. నివేదిక తెప్పిద్దాము. ఆ నివేదికలో లోతుగా చర్చించవలసిన అంశాలుంటే తప్పకుండా పరిగణనలోకి తీసుకుందాము. ఈ టెక్నికల్ సబ్జెక్ట్‌ని పూర్తిగా నాన్ టెక్నికల్‌గా చేయడం పద్ధతి కాదని నా అభిప్రాయం. నేను ప్రభుత్వం తరపున ముందుకు వచ్చి చెబుతున్నాను. మనకంటే సీరియస్‌గా అధ్యయనం చేసే ఐఐటి సంస్థకు ఇద్దాము. Each and every aspect ని అధ్యయనం చేసి నివేదికను ఇవ్వమని చెబుదాము. అది కూడా మన రాష్ట్రంలో వద్దు. రాష్ట్రం వెలుపల ఉన్న Reputed Institution కి ఇద్దాము. దీనికి సభ్యులు ఒప్పుకోవలసిందిగా కోరుతున్నాను. సభ్యులందరూ వారి అభిప్రాయాలను సదరు సంస్థవారికి తెలియచేస్తే, తద్వారా ఒక నివేదికను తెప్పించి ఇదే హౌస్‌లో చర్చిద్దాము. ఇదేమీ వెంటనే పూర్తయ్యే అంశం కాదు. అందుకోసం దీనికి సభ్యులందరూ ఒప్పుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం ముందుకు రాలేదు అన్న మాట వద్దు. పంతాలకు పోవద్దని గౌరవ సభ్యులను కోరుతున్నాను. పర్పస్‌ఫుల్‌గా ఉండాలంటే అందుకు సంబంధించిన సాంకేతిక నిపుణులు అధ్యయనం చేస్తే బాగుంటుంది.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి : మంత్రిగారు పంతాలు పట్టింపులకు పోవద్దని అంటున్నారు. పట్టింపులకు పోకుండా మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము. పెద్ద పెద్ద సంస్థలలో సాంకేతిక నిపుణులు ఉండవచ్చు. మేమేమీ కాదనడం లేదు, కానీ, ఏదైనా విషయాన్ని అర్థం చేసుకునే పరిస్థితి ఇక్కడున్న సభ్యులందరికీ ఉన్నది. ఒకవేళ టెక్నికల్‌గా నిపుణులు ఎక్స్‌ప్లెయిన్ చేసిన అంశాలు మాకు అర్థం కాకపోతే, మేమే కమిటీలోనుండి విరమించుకుంటాము. కాబట్టి ప్రభుత్వం పట్టింపులకు పోకుండా సాంకేతిక నిపుణుల సహాయంతో సభా సంఘాన్ని వేయాలని కోరుతున్నాము. కమిటీలోని సభ్యులను కూడా ప్రభుత్వమే ఎంచుతుంది కదా! ఎవరైతే అర్థం చేసుకోగలరో వారినే ఎంచుకోండి. కాబట్టి, ఈ విషయంలో ప్రభుత్వం అభ్యంతరం చెప్పకుండా ఒప్పుకోవాలని మరోసారి కోరుతున్నాము.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, మంత్రిగారు ఒక మాట మాట్లాడారు. ఇది Highly technical subject కాబట్టి, శాసనసభ, శాసనమండలి సభ్యులు దీనిని వెరిఫికేషన్ చేయలేరు అన్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : నేను ఆ మాట అనలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : మరి దాని అర్థం ఏమిటండీ? ప్రత్యేకించి ఆ మాట అనాలా? ఎక్స్‌పర్ట్స్ చేత ఎగ్జామిన్ చేయిస్తాము అని చెప్పడంలో అర్థం ఏమిటి? మేము పనికిరామనే కదా! సార్, చట్టసభలలో అనేక అంశాలపై సభాసంఘాలను వేయడం జరుగుతోంది. అన్నీ టెక్నికల్ సబ్జెక్ట్స్. ఏది టెక్నికల్ కాదు? Everything is technical. ల్యాండ్, ఫైనాన్స్, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ వంటివన్నీ టెక్నికల్ సబ్జెక్ట్స్ కావా? సి అండ్ ఏజి వారు ఇచ్చిన రిపోర్టును కూడా శాసనసభ్యులతో కూడిన పి.ఎ.సి కమిటీలో ఎగ్జామిన్ చేస్తున్నది. శాసనసభలో కాగ్ ఇచ్చిన రిపోర్టులను ఎగ్జామిన్ చేయడం లేదా?

సార్, గతంలో కూడా చాలా ముఖ్యమైన సభాసంఘాలు వేయడం జరిగింది. ఎలక్ట్రిసిటీకి సంబంధించిన హౌస్ కమిటీ ఒకటి వేయడం జరిగింది. Including electricity board Chairman, వ్యవస్థమీద ఒక సభాసంఘాన్ని వేయడం జరిగింది. అందులో మేమందరం సభ్యులుగా ఉన్నాము. అవసరమైతే technical assistance తీసుకుంటాము. వారి అభిప్రాయాలు అడిగి, ఎగ్జామిన్ చేయడం జరుగుతుంది. కాబట్టి, హౌజ్ కమిటీ తాలూకు క్రెడిబులిటీని తీసేసే విధంగా మంత్రిగారు మాట్లాడడం సభయొక్క గౌరవానికి భంగం కలిగించే విషయం. ఇందులో నాకు అనిపించేదేమంటే – మంత్రిగారు వత్తిడితో ఉన్నట్లున్నారు. అధికార పార్టీకి సంబంధించిన ఒక పార్లమెంట్ సభ్యులు, అదే స్థాయిలో ఉన్న పెద్ద పార్టీకి చెందిన ఒక శాసన సభ్యులు కాంట్రాక్టర్లుగా ఇందులో ఉన్నారు కాబట్టి, వాళ్ల వత్తిడికి లొంగిపోయి ఈ ప్రభుత్వం ఈ విధంగా నడిపిస్తున్నది తప్ప మరొకటి కాదు. మొత్తం సభ అంతా ఏకగ్రీవంగా నిర్ణయించి ఇందులో రాష్ట్ర సంపద మిస్ యూజ్ అవుతున్న పరిస్థితి కనిపిస్తున్నదని, రాష్ట్ర ప్రజలపై భారం పడుతున్నదని అదే విధంగా వేల కోట్ల రూపాయలు కొందరు వ్యక్తులు తినేసే పరిస్థితి ఉందని, దీనిపై విచారణ జరగాలని చెబుతున్నాము.

3.00 pm

ఎంక్వైరీ జరగాలన్నపుడు హౌజ్ కమిటీ వేయమని అడిగాం . సభ తాలూకు యునానిమస్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? అలా లేకపోతే ఇక ఎందుకండీ చట్టసభలు? చట్ట సభల తాలూకు యునానిమస్ డెసిషన్, ఒపీనియన్‌ను కూడా

cognizance లోకి తీసుకోలేని ప్రభుత్వం న్యాయం చేస్తున్నట్లేనా? దయచేసి పునరాలోచన చేసుకోవాలి. ప్రభుత్వం ముందుకు రావాలి, హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నాం .

శ్రీ ధర్మాన ప్రసాదరావుః సార్, నేను అన్న మాటను గౌరవ ప్రతిపక్షనాయకులు వేరే అర్థం వచ్చేలా చెప్పారు. నేను ఏమన్నానంటే – ఇది highly technical subject, నివేదిక తెప్పిద్దాం, ఆ నివేదికపై ఈ సభలో మళ్లీ చర్చించండని అంటే దాని అర్థం సభ్యులను అగౌరపరచినట్లు కాదని మనవి చేస్తున్నాను. ఈ సభలో మేము కూడా బాధ్యత వహించే వాళ్లమే. సభను degrade చేయడమన్నది ఉండదు. వారు అలా వక్రీకరించడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. నివేదికలో వచ్చిన అంశాల మీద సభలో చర్చిద్దామంటే అది అవమానించినట్లు ఎలా అవుతుంది? ఆవిధంగా వక్రీకరించడం కరెక్టు కాదు. సభా సంఘాన్ని కోరడం వారి అభిప్రాయం కావచ్చును గానీ, highly technical subject గనుక శాసనసభ్యులకు ఎవరికీ తెలియదని నేను అనడం లేదు. Degrade చేశాననే మాట కూడ కరెక్టు కాదు. అనేక అంశాల మీద స్టడీ చేస్తున్నారు, ఆ నివేదిక వస్తే మనం చర్చిద్దాం . దాన్ని పరిశీలిద్దాం, ఇంకా అవసరమనుకుంటే తగు చర్యలు తీసుకుంటాం .

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః సార్, మనం ఇంకా ఫర్దర్‌గా డిస్కస్ చేసుకుని ఈ హౌస్ డిగ్నిటీని పలుచన చేసుకోవడం మంచిది కాదు. ఒకరు ఒక లైన్, ఇంకొకరు ఇంకో లైన్ తీసుకుని మాట్లాడడం భావ్యం కాదు. ఇది highly technical అయినప్పటికీ క్వశ్చన్ వేసినటువంటి నలుగురు శాసనమండలి సభ్యులను దీనికి ఎటాచ్ చేసి, వాళ్లకు ఉన్నటువంటి బయటి ఎక్స్‌పర్ట్స్ ను కూడా ఎటాచ్ చేసి డీటెయిల్డ్ రిపోర్టుతో రమ్మనండి. పట్టుదలకు పోకుండా ఎక్కడో ఒక చోట ఆపి, ఆ నలుగురు లోకల్ మెంబర్స్ ...

(సభ్యులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు,శ్రీ పోట్ల నాగేశ్వరరావు, శ్రీ ఎ.నర్సారెడ్డి తదితరుల నుంచి అభ్యంతరం)

నా ఒపీనియన్ నేను చెబుతున్నాను, తర్వాత మీ ఒపీనియన్ మీరు చెప్పండి. ఆ ప్రివిలేజ్ నాకుంది. హౌస్ కమిటీ అన్నది ఫస్ట్ ప్రయారిటీ. పబ్లిక్ ఇంట్రెస్ట్‌కు సంబంధించి స్థానికంగా వుండే పబ్లిక్ రెప్రజెంటేటివ్స్ utmost important. మీ discretion కు వదలేస్తున్నాం సార్, సభా సంప్రదింపులతో కమిటీని కంబైన్డ్‌గా వేయండి, కమిటీ రిపోర్టు తీసుకురండి . అంతకంటే సబ్జెక్టు ఏముంది? అది నా సూచన.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు too technical, too technical అని he is repeating. టెక్నికల్ కావచ్చు. మనం 2జి స్పెక్ట్రమ్ విషయం చూశాం, అది టెక్నికల్ కాదా? దాని టెక్నికాలిటీలో ఇది పది పర్సంట్ కూడా కాదు. దానికి హౌస్ కమిటీ వేయలేదా? దానికి పార్లమెంటులో

హౌస్ కమిటీ వేయడానికి ఒప్పుకున్నారు, వేశారు, అది వర్క్ చేస్తోంది. ఎక్స్‌పర్ట్స్ ను పిలిపించి కమిటీ మెంబర్స్ వారిని ఇంటర్వ్యూ చేస్తున్నారు. కాబట్టి టెక్నికల్‌గా వున్నప్పటికీ హౌస్ కమిటీ ప్రయారిటీని దిగజార్చకండి. హౌస్ కమిటీ లేకుంటే ఈ హౌస్‌కు, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. మీరు మరొకసారి ఆలోచన చేయండి. తప్పకుండా హౌస్ కమిటీ వేయాలి . Nothing short of House Committee is acceptable to us.

శ్రీ టి. భాను ప్రసాద రావుః సార్, ఇది టెక్నికల్ సబ్జెక్టు అని మంత్రిగారు పదేపదే రిపీట్ చేస్తు న్నారు. టెక్నికాలిటీస్‌కు సంబంధించి ఈ అగ్రిమెంటులో వున్న వందలాది పేజీలలో వున్న డ్రాయింగ్స్ గానీ, కన్సెషనైల్ ఇయర్‌కు సంబంధించిన అగ్రిమెంటు గానీ, స్టేటుమెంటు గానీ, ఈ టెక్నికాలిటీస్ అన్నీ చదువుకునే ఈ సభ ముందుకు వచ్చాం . ఇక్కడికి lay man గా రాలేదు, మేము చదువు రాని వాళ్లమేమీ కాదు. మాకు మొత్తం తెలుసు . ఈ కన్‌స్ట్రక్షన్‌లో జరుగుతున్న అంశాలన్నీ మాకు తెలుసు . ఈ కన్‌స్ట్ర క్షన్‌కు సంబంధించిన వివరాలు పేజీల వారీగా చెప్పమంటే చెబుతాం . ఇక్కడ వున్న శాసనమండలి సభ్యులతో హౌస్ కమిటీ వేయనవసరం లేదనుకుంటే, ఇది టెక్నికల్ సబ్జెక్టని అనుకున్నట్లయితే – పార్థ సారథిగారు మంత్రిగా వున్న విద్యాశాఖకు సెక్రటరీ వున్నారు, మిగతా అధికారులున్నారు, వాళ్లే శాఖను నడుపుతారు కదా, ఇక ఈ రాజకీయ వ్యవస్థ ఎందుకు, ఈ చట్టసభలు ఎందుకు? ఈ రకమైన ఎన్నికలు, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ ఎందుకు? టెక్నికాలిటీ అంటూ కేవలం టెక్నికల్ వ్యక్తుల మీద నడిపించే పరి స్థితి వస్తే ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ మూలాలకే ఇబ్బంది వచ్చే పరిస్థితి వస్తుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః సార్, నివేదిక ఎవరికి ఇస్తారు? ప్రభుత్వం ద్వారా మళ్లీ ఇదే సభకు వస్తుంది. నివేదికలో ఫైండింగ్స్ వస్తాయి కాబట్టి అవసరమైతే ఆ ఫైండింగ్స్ మీద మీరు సభాసంఘాన్ని కోరండి. ప్రభుత్వం ముందుకు వస్తుంది. మీరు చెప్పిన అంశాలన్నింటి మీద టెక్నికల్ స్టడీ చేయిద్దాం . నివేదికను తీసుకొచ్చి ఇక్కడ పెట్టిద్దాం . పెట్టించిన తర్వాత అందులో వున్న అంశాల మీద అవసరమైతే సభాసంఘాన్ని కోరండి. ఊరకే నేరుగా సభాసంఘం వేయాలంటే అది అంత పద్ధతిగా లేదని నా అభి ప్రాయం .

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డిః అసలు ఇన్వెస్టిగేషన్ ఫీల్డ్‌లో జరగాలి. అక్కడ తెలుస్తుంది వాస్తవం ఏమిటో. రిపోర్టు మీద ఏమి ఇన్వెస్టిగేషన్ చేస్తాం? దాన్ని స్క్రుటినీ చేయలేం, ఫీల్డ్‌లో ఇన్వెస్టిగేషన్ జర గాలి.

డాక్టర్ కె. నాగేశ్వర్ ః సార్, ఈ లంచ్ బ్రేక్‌లో నేను పార్లమెంటు వెబ్‌సైట్‌కి వెళ్లి చూశాను. పార్ల మెంటులో కమిటీలు ఏర్పాటు చేసేటపుడు they can also commission studies. మేము చెప్పింది తప్పయితే మీరు కరెక్ట్ చేయండి సార్. సభా సంఘం వేస్తే that House Committee can

commission studies by independent agencies. సభా సంఘానికి ఎక్స్‌పర్ట్స్ లేకపోతే సభా సంఘం ఏమి చేస్తుందంటే, స్టడీస్‌ను కమిషన్ చేస్తుంది. ఏ సభా సంఘం వేసినా, ఐఐటి తో స్టడీస్ కమీషన్ చేస్తుందా, లేక ఎవరితో చేస్తుందన్నది ఆ సభా సంఘం ఇంట్రెస్ట్ . మీరు న్యాయ శాస్త్రం చదివారు కదా సార్, Legislature competency లో, ఎక్కడైనా భారత రాజ్యాంగంలో ఈ టెక్నికల్ మేటర్స్ అన్నది Legislative prerogative కాదని ఎక్కడైనా చూపించండి, మేము అడగం . ఎక్కడైనా వుందా? రాజ్యాంగంలో లేదు. మీరు చాలా రాష్ట్రాలు, దేశాలు వెళ్లారు. Parliamentary Subject Committees history… American Congressional Committees ను మీరు స్టడీ చేయండి సార్. U.S. Website లోకి వెళ్లి చూడండి. Congressional Committees లో కూడా experts ఉండరు. They will commission studies. Studies commission చేసుకుంటాం, మీరు సభాసంఘాన్ని వేయండి. తర్వాత – మిత్రులు సుధాకర్‌రెడ్డి అన్నది కొద్దిగా అభ్యంతరకరం . నలుగురు సభ్యులు కాదు. నలుగురు సభ్యులు ప్రశ్న అడిగితే అది property of the House కాదు. మీకు తెలియంది కాదు. Once it is the property of the House, it can not go back to the four members. It is not possible, according to what I know.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః నా అభిప్రాయం నేను చెప్పాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావుః అధ్యక్షా, హౌజ్ కమిటీ వేయడానికి మంత్రిగారికి అభ్యంతరం ఏమిటో, ఎందుకు ఆందోళన పడుతున్నారో మాకు అర్థం కావడం లేదు. టెక్నికాలిటీ, టెక్నికాలిటీ అంటే ఇదేమైనా రోదశీలో రాకెట్ ప్రయోగమా లేక అణు బాంబు తయారు చేసే ప్రక్రియ ఏమైనా వున్నదా? అందులో ఎంత ఇసుక కలుపుతున్నారు, ఎంత సిమెంటు కలుపుతున్నారు, లేక మట్టి కలుపుతున్నారా, ఎంత లోతు తీస్తున్నారన్నది తెలుసుకోవడానికి ఇంజినీర్స్, ఎక్స్‌పర్ట్స్ అవసరం ఏమిటి? రోడ్డు ఎంత వెడల్పు చేస్తున్నారు, డివైడర్ కరెక్టుగా పెడుతున్నారా లేదా తెలుసుకోవడానికి అందులో highly technicality ఏమిటి? ఆ మాత్రం సభ్యులకు తెలియదా? మేము ఏమంటున్నామంటే – సరిగా డీపెనింగ్ లేదు, కర్వ్స్ సరిగా వేయడం లేదు, పెట్టవలసిన బైపాస్ పెట్టడం లేదు, అండర్ పాస్‌లు పెట్టడం లేదు. లోయర్ పాస్‌లు, అప్పర్ పాస్‌లు పెట్టడం లేదు. అది తెలుసుకోవడానికి ఇంజినీర్లనే పెట్టాలని ఏమున్నది? దీంట్లో సిమెంటు కలుపుతున్నారా లేక బూడిద కలుపుతున్నారో తెలియదా? ఇక్కడ ఏ పార్టీ మీద ఎలాంటి ఆరోపణలు చేసినా ..... వాళ్లున్నారు, వీళ్లున్నారని రకరకాలుగా పరోక్షంగా నీలాపనిందలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. అధికార పార్టీ వాళ్లు ఎందుకు వెనకా ముందాడుతున్నారు? ఎవరో పెద్ద పార్టీ వాళ్లంటే పెద్ద పార్టీలు మూడు, నాలుగున్నాయి. శాసన మండలిలో మేము చిన్న పార్టీ వాళ్లమే. శాసనసభలో కూడా మాకన్నా పెద్ద పార్టీ టిడిపి వుంది. శాసన మండలిలో కూడా పెద్ద పార్టీగా టిడిపి వుంది. పార్టీ ప్రాతిపదికగా అన్ని పార్టీలకు అవకాశం ఇస్తూ హౌస్ కమిటీ వేయాలి.

మ. 3.10

MR. CHAIRMAN : I have got your point. Now, the point is very clear that the total House is for the constitution of the House Committee. Mr. Dharmana Prasada Rao, Minister for Roads & Buildings you come with a reply.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఈ విషయంలో ఇపుడు ప్రభుత్వం తరపునుంచి నా అభిప్రాయం అయితే చెప్పాను.

మిస్టర్ ఛైర్మన్ : హౌజ్ అభిప్రాయం నేను చెప్పాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, నాకేమీ అభ్యంతరం లేదు. ఛైర్మన్‌గా మీరు తీసుకున్న నిర్ణయానికి నేను కట్టుబడి ఉంటాను. పనులయితే నూటికి నూరు పాళ్లు మంచి స్టాండర్డ్స్‌తో జరగాలని ప్రభుత్వం తరపున చెబుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : వచ్చిన సవరణ ఏమిటంటే, the small Committee will be guided by experts.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, నాకేమీ అభ్యంతరం లేదు. మరింత యూజ్‌ఫుల్‌గా ఉంటుందనేది మా ఆలోచన.

MR. CHAIRMAN : టైమ్ ఫిక్స్ చేసి రమ్మని చెప్పారు. Why so much of delay on the matter?

The decision of the House is to have a House Committee.

(సభలో హర్షధ్వానాలు)

Try to understand. We are fighting for the improvement of the House. ప్రజలు మనల్ని ఎన్నుకుంటున్నారు. మనం, గవర్నమెంటు కలిస్తేనే రాష్ట్రం. We are accountable to the people. We are helping the administration.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, 1/2005 యాక్టు మరియు 37/2005 యాక్టు లపై మంత్రిగారు ఒక ప్రకటన చేస్తే బాగుంటుంది.

శ్రీ కె.పార్థసారథి : అధ్యక్షా, 1/2005 మరియు 37/2005 యాక్టులపై చాలా సార్లు ఈ సభలో చర్చకు రావడం జరిగింది. ఈ విషయం అందరికీ తెలిసిందే. ఇది ఎయిడెడ్ సిబ్బందికి సంబంధించి వాళ్ల ఇంక్రిమెంట్లు, పెన్షన్ ఫిక్సేషన్ చేయడానికి అన్ ఎయిడెడ్ సర్వీసులను కన్సిడర్ చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. దీనిపై అనేక ప్రభుత్వాలు, అనేక సార్లు రకరకాల యాక్టులను తీసుకురావడం జరిగింది. ప్రస్తుతం 37/2005 ప్రకారం, 'the employees eligible and counted their services from the date of approval on the grant in post" దీనిపై యిదివరకే కోర్టులో రిట్ పిటిషన్ పెండింగ్‌లో ఉంది. దీనిపై యాక్టు చేశారు కాబట్టి మంత్రిగాని, ముఖ్యమంత్రిగాని వెంటనే దీనిపై నిర్ణయం తీసుకోవడానికి అవకాశం లేదు. దీనిపై ముఖ్యమంత్రిగారితో మరియు అధికారులతో చర్చించడం జరిగింది. దీనిని యాక్ట్ చేసి, కాబినెట్ అప్రూవ్ చేసి, తరువాత అసెంబ్లీలో అప్రూవ్ అయింది కాబట్టి దీనిపై సుదీర్ఘ చర్చ చేసి, అవసరమయితే కాబినెట్ ముందు మళ్లీ పెట్టి వాళ్ల అభిప్రాయం కూడా తీసుకున్నాక నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు కూడా దీనిపై సానుకూలంగా స్పందించారు. కాకపోతే చట్ట ప్రకారం యాక్ట్ అసెంబ్లీలో పాసయింది కాబట్టి ఇప్పుడికిప్పుడు నిర్ణయం ప్రకటించడం సాధ్యం కాదు. తప్పకుండా మేము కాబినెట్ ముందు ఈ సబ్జెక్టును తీసుకువెళ్లి, యితర

కాబినెట్ సహచరులతో చర్చించి, యింకా లీగల్ చర్యలు కూడా తీసుకుని సానుకూలంగా స్పందించడం జరుగుతుందని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారు రిట్ పిటిషన్ పెండింగ్‌లో ఉందని చెప్పారు. నేను హైకోర్టు తాలుకా పేపర్లను మంత్రిగారికి పంపించాను. దానిలో అసలు ఈ యాక్టే చెల్లదని వ్రాశారు. యింకా పెండింగ్‌లో ఉందని మంత్రిగారు చెబుతున్నారు. జస్టిస్ చలమేష్‌గారు మరో జడ్జితో కలిపి జడ్జిమెంటును యివ్వడం జరిగింది. నేను హౌజ్‌లో ఆ హైకోర్టు ఉత్తర్వులను చదివి వినిపించాను. దానిని దృష్టి లో పెట్టుకుని మీరు చర్య తీసుకోవాలి. ఛైర్మన్ గారి ఆదేశాలపై మంత్రిగారు గత సభలో రికవరీచేయబోవడం లేదని చెప్పారు. ఆ విధంగా వ్రాత పూర్వకంగా ఒక ప్రొసీడింగ్స్ యివ్వమని చెప్పండి. వ్రాత పూర్వక ప్రొసీడింగ్స్ లేకుండా అన్నీ ఓరల్‌గానే జరుగుతుంటే వారికి పెన్షన్‌లో, జీతాలలో డిడక్షన్స్ అయిపోతున్నాయి, ఇంక్రిమెంట్లు కూడా పోతున్నాయి. కాబట్టి వ్రాతపూర్వకంగా రికవరీ చేయబోమని ఒక ప్రొసీడింగ్స్ యివ్వమని తమరి ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె.పార్థసారథి : అధ్యక్షా, యాక్టు పాస్ అయిపోయిన తరువాత ఆ యాక్టుకు వ్యతిరేకంగా రికవరీ చేయమని చెప్పడం వలన ఆ యాక్టు యొక్క ఉపయోగం ఏమి ఉంది? మళ్లీ మేము కాబినెట్‌లో చర్చించి ఆ యాక్ట్‌ను కాన్సిల్ చేయడమో లేక మార్పులు చేయడమో చేయాలి. ఆ యాక్టును మళ్లీ అసెంబ్లీలో పెట్టడానికి మేము ప్రయత్నం చేస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, రికవరీని స్టాప్ చేయడానికి కాబినెట్ వరకూ వెళ్లనవసరం లేదు. రికవరీ ఆపివేయడం జరుగుతుందని ఒక మెమోను మంత్రిగారు జారీ చేస్తే సరిపోతుంది.

( అంతరాయం )

మ.3.20

(అంతరాయం)

(సర్వ శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీ చేరుపల్లి సీతారాములు, నారదాసు లక్ష్మణరావు, బి.మోహన్ రెడ్డి, డాక్టర్ కె.నాగేశ్వర్, డాక్టర్ గేయానంద్, పోట్ల నాగేశ్వరరావు, బలసాని లక్ష్మీనారాయణ, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, శ్రీ అరికెల నర్సారెడ్డి, శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, శ్రీ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్, శ్రీ జార్జి విక్టర్ తదితర ప్రతిపక్ష సభ్యులు వెల్ వద్దకు వచ్చారు)

(అంతరాయం)

శ్రీ బి.మోహన్ రెడ్డి : కేబినెట్‌లో పెట్టాలంటారు. ఆలస్యం అవుతుంది.

శ్రీ నారదాసు లక్ష్మణరావు : ఆకలని అడిగితే అన్నం పెట్టారు. తిన్నారు అరిగిపోయింది. తిరిగి తీసుకుంటే ఎలా?

(అంతరాయం)

శ్రీ బి.మోహన్ రెడ్డి : సార్, చాలా మంది పదవీ విరమణ చేశారు.

డాక్టర్ కె.నాగేశ్వర్ : ఆర్డినెన్స్ ఇష్యూ చేయమనండి. చట్టం తరువాత చేయవచ్చు.

MR. CHAIRMAN: Please go to your seats.

శ్రీ బి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, పదవీ విరమణ చేసిన వాళ్ళకి నోరు లేదు. వాళ్ళని కాపాడమంటున్నాం.

(అంతరాయం)

శ్రీ నారదాసు లక్ష్మణరావు : సార్, వేల కోట్ల కుంభకోణాలు జరుగుతున్నాయి. ఉద్యోగస్థుల జీతాలు వెనక్కు తీసుకుంటే ఎలా?

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు : సార్, రికవరీ వాయిదా వేస్తామనైనా అయినా ప్రకటించండి.

శ్రీ కె.పార్థసారథి : సార్ సభ్యుల ఇలా చేయడం అన్యాయం. ముఖ్యమంత్రిగారితో మాట్లాడి చెప్తామన్నాము. 2005 వరకు మేము రికవర్ చేయము.

MR. CHAIRMAN: Now the Minister is saying that till December 31, 2012 there will be no recovery.

డాక్టర్ కె.నాగేశ్వర్ : తరువాత వడ్డీతో చేస్తారా?

శ్రీ కె.పార్థసారథి : కాదు అధ్యక్షా, నేను ఏమంటున్నానంటే, 1980 నుండి 2005 వరకు తీసుకున్న వాటికి మేము రికవరీ చేయము.

శ్రీ దాడి వీరభద్రరావు ః 2005 వరకు ఎక్కడా రికవరీ చేయలేదు. మీరు ఆపేది ఏముంది?

(అంతరాయం)

శ్రీ కె.పార్థసారధి ః మొత్తం నాలుగున్నర లక్షల మంది ఉపాధ్యాయులుంటే కేవలం 1400 మందికి మాత్రమే సంబంధించిన సమస్య ఇది.

(అంతరాయం)

శ్రీ నారదాసు లక్ష్మణ రావు ః పదవీ విరమణ చేసిన వాళ్ళంతా సీనియర్ సిటిజన్స్. వాళ్ళకు ఇన్ సెక్యూరిటీ ఫీలింగ్ ఉంది.

శ్రీ కె.పార్థసారధి ః ప్రజలను కూడా ఏదైనా కట్టమంటే, వాళ్ళు కట్టమని చెబితే ఎలా వదిలేస్తాము? టీచర్లకు ఒక న్యాయం. ప్రజలకు ఒక న్యాయం ఉంటుందనుకోవడం లేదు.

డాక్టర్ కె.నాగేశ్వర్ ః వాళ్ళు ఎవర్నీ కొల్లగొట్టి సంపాదించలేదు. ఎక్కడా గండి కొట్టలేదు.

శ్రీ బి.మోహన్ రెడ్డి ః ప్రభుత్వం జి.ఓ ఇచ్చింది. ఇచ్చి తీసుకోవడం ఏమిటి?

(అంతరాయం)

మిస్టర్ చైర్మన్ ః మీరందరూ ఇక్కడుంటే హౌస్ అడ్జర్న్ చేస్తాను.

(అంతరాయం)

శ్రీ బి.మోహన్ రెడ్డి ః ఇన్ని రోజులైంది. టీచర్ ఎం.ఎల్.సిలను కూర్చోబెట్టి ఎప్పుడైనా మాట్లాడారా? మేము కనబడడం లేదా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః వాళ్ళతో మాట్లాడించండి.

శ్రీ బి.మోహన్ రెడ్డి ః ముఖ్యమంత్రి రావాలి.  మాట్లాడాలి.

శ్రీ కె.పార్థసారథి ః సార్, ఏప్రిల్ మొదటివారంలో ముఖ్యమంత్రిగారితో సమావేశం ఏర్పాటు చేస్తాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః రికవరీ ఆపాలి.

శ్రీ దాడి వీరభద్రరావు ః ముందు రికవరీ చేయవద్దని చెప్పండి.  తరువాత ఎగ్జామిన్ చేయమనండి.  సమావేశం పెట్టుకోండి.

శ్రీ బి.మోహన్ రెడ్డి ః ప్రభుత్వం జి.ఓ ఇచ్చి మరలా రికవరీ చేస్తామంటే ఎలా?

శ్రీ కె.నాగేశ్వర్ ః ఆర్డినెన్స్ ఇవ్వమనండి.

( వెల్ వద్ద ఉన్న శ్రీ నారదాసు లక్ష్మణ రావుతోబాటు ఇతర ప్రతిపక్ష సభ్యులు "we want stop recovery", "we want stop recovery", "we want stop recovery", అని నినాదాలు చేశారు.)

MR. CHAIRMAN: House adjourned for 15 minutes.

(The House then adjourned at 3.25 p.m. for 15 minutes)

సా. 4.00

(THE HOUSE REASSEMBLED AFTER BREAK AT 4.00 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

శ్రీ కె. పార్థసారథి ః అధ్యక్షా, ఒక 30, 40 రోజులలోపల ముఖ్యమంత్రిగారితో మాట్లాడి ఇంతకు ముందు సభలో చర్చ జరిగిన అంశానికి సంబంధించి ఒక తుది నిర్ణయం తీసుకుంటాము.  అప్పటివరకూ ఎటువంటి రికవరీలు లేకుండా తగు ఆదేశాలు ఇస్తాము...

శ్రీ బి. మోహన్ రెడ్డి ః రెండు యాక్టులకు సంబంధించా...

శ్రీ కె. పార్థసారథి ః అవును 37/2005 యాక్టు, 1/2005యాక్టు.

(సభ్యుల చప్పట్లు)

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, తుది నిర్ణయం తీసుకునే వరకూ, రికవరీల మీద స్టే చేస్తున్నాము అంటున్నారు. వాటికి సంబంధించిన ఉత్తర్వులు ఎప్పటిలోగా ఇస్తారో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారికి అవకాశం ఉంటే, రేపటిలోగా ఆ ఉత్తర్వులు ఇస్తారా?

శ్రీ కె. పార్థసారధి ః అధ్యక్షా, మూడు రోజులలోపల ఇచ్చేస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఎల్లుండితో సభ అయిపోతుంది...

మిస్టర్ ఛైర్మన్ ః మంత్రిగారు హౌజ్‌లో చెప్పారు కదా...

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ఎల్లుండితో హౌజ్ అయిపోతుంది, సభ ఆఖరి రోజున అయినా మంత్రిగారిని ఇవ్వమనండి...

శ్రీ కె. పార్థసారధి ః అధ్యక్షా, వారు ఆ విధంగా మాట్లాడడం అన్యాయం. మేము మా నిర్ణయం చెప్పాము. 30, 40 రోజులలో ముఖ్యమంత్రిగారితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పాము.

MR. CHAIRMAN: You take it from me. That's all. It will be done.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః 30, 40 రోజులు అంటే, సభ ఉండదు కదా...

మిస్టర్ ఛైర్మన్ ః ఆ బాధ్యతను నేను తీసుకున్నాను. I have taken that responsibility also. నేను పర్యూస్యు చేస్తాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, సభలో రోజూ వారీ జరిగే కార్యక్రమాలను కూడా వాయిదా వేసి ప్రత్యేకంగా ఈ సమస్యను చర్చించి, పరిష్కరించినందుకు మీకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**స్పెషల్ మెన్షన్లు ః**

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, తెలంగాణా ప్రాంతాలలో అనేకమంది, అనేకసార్లు పోరాటాలు చేసి, తెలంగాణా యూనివర్శిటీని సాధించుకోవడం జరిగింది. నిజామాబాదు జిల్లాలో ఆ యూనివర్శిటీని ఇవ్వడం జరిగింది. అందులో మెదక్, ఆదిలాబాదు, నిజామాబాదు జిల్లాలకు సంబంధించి ఈ యూనివర్శిటీని నెలకొల్పడం జరిగింది. ఆ తరువాత మెదక్ జిల్లాను తెలంగాణా యూనివర్శిటీ నుంచి తీసివేశారు. ఇంతకు ముందు ఆదిబాలాదు జిల్లాను కూడా తెలంగాణా యూనివర్శిటీ నుంచి కూడా తీసివేశామన్నారు. ఇక మిగిలింది నిజామాబాద్ జిల్లా ఒక్కటే. వాస్తవంగా తెలంగాణాజిల్లాలను ఈ యూనివర్శిటీ క్రిందకు తీసుకువస్తే, అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎంప్లాయ్‌మెంట్ వస్తుందని, ఆ యూనివర్శిటీకి తగినంత ఆదాయం వస్తుందని ఈ మూడు జిల్లాలను పెట్టడం జరిగింది. ఇప్పుడు ఈ రెండు జిల్లాలను ఆ యూనివర్శిటీ పరిధి నుంచి తీసివేయడం వలన కేవలం ఒక్క జిల్లా ఉండడంతో ఎక్కువ ఉపయోగం లేకుండా పోతోంది. ఆదిలాబాద్ జిల్లాను తీసుకువచ్చి కాకతీయ యూనివర్శిటీలో కలుపుతున్నారు. అలా కలపకుండా ఆదిలాబాద్ జిల్లాను ఈ తెలంగాణా యూనివర్శిటీ పరిధిలోనే ఉంచాలని కోరుతున్నాము.

శ్రీ గంగాధర్ గౌడ్, ఉల్లోళ్ల : అధ్యక్షా, 2008వ సంవత్సరంలో రైతులు పండించిన ఎర్ర జొన్న పంటకు సంబంధించి సుమారు రూ. 11కోట్ల ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు ఏవైతే ఉన్నాయో, వాటికి సంబంధించి అప్పటి ముఖ్యమంత్రి కూడా హామీ ఇచ్చి, జీ.వో.ను కూడా జారీ చేయడం జరిగింది. ఇంతవరకూ ఆ జీవోను ఇచ్చి నాలుగు సంవత్సరాలు అవుతోంది కానీ, ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ జిల్లాలలో ఉన్నటువంటి దాదాపు 30,000 మంది రైతులకు ఆ బకాయిలు ఇప్పటివరకూ చేరలేదు. కాబట్టి, వెంటనే ఆ బకాయిలు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ) : అధ్యక్షా, ప్రకాశం జిల్లా డి.ఇ.ఓ. గారు గత బదిలీలు, కౌన్సిలింగుల సందర్భం నుంచి దాదాపుగా ఖాళీలను చూపించకపోవడం, లేని ఖాళీలను ఉన్నట్లుగా చూపించడం, తిరిగి ఆర్డర్లను మార్చడం, ఈ విధంగా సుమారు వందకు పైగా అక్రమాలను చేశారు. అనేక పర్యాయాలు డిడిఆర్‌సి సమావేశాలలోనూ, ఈ సభలో కూడా ఈ అంశాన్ని తీసుకువచ్చాము. వాటిపై అన్ని ఎంక్వైరీలు జరిగాయి. ప్రతి విషయానికి సంబంధించి ఆధారపూరితమైన, లిఖితపూర్వకమైన ఫైళ్లను కూడా సబ్మిట్ చేయడం జరిగింది. 2008 డిఎస్సీలో కూడా సెలెక్టు అయ్యి, సెలెక్టు కాని వారిని కూడా సెలెక్టు చేశారు. రోజు రోజుకూ అక్కడి విద్యారంగంలోని పరిస్థితి అస్థవ్యస్థంగా ఉంటోంది. ఈ అంశాన్ని మీ ముందుకు తీసుకువచ్చాము. కాబట్టి, ఖచ్చితంగా ఆ డిఇఓ గారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి. విద్యావ్యవస్థ ఎంత అతలాకుతలంగా ఉందంటే, అందరూ అసహ్యించుకునే తీరులో ప్రకాశం జిల్లాలోని వారి వైఖరి ఉన్నది. కావున, ఒక క్రమశిక్షణా విలువలు కలిగిన విద్యారంగాన్ని రక్షించాలని అధ్యక్షుల వారిని కోరుతున్నాను.

**అర్జీల సమర్పణ ః**

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, నల్గొండ జిల్లాలోని గొల్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని మూసీ నదిలో నిబంధనలకు విరుద్ధంగా టెండర్లను పిలవకుండా, నామినేషన్ల పద్ధతిలో ఇసుక లీజు అలాట్‌మెంట్ చేసిన దానిని తక్షణమే నిలుపుదల చేస్తూ, గౌరవ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం లీజు అగ్రిమెంటు చేయకుండా, నిలుపుదల చేయడం గురించి పిటీషనును సమర్పిస్తున్నాము. ఎందుకంటే, అక్కడ ఇసుక తీయడం ద్వారా రైతాంగానికి తీవ్రమైనటువంటి నష్టం జరుగున్నది. దీనివెనుక ఇసుక మాఫియా కూడా ఉన్నదని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా, ప్రభుత్వానికి ఆదాయం రావడం కోసం వాళ్లు ఓపెన్ టెండర్లు వేయాలని చెబుతున్నారు. కానీ, ఓపెన్ టెండర్లు కాకుండా, గ్రామ పంచాయతీలకు లీజు పేరుతో తక్కువ ధరకు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి కూడా ఆదాయం పడిపోతున్నది. గ్రామ పంచాయతీలకు కూడా తగినటువంటి ఆదాయం రాకుండా పోయే పరిస్థితి ఉన్నది కావున తక్షణమే దీనిని నిలుపుదల చేయాలని తమకు పిటీషనును ఇస్తున్నాను.

(పిటీషనును సమర్పించడమైనది)

MR. CHAIRMAN: Now, item No. III of the Agenda.

**PAPERS LAID**

1. A copy in each of the Annual Accounts of the Andhra Pradesh Road Development Corporation for the years 1997-98 to 2008-09, as required under Section 38 (4) of the APRDC Act No.1 of 1998 together with reasons for delay.

2. A copy of the 48th Annual Report of the Andhra Pradesh Industrial Development Corporation Limited for the year 2008-2009, as required under Section 619 (2) of the Companies Act, 1956.

MR. CHAIRMAN: Now, item No. IV of the Agenda.

**GOVERNMENT BILLS:**

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః అధ్యక్షా, ఈ రెండు బిల్లును కూడా మూవ్ చేయనా...

**L.A. BILL NO. 23 OF 2011**

SRI DHARMANA PRASADA RAO, MINISTER FOR ROADS & BUILDINGS (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move that:

“The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2011 (L.A. Bill No. 23 of 2011) (as passed by the A.P. Legislative Assembly)” be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved.

**L.A. BILL NO. 2 OF 2012**

SRI DHARMANA PRASADA RAO, MINISTER FOR ROADS & BUILDINGS (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move that:

"The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2012 (L.A. Bill No. 2 of 2012) (as passed by the A.P. Legislative Assembly)" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, the Hon'ble Minister may explain the salient features of both the Bills.

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః అధ్యక్షా, ఈ రెండు బిల్సుకు సంబంధించి సభ్యులందరి కోరిక మీద సభ్యుల కమిటీ రికమెండేషన్సునీ, ఎవరైతే వసతి గృహాలను ఉపయోగించుకోవడం లేదో, కౌన్సిల్ ప్రారంభించిన తరువాత మనకున్న వసతి, కౌన్సిల్ సభ్యులకు, అసెంబ్లీ సభ్యులకు సరిపోనందువలన మనం గతంలో ఇస్తున్నటువంటి ఇళ్ళ అద్దెలు తక్కువగా ఉండడం వలన, బయట అద్దెలు పెరిగినటువంటి దృష్ట్యా మంచి అకామడేషన్‌కు రావలసినటువంటి మొత్తాన్ని ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది. ఈ బిల్లును అసెంబ్లీలో డీటైల్డ్‌గా చర్చించడం జరిగి, పాస్ చేయబడింది. సభ్యులే దీనికి సంబంధించి గతంలో రికమెండేషన్స్ ఇచ్చారు కనుక, ఫర్‌దర్ డిస్కషన్స్ అవసరం లేదని భావిస్తున్నాము. యథాతథంగానూ, చట్టపరంగా ఈ బిల్లు రావలసి వచ్చింది కానీ, ఈ విషయంలో సభ్యులందరి అభిప్రాయాలను తీసుకోవడం జరిగింది. సభ్యులే రికమెండేషన్లు ఇచ్చారు కనుక యథాతథంగా ఈ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. మా అభిప్రాయాన్ని వినకపోతే ఎలా?

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, ఇప్పటివరకూ ఇచ్చిన జీతాలను కట్ చేసుకుంటామని అంటున్నారు... జీవో.నెం.3 ప్రకారంగా కనీస వేతనాలను అమలు చేయమంటే వాటిని కూడా అమలు చేయడం లేదు. మామూలు ఉద్యోగాలకేమో జీతాలను పెంచమంటే పెంచమా? మనకు మాత్రం సుమారు రూ.2,44,000 సార్. జనాలు ఏమి అనుకుంటారు?

*సా 4.10*

నేను ఈ జీతాల పెరుగుదలను వ్యతిరేకిస్తున్నాను. సాధారణ ప్రజలకు కనీస వేతనాలు అమలు జరగడం లేదు. అంతా కాంట్రాక్టు సిస్టం అయింది. అవుట్ సోర్సు క్రింద తీసుకుంటున్నారు. వేల మందికి జీతాలు

లేనటువంటి పరిస్థితి. ఇప్పటిదాకా ఈ విషయంలో చర్చ జరిగింది. ఇచ్చిన జీతాలనే వాపసు తీసుకుంటాము అని అంటున్నారు. ఈ విధంగా జీతాలు పెంచుకోవడం అన్యాయం. అప్రజాస్వామికం. ఈ జీతాలు పెంచుకునే విధానాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. రూ.25,000లకు క్వార్టరు అంటున్నారు. ఇప్పటికే ఉన్న క్వార్టర్లను ఖాళీ చేస్తున్నారు. లేదా వారి బంధువులనో, ఎవరినో ఆ క్వార్టర్లలో ఉంచుతున్నారు. రూ.25,000లను కూడా అదనంగా నిర్ణయించుకుంటున్నారు. పెంచడానికి ఒక అర్థం ఉండాలి. ప్రజలు ఆమోదించే విధంగా, గౌరవించే విధంగా ఉండాలి. ఇంత అబ్‌నార్మల్‌గా పెంచేటువంటి పరిస్థితి మాత్రం మంచిది కాదు. దీనిని నేను వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా! గౌరవనీయులు శ్రీ చేరుపల్లి సీతారాములు గారికి నా మనవి ఏమిటంటే, ఇప్పుడు ఉన్న స్థానంలోనే కొత్త క్వార్టర్లు కట్టడానికి చర్యలు ప్రారంభించాము. క్వార్టర్లను ఇప్పటి standards లో కట్టాలనే అభిప్రాయాన్ని సభ్యులందరూ వ్యక్తం చేయడంలో, ఈ నిర్ణయం తీసుకున్నామని మీకు తెలుసు. ఇప్పుడు క్వార్టర్లకు ఉన్న సదుపాయాలతో, బయట ఇల్లు తీసుకున్నాకూడా ఇంతకంటే తక్కువ అమౌంటుకు వచ్చేది లేదు. ఊరికే విమర్శలు చేసి, మేము తప్పు నిర్ణయం తీసుకున్నామని మామీద బురద చల్లకండి. క్వార్టర్లలో ఉన్నటువంటి సదుపాయాలతో మీరు బయట ఇల్లు తీసుకుంటే, సుమారు రూ.35,000 దాకా అవుతుంది. మీ ఆరోపణ కరెక్టు కాదు. కొన్ని క్వార్టర్లను రెన్నోవేట్ చేస్తున్నాము. కనుక కొంతమందికి క్వార్టర్లు ఇవ్వలేని పరిస్థితి రావచ్చు. ఇది ధర్మం కాదు కాబట్టి, ఒక రాజకీయ పార్టీ వ్యతిరేకించిందన్న అలోచనతోని, వాస్తవాన్ని వక్రీకరించే సందర్భం కాదని తెలియచేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: కాదు సార్. రూ.25,000 చేసిన తరువాత ఆ క్వార్టర్లలో ఎవరూ ఉండరు అధ్యక్షా. అసలు ఇప్పటికే ఎవరు క్వార్టర్లలో ఉంటున్నారో పరిశీలించండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి: అధ్యక్షా! సీతారాములు గారికి అభ్యంతరం ఉంటే వారిని క్వార్టర్లు తీసుకోవద్దని చెప్పండి. కానీ రాజకీయ నాయకులు అందరూ కూడా డబ్బులు బాగా ఉన్న వారు కాదు. ఇవాళ పెట్రోలు, డీజిలు రేట్లు పెరిగాయి. డ్రైవరు చార్జీలు పెరిగాయి. రైల్వే టికెట్ రేట్లు పెరిగాయి. విమానాలలో వెళ్ళలేము. మాకు గవర్నమెంటు ఫండు క్రింద ఇచ్చే కోటి రూపాయలు కూడా సక్రమంగా పేదవారికే ఇద్దామంటే, అపోజిషన్ పార్టీవారికి ఇచ్చేది రూ.50 లక్షలు మాత్రమే. ఎవరికైనా సహాయం చేయాలంటే సొంత డబ్బులు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. రెండవది, చార్జీలకు ఎంత అవుతుందో మీరొకసారి ఆలోచించండి. వేసవి కాలంలో మాత్రమే ఎ.సి. టూ టైర్ లో వెళుతున్నాము. లేకపోతే ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌లో ఛైర్‌కార్ లోనో, సెకండ్ క్లాస్‌లోనో కూర్చుని వెళుతున్నాము. మొన్నటివరకు మాకు కార్లు

లేవు. అసలు కారు కూడా లేని వారు మన సభలో చాలా మంది ఉన్నారు. చాలా మంది Ex MLAs, MLCs ఇవాళ పిడకలు చేసుకునే స్థితిలో ఉన్నారు. గేదె పాలు అమ్ముకుని బ్రతుకుతున్నారు. ఈ రోజుల్లో ఒక లెక్చరర్‌కు వచ్చే జీతం సుమారు ఒక లక్ష రూపాయల వరకు ఉంది. వారు కష్ట పడే దానిని బట్టి వారి జీతాలు ఉంటాయి. నేను కాదనడం లేదు. నేనేమంటున్నానంటే, మాకున్నటువంటి ఈ పదవి, ప్రజలు ఇస్తే ఉంటుంది, లేకపోతే నామినేట్ చేస్తే ఉంటుంది. Ex MLAs, Ex MInisters గా మేము బయటకు వెళ్ళాలనుకున్నప్పుడు, మేము లోను తీసుకుని కొనుక్కొన్న కారు అమ్ముకుని తిరిగే పరిస్థితి ఉంది. కారు కొన్నామంటే దానికి లోను కడుతున్నాము. ఇక్కడ నుంచి గుంటూరో, తెనాలో వెళ్ళాలంటే, కారులో అంత దూరం ప్రయాణం చేయలేక, రూ.2000, రూ.3000 పెట్టి రైలు టికెట్టు కొనుక్కోలేక ప్రయాణాలు చేయలేకపోతున్నాము. కాబట్టి మీరు పెంచింది చాలా తక్కువ అయినప్పటికీ, గౌరవ మైనటువంటి వేతనాన్ని మీరు ఇస్తున్నారని నేను అనుకుంటున్నాను. పార్టీ సిద్ధాంతం కోసం మాట్లాడవద్దు. ఎంతో మంది మాజీ శాసన సభ్యులు వందల మంది ఈ రోజున ఎంత బాధ పడుతున్నారో అర్థం చేసుకోండి. కాబట్టి ఇవాళ మధ్యతరగతి వాళ్ళు, సామాన్యులు, రిజర్వేషన్‌లో వచ్చిన వారు, దళితులు, మైనారిటీలు, ఎస్.టిలు, అగ్ర వర్ణాలలో కూడా పేదలు ఎంతో మంది ఉన్నారు. నూటికి 80 శాతము మంది ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జీతాలు పెంచినందుకు గవర్నమెంటుకు కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. అసలు ఈ పెరిగినది కూడా చాలదని ఇంకా పెంచాలని కోరుతున్నాను. రాజకీయ నాయకులకు ఖర్చు ఎంత ఉంటుందో ఆలోచించండి. కాబట్టి దీనిని ఎవరూ కూడా వ్యతిరేకించవద్దు.

డా కె.నాగేశ్వర్: అధ్యక్షా! నా అప్పీలు ఏమిటంటే, ఈ అంశం మీద భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు. కానీ అసెంబ్లీ, కౌన్సిల్ లో అవుట్‌సోర్స్, కాంట్రాక్టు పద్దతిలో పనిచేసే ఉద్యోగులకు బస్‌పాస్‌లు ఇవ్వడం లేదు. ఇది న్యాయమా, ఒకసారి ఆలోచించండి. వారికి రూ.5000 లేదా 6.000 జీతాలు వస్తే, అందులో రూ.600 బస్‌పాస్‌కు ఖర్చు పెట్టుకుంటున్నారు. ఎం.ఎల్.ఎ క్వార్టర్లలో బాత్‌రూంలు క్లీన్ చేసే వాళ్ళకు కేవలం రూ.3000 జీతం ఇస్తున్నారు. ఈ విషయంలో వారందరూ ఇవాళ ధర్నా చేస్తున్నారు. వారికి ఏమి సమాధానం చెప్పాలి. ఏ కాంట్రాక్టరు ఇస్తున్నాడు, ఎంత తింటున్నాడు అనేది తరువాత సంగతి. దానిపైన నేను వ్యాఖ్యానించదలచుకోలేదు. కానీ మన క్వార్టర్లలో బాత్‌రూం క్లీన్ చేసే వారికి రూ.3000 జీతంగా ఇస్తున్నారు. ఇది న్యాయమేనా? సభ్యసమాజం మనల్ని అంగీకరిస్తుందా. ఇప్పటికైనా మంత్రిగారు తక్షణమే వారి జీతాలు పెంచుతామని చెప్పమనండి, మేము సంతోషిస్తాము.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా! అవుట్ సోర్సింగ్ సిస్టం అనేది, ఒక పర్టిక్యులర్ జాబ్‌ని కాంట్రాక్టర్లకు ఇవ్వడం జరుగుతుంది. వారు చేసినటువంటి పని గంటలకు ధరను నిర్ణయించడం జరుగుతుంది. కాబట్టి రూ.3000లు ప్రభుత్వం నిర్ణయించింది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.నాగేశ్వర్: జి.ఓ.నెం.3 ను అమలు చేయండి.

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా! అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే ఉద్యోగులకు కూడా మినిమం రూ.6,700 ఇవ్వాల్సిందిగా, బ్రోకర్‌ని ఎంతమందినైనా ఉద్యోగంలో పెట్టుకోమనండి. కానీ ఖచ్చితంగా రూ.6,700 ఇవ్వాల్సిన అవసరం ఉంది. అది ఏనాడో డిసైడ్ అయింది. కానీ కాంట్రాక్టరు/బ్రోకరు ఇవ్వడం లేదు. గవర్నమెంటు డిసైడ్ చేసింది కరెక్టుగానే ఉంది కానీ బ్రోకర్ మాత్రం సరిగా ఇవ్వడం లేదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా! శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారితో ఏకీభవిస్తూ, ఇటీవల ఒక సంఘటన జరిగింది. బస్సు ప్రమాదంలో 8 మంది గిరిజన విద్యార్థులు చనిపోతే, కనీసం ఎనిమిది కుటుంబాలకు సమానంగా lump sum అమౌంటు ఇచ్చే స్థాయిలో నా నెల జీతం ఉంది కాబట్టే ఇవ్వగలిగాము. నన్నపనేని రాజకుమారి గారు మాట్లాడే దానిలో చాలా వాస్తవాలు ఉన్నాయి. సీతారాములుగారి వ్యూ ఏమైనా ఉండవచ్చు కానీ, అసెంబ్లీలో ఆమోదించారు కాబట్టి, పెద్దల సభగా ఈ సభలో కూడా ఆమోదించాలని కోరుతున్నాను.

డా కె.నాగేశ్వర్: అధ్యక్షా! మన కోసం పనిచేస్తున్న వారికి బస్ పాస్‌ని కూడా ఇవ్వలేమా? ఆ రూ.3000లను పెంచమనండి.

మిస్టర్ ఛైర్మన్: నాగేశ్వర్‌గారు, మినిస్టరు గారు రిప్లై ఇస్తారు. మీరు కూర్చోండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా!

మిస్టర్ ఛైర్మన్: కూర్చోండి. మీరు మాట్లాడతారా, సుధాకర్ బాబూ.

4.20PM

మిష్టర్ ఛైర్మన్ ః సుధాకర్ బాబు గారు మీరు మాట్లాడుతారా?

శ్రీ ఎం. సుధాకర్ బాబు : అధ్యక్షా, మీ ద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. మా మిత్రులు చాలా మంది మాట్లాడారు. మేము ఎన్నికై ఇప్పటికీ సంవత్సరము అయింది. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు మాకు క్వార్టర్ కూడా కేటాయించలేదు. బయటకు పోయి అడిగితే నెలకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు చెబుతున్నారు. కాని మేము తీసుకోవడం లేదు. కర్నూలు నుంచి రావాలి, లాడ్జీలో దిగాలి, సమావేశాలకు రావాలి. మాకు వేరే దందాలు ఏమీ లేవు. వేరే దందాల సొమ్ము ఉంటే మేము కూడా హాయిగా ఎన్నయినా మాట్లాడే వాడిని. మాకు వచ్చే దానితోనే మేము బ్రతకాలి. ఈ రోజు మాకు రూ.25 వేలు ఇస్తున్నారు అంటే, చాలా తక్కువ అనే నేను అనుకుంటున్నాను. ఖచ్చితంగా మాకు రూ.35 వేలు చేయాలి. కనీసం కరెంటు బిల్లులు కూడా కట్టలేకుండా ఉన్నాము. ఈ రోజు ఒక ఆసుపత్రిలో పనిచేసే ఒక రేడియాలజిస్టుకు చాలా డబ్బులు ఇస్తున్నారు. మనము ప్రజల కోసము పని చేస్తున్నాము. ఇక్కడ కరెక్ట్‌గా చూసుకుంటే మనము అక్రమంగా పని చేయము. ఎప్పుడైతే తక్కువ అవుతదో, అప్పుడు అక్రమాల వైపు చూస్తాడు. ఇప్పుడు ప్రభుత్వం కరెక్ట్‌గా ఇస్తోంది కాబట్టి, ప్రతి ఒక్కరు ప్రజా సేవ చేయడానికి ముందుకు వెళతారు. ఈ రోజు సుధాకర్ గారు చెప్పినట్లు జేబు నుండి ఏదైనా సహాయం చేయడానికైనా ముందుకు వెళతారు. ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఒకవేళ వీలైతే ఇంకా పెంచాలని మాత్రము ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**L.A. BILL NO.23 of 2011**

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2011 (L.A. Bill No. 23 of 2011) (as passed by the A.P. Legislative Assembly)" be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clause 2, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That the Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(PAUSE)

The motion was carried and the Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Now, I request the Minister for Roads and Buildings to move the motion for passing the Bill.

(DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER) SRI DHARMANA PRASADA RAO, MINISTER FOR ROADS & BUILDINGS: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2011 (L.A. Bill No. 23 of 2011) (as passed by the A.P. Legislative Assembly)" be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2011 (L.A. Bill No. 23 of 2011) (as passed by the A.P. Legislative Assembly)" be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A. BILL NO.2 of 2012**

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2012 (L.A. Bill No. 2 of 2012) (as passed by the A.P. Legislative Assembly)" be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

మిష్టర్ ఛైర్మన్ ః మంత్రి గారూ, నాగేశ్వర్ గారు అవుట్ సోర్సింగ్ మీద అడిగిన దానికి సమాధానం ఇవ్వండి.

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు నాగేశ్వర్ గారు అడిగింది కాదనట్లేదు. కాని ఇది ప్రత్యేకంగా ఒక సెక్షన్‌కి సంబంధించి అమెండ్ చేయడానికి తెచ్చిన బిల్లు. వారు వేరే సందర్భంలో వేరే ప్రశ్నల రూపేణ వస్తే, దానికి సంబంధించిన మంత్రి గారు కూడా ప్రిపేరు అయి వస్తారు, జవాబు చెబుతారు. అందరు కూడా దీని గురించి ఆలోచిస్తున్నారు, తప్పకుండా పాజిటివ్‌గా ఆలోచన చేద్దాము.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, నాకు జవాబు అవసరం లేదు.

MR. CHAIRMAN: Now, I shall put the clauses to vote.

**Clauses 2 to 7, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 7, Clause 1, Enacting Formula & Long Title" do stand part of the Bill.

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

(DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER) SRI DHARMANA PRASADA RAO, MINISTER FOR ROADS & BUILDINGS: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2012 (L.A. Bill No. 2 of 2012) (as passed by the A.P. Legislative Assembly)" be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2012 (L.A. Bill No. 2 of 2012) (as passed by the A.P. Legislative Assembly)" be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A. BILL NO. 3 OF 2012**

SRI M. MAHEEDHAR REDDY, MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2012 be taken into consideration."

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2012 be taken into consideration."

The Minister for Municipal Administration and Urban Development may explain the aims and objectives of the Bill.

శ్రీ మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, 13వ ఫైనాన్స్ కమీషన్ పెట్టిన మోడల్ కండిషన్స్‌లో ఇది ఒక కండిషన్. ఇది కేవలం లోకల్ బాడీస్‌కి అసిస్ట్ చేయడానికి. ప్రాపర్టీ టాక్సెస్ అసెస్‌మెంట్‌లో దానికి సంబంధించిన తగిన సూచనలు, సలహాలు ఇచ్చేదానికి పెట్టినారు. ఎక్కడైనా లోకల్ బాడీస్ ట్యాక్స్‌లు పెంచే కార్యక్రమంలో హెచ్చు, తగ్గులు లేకుండా ఈ కార్యక్రమము చాలా పక్కాగా జరిగేటట్లుగా అలాగే

స్థానికంగా అవకతవకలు ఏమన్నా ఉంటే వాటిని బోర్డుకు ఎత్తి చూపి అనామలీస్‌ని సరి చేసేటువంటి కార్యక్రమము. లోకల్ బాడీస్‌కి కేవలం సలహాలు, సూచనలు చేస్తూ, ప్రభుత్వ విధానాలని లోకల్ బాడీస్ సక్రమంగా అమలు చేసేటట్లుగా, లోకల్ బాడీస్‌లో ఒకే జిల్లాలో, ఒకే ప్రాంతంలో విభిన్నమైనటువంటి రీతుల్లో రేట్లు ఉండకుండా అలాంటి అనామలీస్ ఉంటే వాటిని తొలగిస్తూ, పన్నుల పెంపకం సందర్భంగా డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను లోకల్ బాడీస్ ఇస్యూ చేసేటప్పుడు దానికి సంబంధించి వాటిని ఒక వెరిఫికేషన్ లాగా 25 శాతం ర్యాండమ్‌గా చెక్ క్రింద వెరిఫికేషన్ చేసుకుంటూ తప్పు, ఒప్పులు ఏమన్నా ఉంటే వాటిని సవరణ చేసి లోకల్ బాడీస్‌కి సహాయం చేసే విధంగా చేయడం ఈ ప్రాపర్టీ ట్యాక్స్ బోర్డుని ఏర్పాటు చేయడం యొక్క ముఖ్య ఉద్దేశం.

మిష్టర్ ఛైర్మన్ ః భాను ప్రసాద్ గారూ మాట్లాడండి.

శ్రీ భాను ప్రసాద్ ః అధ్యక్షా, బిల్ నెం.3 కు మద్దతు తెలుపుతున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు ః అధ్యక్షా, ఇది ఒక మంచి బిల్. 13వ ఫైనాన్స్ కమీషన్ వారి ఒక నిబంధన మేరకు ఈ యొక్క బోర్డు, కమటీని వేయడం జరిగిందానికి చాలా సంతోషం. కాని ఇందులో ఛైర్మన్‌గా జడ్జి గారికి ఇవ్వాలి. మిగతా ఐదుగురికి వేరే, వేరే హోదాలకి ఇచ్చారు, దానిలో ప్రజాప్రతినిధులకు మాత్రము స్థానము కల్పించలేదు. దానిలో సూచనలు, సలహాలు అంటున్నారు. మీకు తెలిసిన చాలా మంది ప్రజాప్రతినిధులలో కూడా ఎంతో మంది మేధావులు ఉన్నారు. కాబట్టి దానిలో ఒక సభ్యుడిగా చేర్చే అవకాశం ఉంటే చేర్చాలని కోరుతున్నాను. ప్రాపర్టీ టాక్స్ పెంచే దానిపైన ఐ.టి. సెక్టార్స్ నుండి నిపుణులు ఏమిటనేది నాకు అర్థం కాలేదు గాని, ఐ.టి. సెక్టార్స్ నుండి ఒకరిని తీసుకోవడం జరిగింది. గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రాపర్టీ టాక్స్‌కి సంబంధించి రెవిజన్ చేస్తారని చెప్పి పేపర్‌లో రెండు రోజుల క్రితం రావడం జరిగింది. బిల్స్ రాకముందు చేస్తారా? లేక ప్రాపర్టీ టాక్స్‌ని తొలగిస్తారా? అని నేను అడుగుతున్నాను. అదే విధంగా 16 కార్పోరేషన్స్ ఉన్నాయి. అందులో మేయర్‌కు గాని లేదా ప్రజా ప్రతినిధులలో ఎవరికన్నా ఒక స్థానం కల్పిస్తారా? అని నేను అడుగుతున్నాను. ఈ బిల్లు బాగానే ఉంది, చాలా సంతోషము, ఈ బిల్లుకు కూడా మా మద్దతు పలుకుతున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ప్రధానంగా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతోనే ఈ బోర్డు అనేది ఏర్పాటు చేయడం జరుగుతుంది. జిల్లాలలో రెండు, మూడు మున్సిపాలిటీలు ఉంటే కూడా కామన్‌గా చేస్తామనేది ఈ బిల్లులో ఉన్నది. దాని వలన ఒక్కొక్క పట్టణము ఇంపార్టెన్స్ అక్కడి స్థలాల రేట్లు ఎక్కువగా ఉండడం వల్ల, ఆ పట్టణాల ఇంపార్టెన్స్ ఎక్కువగా ఉంటుంది. అలాగే ఒక్కొక్క దగ్గర అక్కడి స్థలాల రేట్లు ఎక్కువగా ఉండక పోవడం

మూలాన అక్కడి స్థలాలకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఉండదు. ఇది పూర్తిగా విరుద్ధంగా ఉంది. ప్రధానంగా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేందుకే ఈ యొక్క బిల్ ప్రవేశ పెట్ట బడ్డది. కాబట్టి దీనిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ముఖ్య లక్షణాలు ఈ విధంగా ఉన్నాయని వ్రాశారు. ఇందులో స్థానిక సంస్థలని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా పూర్తిగా శాసన పరమైన బలాన్ని చేకూర్చాలని పెట్టారు. అందువల్ల స్థానిక సంస్థల యొక్క విలువ తగ్గడమే గానీ మరొకటి కాదు. అదే విధంగా న్యాయాధీశుని ఈ ఛైర్ పర్సన్‌గా ఉండాలని పెట్టారు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ప్రజాప్రతినిధులకు సంబంధము లేకుండా ఉండే అవకాశం ఉంది. అదే విధంగా ఆస్థి పన్ను చెల్లింపు నుండి భవనాలు మరియు భూముల మినహాయింపును సూచించు నిర్ణయ ప్రమాణాలను సూచించు కృత్యమును బోర్డుకు అప్పజెప్పుతున్నారు. భవనాలు మరియు భూముల పన్నుల మినహాయింపుకు కూడా అవకాశం ఉంది. అంటే పేదవారి మీద భారాలు వేయడం, పెద్దోళ్ల మీద భారాలు తగ్గించేటు వంటి ప్రమాదము కూడా ఈ బిల్లులో ఉన్నది. అందుకనే ఈ బిల్లును నేను వ్యతిరేకించట మనేది జరుగుతుంది.

4.30pm

అంటే భవనాలకు, భూములకు పన్నులు మినహాయించడానికి కూడా అవకాశం వున్నది. అంటే పేద వారి మీద భారం వేయడం, పెద్ద వాళ్ల మీద భారాలు తగ్గించే ప్రమాదం ఈ బిల్లులో వుంది. అందుకని ఈ బిల్లును మేము వ్యతిరేకించడం జరుగుతున్నది.

SYED AMINUL HASAN JAFRI: Sir, I would like to present one small submission regarding this Bill. This Bill does not provide proper representation for the Mayors. The State has got about 16 Municipal Corporations and they account for a majority of the Urban Population in the State. So, they go unrepresented in the Board. Therefore, I kindly request the Hon'ble Minister to move an official amendment to provide for representation of one of the Mayors from among the 16 Corporations as an Ex-officio-Member on this Property Board.

శ్రీ బి. మోహన్ రెడ్డి: సార్, దీంట్లో జడ్జి స్థాయి వ్యక్తిని పెట్టాలనే కండిషన్ ఎందుకు? దాని వల్ల ఉపయోగం ఏమిటి? ఈ బోర్డు మున్సిపాలిటీలకు గాని, కార్పోరేషన్స్‌కు గానీ పోటీగా పరిపాలన చేస్తుందా? దాని ఉద్దేశ్యాలేమిటి? అడ్వయిజరీ బోర్డే కావచ్చు. అది అవసరమా? ప్రజాస్వామ్యంలో ఎన్నికైన వారికి అది పోటీగా తయారవుతోంది. కంపల్సరీగా ఈ బోర్డుకు ఛైర్మన్‌గా/ఛైర్‌పర్సన్‌గా న్యాయాధీశుడే వుండాలనే కండిషన్ ఉద్దేశ్యమేమిటో తెలియజేయాలని కోరుతూ ఈ బిల్లుకు మద్దతిస్తున్నాను.

శ్రీ యస్.వి. మోహన్ రెడ్డిః సార్, అడ్వయిజరీ బోర్డును వేస్తున్నారు. జనవరి, ఫిబ్రవరీ నెలల్లోనే మున్సిపాలిటీస్‌లలో ట్యాక్సులు పెంచడం జరిగింది. మన జిల్లాలో కర్నూలు, నంద్యాల, ఆదోని పట్ట ణాలలో పెంచడం జరిగింది. గుంటూరు, విశాఖపట్నంలో కూడా పెంచడం జరిగింది. ఇప్పుడు ఎలాగూ అడ్వయిజరీ బోర్డు వేస్తున్నారు కాబట్టి ఈ పెంచిన బిల్లులను ఆపుజేసి, పెంచిన ట్యాక్సులు సహే తుకమా కాదా అని అడ్వయిజరీ బోర్డు నుండి అడ్వయిజ్ తీసుకుని పెంచితే బాగుంటుందని నా సూచన. పెంచినటువంటి రేట్లను తగ్గించి, పాత బిల్లులే వసూలు చేసి, అడ్వయిజరీ బోర్డు సలహా తీసుకున్న తర్వాత ట్యాక్సులు పెంచేలా మంత్రివర్యులు చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

డాక్టర్ కె. నాగేశ్వర్ః అధ్యక్షా, ఈ ప్రాపర్టీ ట్యాక్స్ బోర్డులో రెండు ఫంక్షన్స్ కొంత ఆందోళన కలిగి స్తున్నాయి. ఒకటి to review the present assessment system: అంటే ఈరోజు ఆస్తి పన్నును ఏ పద్ధతి మీద వేస్తున్నారో ఆ పద్ధతిని సమీక్షించడం, అధ్యయనం చేయడమన్నది ఈ బోర్డు పని. రెండు – ఈరోజున్న ఆస్తి పన్నును సవరించడానికి అవసరమైన ప్రాతిపదికలను కూడా ఇది సూచిస్తుందని అంటు న్నారు. నాకు అనుమానం ఏమంటే చాలా చోట్ల ప్రభుత్వం అధికారుల ద్వారా ఆస్తి పన్నును విచక్షణా రహితంగా పెంచే ప్రయత్నం చేసింది. చాలా చోట్ల ప్రజాప్రతినిధులు అభ్యంతరం చెప్పారు. అందుకు విశాఖపట్నం మనకు ఉదాహరణగా వుంది. మున్సిపల్ కార్పోరేషన్స్‌లో ఎన్నికైన ప్రజాప్రతినిధులు దీన్ని వ్యతిరేకించారు. ప్రజల మీద భారాలు మోపుతుంటే ఎన్నికైన ప్రజాప్రతినిధులు వ్యతిరేకిస్తున్నారు గనుక ఎన్నికైన ప్రజాప్రతినిధులను ప్రక్కకు తప్పించి ఒక అధికార వ్యవస్థ ద్వారా ఆస్తి పన్నును పెంచుకో వడానికి మార్గం సుగమం చేస్తోంది. ఇదొక రెగ్యులేటరీ వ్యవస్థ. ల్యాటిన్ అమెరికా నుంచి ఆఫ్రికా వరకు చాలా దేశాలలో ఇదే పని జరుగుతోంది. ప్రభుత్వాలు తాము చేస్తున్న పని తాము చేస్తున్నట్లుగా గాకుండా, రెగ్యులేటరీ వ్యవస్థకు అప్పజెప్పినట్లుగా చూపించి,ఆస్తి పన్నులు పెంచి – ఇది మేము చేయ లేదు, ఆ వ్యవస్థే చేసిందని చెబుతాం . ఇప్పుడు మనం పవర్ రెగ్యులేటరీని చూశాం . ఇష్టమొచ్చిన ట్లుగా రేట్లు పెంచుకోవడానికి డిస్కంలు రెగ్యులేటరీ ముందు సమర్పించుకుంటున్న డేటాను చూశాం . పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలను పెంచడానికి భూమిక తయారు చేశారు. రేపు రాబోయే కాలంలో ఇది ఆస్తి పన్ను పెంచడానికి ఒక సాధనంగా ఉపయోగపడే ప్రమాదం వుంది, ఈ ప్రమాదం రీత్యా దీన్ని మేము వ్యతిరేకిస్తున్నాం .

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ః అధ్యక్షా, ఇటీవలే రాష్ట్రంలో ఉండే మున్సిపాలిటీలు, కార్పోరేష న్స్‌లో పన్నులు పెంచారు. మళ్లీ ఈ బోర్డును పెట్టి వాటిని రివైజ్ చేసి పెంచే అవకాశం వుందా? రెండు – స్థానిక సంస్థలకు అధికార వికేంద్రీకరణ చేసి, స్థానిక స్వయం పరిపాలన కోసం స్థానికంగా ఆయా ఆయా సంస్థలే, మున్సిపాలిటీలు గానీ, కార్పోరేషన్స్ గానీ వారిని వాళ్లే పాలించుకునే కాన్సెప్ట్‌తో 73వ రాజ్యాంగ సవరణ చట్టం రావడం జరిగింది. మొత్తం almost all కేంద్రీకృతం చేస్తున్నారు. చివరికి ఇంటి పన్నులు

వేసుకునే అధికారం కూడా ఆ మున్సిపాలిటీలకు లేకుండా ప్రభుత్వమే ఆ అధికారం తీసుకుని, ఒక రెగ్యు లేటరీ బోర్డు ద్వారా కంట్రోల్ చేద్దామంటే ఇది పూర్తిగా 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టాలను నిర్వీర్యం చేయడమే. కనుక ఈ బిల్లును మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం .

డాక్టర్ యం. గేయానంద్ః సార్, ఈ ఆస్తి పన్నుకు సంబంధించిన చట్టమంటేనే భయమవు తోంది. ఎందుకంటే ఇప్పటికే పెంచుతున్న లేదా అసెస్ చేసి పెంచుతున్న ఆస్తి పన్ను ఏదైతే వుందో దాని గురించి చాలా ఆందోళన వుంది. దీంట్లో ఈ రెగ్యులేటరీ మెకానిజం తీసుకరావడం వల్ల ప్రతి సంవత్స రమూ ఆస్తి పన్ను పెంచుతారేమో అనే భయాందోళనలున్నాయి. యాక్చువల్‌గా ఈ ప్రాపర్టీ ట్యాక్స్ బోర్డు గురించి ఇంతకు ముందే ప్రభుత్వం ఆర్డర్స్ ఇచ్చింది. ఇప్పుడు చట్టం తీసుకొచ్చారు. అప్పుడే apprehensions express అయ్యాయి. కాబట్టి రెగ్యులర్‌గా పెంచడం చేయమని ప్రభుత్వం ఒక హామీ ఇవ్వాలి. మున్సిపాలిటీలకు సంబంధించిన అధికారాలను ప్రభుత్వం లాక్కోవడంలా వుంటుంది ఇది. దీనికి మినిష్టర్ గారు జవాబు చెప్పవలసి వుంటుంది.

శ్రీ యం . సుధాకర్ బాబుః అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఇంటి పన్ను పెంపుదల వల్ల ఈరోజున్న పరిస్థితుల్లో ఇంటిని మున్సిపాలిటీకి అప్పజెప్పవలసిన పరిస్థితి ఏర్పడు తోంది. ఎందుకంటే ఇప్పటికే పెంచరాని విధంగా పన్నులు పెంచారు. కానీ మళ్లీ బోర్డు పెట్టి బాదితే నిజంగా ఆ ఇంటిలో నివశించే వాళ్లు, సొంత ఇళ్లు వున్న వాళ్లు వెంటనే ఆ ఇంటిని మున్సిపాలిటీకి అప్ప గించి ఏదో గుడిసెలో వుండవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ఐదు శాతం, పది శాతం కాదు, వందల శాతం ఇప్పటికే పెంచారు. దయచేసి ఒక నిర్ణయం తీసుకుని ఐదు సంవత్సరాలకు ఒకసారి పదిశాతమే, 25శాతమో పెంచాలి. ఈ రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగులకు, వర్కర్స్‌కు ప్రభుత్వమే జీతాలు ఇస్తోంది కాబట్టి పన్నులు పెంచవలసిన అవసరం లేదు. ఉన్న దాంతో మనం సర్దుకోవచ్చు. పన్నులు ఎడాపెడా పెంచి ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావుః అధ్యక్షా, ఈ బిల్లు గాంధీగారు చెప్పినటువంటి గ్రామ స్వరాజ్యం అనే దాన్ని నిర్వీర్యం చేసే విధంగా వున్నది. స్వపరిపాలనను మించిన సుపరిపాలన లేదు. భారతదేశం గ్రామాలలో నివశిస్తున్నది. గ్రామ స్వరాజ్యం ఎంత బలంగా వుంటే, నిర్మాణాత్మకంగా వుంటే , దేశ స్వరాజ్యం, దేశ భవిష్యత్తు కూడా అంత నిర్మాణాత్మకంగా వుంటుందని చెప్పి స్థానిక పరిపాలన, స్వపరిపా లన పెట్టడం జరిగింది. క్రింది స్థాయిలో జడ్‌పిటిసి వ్యవస్థ, యంపిటిసి వ్యవస్థ, గ్రామ పంచాయతీ వ్యవస్థ వున్నది. వాటి యొక్క అధికారాలను నిర్వీర్యం చేయడానికి, ఆ గ్రామ స్వరాజ్య పాలనా వ్యవ స్థను దెబ్బతీయడానికి, ప్రజాస్వామ్య వ్యవస్థ essence ను నిర్వీర్యం చేయడానికి ఈ రెగ్యులేటరీని పెట్టి, దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ బిల్లులో మూడు ముఖ్యమైన లక్షణాలు స్పష్టంగా వున్నాయి. ఇవి

మొత్తం ప్రజాస్వామ్య ప్రక్రియను, దాన్ని సారాంశాన్ని దెబ్బతీసేలా వున్నాయి. ఈ బిల్లు ద్వారా భవనాలకు, భూములకు మినహాయింపునిస్తున్నారు. ఈ రకంగా ఈ బిల్లులో అనేక అవకతవకలున్నాయి, అస్తవ్యస్థంగా వుంది గనుక ఈ బిల్లును తెలంగాణా రాష్ట్ర సమితి వ్యతిరేకిస్తున్నది. గ్రామ స్వరాజ్యం బలంగా వుండాలని, మున్సిపాలిటీలకు, స్థానిక స్వపరిపాలకులకు అధికారాలు ఇవ్వాలని 73వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టం తీసుకొచ్చినా, దానికి విరుద్ధంగా చేస్తున్నారు. ఇక్కడ వున్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమా, లేక గవర్నర్ పరిపాలన, రాష్ట్రపతి పాలన వుందా అన్న విధంగా ఈ బిల్లును ఇక్కడ ప్రవేశపెడుతున్నారు. దీన్ని తెలంగాతా రాష్ట్ర సమితి వ్యతిరేకిస్తున్నది.

సా.4.40

అధ్యక్షా, ఇది కేవలం అడ్వైజరీ బోర్డు మాత్రమే అని ఈ బిల్లు గురించి అబ్జెక్షన్లు, రీజన్స్ చెప్పేటప్పుడే మొదట్లోనే గౌరవ సభ్యులకు చెప్పడం జరిగింది. సాంకేతికంగా మున్సిపాలిటీలకు సలహాలు ఇచ్చేదానికి, మున్సిపాలిటీలలో పన్నుల విధానంలో కాని, వాటి రికార్డులకు సంబంధించిన నిర్వహణ కార్యక్రమంలో కాని, లేకపోతే ఒక ప్రాంతంలో పన్నులను నిర్ధారణ చేసేటప్పుడు అసమానతలు లేకుండా ఉండే విధానానికి కానివ్వండి, వీటన్నింటికి సంబంధించి ఏవైనా అనామలీస్ జరుగుతూ ఉంటే వాటిని పర్యవేక్షిస్తూ, అనామలీస్ జరగకుండా సక్రమమైన విధానంలో పన్నుల మదింపు జరగాలనే ఉద్దేశంతో తగు సూచనలు, సలహాలను మున్సిపాలిటీలకు, లోకల్ బాడీస్‌కు ఇవ్వడం కోసం మాత్రమే ఈ బోర్డు నియమించబడిందనే విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

గౌరవ సభ్యులు సర్వశ్రీ టి. భాను ప్రసాద రావు, ప్రభాకర్ రావు, వెంకటేశ్వర్లు, సీతారాములు, హసన్ జాఫ్రీ, బి. మోహన్ రెడ్డి, యస్.వి. మోహన్ రెడ్డి. డా. కె. నాగేశ్వర్, గేయానంద్, సుధాకర్ బాబు, నారదాసు లక్ష్మణరావు గార్లకు దీనికి సంబంధించి వారి దృష్టికి మరొకసారి తీసుకురాదలచాను. ఇది కేవలం అడ్వైజరీ బోర్డు మాత్రమే. ఇది సలహాలు ఇస్తుందే కాని, ఎక్కడా..

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా,..

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన ప్రతి అంశాన్ని ఎక్కడా మధ్యలో కామెంట్ చేయకుండా క్షుణ్ణంగా వినడం జరిగింది కాబట్టి నేను చెప్పేది కూడా గౌరవ సభ్యులు వినాలని కోరుతున్నాను. వినిన తరువాత దీని మీద అనుమానాలు, అపోహలు ఇంకా ఉంటే మరిన్ని ప్రశ్నలు వారు అడగవచ్చు. వారికి వచ్చిన అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి ఆస్కారం ఉంటుంది.

అధ్యక్షా, ఇది రెగ్యులేటరీ బాడీ కాదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. కేవలం లోకల్ బాడీస్‌కు సలహాలు, సహాయం చేయడం కోసమే ఇది ఉపయోగపడుతుంది. 74 వ అధికరణ ప్రకారం పన్నుల పెంపకం కానివ్వండి, ఇతరత్రా కార్యక్రమాలను కానివ్వండి మున్సిపాలిటీలు మాత్రమే చేస్తాయని తెలియజేస్తున్నాను. ఏదో బలవంతంగా పన్నులను పెంచాలనే ఆలోచన లాంటి కార్యక్రమాలు చేయడానికి ప్రభుత్వం ఈ బోర్డు పెట్టిందని చాలామంది అంటున్నారు. ఈ బోర్డు పెట్టింది అందుకు కాదని నేను మొట్టమొదట్లోలోనే చెప్పాను. 13వ ఆర్థిక సంఘంలో ఇది ఒక మ్యాన్‌డేటరీ. ఈ బోర్డు ఉండాలని 13వ ఆర్థిక సంఘం చెప్పింది . ఈ బోర్డు దేనికి ఉండాలని అంటే.. లోకల్ బాడీస్‌లో సరైన విధానాలను సక్రమంగా అమలు పరచే దానికి, పన్నులకు సంబంధించి కాని, రికార్డుల నిర్వహణకు సంబంధించి కాని, లేకపోతే అక్కడున్న ప్రభుత్వ భవనాలకు ఏ మేరకు పన్నులను నిర్ధారించాలనే దాని మీద కానివ్వండి, లేకపోతే కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన భవనాలపై పన్నుల నిర్ధారణకు తదితర కార్యక్రమాల కోసం ఈ బోర్డు ఉండాలని చెప్పింది. మున్సిపాలిటీల రికార్డుల నిర్వహణతోపాటు పన్నుల విధానం కూడా సక్రమంగా ఉండాలి. ఎక్కడా కూడా అనామలీస్ కాని, డిస్పారిటీస్ కాని ఉండకూడదనే ఒకే ఒక్క భావనతో కేవలం సలహా, సహాయాలను అందించడానికి ఈ బోర్డు ఉంటుందని చాలా స్పష్టంగా తమరి ద్వార గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే, ఆస్తి పన్నులు ఏమైతే ఉన్నాయో..

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, సలహా, సహాయాలు చేయడానికి ఈ బోర్డు ఉందని ఈ బిల్లులో ఎక్కడైనా ఉందా?

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : ( మోహన్ రెడ్డి గారిని ఉద్దేశించి) నేను చదివి వినిపిస్తాను. దీని గురించి చెప్పిన తరువాత అది కూడా చదివి వినిపిస్తాను.

లోకల్ బాడీస్‌లో ఆస్థి పన్నును నిర్ధారించే విధానం రాష్ట్ర ప్రభుత్వానిది కాదు. లోకల్ బాడీస్‌లో విధించే పన్నులు సంపూర్ణంగా వారి చేత ఆమోదింపబడి, అక్కడ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ చేసిన తరువాత అభ్యంతరాల స్వీకరణకు సమయం ఇచ్చిన తరువాత, వచ్చిన ఆక్షేపణలను, అభ్యంతరాలను పరిశీలించిన తరువాత, వాటిని నివృత్తి చేసి స్థానికంగా వాళ్లే గెజెట్‌లో పబ్లిష్ చేసుకోవడం జరుగుతుంది. వీటిని జిల్లా గెజెట్‌లోనే పబ్లిష్ చేయడం జరుగుతుందనే విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

అంతేకాని, లోకల్ బాడీస్‌ను కాదని ఇంత మేరకు ట్యాక్స్‌లు పెంచాలనే సూచన రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా చేసిన సంఘటనలు లేవని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, పన్నులు మొన్ననే పెంచారన్నారు. ఈ మధ్య కాలంలో పన్నులను పెంచిన సంఘటనలు లేవు. గతంలో ఏవైతే గ్యాప్‌లు

ఉన్నాయో, వాటికి సంబంధించి రెస్ట్రిక్ట్ చేస్తూ ప్రభుత్వాలు జీవోలు జారీ చేశాయి. లోకల్ బాడీస్ మీద ఆ రెస్ట్రిక్షన్స్ ఉండకూడదనే ఉద్దేశంతో, ప్రభుత్వం యొక్క నియంత్రణ ఉండకూడదని సభ్యులు చెప్పుతున్నారు. వాటి మీద రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ ఉండకూడదనే భావననే కేంద్రం కూడా వెలిబుచ్చింది. అలాగే 73, 74 అధికరణల సవరణలో భాగంగా లోకల్ బాడీస్ మీద రాష్ట్ర ప్రభుత్వాల పెత్తనం ఉండకూడదనే సూచనల మేరకు ప్రభుత్వం ఏదైతే డిఫరెంట్ జీవోల ద్వారా గ్యాప్ ఇంపోజ్ చేసిందో ఆ గ్యాపులను రిమూవ్ చేయడం మాత్రమే జరిగింది. ప్రాపర్టీ అసెస్‌మెంట్ అనేది ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరపడం జరుగుతుంది. ఈ ఐదు సంవత్సరాలకు సంబంధించి రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రాపర్టీ ట్యాక్స్ సవరణకు సంబంధించిన నిర్ణయాలు, స్థానికంగా ఉండే లోకల్ బాడీస్ తీసుకుంటాయనే విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

పన్నులు కట్టే దానిలో మార్చి, 31వ తేదీ లోపు కట్టిన వారికి ఈ పీనల్ ఇంట్రస్ట్ ఏదైనా ఉంటే దాని రద్దుకు సంబంధించి మాత్రమే ప్రభుత్వం దగ్గర నుండి ఈ రెండు, మూడు రోజుల క్రితం వచ్చిన ప్రకటన. ఈ బోర్డు కేవలం మున్సిపాలిటీలను బలోపేతం చేసేదానికి, సాంకేతికంగా వారికి సలహాలు ఇచ్చే దానికి ఉపయోగపడుతుంది. ప్రాపర్టీ ట్యాక్స్‌ల మదింపులలో ఎక్కడైనా సక్రమమైన విధానాలు పాటించకుండా, వాటిల్లో పొరపాట్లు వచ్చినప్పుడు దానిని ఒకసారి పర్యవేక్షించి సంపూర్ణంగా చూసుకున్న తరువాత అయ్యా మీరు ఇచ్చిన ఈ డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో మేము ఈ రకంగా ర్యాండమ్ చెక్ చేశాం. దీనిలో కొన్ని తప్పులున్నాయి. వీటిని ఒకసారి పునఃపరిశీలించుకోమని మాత్రమే ఈ బోర్డు సలహాలిస్తుందనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మున్సిపల్ యాక్ట్ ప్రకారం, దేనికైనా Municipal Commissioner is the competent authority. కమీషనర్ గారే అసెస్‌మెంట్‌కు కాని, ప్రాపర్టీ ట్యాక్సుల పెంపులో కాని, రివిజన్స్‌కు కాని కాంపిటెంట్ అథార్టీ. అంతేకాని, మరెవరూ కాంపిటెంట్ కాదు. గౌరవ సభ్యులు సుధాకర్ బాబు గారు, ఇతర గౌరవ సభ్యులు మాట్లాడుతూ.. ట్యాక్స్‌లు విపరీతంగా పెంచారని అన్నారు. ఈ పన్నులను తగ్గించే దానికి కూడా ఈ రోజు ప్రభుత్వం చేతుల్లో ఏమీ లేదు. ఎందుకంటే, స్థానికంగా వాళ్లు పెంపుదల చేసుకొని, వాళ్లు దానిని డ్రాఫ్ట్ నోటిపై చేసుకొని ప్రజల అభ్యంతరాల కోసం స్థానిక మున్సిపాలిటీలలో ప్రదర్శించి, 30 రోజుల తరువాత వాటిపై ఎలాంటి ఆక్షేపణలు కాని, ఎలాంటి అభ్యంతరాలు రాకపోయిన పక్షంలో మాత్రమే తరువాత దీనిని గెజెట్ చేసుకునే కార్యక్రమం. ఇదంతా పూర్తిగా లోకల్ బాడీస్ పరిధిలోనే జరుగుతుంది. ఎక్కడైనా ఎక్కువ శాతం పెంచారనో, లేకపోతే అశాస్త్రీయంగా మదింపు చేశారని చెప్పినప్పుడు ఆ అశాస్త్రీయమైన మదింపును సరిదిద్దడానికి మధ్యలో ఒక బోర్డు అంటూ ఒకటి ఉండి .. వారు సమర్థవంతంగా అయ్యా ఈ తప్పు జరుగుతుంది. అది మా దృష్టికి వచ్చింది కాబట్టి దీనిని పరిష్కరించే దానికి వీలుపడుతుందనే ఒక సూచనను చేసే దానికి ఇప్పటివరకు మనకు ఎలాంటి మధ్యంతర వ్యవస్థ లేదు. ఇప్పుడు అలాంటి వ్యవస్థ మనకు కల్పించబడుతుంది. బలోపేతం చేసుకోవడానికి, ఎక్కడైనా పొరపాట్లు జరిగినప్పుడు, లేదా ఏదైనా ఒక ప్రాంతంలో అధికంగా

ట్యాక్స్‌లను విధించే పరిస్థితి  అక్కడున్న  లోకల్ బాడీస్ చేసినప్పుడు ఇది సక్రమం కాదు, మీరు పెంచిన విధానం సహేతుకంగా లేదు అని చెప్పేదానికి ఈ బోర్డు ఉందని తెలియజేస్తున్నాను.  పన్నుల మదింపులో జరిగిన పొరపాట్లను ఆదిలోనే నిలుపుదల చేసి,  పన్ను విధానం సక్రమంగా, శాస్త్రీయంగా ఉండేటట్లుగా చేసేదానికి, సలహాలు, సూచనలు ఇవ్వడం మాత్రమే ఈ బోర్డు చేస్తుందని తెలియజేస్తున్నాను.

ఈ బోర్డులో ఒక మెంబర్‌గా పబ్లిక్ రిప్రజెంటేటివ్‌కు  సంబంధించి ఉంటారు. మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ అధ్యక్షులు  పబ్లిక్ రిప్రజెంటేటివ్‌గా దీనిలో ఉంటారు. He is the  Public  Representative in this. ఈ బోర్డు  పన్నులు పెంచే కార్యక్రమం ఏదీ చేయదు. ఎందుకు చెబుతున్నానంటే.. పెంచిన పన్నులో ఒక్క రూపాయి కూడా రాష్ట్ర  ప్రభుత్వ ఖజానాకు రాదు. పెంచిన ట్యాక్స్‌లు, వసూలు చేసిన  ప్రతి రూపాయి కూడా స్థానిక సంస్థలలో మౌలిక వసతుల కల్పనకు మాత్రమే  వినియోగించబడుతుంది కాని రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కడైనా ఈ పన్నుల రూపేణా ఒక్క రూపాయి కూడా ప్రాపర్టీ ట్యాక్స్‌లో కాని, రెసిడెన్షియల్ లేక నాన్-రెసిడెన్షియల్‌లో కాని వచ్చే కార్యక్రమం ఉందా? ఏదీ లేదు. కాకపోతే, ఒకే తరహాలో అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీలు,  ఒకే  తరహా విలువలు గల ఆస్తులు  కలిగిన మున్సిపాలిటీలు ఒకే  జిల్లాలో ఉన్నప్పుడు  ఒక చోట ఒక రకమైన ట్యాక్స్ విధానం, ఇంకొక చోట మరొక రకమైన ట్యాక్స్ విధానం ఉండడం వల్ల, ఇక్కడున్న పన్నులు  అక్కడి వారికి తెలియకపోవడం, అక్కడ జరుగుతున్న కార్యక్రమాలు ఇక్కడ లోకల్ బాడీస్‌లో తెలియకపోవడం వల్ల ఈ అంతరాలు జరుగుతున్నవి. ప్రజలలో ఆ ప్రాంతంలో  పన్నులు తక్కువగా ఉన్నాయి, ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయనే భావన అధికంగా ఉంటుంది కాబట్టి అలాంటి అనామలీస్ ఏమైనా ఉంటే అయ్యా, మీలాగే ఉన్న మున్సిపాలిటీలలో ఈ రకంగా ఆస్తి పన్ను మదింపు జరిగింది కాబట్టి ఆ మున్సిపాలిటీ చేసిన మదింపు సక్రమంగా ఉంది మాత్రమే సూచన చేస్తుంది.

4.50pm

బోర్డు కూడా కేవలం సలహాలు, సూచనలు మాత్రమే చేయడం జరుగుతుంది. తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసేదేమంటే ఎక్కడా ఇది రెగ్యులేటరీ బాడీ కాదు.  ఇది కేవలం 13వ ఆర్థిక సంఘానికి ఉన్న మ్యాన్‌డేటరీ.  దీనిని మనం అమలు చేస్తున్నాము. దీనికి సంబంధించి ప్రభుత్వం జి.వో. జారీ చేసింది.  అసెంబ్లీలో కూడా  ఈ బిల్లును ఆమోదించుకోవడం జరిగింది. మన రాష్ట్రంలో పర్‌ఫార్మెన్స్ గ్రాంట్ కింద,  మాన్‌డేటరీ షరతులను పూర్తి చేసినందువల్ల మన రాష్ట్రంలో ఉండే స్థానిక సంస్థలకు అదనంగా మేలు చేకూరుతుంది.  అంతేకానీ,  నియంత్రణ కానీ, పన్నులను అదనంగా విధించే కార్యక్రమం గానీ రాష్ట్ర ఆస్తి పన్ను బోర్డు చేయదు అని తెలియచేస్తున్నాను. కేవలం సూచనలు, సలహాలు సరైన నిర్వహణా కార్యక్రమాల ద్వారా మునిసిపాలిటీలలో పనులు సక్రమంగా నిర్వర్తించడానికి మాత్రమే ఈ బోర్డు కృషి చేస్తుందని  తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అధ్యక్షా,  దయచేసి ఈ బిల్లుపై

ఎటువంటి విపరీతార్థాలకు తావు లేకుండా ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా తమద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాము.

శ్రీ బి. మోహన్ రెడ్డి : ఇందులో జడ్జిగారినే ఎందుకు పెట్టారు. మామూలువాళ్లు సరిపోరా?

శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, ఇందులో ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా తమ యొక్క సూచనలను, సలహాలను సక్రమమైన విధానంలో న్యాయపరంగా స్థానిక సంస్థలకు అందించాలి అనే ఉద్దేశంతో అత్యున్నత స్థానంలో ఉన్న వారిని మాత్రమే ఎంపిక చేయడం జరిగింది. పొలిటికల్ అపాయింట్‌మెంట్స్ ఇందులో ఏమీ లేవు. సక్రమంగా ఉపయోగపడతారు, స్థానిక సంస్థలను బలోపేతం చేస్తారు అనే ఉద్దేశంతో వివిధ రంగాలనుండి వివిధ నిపుణులను జోడించి ఈ కమిటీని ఏర్పాటు చేయడమైనది.

శ్రీ బి. మోహన్ రెడ్డి : (మైక్ లేకుండా) ప్రజాప్రతినిధులు నిష్పక్షపాతంగా ఉండరా? సలహా బోర్డు గురించి ఇందులో ఎక్కడ ఉన్నది? పేజి నెంబరు ఎంతో చెప్పండి మంత్రిగారు.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, మంత్రిగారు చాలా చక్కగా ప్రజలపై భారం వేసే విధానాన్ని అమలు చేసినట్లుగా మాట్లాడడం జరిగింది. సాంకేతిక సలహాలు ఇవ్వడంకోసమే ఈ బిల్లు అని వారు చెప్పారు. అసలు భారతదేశానికి బ్రిటీష్ వారు వచ్చినప్పుడు కేవలం వ్యాపారం కోసమే అని చెప్పారు. వ్యాపారం కోసమే అని 200 సంవత్సరాలు పరిపాలించారు. ఇప్పుడు ఈ బిల్లు తీసుకురావలసిన అవసరమేముందని మంత్రిగారు చెప్పలేదు. ఈ బిల్లు లేకపోవడం వల్ల ఈ ఇబ్బందులు ఉన్నాయి, ఈ సమస్యలు వస్తున్నాయి, వాటిని పరిష్కరించడానికి ఈ బిల్లు అవసరం ఉంది అని చెబితే అర్థం చేసుకోవడానికి అవకాశం ఉంది. కానీ, అటువంటి అవకాశమే ఇక్కడ కనిపించడం లేదు. కేవలం సూచనలు చేయడానికి ప్రజాప్రతినిధులను కాకుండా రిటైర్డ్ జడ్జిని పెట్టారు. అంటే ప్రజాప్రతినిధులకు ఆ స్థాయి లేదా అని మంత్రిగారిని తమద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఒక్క విషయాన్ని గమనించాలి. నేను ఆల్రెడీ చెప్పాను. Chamber of Municipalities కి సంబంధించిన అధ్యక్షుడు ఇందులో సభ్యులు. ఆయన ప్రజాప్రతినిధి. ప్రజలద్వారా ఎన్నుకోబడిన వ్యక్తి అందులో మెంబర్‌గా ఉన్నారని నేను చెప్పాను. రెండవ విషయం – గౌరవ సభ్యులు ఎక్కడ ఉందో చూపించమని అడిగారు. అది యాక్టులోనే ఉన్నది. దయచేసి గౌరవ సభ్యులు చూడవలసిందిగా కోరుతున్నాను. రెండవ పేజీలో 85 –A క్రింద ఉన్నది. ''To provide assistance and technical guidance to all Municipalities in the State for proper assessment of property tax on buildings and lands, in their respective jurisdictions." అధ్యక్షా, ఇందులో లేనిదేదీ మేము చెప్పలేదు.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, 20 వ పేజిలో రెండవ పాయింట్‌లో ఉన్నదేమంటే – " ప్లింత్ ఏరియాలో చదరపు మీటరు ఒక్కింటికి నెలసరి అద్దెను చూపుతూ తుది అధిసూచనను జారీ చేయుటకు ముందు బోర్డు అభిప్రాయాలను పురపాలక కమీషనరు పరిగణనలోకి తీసుకోవాలి" అని ఉన్నది. That is a condition.

శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, మునిసిపాలిటీలలో పన్నులు నిర్ధారించి, ఇంత మొత్తం పెంచాలని ఒక డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను ప్రజల అభ్యంతరాలకొరకు పెట్టే ముందు ఈ బోర్డు దృష్టికి తీసుకువస్తే, వారే ముందుగా ఏవైనా హెచ్చు తగ్గులు ఉంటే ఆ సవరణలను, సూచనలను సంబంధిత మునిసిపాలిటీలకు చేసిన తరువాత దానిని ప్రజలముందు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రూపంలో పెట్టడమవుతుంది. ఇది ప్రజలముందు పెట్టడానికంటే ముందుగా చూపించమని చెప్పాము. అలా ముందుగా చూపించినట్లయితే, బోర్డు తగిన సూచనలు, సలహాలు ఇస్తారు. లేదా ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుంటూ ప్రజలకు సంపూర్ణంగా, స్పష్టంగా అర్థమయ్యే రీతిలో వాటిని ప్లేస్ చేయడం జరుగుతుంది. ఇందులో తప్పేమీ లేదే? బోర్డు చెప్పిందే చేయమని, వాళ్లు చెప్పిందే ఫైనల్ అని లేదు.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః (మైక్ లేకుండా) మంత్రిగారి దగ్గర తెలుగు నేర్చుకోవలసిందే.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ః మంత్రిగారు చెప్పిందేమంటే – టాక్సులకు సంబంధించిన నిర్ణయాలన్నీ స్థానిక మునిసిపాలిటీలు చేసుకుంటాయి. ఎక్కడన్నా వివాదాలు వచ్చినప్పుడే బోర్డు ఎంటర్ అవుతుందా, లేదా మొత్తం టాక్స్ వేయడంలోనే బోర్డు ఎంటర్ అవుతుందా అనే విషయాన్ని చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఒకవేళ టాక్స్ ఫిక్స్ చేయడంలో ఇంటి యజమానికి, మునిసిపాలిటీకి వివాదం వచ్చినప్పుడు బోర్డు ఎంటర్ అవుతుంది అనుకున్నప్పుడు బోర్డు పేరే మార్చాలి. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆస్తి పన్ను బోర్డు' అని కాకుండా పేరు మార్చి 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆస్తి పన్ను వివాదాల పరిష్కారాల బోర్డు' అని పెట్టండి.

శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి ః చెబుతాను.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ః చెప్పండి. కానీ, మీ టాలెంట్ మొత్తం చూపించకండి. అంత టాలెంట్ ఉందనుకోలేదు. మీరు చాలా బాగా మాట్లాడుతున్నారు.

శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, నేను ఈ సభలో బిల్లు ప్రవేశపెట్టింది నా టాలెంట్‌ను బయటపెట్టుకోవడంకోసమో, లేదా గౌరవ సభ్యులు నా టాలెంట్‌ను గుర్తించడానికో కాదు. ఇది మా

టాలెంట్‌కు సంబంధించిన సమస్య కాదు. గౌరవ సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములుగారికి మూడు సార్లు చెప్పినా వారు ఇదే ప్రశ్నను అడుగుతున్నారు. ఇది పన్ను నియంత్రణకోసం కాదు. 13వ ఆర్థిక సంఘం యొక్క సంస్కరణలలో భాగంగా వాళ్లు పెట్టిన మ్యాన్‌డేటరీ షరతులలో ఇది ఒక షరతు. ఈ విషయం నేను మొదటే చెప్పాను. స్థానిక సంస్థలలో పన్నులకు సంబంధించి ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి రివైజ్ చేసి పెంపుదల చేయడమనేది మ్యాన్‌డేటరీ. ఆ విధంగా చేసేటప్పుడు ప్రజలముందుకు ప్రవేశపెట్టే డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను ఆయా ప్రాంతాలను సక్రమంగా మదింపు చేసి పెట్టారా? మదింపు చేయకుండా పెట్టారా? స్థానికంగా ఉండేటటువంటి వ్యక్తులెవరికైనా దీనివల్ల లబ్ధి చేకూరుతుందా? సక్రమమైన విధానంలో వీటిని ప్రవేశపెట్టారా లేదా అనేటటువంటి అపోహలకు తావు లేకుండా రాష్ట్ర ఆస్తి పన్ను బోర్డు కి చూపించడం జరుగుతుంది. వారు కూడా దీనిపై పూర్తి స్థాయిలో వెరిఫై చేస్తారు. దాదాపు 25 శాతం రాండమ్ చెక్ చేస్తారు. ఆ విధంగా చెక్ చేసిన తరువాత – ఇది సక్రమంగా ఉంది, లేదా ఫలానా చోట తప్పు ఉంది సవరించుకోమని చెబుతారు. తప్పుని సవరించుకోమని చెప్పే విషయంలో తప్పేమిటో నాకర్థం కావడం లేదు. అయితే, సవరణ చేయడమా, చేయకపోవ డమా అనేది స్థానిక సంస్థల నిర్ణయించుకుంటాయి. రాష్ట్ర ఆస్తి పన్ను బోర్డు చెప్పిందే ఖచ్చితంగా నూటికి నూరు పాళ్లు పాటించాలి అని ఏమీ లేదు. చాలా మంది ఆస్తి పన్ను అశాస్త్రీయంగా పెరిగిందని అంటున్నారు. ఇటువంటి అనామలీస్ అన్ని రాష్ట్రాలలో విపరీతంగా జరుగుతున్నాయని కేంద్రం దృష్టికి వెళ్లిన తరువాత వారు ఇటువంటి ఒక బోర్డు ఉంటే ప్రాథమింగానే అనామలీస్‌ని తొలగించవచ్చునని సాంకేతికంగా, బలీయమైన లోకల్ బాడీలకు అసిస్టెన్స్ కోసం దీనిని పెట్టడం జరిగింది.

సా. 5.00

బోర్డుకు ఎప్పటికప్పుడు తగు సలహాలను, సూచనలను, పూర్తి వివరాలను అందించడం కోసం దీనిలో

ప్రజా ప్రతినిధులకు సంబంధించిన ప్రాతినిధ్యం ఉంది, వివిధ రంగాలకు సంబంధించిన వారు మరియు మునిసిపలు అడ్మినిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన అధికారులు కూడా దీనిలో ఉన్నారు. కాబట్టి ఈ బిల్లులో ఎక్కడా కూడా మీరు అనుకుంటున్నట్లుగా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే కార్యక్రమం కానీ లేదా వారిని నియంత్రించే కార్యక్రమం కానీ లేదు. ఇది కేవలం అవి సక్రమంగా పనిచేసే విధానంలో నడుచుకునేటట్లుగా తగు సూచనలు, సలహాలు చేసే విధానం మాత్రమే దీంట్లో ఉందని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, out of 16 Corporations, major chunk of population is in urban areas. But, there is no representation in this from these sixteen Corporations. Atleast have one Mayor from entire State. Let sixteen Members elect one person and send him as Ex-Officio Member. What is the harm in doing this? Let them bring one official amendment to it and include one Mayor, what is the harm in it? I don't

see any harm. Sir, I strongly demand this from my Party side. I hope Hon'ble Minister will respond on this.

శ్రీ కె.నాగేశ్వర్ : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిందయితే ఎవరికీ ఆందోళన ఉండవలసిన అవసరం లేదు. ఇది అడ్వైజరీ బాడీ అయినట్లయితే, అడ్వైజరీ బాడీకి స్టాట్యుటరీ బాకింగ్ అవసరమా? మీరు న్యాయశాస్త్ర నిపుణులు, స్టాట్యుటరీ బాకింగ్ ఎప్పుడు యిస్తారు? ఈ దేశం మొత్తానికి పంచవర్ష ప్రణాళికలు సూచించే ప్లానింగ్ కమిషన్‌కే స్టాట్యుటరీ బాకింగ్ లేదు. Planning Commission is not formed by an Act of Parliament. ప్లానింగ్ కమిషన్‌కే స్టాట్యుటరీ బాకింగ్ లేనపుడు ప్రాపర్టీ టాక్స్ బోర్డుకు స్టాట్యుటరీ బాకింగ్ ఎందుకు? స్టాట్యుటరీ బాకింగ్ అంటే అర్థం ఏమిటి ? నువ్వు లెజిస్లేటివ్ బాకింగ్ ఎప్పుడు యిచ్చినా అది ఎన్‌ఫోర్స్‌మెంటే అవుతుంది. Legislative backing is not advisory. అడ్వైజరీ చేయాలంటే ప్రభుత్వం ఒక జి.వొ. యిచ్చి ఒక అడ్వైజరీ బోర్డు పెట్టించండి. అడ్వైజరీ బోర్డుకు చట్టం ఎందుకు?

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ అడిగిన ప్రకారం, ఎప్పుడు కావాలన్నా దీనిలో మార్పులు కావాలంటే, సభ్యులను ఇన్‌క్లూడ్ చేసుకోవడం లాంటివి కూడా చేసుకోవచ్చు. వారు చేసిన సూచనను తప్పకుండా పరిశీలనలో పెట్టుకుంటాం. ఈ కార్పోరేషన్‌కు సంబంధించిన మేయర్ విషయంలో ప్రభుత్వం కూడా ఒక నిర్ణయం తీసుకుంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ గౌరవ సభలో మేము చాలా స్పష్టంగా చెబుతున్నాము. ఇది లోకల్ బాడీస్‌ను నియంత్రించే కార్యక్రమం కాదు. లోకల్ బాడీస్ కేంద్ర ప్రభుత్వం యిస్తున్న నిధులు కూడా విస్తారంగా వస్తున్నాయి. వీటిని సక్రమంగా వినియోగించుకునే కార్యక్రమంలో గానీ, లేనట్లయితే లోకల్ బాడీస్ బలోపేతంగా లేకుండా, బలహీనపడిపోతే ఈ కార్యక్రమాల ద్వారా సరైన ఫలితాలు రావన్న ఆలోచనలతో గానీ వీటికి సంబంధించి ఒక బోర్డు కనుక ఉంటే ఈ బోర్డు తగు సూచనలు చేస్తూ, వారికి ఎక్కడైనా సరే టెక్నికల్‌గా పూర్తి స్థాయిలో సలహాలివ్వడానికి ఉపయోగపడుతుందనే కార్యక్రమమే దీంట్లో ఉండే భావన. దయచేసి సభ్యులందరూ ఆలోచించవలసిందిగా చెబుతున్నాను.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : అధ్యక్షా, సభ్యులు శ్రీ కె.నాగేశ్వర్ గారు అడిగిన విధంగా, అడ్వైజరీ బోర్డుకు స్టాట్యుటరీ పవర్స్ అవసరం లేదు, చట్టం అవసరం లేదు. ఎప్పుడు కావాలంటే అపుడు ఒక జి.వొ.తో అడ్వైజరీ బోర్డు పెట్టుకోవచ్చు. అడ్వైజరీ బోర్డుకు స్టాట్యుటరీ బాకింగ్ అవసరం లేదు.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, దీనికి సంబంధించి గౌరవ సభ్యులు అడ్వైజరీ బోర్డుకు స్టాట్యుటరీ బాకింగ్ ఎందుకు చేస్తున్నారని అడుగుతున్నారు. దీనికి సంబంధించి లోకల్ బాడీస్‌కు 13 వ ఆర్థిక సంఘం చెప్పింది ఏమిటంటే ఫంక్షనింగ్‌కు, రన్నింగ్‌కు సంబంధించి ఆర్థికంగా కూడా దానికి ఒక నిధి ఏర్పాటు ఉండాలి. వీటన్నింటికీ సంబంధించి దీనికి ఒక విధి విధానాలు లేకపోతే దానికొక స్టాఫింగ్

పాటర్న్, అఫీషియల్ ఎక్స్‌పెండిచర్ తిరిగే కార్యక్రమాలు కానీ వీటన్నింటికీ సంబంధించి ఆ రకమైనటువంటి లెజిస్లేషన్ అవసరమవుతుంది. అంతేకానీ మీరు ఊహించినట్లుగా కాదు. యిది పెట్టినారు అంటే పన్నులు అధికంగా చేస్తారనే అనుమానాలుండవచ్చు. అటువంటి వసూలుచేసే కార్యక్రమంలోఎక్కడా కూడా ఈ బోర్డు భాగస్వామ్యం కాదు. కానీ సక్రమమైన పద్ధతిలో వసూళ్లు జరగాలి, జరిపించాలనే ఆలోచనలో మాత్రమే ఈ బోర్డు సూచనలు చేస్తోందని మరోసారి తెలియజేసుకుంటూ దయచేసి ఈ బిల్లును ఆమోదించవలసిందిగా తమరి ద్వారా సభను కోరుతున్నాను.

L.A.Bill No. 3 of 2012.

MR. CHAIRMAN: The question is:

"that the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2012 (L.A. Bill No.3 of 2012) (As passed by Andhra Pradesh Legislative Assembly)" be taken into consideration."

PAUSE

The motion was carried and the Bill was considered.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, మా పార్టీ తరపున మా నిరసన తెలియజేయనివ్వండి లేకపోతే మేము సభనుంచి వాకౌట్ చేస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : ఇది డిబేట్ కాదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఓటింగ్ పెట్టండి లేదా మేము కూడా వాకౌట్ చేస్తాము.

MR. CHAIRMAN: Now, I shall put the clauses to vote.

**Clause 2 to 4, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. “

(PAUSE)

The motion was carried and the Clause 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : ప్రజాస్వామ్యంలో మాకున్నటువంటి హక్కులను కూడా కాలరాస్తున్నందుకు నిరసనగా తెలుగు దేశం పార్టీకి చెందిన శాసన పరిషత్తు సభ్యులందరూ సభనుంచి వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగు దేశం పార్టీకి చెందిన శాసన పరిషత్తు సభ్యులందరూ మరియు కమ్యూనిస్టు పార్టీకి చెందిన శాసన పరిషత్తు సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు సభనుంచి వాకౌట్ చేశారు.)

MR. CHAIRMAN: Now, I request the Minister for Municipal Administration to move the motion for passing the Bill.

SRI M. MAHEEDHAR REDDY, MINISTER FOR MUNICIPAL ADMINISTRATION: Chairman Sir, I beg to move:

"that the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2012 (L.A. Bill No.3 of 2012) (As passed by Andhra Pradesh Legislative Assembly) be passed".

MR. CHAIRMAN: Motion moved. The question is:

“that the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2012 (L.A. Bill No.3 of 2012) (As passed by Andhra Pradesh Legislative Assembly) be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

The last and the remaining two Bills i.e. L.A.Bill Nos. 4/2012 and 5/2012 are listed in the name of Revenue Minister.

SRI C. RAMACHANDRAIAH: Sir, those two Bills are listed in the name of Sri Raghuveera Reddy, Minister for Revenue. He has gone to Delhi to participate in a meeting on drought conditions in the State and his stay has been prolonged and he has held-up there. So, I request the Hon'ble Chairman to defer these two Bills.

MR. CHAIRMAN: Okay, we will take-up those two Bills later, when he comes. Now, short discussion on SC / ST Welfare and Sub Plan.

**27.03.2012**

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, నిన్నటి నుంచి ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ గురించి చర్చ జరుగుతున్నది. మాకు రీసెంట్‌గా తెలిసింది. ముఖ్యమంత్రిగారు దీనిపై అసెంబ్లీలో ఒక స్టేట్‌మెంట్ యిచ్చినట్లు కనపడుతుంది. ఆ స్టేట్‌మెంట్ మీ దగ్గర ఉంటే మంత్రిగారిని తెలుపవలసిందిగా మీ ద్వారా కోరతున్నాను.

సా.5.10

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః ఎస్.సి, ఎస్.టి ఉప ప్రణాళిక నిధుల కేటాయింపు లఘు చర్చలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర సమితి తరపున మీకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ఎస్.సి, ఎస్.టి ఉప ప్రణాళిక నిధుల కేటాయింపు, వాటిని తిరిగి వేరే పనులకు మళ్ళింపు అనే విధానాన్ని చూస్తుంటే నాకు ఒక సామెత గుర్తు వస్తుంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు శాసనసభలో ప్రకటన అయిపోయింది. అందరూ ఊహించినదానికన్నా భిన్నంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. దయచేసి మంత్రిగారికి చెప్తే ముఖ్యమంత్రిగారి తరపున ఇక్కడ కూడా ప్రకటన చేస్తే సరిపోతుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః రెండు రోజులు నుండి ఎదురు చూస్తున్నాము. మా అభిప్రాయాన్ని కూడా తెలియజేయనివ్వండి.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః ప్రకటన అంటూ జరిగితే ఇంక మీకు చర్చకు అవకాశమే ఉండదు. అంత మంచి నిర్ణయం జరిగింది అక్కడ.

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములు ః మా అభిప్రాయం, సూచనలు కూడా తెలియజేయనివ్వండి.

Mr Chairman : Seetaramulu garu I will call you next. ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడ లేరు కదా? మరి స్టేట్‌మెంట్ ఎవరు ఇస్తారు? It is for the Government to give statement.

(అంతరాయం)

శ్రీ పితాని సత్యనారాయణ ః అధ్యక్షా, కొంతమంది సభ్యులు మాట్లాడారు. మిగిలిన సభ్యులు కూడా ఎక్కువ సమయం తీసుకోకుండా మాట్లాడితే, తరువాత వివరణ ఇచ్చి, అప్పుడు ముఖ్యమంత్రిగారి నుండి అనుమతి తీసుకొని స్టేట్‌మెంట్ ఇస్తాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః ఎస్.సి, ఎస్.టి ఉప ప్రణాళిక నిధుల కేటాయింపు, మళ్ళీ వేరే పనులకు దారి మళ్ళింపు విధానాన్ని చూస్తుంటే నాకు ఒక సామెత గుర్తుకు వస్తోంది. అదేమంటే వెనుక ఒక భక్తుడు ''అంగట్లో బెల్లం గుడిలో లింగానికి సమర్పయామి'' అని చెప్పి మొక్కు తీర్చుకున్నాడు. అంటే అంగట్లో బెల్లం అంగట్లోనే ఉంటుంది. జేబులో పైసలు జేబులోనే ఉంటుంది. మొక్కు కూడా తీర్చుకున్నట్లవుతుంది. కేంద్రం నిధులు విడుదల చేయడం జరుగుతూనే ఉంటుంది. వాటిని ఏ ఉద్దేశ్యం కోసమైతే విడుదల చేయడం జరిగిందో వాటి కొరకు ఉపయోగించకుండా, వేరే పనులకు దారి మళ్ళించడం అవుతుంది. లేకపోతే అవి మురిగిపోయి అలాగే ఉండే విధంగా అవుతుందనేలాగ ఈ ఉపప్రణాళిక నిధులు కేటాయింపు జరుగుతోంది. అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తున్న తీరు కూడా అలాగే ఉంది. ప్రభుత్వాలు మేము నిధులు కేటాయిస్తున్నామని అంటున్నాయి. కానీ వాటిని ఖర్చు చేయకుండా వేరేవాటికి దారి మళ్ళిస్తున్నారు. అంటే దళితులు, ఆదివాసులు అభివృద్ధికి, గౌరవప్రదమైన జీవనానికి నోచుకోకుండా కావాలనే అణచివేస్తున్నట్లుగా కనబడుతోంది.

దళితుల జనాభా ప్రకారం ఈ తాజా బడ్జెట్‌లో కేంద్రం 16.2 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా 9.3 శాతం మాత్రమే కేటాయించడం జరిగింది. అదే విధంగా ఆదివాసులకు 8.2 శాతం కేటాయించాల్సి ఉండగా 5.4 శాతం మాత్రమే కేటాయించింది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా తాజా బడ్జెట్‌లో దళితులకు రు.1663 కోట్లు, ఆదివాసులకు రు.559 కోట్లు అతి తక్కువగా కేటాయించింది. ఆ కేటాయించిన నిధులు కూడా వేరే వాటికి దారి మళ్ళించడం జరుగుతోంది. ఎస్.సి, ఎస్.టిలకు మానవీయ జీవితం కల్పించడమే గాకుండా, వారికి విద్యా తదితర రంగాలలో అవకాశాలు కూడా ఎక్కువ కల్పించాల్సి ఉంటుంది.

రాష్ట్ర జనాభాలో గానీ, దేశ జనాభాలో గానీ నాల్గవ వంతు అంటే 25 శాతం ఉన్నటువంటి ఎస్.సి, ఎస్.టిల సమస్యలను వారికి మాత్రమే సంబంధించిన సమస్యగా చూడకుండా సామాజిక అభివృద్ధికి సంబంధించిన సమస్యగా కూడా చూడాలి. ప్రజల మనోభావాలను గౌరవించే సంస్కారం ప్రభుత్వాలకు ఉండాలి. పొరబాటును కూడా అంగీకరించే ఔన్నత్యం, దానిని చక్కదిద్దుకునే కార్యాచరణ కూడా ఉండాలి. 1985 సం॥లో ఎస్.సి, ఎస్.టిల అభివృద్ధి కొరకు కేటాయించిన నిధులు వేరే పనులకు ఎందుకు దారి మళ్ళించారు? ఆ తప్పిదం జరిగిందా? లేదా? తప్పు జరిగిందని ఇవాళ గుర్తించినప్పటికీ, ఆ తప్పు ఒప్పుకొని దళితులను క్షమాపణ కోరాల్సిన అవసరం ఉందని నేను అడుగుతున్నాను. ఆదివాసుల నిధులను నిస్సిగ్గుగా ఇతర అవసరాలకు మళ్ళించడమంటే అది కుల వివక్షను పాటించడమవుతుంది. అందువల్ల చేసిన తప్పులను సరిదిద్దుకోవాలి. దేని కొరకు ఈ నిధులను కేటాయించడం జరిగిందో వాటికే వినియోగించాలని కోరుతున్నాను. ఈ నిధులను ఎవరైతే దారి మళ్ళించడం జరిగిందో వారిని ఎస్.సి,

ఎస్.టి అత్యాచార నిరోధక చట్టం ప్రకారం నేరం చేసిన వాళ్ళుగా పరిగణించాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇది దళిత ఆదిమ వాసుల గ్రామాలను, కాలనీలను, బస్తీలను బాగు చేయడం, త్రాగునీరు, విద్యుత్, రోడ్లు, మరుగుదొడ్లు, విద్యా, వైద్యం లాంటి కనీస సౌకర్యాల కొరకు కేటాయించిన ఈ నిధులను మళ్ళీ వేరే పనులకు మళ్ళించడమంటే ఇందులో ఉన్నటువంటి అనైతికత మనకు అర్థమవుతుంది.

రాష్ట్రంలో 52,972 దళిత వాడలు, 20,000 గిరిజన తండాలు ఉన్నాయి. వీటిని అభివృద్ధి పరచకుండా, వాళ్ళకి నాగరిక జీవితాన్ని ఇవ్వకుండా, వారికి నాగరికతను ఏ రకంగా ఆపాదిస్తాము. దళితవాడలను సభ్య సమాజానికి, నాగరిక సమాజానికి దూరంగా విసిరి పారేసినట్లు, ఊరికి దూరంగా ఉంచడం మానవీయ సంబంధాలకు, మానవీయ కోణానికి విరుద్ధం. చట్టాలు ఉన్నా అవి చుట్టాలుగా మారిపోతున్నాయి. దుడ్డున్న వారిదే రాజ్యమన్నట్లు. ఎవరికి బలం ఉంటే వారికే ఫండ్స్ కేటాయించడం, వారి అభివృద్ధే జరుగుతున్నట్లు కనబడుతోంది. అందుకే ఇప్పటివరకూ దళితుల కొరకు ప్రవేశ పెట్టిన అభివృద్ధి ఫలితాలు వారికి చేరడంలేదు. వారి ఆర్థిక, సామాజిక జీవితాలలో మార్పు రాలేదు. ఇప్పటివరకూ రు.25,000 కోట్ల నిధులు దారి మళ్ళించినట్లుగా లెక్కలు ఉన్నాయి. ఆ ఉప ప్రణాళిక నిధుల అమలు తీరుతెన్నులపై ఒక శ్వేత పత్రం వెంటనే విడుదల చేయాలి. దళితుల, గిరిజనుల నిధులను వారి అభివృద్ధికే ఖర్చు చేసే విధంగా ప్రభుత్వం ఒక చట్టాన్ని, ఒక రక్షణను ఏర్పాటు చేయాలి. ఏదైతే నోడల్ వ్యవస్థ ఏర్పాటు చేశారో, ఆ నిధులను నోడల్ వ్యవస్థ ద్వారా ఖర్చు చేసే అవకాశం ఇవ్వాలి. ఈ రకంగా ఎస్.సి, ఎస్.టిల అభివృద్ధికి పాటుపడినపుడే సమాజం కూడా అభివృద్ధి చెందినట్లుగా భావించాల్సి ఉంటుంది.

ఎస్.సి, ఎస్.టిలను మానవీయ కోణంలో ఇతర వర్గాలకు, ఇతర వర్ణాలకు సమాంతరంగా తీర్చిదిద్దినపుడే వారి అభివృద్ధి జరుగుతుంది. మన శరీరంలో ఉన్న అనేక అంగాలలో ఒక మూడు, నాలుగు అంగాలు రోగగ్రస్థమైతే ఆ వ్యక్తి ఏ రకంగా అనారోగ్యంగా తయారవుతాడో మన రాష్ట్ర జనాభాలో 25 శాతంగా ఉన్న ఈ ఎస్.సి, ఎస్.టి జనాభా అభివృద్ధికి దూరంగా, సౌకర్యాలకు దూరంగా ఉన్నపుడు ఈ రాష్ట్రం ఏ రకంగా అభివృద్ధి చెందినట్లవుతుందో అర్థం చేసుకోవాలి. అందుకొరకే ఏ ఉద్దేశ్యంతో ఎస్.సి, ఎస్.టి ఉప ప్రణాళిక నిధులను ఆనాడు ఇందిరాగాంధీగారు ప్రవేశ పెట్టడం జరిగిందో వాటిని వాళ్ళ అభివృద్ధికే ఖర్చు చేయాలి. ఇప్పటివరకు ఈ ప్రభుత్వాలు ఖర్చు చేయకుండా దారి మళ్ళించాయి. దారి మళ్ళించిన ప్రభుత్వాల మీద చర్యలు తీసుకోవాలి. రు.25000 కోట్లతోపాటు ఇంకా నిధులను పెంచి నూటికి ఇరవై అయిదు వంతుగా ఉన్న ఎస్.సి, ఎస్.టిల అభివృద్ధి కొరకు కృషి చేసినపుడే ఈ ప్రజాస్వామ్యానికి ఫలితం ఉంటుంది. మనకు వచ్చిన స్వాతంత్ర్యానికి కూడా అర్థం ఉంటుంది. ఈ జనాభాను మనం విస్మరించినట్లయితే దుష్పరిణామాలు, దుష్ఫలితాలు ఎదురవుతాయి. వారి హక్కుల కోసం వారు తిరగబడే పరిస్థితి ఏర్పడుతుంది. వారు ఈ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలోను, ఆదాయాన్ని

సమకూర్చడంలో భాగస్వాములుగా ఉంటున్నారు కానీ అభివృద్ధికి, సౌకర్యానికి మాత్రం దూరంగా ఉంచబడుతున్నారు కనుక సమాజం కూడా దూరంగా వెళ్ళే అవకాశం ఉంటుంది. హక్కులకు, రక్షణలకు, అభివృద్ధికి దూరంగా ఉంచబడే వర్గం తిరుగుబాటు చేసినపుడు విప్లవాలు కూడా వచ్చే అవకాశాలు ఉంటాయి.

సా. 5.20

ఈ సమాజంలో స్వంత ఆస్థుల వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకూ ఎస్.సి.లు, ఎస్.టి.లు., హరిజనులు, గిరిజనులు, బలహీన వర్గాల వారు, వెనకబడిన వర్గాల వారు ఆస్థులకు, ఐశ్వర్యాలకు, సుఖభోగాలకు, అధికారానికి అన్నింటికీ దూరంగా ఉంచబడిన వారే. అటువంటి వారి అభివృద్ధిని మరచినట్లయితే, ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి ఫలాలు వారికి అందకపోతే తిరుగుబాట్లు జరిగి, విప్లవాలు వస్తాయి. వాటన్నింటిని నివారించాలంటే, ఏ ఉద్దేశ్యంతో ఆ నిధులను వారికి కేటాయించాలని నిర్ణయించిందో, వారికి ఖర్చు చేసి, సమాజంలో శాంతిని, అభివృద్ధిని రెండింటిని సమానంగా నెలకొల్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలియజేస్తున్నాను. తెలంగాణా రాష్ట్ర సమితి తరఫున నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను. జై తెలంగాణ.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : ఈ అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు కృతజ్ఞతలు తెలుపుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక మంచి ఉద్దేశ్యంతో ఈ సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులోని ముఖ్య అంశాలు ఏమిటి అనేది ఒకసారి చూసినట్లయితే, ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు, ముఖ్యంగా దళితులకు ఆర్థిక సపోర్టును ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పేద-ధనిక వర్గాల మధ్య వ్యత్యాసం ఏదైతే ఉందో, దానిని మరింత దూరం చేయకుండా, దగ్గరకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కానీ దురదృష్టవశాత్తూ richer are becoming more richer and the poorer are becoming more poorer. ఆ వ్యత్యాసాన్ని పూరించడం కోసం ప్రయత్నించినా కొంతమందిలో ఉన్నటువంటి లోపాల వలన మనం వాటిని పూర్తిచేయలేకపోతున్నాము. కానీ, ఏది ఏమైనప్పటికీ ఎస్.సి., ఎస్.టి.లు అంటేనే కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఎస్.సి., ఎస్.టి., మైనారిటీలు. కాంగ్రెస్ హయాములో అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకుని ఈ రాష్ట్రంలో, ఈదేశంలో ఉన్నటువంటి దళితులందరికీ అన్ని రకాలుగా సహకరించడం కోసం అనేక ప్రయత్నం చేస్తున్నది. ముఖ్యంగా ఎస్.సి. ఎస్.టి. నిధుల గురించి ఈ మధ్యకాలంలో రాష్ట్రం అంతా అనేక ప్రచారాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి మొత్తం రాష్ట్రంలో ఉన్న నిధులన్నీ మరలిపోయినాయనీ, అన్నీ దుర్వినియోగమయ్యాయనీ, ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు అమలుజరగడంలేదనీ, అసలు ప్రభుత్వం ఉందా అనేవిధంగా కొంతమంది మాట్లాడడం జరిగింది.

అందులో ఎటువంటి వాస్తవం లేదు. అందులో కొన్ని జరిగి ఉంటే ఉండవచ్చేమో కానీ, వాటికి సంబంధించి సవరణలు కూడా తీసుకురావడం జరుగుతోంది. ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌ను పరిరక్షించడం కోసం నాలుగు కమిటీలు ఉన్నాయి. అందలో అపెక్స్ కమిటీ, హైలెవెల్ కో-ఆర్డినేషన్ కమిటీ, నోడల్ ఏజన్సీలు, జిల్లా స్థాయిలో మానిటరింగ్ కమిటీలు ఉన్నాయి. ఈ నాలుగు కమిటీలకు సంబంధించి ఇవి సరైన ఫంక్షనింగ్ కాలేదు కాబట్టి, కొన్ని డైవర్షన్స్, డీవియేషన్స్ అయ్యాయేమోనని మేము భావిస్తున్నాము.

ఈ అపెక్స్ కమిటీ ఆరు నెలలకు ఒకసారి సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఈ కమిటీకి చైర్మన్‌గా స్వయంగా ముఖ్యమంత్రిగారు, ఇతర సభ్యులు ఉన్నప్పటికీ ఎలాంటి సమావేశాలు జరగలేదు. ఇక హైలెవెల్ కో ఆర్డినేషన్ కమిటీకి సంబంధించి నెలకు ఒకసారి సమావేశాలు జరగాలి. దీనికి ఛీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీలు ఇందులో ఇన్‌వాల్వ్ అయినప్పటికీ కూడా ఆ సమావేశాలు కూడా సరిగ్గా జరగడం లేదు. నోడల్ ఏజన్సీకి సంబంధించి సంబంధిత మంత్రులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. ముఖ్యంగా సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నాను. వారు ఆ శాఖకు సంబంధించిన మంత్రి అయిన తరువాత అందులో అనేక సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇంకా జిల్లా స్థాయిలకు సంబంధించిన కమిటీలు ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉన్నాయి, అవి అంత సమర్థవంతంగా పనిచేయడం లేదు కావున అవి మరింత సమర్థవంతంగా పని చేయవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, గతంలో ఈ ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి మనకు సెపరేట్‌గా ఒక 'హెడ్' అనేది లేదు. సుమారు 20 సంవత్సరాల తరువాత ఈ ఫైనాన్షియల్ బడ్జెట్‌లోనే మొట్టమొదటిసారిగా ఎస్.సి., ఎస్.టి.లకోసం టి.ఎస్.పి.ల బడ్జెట్‌లో కోసం ప్రత్యేక బడ్జెట్ పద్దులను '789', '796' లను ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల నేరుగా వారి కుటుంబాలకే లబ్ధి చేకూరే అవకాశం ఉంది కాబట్టి, ఇది ఒక మంచి పరిణామని, ఒక మంచి డైరెక్షన్ అని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు.

మన దగ్గర ఉన్నటువంటి అన్ని డిపార్టుమెంట్లలోనూ, వీటికి సంబంధించి అన్ని ఏజన్సీలు కూడా పనిచేస్తున్నాయి. దురదృష్టవశాత్తు కొన్ని డిపార్టుమెంట్లకు అవకాశం ఉన్నప్పటికీ కూడా, వారు అక్కడ ఖర్చుపెట్టడం లేదు. అందుకు ఉదాహరణగా కొన్ని డిపార్టుమెంట్లు కూడా ఉన్నాయి, వాటిని మీ ముందు చదివి వినిపిస్తాను. అందులో ఒకటి, ఏపిఎస్ఐటిసి వారు కేవలం 0.6 శాతమే ఖర్చు పెట్టడం జరిగింది. ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతిక్ ఆయుష్ వారు కూడా కేవలం 2 శాతం మేర ఖర్చు పెట్టారు. కమీషనర్ ఆఫ్ అగ్రికల్చర్ వారు రెండు శాతము, మెట్రో వాటర్ వర్క్స్ సప్లయ్ వారు కూడా రెండు శాతమే ఖర్చు పెట్టారు. అదేవిధంగా సివిల్ సప్లయిస్ వారు మూడు శాతం చొప్పున చాలా తక్కువ

మొత్తంలో ఖర్చు పెట్టడం జరిగింది. దానికి కారణాలు ఏమిటో మనం తెలుసుకోవలసిన అవసరం ఉంది. వీటన్నింటికి సంబంధించి సరైన ఆలోచనలు చేసి, రాజ్యాంగపరమైన చట్టబద్ధతను తీసుకురావడం వలన ఈ డీవియేషన్స్ అన్నీ తొలగిపోవడానికి అవకాశం ఉంటుందనే ఒక గట్టి నమ్మకం మాకు ఉంది.

మొన్నీమధ్యనే దళిత సంఘాలు, జిల్లా కలెక్టరేట్లను చుట్టుముట్టి ఆందోళనలు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి పెద్ద ఎత్తున ధర్నాలు చేయడం కూడా జరిగింది. వీటికి సంబంధించి ఒక రాజ్యాంగపరమైన చట్టబద్ధతను తీసుకువస్తే తప్ప, ఇందులో డైవర్షన్సు కానీ, డీవియేషన్సు కానీ ఉండవనే ఉద్దేశ్యంతో వారు ఈ చర్యలకు పూనుకోవడం జరిగింది. అంతేగాకుండా, ముఖ్యకార్యదర్శులు, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శులు, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శులు మొదలైన వారందరినీ కూడా ఎక్స్-అఫీషియల్ మెంబర్లుగానూ, ఫైనాన్షియల్ మెంబర్సుగానూ ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని మా సూచన.

ఏది ఏమైనప్పటికీ, మన సభలో సభ్యులందరూ ముఖ్యంగా శ్రీ జూపూడి ప్రభాకర్ రావు గారు కూడా చాలా గట్టిగా మాట్లాడడమే కాకుండా, వీటికి సంబంధించి కొన్ని పుస్తకాలు కూడా వ్రాశారు. దీనికి మా సభ్యులందరూ కూడా స్పందించి మాట్లాడారు. నిన్ననే ముఖ్యమంత్రిగారు కూడా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా, ఒక మంచి అభిప్రాయంతో సబ్‌కమిటీని కాన్‌స్టిట్యూట్ చేస్తామనే ఒక నిర్ణయాన్ని తీసుకున్నారని సభ్యులు అన్నారు. ఆ సబ్ కమిటీని కూడా ఇప్పుడే అసెంబ్లీలో ప్రకటించారని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులందరికీ, మంత్రులందరికీ కూడా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ కాంగ్రెస్ పార్టీ పేదవారి పార్టీ, పేదల పక్షాన ఉండే పార్టీ అని మరొకసారి నిరూపించుకున్నది. ముఖ్యమంత్రి గారు చాలా పకడ్బందీగా ఈ కమిటీని పెట్టి, 2, 3 నెలలోనే పూర్తి నివేదికలు ఇవ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా అన్ని డిపార్టుమెంట్లలోనూ ఖర్చు పెట్టని నిధులు ఏవైతే ఉన్నాయో, వాటిని కూడా తీసుకుని, ఏ డిపార్టుమెంట్‌కి అయితే నిధులు ఎక్కువగా అవసరమవుతాయో, వాటికి మళ్ళించి, అందులో ఉన్నటువంటి లొసుగులను కూడా తొలగించేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేగాకుండా, ఈకమిటీ వల్ల ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ మన రాష్ట్రంలో సంపూర్ణంగా అమలవుతుందని భావిస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న దళితులందరూ కూడా ఆర్థికంగా, విద్యాపరంగా, ఇరిగేషన్, మహిళలను మొదలైన వారందరినీ మెరుగుపడే విధంగా కనపడుతోందని, మంచి రోజులు ఉన్నాయనీ, ఈ కాంగ్రెస్ పార్టీ అందరికీ మంచి చేస్తుందని నమ్ముతున్నాను. అంతేగాకుండా, కాంగ్రెస్ పార్టీకి పేద ప్రజల ఆశీస్సులు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు, తోటి సభ్యులకు, మంత్రివర్యులకు, అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, మన శాసనమండలిలో సుమారు 50 మంది ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ నిధులను నోడల్ ఏజన్సీ ద్వారా ఖర్చుపెట్టేందుకు, ఇది చట్టబద్ధత కావాలనే ఆశయంతోనే ఈ చర్చ అవసరం అని, సంతకాలు పెట్టడం జరిగింది. అసెంబ్లీలోకన్నా ముందరగానే మన సభలో షార్ట్ డిస్కషన్‌కు మీరు అవకాశం ఇచ్చారు. కానీ, అజెండాలో ఇతర అంశాలు రావడం వలన ఈ చర్చ కొంచెం ఆలశ్యం అయింది. దీనికోసం అనేక ఉద్యమాలు నడిచాయి. వాటి ఫలితంగానే ముఖ్యమంత్రిగారు శాసనసభలో ఒక నిర్ణయం తీసుకున్నారని కొంతమంది సభ్యులు చెప్పారు. ఏదైనా మన సభలో కూడా చెప్పవలసిన అవసరం ఉన్నది. రాజకీయాలతో నిమిత్తం లేకుండా, అన్ని రాజకీయ పక్షాలలో ఉన్న, దళితులు, గిరిజన ప్రజాప్రతినిధులు కూడా ఇందులో భాగస్వామ్యం కావడం అనేది జరిగింది. అంతేగాకుండా ఇందుకోసం చాలాకాలంపాటు ఉద్యమాలు కూడా కొనసాగాయి. ఏదిఏమైనప్పటికీ, ముఖ్యమంత్రిగారు దీనికి సంబంధించి ఒక మంచి నిర్ణయం తీసుకోవడమనేది అందరికీ సంతోషదాయకమే. కానీ, మనం నిర్ణయాలు తీసుకుంటున్నాము, ఆచరణలోకి రాని పరిస్థితులే వస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినప్పటికీ కూడా నేటికీ దళితులు, గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలోనూ వెనుకబడడం అనేది జరుగుతోంది. నిన్ననే సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకరరావు గారు చెప్పినట్లుగా 1980 వ సంవత్సరంలోనే శ్రీమతి ఇందిరాగాంధి గారు ఉన్నప్పుడు, ఇప్పటి ప్రధాన మంత్రే ఆ నాడు ప్లానింగ్ బోర్డు సభ్యులుగా ఉన్నారని చెప్పారు. వారి ఆధ్వర్యంలో ఆ నాడే దీనికి సంబంధించి కొన్ని సూచనలు చేసి కూడా దాదాపు 33 సంవత్సరాలు అయింది. అయినా ఇప్పటివరకూ కూడా అది ఆచరణకి నోచుకోని పరిస్థితి దాపురించింది. నిజంగా అనుకున్న ప్రకారం వీటికి నిధులు కేటాయించి, ఖర్చు పెట్టినట్లయితే, ఈ దేశంలో దళితులు, గిరిజనులు ఈ దుస్థితిలో ఉండేవారు కాదు.

*సా. 5.30*

ఎస్.సి, ఎస్.టిలకు ఇవ్వవలసినటువంటి నిధులు ప్రక్క దారి పట్టడం. ఖర్చు పెట్టకపోవడం, రకరకాలుగా లోపాలు చేయడం ద్వారానే, మన దేశంలో దళితులు, గిరిజనులు ఈ స్థితిలో ఉన్నారనే విషయం వాస్తవం. 2004వ సంవత్సరలో ఎన్నికలకు ముందు మేము ఒక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టాము. అలాగే మేము ఒక సదస్సు ఏర్పాటు చేసినపుడు, కీర్తిశేషులు శ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ఆ సదస్సుకు వచ్చి, మేము అధికారంలోకి వస్తే ఖచ్చితంగా ఈ నిధులు అన్నింటికీ చట్టబద్దత కల్పిస్తాము. ఎస్.సి, ఎస్.టి నిధులు ప్రక్క దారికి వెళ్ళకుండా, వారికే దక్కేలా వారి అభివృద్ధికి ఉపయోగిస్తాము అని చెప్పడం జరిగింది. అదృష్టవశాత్తూ వారు ముఖ్యమంత్రి అయ్యారు కానీ దురదృష్ట వశాత్తూ ఆయన ఇప్పుడు మన మధ్యన లేరు.

ఏది ఏమయినప్పటికీ కూడా మన గవర్నమెంటు ప్రవేశ పెట్టిన నిధులను, లెక్కలను చూశాను. 2004-05వ సంవత్సరం నుంచి, 2011-12 సంవత్సరం వరకు కేటాయించిన నిధుల వివరాలను చూస్తే, రూ.2 లక్షల 37 వేల 959.41 కోట్లు మొత్తం ప్రణాళిక బడ్జెటు. ఇందులో ఎస్.సి, ఎస్.టిలకు కేటాయించాల్సింది రూ.38 వేల 549.41 కోట్లు. కానీ విడుదల చేసింది మాత్రం రూ.33 వేల 794.78 కోట్లు మాత్రమే. అందులో ఖర్చు చేసింది రూ.14 వేల 361.50 కోట్లు. కీర్తి శేషులు శ్రీ వైఎస్ రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు లెక్క చూస్తే 2011-12 వరకు లెక్క చూస్తే రూ.19 వేల 833.37 కోట్లు కోత పెట్టారు. గతంలో ఉన్న సంగతి వేరే. కానీ ఇప్పుడు రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, ఈ రోజు వరకు వున్న లెక్కల ప్రకారం రూ.19,833 కోట్లు ప్రక్క దారి పట్టించడం జరిగింది. ఇందులో కూడా కేటాయించిన కేటాయింపులు - జలయజ్ఞం, అవుటర్ రింగ్ రోడ్డు, హుస్సేన్ సాగర్ ఆధునీకరణ, మెట్రో రైలు నిర్మాణం, పట్టణాల సుందరీకరణ, జిల్లాలలో, గ్రామాలలో రోడ్లు, ఆరోగ్య శ్రీ, ప్రజా ఆరోగ్యం, యువ కిరణాలు ఈ పది అంశాలకు అణుగుణంగా డైవర్టు చేయడం జరిగింది. అలాగే, ఈ సంవత్సరం కూడా కేటాయింపుల్లో తేడా ఉంది. 2012-13 సంవత్సరానికి గానూ రూ.8,750 కోట్లు కేటాయించాల్సి ఉండగా రూ.7,487 కోట్లను మాత్రమే కేటాయించారు. ఎస్.టి లకు రూ. 3,565 కోట్లు కేటాయించాల్సి ఉండగా, రూ.3006 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇందులో ఖర్చు ఎంత పెడతారో అర్థం కావడం లేదు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు ఒక ప్రకటన చేశారు కాబట్టి, ఆ ప్రకటన ప్రకారం ఖర్చు పెడితే అందరికీ సంతోషమే. కానీ కేటాయింపులు, ఖర్చులు ఈ విధంగా ప్రక్క దారి పడుతున్నటువంటి పరిస్తితి ఉంది.

నా అభిప్రాయం ప్రకారం కొన్ని సూచనలు చేయాలని ఉన్నది.

- కేంద్ర, రాష్ట్ర ప్రణాళికా బడ్జెట్‌లో ఎస్.సి, ఎస్.టిల జనాభా శాతానికి అదనంగా నిధులు కేటాయించాలి. కేటాయించిన నిధులను తగ్గించడానికి వీలు వుండకూడదు. 2001 సంవత్సరం ప్రకారంగా ఎస్.సి. ఎస్.టి జనాభా, ఎస్.సి-16.2% ఎస్.టి 6.6% అని తీసుకుంటున్నాము. కానీ 2011 సంవత్సరానికి రెండు కేటగిరీలకు కలిపి 25% అన్నారు. కాబట్టి 25% నిధులను కేటాయించాలి. ఇంకా 2001 వ సంవత్సరాన్నే ఈ రోజుకూ కూడా ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుంది. 2011ను ప్రామాణికంగా తీసుకోవాలని నా యొక్క సూచన.

- ఈ బడ్జెట్ లో ప్రత్యేక హెడ్ అకౌంట్ క్రింద నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది.

- సబ్‌ప్లాన్ నిధుల కోత విధించరాదు. ప్రక్క దారి మళ్ళించరాదు. ఖర్చు చేయకుండా మురగ పెట్టిన నిధులు అన్నింటినీ, ఈ సంవత్సరంలో అడ్జెస్టు చేసి ఖర్చు పెట్టాల్సిన అవసరం

ఉంది. ఆ విధంగా ఖర్చు పెడితేనే తప్ప దళిత గిరిజన వాడలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది.

- దళిత గిరిజనులకు ఉపయోగ పడే అంశాల మీదనే ఖర్చు పెట్టాలి తప్ప, ఇతర ప్రయోజనాలకు దారి మళ్ళించకూడదు. దాని వల్ల ప్రయోజనం ఉండదు.

- దళితులు, గిరిజనులు అభివృద్ధి చెందే విధంగా ఒక ప్రణాళికా బద్దంగా కేటాయింపు జరగాలి.

- జనరల్ బడ్జెట్‌లో అన్ని రంగాలతో పాటూ, ఎస్.సి. ఎస్.టిలకు కూడా నిధులు కేటాయించాలి.

- సబ్‌ప్లాన్ అమలు పర్యవేక్షణ రాష్ట్ర నోడల్ ఏజన్సీతో పాటూ, జిల్లా తాలూకా స్థాయిలో మానిటర్ కమిటీని ఏర్పాటు చేసి, వాటికి చట్టబద్దత కల్పించాలి. ఎస్.సి. ఎస్.టి. సబ్‌ప్లాన్ అమలుకు చట్టం చేయాలి.

శాసన సభ, శాసన మండలిలో ఒక సమగ్రమైన చర్చ జరిగి, సమగ్రమైన చట్టాన్ని తేవాలనే ఆలోచనతోనే మేము 50 మంది సంతకాలు పెట్టి తమరికి సమర్పించడం జరిగింది. సమగ్రమైన చర్చ జరగడానికి అవకాశమే లేకుండా పోయింది. ఇది బాధాకరమైన విషయం. దళిత గిరిజన సంఘాలు, ప్రజా సంఘాలు కొన్ని డిమాండ్లు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రణాళికా బడ్జెట్ లో ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ అమలుకు ఈ సమావేశాలలోనే చట్టం చేయాలని డిమాండు చేయడం జరిగింది. చట్టం చేయక పోయినా, ముఖ్యమంత్రిగారు ఒక అనౌన్స్‌మెంట్ చేస్తారని చెప్పారు. ఎస్.సి, ఎస్.టి నోడల్ ఏజన్సీలకు చట్టబద్దత కల్పించాలి. సబ్‌ప్లాన్‌నిధులు ఎస్.సి. ఎస్.టి నోడల్ ఏజన్సీలకు కేటాయించి ఖర్చు చేయాల్సి ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారంగా నిధులు కేటాయించాల్సి ఉంది. అలాగే సంవత్సరాల తరబడి ఎస్.సి, ఎస్.టి కమీషన్‌కు ఛైర్మన్ లేరు, మెంబర్లు లేరు. నేను ఎన్నో సార్లు ఈ అంశాన్ని ప్రస్తావించాను. సమర్థులు ఎవరూ లేరా? ఎస్.సి, ఎస్.టి కమీషన్‌కు ఛైర్మన్‌ను, కమిటీ మెంబర్లను నియమించే దిశగా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

హత్యలు, అత్యాచారాలు, వివక్షతలు, అసమానతలు ఇలాంటివి ఇప్పటికీ జరుగుతున్నాయి. ఇలాంటి సంఘటనలు జరిగినపుడు ఎస్.పిలు, కలెక్టర్లు స్వయంగా గ్రామాలకు వెళ్ళి విచారణ జరపాలని చట్టం తెలియచేస్తుంది. కానీ ఎన్ని హత్యలు జరిగినా, సాంఘిక బహిష్కరణలు జరిగినా, అసమానతలు

జరిగినా పై అధికారులు క్రింది స్థాయి వరకు వెళ్ళడంలేదు, చర్యలు తీసుకోవడం లేదు. తగిన చర్యలు చేపట్టవలసి ఉంది.

అదేవిధంగా తగిన నిధులను ఖర్చు పెట్టి, దళిత గిరిజన వాడలను అభివృద్ధి చేసి సమాజంలో అందరితో పాటూ వారిని సమానంగా చూడాలి. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఇలానే కోరుకున్నారు. ఈ నిధులు ఖచ్చితంగా కేటాయించి, ఖర్చు పెట్టి చట్టబద్ధత కల్పిస్తే, అక్షరాలా, మన రాజ్యాంగ నిర్మాతలు కోరుకున్న విధంగా దళితులు, గిరిజనులు మనతోపాటు సమానంగా ఉండే అవకాశం ఉంది. ఆ విధంగా చర్యలను తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా! 2001వ సంవత్సరం ఎస్.సి. ఎస్.టి జనాభా లెక్కల ప్రకారం, వారు ఖర్చు పెట్టాల్సిన బడ్జెట్ ఖర్చు పెట్టకపోవడం వల్ల వారిలో ఒక రకమైనటువంటి బాధ కలుగు తుంది. వారు అభివృద్ధి కావాలని మేము అందరం కూడా సంతకాలు పెట్టడం జరిగింది. ఇప్పటివరకూ కూడా చర్చ జరిగింది. వారికి ఎంత ఖర్చు పెట్టాము, ఎంత అభివృద్ధి చెందారు, వారు ఏ విధంగా సమాజంలోకి చొచ్చుకొని పోవాలనేది గమనించి, వారిని జనావాహినిలోకి తీసుకురావలసిన అవసరం ఉంది. వాస్తవంగా 2011 జనాభా లెక్కల ప్రకారం వారికి సబ్‌ప్లాన్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టి, వారు చదువు కునే విధంగా ప్రోత్సహించి, వారికి ఇళ్ళు నిర్మాణం చేయించి, వారి పేరుమీదనే భూమి ఇసే, భూమిని ఇస్తారు, కానీ అవి ఎవరో హ్యాండ్ లోకో వెళ్ళిపోతాయి. కాబట్టి వారికి భూమి ఇచ్చి, భూమి ద్వారా లోన్లు ఇప్పించి వ్యవసాయం చేసుకోవడానికి ప్రోత్సహించాలి.

5.40PM

మేకలు, గొర్లు కాయడం కాదు, చదువు కుంటే మంచి జీవితము వస్తుంది వారిని ప్రోత్సహించి చదువు పట్ల ఉత్సుకత చూపెట్టాల్సిన అవసరం ఉందని చెప్పి, చదువు కీలకమైనది అని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. మంచి బట్టలు వేసుకోవాలని, మంచి ఆహారం తీసుకోవాలని చెప్పి ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. చదువుకోడానికి పుస్తకాలు ఇవ్వాలి. ఫీస్ తగ్గించాలి. సకాలంలో ఉపకార వేతనాలు ఇవ్వాలి. ఇప్పుడు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రోత్సహిస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టడం వల్ల మన రాష్ట్రంలో సుమారు పది లక్షల మంది విద్యార్థుల హాజరు శాతం పెరిగింది. అందులో దాదాపు 50 శాతం ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులు ఉంటారని చెప్పక తప్పదు. వీరి జనాభా ప్రకారం సబ్ ప్లాన్‌లో బడ్జెట్ కేటాయించడం అనేది కూడా చూడాలి. వారికి కేటాయించిన బడ్జెట్‌ను రింగు రోడ్డుకు కేటాయించారు, మరో దానికి ఉపయోగించారు అని చెబుతూ ఉంటే ఆశ్చర్యం వేస్తోంది. వారు అమాయకులు కాబట్టి అలా ఉపయోగిస్తున్నారు. ఒకరి డబ్బులు ఇంకొకరు వాడుకోవడం అనేది ఎంత అన్యాయమనేది ఆలోచించాల్సిన అవసరం ఉంది. కాబట్టి, వారి డబ్బును వారికే ఉపయోగిస్తే, వారు

అభివృద్ధి చెందుతారు. వారిని నమ్ముకొని కొన్ని పార్టీలు ఉన్నాయి. ముఖ్యంగా ఈ రోజు కాంగ్రెస్ పార్టీ వారి ఓటు బ్యాంకుగా అభిప్రాయపడుతుంటారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి దళితులను అభివృద్ధి పరిచే విధంగా వారికి అనేక రకాలైన కార్యక్రమాలను పెట్టి వారిని ఈ సమ సమాజంలో ఒకరుగా అభివృద్ధి చెందే విధంగా చేయాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినటువంటి మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కచ్చా జార్జ్ విక్టర్ : గత 64 సంవత్సరాలుగా అణగారిపోయిన దళిత వర్గాలు, గిరిజన వర్గాల మీద చర్చ జరుపవలసి వచ్చినందుకు బాధ పడుతూనే, అలాగే చర్చ జరుగుతున్నందుకు సంతోషపడుతున్నాను. ఎందుకంటే, కేటాయించబడ వలసిన సొమ్ము కేటాయించ బడుట లేదు. ఖర్చు పెట్టాల్సిన సొమ్ము, ఖర్చు పెట్టబడుట లేదు. ఖర్చుపెట్టాల్సిన సొమ్ముని, దళిత ప్రజల కొరకే ఖర్చు పెట్టడం లేదు. ఇది ఈ రోజు ఉన్న దురదృష్టకరమైన పరిణామము. మన మంత్రి వర్యుల వారు ఒక నోటు ఇచ్చారు. నోటును చూసినట్లయితే దాదాపు నాలుగు రకాలైన కమిటీలు ఇందులో పని చేశాయి. ఒక కమిటీ ఆరు సార్లు సమావేశం అయింది. ఇంకొక కమిటి పన్నెండు సార్లు సమావేశం అయింది. మరో కమిటీ ఐదు సార్లు సమావేశం అయింది. ఎన్ని సార్లు సమావేశం అయినా, దళితుల సొమ్ము సక్రమంగా ఖర్చు పెట్టడం లేదు అనేది చాలా దురదృష్టకరమైన అంశం. ఎందుకంటే దీనిని అర్థం చేసుకోవడంలోనే చాలా తేడాలు ఉన్నాయి. సబ్ ప్లాన్ అనగానే, బడ్జెట్‌లో దళితులకి దామాషా ప్రకారం కేటాయించబడిన ప్లాను అని అనుకుంటున్నారు. అది సరికాదు. 1980 లో జారీ చేసిన జీ.ఓ. చూసినట్లయితే, బడ్జెట్ కాకుండా అదనంగా దళితుల అభివృద్ధికి కేటాయించిన దానిని సబ్ ప్లాన్ అంటారు. కాని మన వారు తీసుకొస్తున్నది ఏమిటంటే, బడ్జెట్‌లోనే 16.2 శాతం కేటాయించాలి అనేది మన వాళ్ల వాదన. అది సరియైనది కాదు. బడ్జెట్‌లోనే 16.2 శాతం కేటాయించబడితే, కేటాయించబడినది సరిపోవడం లేదు కాబట్టి, దానికి అదనంగా వారి అభివృద్ధికి కేటాయించాలని 1980లో స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారు ప్రధాన మంత్రి ఉంటుండగా, మన్మోహన్ సింగ్ గారు ప్రణాళికా సంఘం సభ్యులుగా ఉంటుండగా అనేక సర్వేలు చేసిన తరువాత ఈ నిర్ణయానికి వచ్చారు. జి.ఓ. విడుదల చేసిన తరువాత దాదాపు 35 సంవత్సరాల తరువాత ఈ చర్చ జరుగుతోంది. 35 సంవత్సరాలల్లో సాధించింది ఏమని చూస్తే, ఏమి లేదు. పాఠశాలలు మాయమై పోతున్నాయి. మరి ఈ వివక్ష ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఒక్క ఉదాహరణ చెబుతాను, ఈ దళితుల సమస్యల మీద సర్వే చేద్దామని తూర్పు గోదావరి జిల్లాల్లో ఒక సైకిల్ యాత్ర చేశాము. ముప్పై రోజులలో ముప్పై నాలుగు మండలాలు, అంతకుముందు 15 రోజులలో, 16 మండలాలు సైకిల్ యాత్ర చేశాం. అందులో మాకు తెలిసిన అంశాలు ఏమిటయ్యా అని చెప్పేసి అడిగితే, ఒక విషయం తమరి దృష్టికి తీసుకురావాలి. చాలా భయంకరమైన అంశం. దాదాపు తూర్పు గోదావరి జిల్లాల్లో ఉన్న గ్రామాల్లో 55 శాతం గ్రామాలలో దళితులకి స్మశాన వాటికలు లేవు. ఒక 45 శాతం గ్రామాలలో ఉన్నా కూడా వాటిని ఆక్రమించేసుకున్నారు. గ్రామాల పేర్లు చెప్పమంటే చెబుతాను. ఎంత

దుర్మార్గం అధ్యక్షా, ఒక దళిత స్మశాన వాటిక గురించి కలెక్టర్ గారితో రెండు సంవత్సరాల నుంచి పోరాడుతున్నాము. ఒక మహారాజు గారు ఆక్రమించుకున్నారు దానిని. ఆరు గుంచాల స్థలం ఉంటే, ఈ రోజు మూడు గుంచాలు మాత్రమే స్మశాన వాటికగా మిగిలి ఉంది. ఇది ఎక్కడి అన్యాయం. ఎవరన్నా దళితులకి స్మశానం లేదంటే ఒక కుంచెడు నేల దానం చేసే పరిస్థితులు చూశాము మనము. కాని ఈ రోజు దళితుల స్మశాన వాటికలనే ఆక్రమించుకున్న వ్యక్తులని మనము చూస్తున్నాము. దాదాపు 55 శాతం గ్రామాలలో స్మశాన వాటికలు లేవు. చనిపోయిన వారిని ఎక్కడ కప్పి పెడుతున్నారు. కాలువ గట్ల మీద కప్పి పెడుతున్నారు. కాలువ గట్లు ఎంతెంత ఉంటాయి. గట్టిగా తల లోపల పెట్టి పూడుస్తే, కాళ్లు బయటకు కనిపిస్తున్నాయి. కాళ్లు లోపల పెట్టి పూడిస్తే, తల బయటకు కనిపిస్తోంది. 65 సంవత్సరాల స్వతంత్ర్య భారత దేశంలో ఈ దళితుడు చనిపోతే వాడిని పూడ్చ డానికి స్థలం దొరకడం లేదు. ప్రతి దళిత వాడకి స్మశాన వాటికకు కావాల్సిన భూమి కొని ఇవ్వండని 2005లో స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారు ఒక జీ.ఓ. జారీ చేశారు. జీ.ఓ. అయితే జారీ అయింది కాని దానికి సొమ్ము మాత్రం కేటాయించబడలేదు. 2005 నుంచి చూసుకున్నా, ఏడు సంవత్సరాలు గడిచి పోయాయి గాని ఈరోజు వరకు ఒక్క గ్రామంలో కూడా ఒక్క సెంటు భూమిని కొనివ్వలేదు. నా స్వంత మండలం ప్రక్కనే రాజా నగరం మండలం ఉంది. రాజా నగరం అనే మండలంలో మోసి అనే ఎం.పి.టీ.సి. ఉన్నాడు. ఆయన ఐదు సంవత్సరాలు కుస్తీ పట్టి దళిత వాడకు ఒక సిమెంటు రోడ్డు సాంక్షను చేయించాడు.

5.50pm

ఆహా, మావాడు కాబట్టి మా దళితవాడకు సిమెంటు రోడ్డు శాంక్షన్ చేయించాడని ఆ మోష య్యను భుజాల మీద ఎక్కించుకుని, ఊరేగించి తీసుకొచ్చి ఆయన చేత శంఖుస్థాపన చేయించారు. శంఖు స్థాపన చేశారు, ఆయన టెర్మ్ అయిపోయింది, ఆయన వెళ్లిపోయారు. ఈరోజు ఆ రోడ్డు ఎక్కడ వుందో కనిపించడం లేదు. ఏమైందని పరిశీలన చేస్తే అది ఓ.సి. ఏరియాలో వేశారు. పాపం మోషయ్య ఎంతో ఆశతో తాను యంపిటిసి కదా అని యండిఓ గారి దగ్గరికి పోయి, సార్ మీ ఎదురుగానే ఆ రోడ్డుకు నేను భూమి పూజ చేశాను, ఎప్పుడు వేస్తారు ఆ రోడ్డు అని అడిగితే, ఇంకెక్కడి రోడ్డు, వేసేశా మన్నారు. ఎక్కడ వేశారని అడిగితే ఓ.సి. ఏరియాలో వేశామని చూపించారు. సొమ్మేమో దళితులది, స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్‌లో వేశారు ఆ రోడ్డు . కానీ ఎక్కడ వేశారు? ఓ.సి. ఏరియాలో వేశారు. ఇంకా దారుణ మైన విషయమేమంటే – ఊరంతా సిమెంటు రోడ్లు ఉంటాయి, ఎక్కడి వరకు వుంటాయి? దళితవాడను కనెక్ట్ చేసే వరకే వుంటాయి. దళితవాడలను తీసుకుంటే అక్కడ గోతులు ఉంటాయి. కంకర రోడ్డు కూడా లేని దళితవాడలు గ్రామాల్లో వున్నాయి. ఇక డ్రెయినేజీ సంగతి చెప్పనక్కర్లేదు. ఊరంతా డ్రెయి నేజీ వసతి కల్పిస్తారు. కానీ ఆ మురికంతా దళితవాడకు వస్తుంది. ఇక్కడ డ్రెయినేజీలుండవు. అంతెందుకు అధ్యక్షా, అనపర్తిలో నేను వుండే ఇంటి ప్రక్కన రెండు డ్రెయినేజీలున్నాయి. వారానికి ఒక రోజు కూడా క్లీన్ చేయరు దాన్ని. ఒక వారం చూసిన తర్వాత నేనే పంచాయితీకి వెళ్లాలి. లేకపోతే

సర్పంచ్‌కు ఫోను చేసి ఏమయ్యా, ఎప్పుడు క్లీన్ చేస్తారు, ఏమిటని పది సార్లు అడిగితేనే గానీ వాటిని క్లీన్ చేయరు. అవి సిమెంట్ డ్రెయినేజీలు . ఎంత దుర్మార్గమైన పరిస్థితులున్నాయో దళితవాడల్లో చూడండి.

ఇక ఎలక్ట్రిసిటీకి వస్తే – ఊరంతా ట్యూబ్‌లైట్స్ వుంటాయి. దళితవాడల్లో మాత్రం 20 క్యాండిళ్ల బల్బులు వెలుగుతాయి. అసలే గోతుల రోడ్లు, డ్రెయినేజీ రోడ్డు మీదకు వస్తుంటుంది. దళితులు పట్టప గలు ఈ రోడ్ల మీద నడవరు, చీకటి పడిన తర్వాత పొలాల నుంచి వచ్చేటపుడు ఆ గోతుల్లో పడుతూ, లేస్తూ వస్తుంటారు. ఈ సొమ్మంతా ఎక్కడిది? ఇవన్నీ దళితులకు ప్రత్యేకించిన స్పెషల్ కాంపోనెంట్‌లో చేస్తున్నారు.

గృహ నిర్మాణం దగ్గరకు వస్తే – ఇళ్లు కట్టిస్తున్నారు, తీసుకెళ్లి, ఊరికి చివర ఎక్కడో పెడతారు. ఊరికి సంబంధం వుండదు. ఈ మధ్య కాలంలో అన్ని కులాల వారికి ఆ కొత్త ఇళ్ల కేటాయింపులు చేస్తు న్నారు. అందులో కూడా వివక్షత . దళితులను తీసుకెళ్లి ఎక్కడో ఊరి చివర పెడుతున్నారు. మధ్యలో ఓసిలు, బిసి లను పెట్టి చివరికి దళితులను పెడుతున్నారు. ఎంత స్థలం ఇచ్చారు? నిన్న గాక మొన్న అనపర్తిలో ఇళ్ల స్థలాలకు మినిస్టర్‌గారి చేత పట్టాలు ఇప్పించారు. 37 ఎకరాలు సేకరిస్తే అందులో ఒక్కొక్కరికి కేవలం సెంటు పావు స్థలం ఇచ్చారు. ఆ స్థలంలో ఇళ్లేమి కట్టుకుంటారు? ఎన్ని గదుల ఇళ్లు కడతారు? అంటే లక్కపెట్టె లాంటి, అగ్గిపెట్టె లాంటి ఇళ్లు కట్టడానికి మాత్రమే అది సరిపోతుంది.

పబ్లిక్ లెట్రిన్స్‌కు సంబంధించి ఈ మధ్య కాలంలో ప్రభుత్వం మంచి నిర్ణయం చేసింది. ఏమి నిర్ణ యమంటే – పబ్లిక్ లెట్రిన్లు అన్నీ తీసేసి ఐయస్‌యల్ ఇస్తామని. తీసేయడం వరకు మంచిదే. కానీ తీసేసిన తర్వాత ఆ లెట్రిన్ల పరిస్థితి ఏమిటి? మహిళలను లక్షాధికారులను చేస్తామని ప్రభుత్వం చెబు తోంది. లక్షాధికారులను చేయనక్కర్లేదు, వాళ్లు సిగ్గుపడకుండా చూడండి. అంతకంటే మేము ఏమీ కోరడం లేదు. బహిర్భూమికి వెళ్లాలంటే ఏ చెట్టు దాపుకో, ఏ తుప్ప దాపుకో, ఏ కాలువ గట్టుకో పోవాలే తప్ప, సెంటు పావు స్థలంలో ఇళ్లు కట్టుకుని, అందులో ఇండివిడ్యువల్ లెట్రిన్ కట్టుకోవడం సాధ్యమా? ఆ లెట్రిన్ నిర్మాణానికి ఎంత ఇస్తున్నాం, రూ.3250లు ఇస్తున్నాం . రూ.3250లు ఇస్తే కనీసం గొయ్యి తీయడానికైనా మనిషి వస్తాడా? ఎంత దుర్మార్గం? మా జిల్లాపరిషత్ సమావేశంలో విజిలెన్స్ కమిటీ మీటింగులో, కనీసం దాన్ని పెంచండని అడిగాం . పెంచలేమన్నారు. కమ్యూనిటీ లెట్రిన్స్ కట్టించండని అన్నాం, అది కూడా చేయలేరట! ఒక్కొక్క సులభ్ కాంప్లెక్స్‌ను కట్టాలంటే రూ.16లక్షలు అవుతుందని ఎస్టిమేషన్ ఇచ్చారు ఇంజినీరు గారు. ఏమిటి ఈ పరిస్థితి? కనీసం మహిళల పరిస్థితిని అర్థం చేసుకుని వారికి ప్రొటెక్షన్ ఇవ్వలేని స్థితిలో మనం వున్నాం .

ఇక ఉపాధి హామీ పథకం విషయానికి వస్తున్నాను. ప్రభుత్వం చాలా గొప్పగా చెబుతోంది. తప్పకుండా ప్రభుత్వ నిర్ణయాలను ఆహ్వానిస్తాం . ఈ విషయంలో కూడా దళితుల పట్ల వివక్ష చూపిస్తు న్నారు. కార్డులు ఇచ్చారు, పనులు చూపిస్తున్నారు, పనిలోకి అందరూ వెళుతున్నారు. అయితే కొంత మంది అగ్రవర్ణాల వాళ్లు అక్కడికి వెళ్లి హాజరు వేయించుకుని వెంటనే తిరిగి వస్తున్నారు. దళితులను మాత్రం రెండు పూటలా పని చేయిస్తున్నారు. నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను, రెండు పూటలా వాళ్ల చేత పని చేయిస్తున్నారు. పని ఎక్కువ జరుగుతోంది, పని ఎక్కువ చేసిన వారికి ఎక్కువ కూలీ వస్తుందని మేము ఆశించాం . కానీ దురదృష్టమేమంటే రూ.30లు మాత్రమే వస్తోంది. ఎందుకంటే, ఈ హాజరు వేయించుకుని వెళ్లిపోయిన వారందరికీ కూడా ఆ పని చేయగా వచ్చిన సొమ్మును పంచుతున్నారు. కాబట్టి ఒక్కొక్క వ్యక్తికి వచ్చే సొమ్ము రూ.30లు . ఇది దళితులుగా మా దయనీయమైన పరిస్థితి. ఈరోజు చీఫ్ మినిష్టర్‌గారు ఎనౌన్స్ చేశారని అంటున్నారు.

అధ్యక్షా, ఇక నేను పాఠశాలల దగ్గరకు వస్తున్నాను. నేను ఉపాధ్యాయుడిని కాబట్టి నేను ఎక్క డికి వెళ్లినా ఫస్ట్ స్కూల్స్ చూస్తాను. నేను ఏ జిల్లాకు వెళ్లినా, తూర్పు గోదావరికి వెళ్లినా, పశ్చిమ గోదా వరి జిల్లాకు వెళ్లినా దారి వెంట స్కూల్స్ చూసుకుంటూ వెళతాను. సరే, చక్కగా వున్నాయి. ఇంతకు ముందు విద్యాశాఖా మంత్రిగారు మాట్లాడుతూ – మీరందరూ స్కూల్స్‌కు ఏదైనా ఇస్తే చాలా సంతో షిస్తాం, మీ మిగిలిన రూ.50లక్షలు కూడా ఇప్పిస్తామన్నారు. నా రికార్డు తిరగేయండి, గత సంవత్స రంలో ఇచ్చిన సొమ్ములు, ఈ సంవత్సరం ఇచ్చిన సొమ్ములు, టోటల్‌గా నేను ఇచ్చింది ఎంతో చూడండి. అన్ని పాఠశాలలకు ఇచ్చాను, ఒక రూ.12.5లక్షలు తప్ప . మిగిలిన అన్ని పాఠశాలలకు ఇచ్చాను. ఈ సంవత్సరం ఇచ్చిన రూ.50లక్షలు గానీ, గత సంవత్సరం ఇచ్చిన రూ.50లక్షలు గానీ, ఇంకొక రూ.33 లక్షలు జిల్లా మంత్రిగారి చలవతో తీసుకుని పాఠశాలల్లో లెట్రిన్స్‌కు, ప్రహరీగోడలకు, మంచినీళ్లకు ఇచ్చాను. కానీ దురదృష్టమేమంటే పాఠశాలల స్థలాలు, ప్రత్యేకించి దళిత ఏరియాల్లో వున్న పాఠశాలల స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై నేను రెండు, మూడు మండలాల్లో ఎండిఓ లతో గొడవలు పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. మాదగ్గర డాక్యు మెంట్స్ లేవని అంటున్నారు. ఎంత దురదృష్టం, దుర్మార్గం ! పాఠశాలల స్థలాలు దురాక్రమణకు గుర వుతున్నా పట్టించుకునే నాథుడే లేడు.

హాస్టల్స్ విషయానికి వస్తే – ఎంటర్ కాగానే చక్కటి మెనూ మనకు కనబడుతుంది. ఇన్ని గ్రాముల బియ్యం, ఇన్ని గ్రాముల ఇవి అని కనబడుతుంది. కానీ వాస్తవంగా అవేమీ అక్కడ ఇంప్లిమెంటు కావడం లేదు. మెనూ అయితే చక్కగా కనిపిస్తుంది. రెండు, మూడు హాస్టల్స్‌లో నేను భోజనం చేశాను. స్వయంగా నా అనుభవాలు చెబుతున్నాను. ఆ భోజనం చూస్తే ..... సోషల్ వెల్ఫేర్ మినిష్టర్ గారు, ట్రైబల్ వెల్ఫేర్ మినిష్టర్ గారు కూడా ఉన్నారు కాబట్టి ఒక మాట చెప్పాలి.

సా.6.00

అధ్యక్షా, నేను మొన్ననే కె.ఆర్. పురం ఐటిడిఏ మీటింగ్‌కు వెళ్లినప్పుడు, మీటింగ్ వెళ్లుతున్న సందర్భంలో నేను అక్కడున్న ట్రైబల్ హాస్టల్‌కు వెళ్లాను. ట్రైబల్ హాస్టల్లో అప్పుడే అన్నం వండి బయట పెట్టారు. నేను ఆ అన్నాన్ని చూస్తే అది పూర్తిగా చివుడిపోయి ఉంది. పప్పుచారు ఏదో తయారు చేశారు. దానిని డైరక్ట్‌గా గ్లాస్‌లో పోసుకొని త్రాగవచ్చు. తినడానికి దానిలో ఏమీ లేదు. ఇకపోతే ఆ హాస్టల్ పరిస్థితిని చూస్తే, అక్కడ ఉండటానికి 10 బాత్రూంలు కమ్ లెట్రిన్లు ఉన్నాయి కాని ఒక్క దానికి కూడా తలుపులు లేవు. ఒక్క దానికి కూడా రన్నింగ్ వాటర్ లేవు. ఇన్ని అవసరాలు ఉండగా దళితులకు, గిరిజనులకు కేటాయించిన సొమ్మును ఏ విధంగా బయటకు మళ్లిస్తున్నారు? అంటే దళితులంటే లెక్క లేదా? ఇంతకు ముందు మా మిత్రుడు మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఓటు బ్యాంక్ అని అన్నారు. నిజంగానే , ఆ విధంగానే మమ్ములను వాడుకుంటున్నారు. మా భుజాల మీద కాళ్లు వేసి మీరు పైపైకి వెళ్లుతున్నారు తప్ప మమ్ములను మాత్రం పైకి రానివ్వడం లేదు. మేము పైకి రావడం మనేది వాళ్లకు ఇష్టం లేనట్లే మేము భావించవలసి వస్తుంది. ఎందుకంటే.. మా పాఠశాలలు బాగు చేయరు, మా ఇళ్లు బాగు చేయరు. మాకు మంచినీటి సదుపాయం ఉండదు. ఏమి ఉండదు  చాలా దుర్మార్గమైన, దౌర్భాగ్యమైన పరిస్థితిలో ఉన్నాం. ఎందుకంటే.. నా వరకు నేను చెబుతున్నాను. దళిత కుటుంబంలో పుట్టి వచ్చిన వాడిని. నేను బట్టలు వేసుకొని వెళ్లుతుంటే మా ఊరిలోని పెద్దలు నన్ను కామెంట్ చేశారు. చూడరా.. కళ్లద్దాల పంతులు టక్ చేసుకొని, టిక్, టిక్ మని వెళ్లిపోతున్నాడని కామెంట్ చేసేవాళ్లు. ఆ కామెంట్ వింటే నాకు బాధ కలిగింది. ఏంటి అమ్మ నన్ను ఇలా అంటున్నారని మా అమ్మను అడిగాను. అప్పుడు మా అమ్మ నాయనా, నీవు చాలా అదృష్టవంతుడివి. ఏమిటంటే.. మా తల్లి కూడా టీచరే. ఉద్యోగం వచ్చిన కొత్తలో నడుంకు  ఒక తాటాకు మట్ట ఉండేది. మెడకు ఒక ముంత ఉండేది. ఏమిటి అమ్మా ఇవ్వన్నీ అడిగితే.. నోటిలో నుండి ఉమ్మి వస్తే ముంతలో వేసుకోవాలి. రోడ్డుమీద నీవు వేసిన అడుగులు కనపడకుండా వెనుక కట్టుకున్న తాయి మట్ట వాటిని చెరిపేసుకుంటూ  వెళ్లాలి. ఆ స్థితిలో నేను ఉద్యోగంలోకి వచ్చాను. వాటిని ఈరోజు చేధించుకున్నాం. ఆ స్థితి నుండి నిజంగా అభివృద్ధి చెందాం. కాదని నేను అనడం లేదు. కాని అభివృద్ధి చెందాల్సినంతగా చెందలేదు. అందరితో సమానంగా మేము అభివృద్ధి చెందడం లేదు. కాకపోతే బడ్జెట్‌లో స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ అని స్పెషల్‌గా పెట్టారు. ఆ స్పెషల్ కాంపోనెంట్ క్రింద కేటాయించిన సొమ్మును మా కోసం ఖర్చు చేస్తే చాలు. కాని, ఆ సొమ్మును ఖర్చు చేసే పరిస్థితి కనపడడం లేదు.   ముఖ్యమంత్రి గారు ఒక కమిటీని వేశారని చెబుతున్నారు. మాకు కావలసింది కమిటీలు కాదు. కమిటీలను మేము కోరడం లేదు. ఇప్పటికే నాలుగు కమిటీలు పనిచేస్తున్నాయని చెప్పారు. కాని జరిగింది మాత్రం శూన్యం.  ఈ స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్‌ను అమలు చేయడానికి ఒక నోడల్ ఏజెన్సీని పెట్టాలి. ఆ నోడల్ ఏజెన్సీకి చట్టబద్దత కల్పించాలి. ఎందుకంటే.. చాలా మంది ఆఫీసర్లకు స్పెషన్ కాంపోనెంట్ ప్లాన్ అనేది ఉన్నదనే

విషయం ఇప్పటివరకు తెలియదు. నేను ఒక మున్సిపాలిటీకి వెళ్లి ఏమండీ ఈ సంవత్సరం స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ క్రింద ఎంత కేటాయించారని అడిగితే స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ అంటే ఏమిటని ఆయన నన్ను అడిగాడు. ఆయన గ్రూప్-1 ఆఫీసర్. దళితులకు బడ్జెట్‌లో 16.2 శాతం కేటాయించాలి కదా. ఆ డబ్బులతో ఏమి చేశారని అడిగితే అసలు మాకు ఆ సంగతే తెలియదు. ఈ సంవత్సరం కేటాయించలేదని అన్నారు. ఆయన గ్రూప్-1 ఆఫీసర్. ఇలాంటి స్థితి ఉంది. ఎవరైతే ఈ స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ నిధులను దారి మళ్లిస్తారో వాళ్ల మీద చట్టం రూపంలో యాక్షన్ తీసుకుంటే తప్ప ఇంకొక వంద సంవత్సరాలు గడచినా దళితుల పరిస్థితి ఈ విధంగానే ఉంటుంది తప్పించి మార్పు మాత్రం రాదు. అందు గురించే అంబేద్కర్ గారు అంటారు. దళితులను ఉద్దేశించి చెబుతూ.. మేకలులాగా బ్రతకవద్దు. మేకలు లాగా బ్రతికినంత కాలం బలి ఇవ్వడానికి ఈ సమాజం సిద్ధంగా ఉంది కాబట్టి పులుల్లాగా బ్రతకమని చెప్పారు. ఆ పులుల్లాగా బ్రతకడానికే నిన్న మా వాళ్లు ఒక గర్జన చేశారు. ఆలాంటి స్థితిని తెచ్చుకోవద్దని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం ఖచ్చితంగా దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తారని దీనికి ఒక చట్టబద్దత కల్పించమని మేము డిమాండ్ చేస్తున్నాం. అధ్యక్షులుగా మీరు మా రెస్క్యూకి వచ్చి దీనిపై ప్రత్యేకమైన సూచనలను ప్రభుత్వానికి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు దాటినా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతుల అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నా ఇప్పటి వరకు చూస్తే ఆశించినంత అభివృద్ధి కాని, వాళ్లలో వెలుగు కాని కనపడటం లేదు. ఈ రోజు పరిస్థితులను చూస్తే, ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ పెట్టాలి. పాప్యులేషన్‌లో వారి దామాషా ప్రకారం వాళ్లకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని ప్రతి ఒక్క పార్టీ కోరుకుంటున్నది. దానికి మేమందరం కూడా సంపూర్ణ మద్దతును ఇస్తున్నాం. ఏ రోజైతే బడుగు, బలహీన వర్గాల వారు ముందుకు వస్తారో, అభివృద్ధి చెందుతారో ఆ రోజే నిజంగా ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు మేమందరం కూడా భావిస్తాం. కాని, ఈ రోజు నాకు ఒకే ఒక్క ప్రశ్న అర్థం కావడం లేదు. ఇన్ని రోజుల నుండి ఇంత డబ్బును ఖర్చు పెట్టినా, ఇన్ని రోజుల నుండి రిజర్వేషన్లకు అమలు చేసినా, ఆశించనంత ఫలితాలు రాకుండా ఉంటే దీనికి కారణం ఏమిటనేది ప్రతి ఒక్కరు కూడా గుర్తించాలని మీ ద్వారా నేను కోరుకుంటున్నాను. పేరేమో ఎస్సీ, ఎస్టీ ప్లాన్. దాని ద్వారా ప్రతి ఒక్కరికి లాభాలు చేకూర్చాలని మనందరం కూడా కోరుకుంటున్నాం. సహృదయంతో దళిత వాడలలో ఉండే వారికి మేలు చేకూరాలని కోరుకుంటాం. పేరేమో వారిది. తీరా బడ్జెట్ అలాట్‌మెంట్ అయిన తరువాత రిజర్వేషన్లలో ఉద్యోగాలు వచ్చిన తరువాత బాగుపడింది ఎవరని చూస్తే దానిలో కొంతమంది సంపన్నులు మాత్రమే బాగు పడుతున్నారు తప్పితే నిజంగా గ్రామాలలో ఉండే ఎస్సీ, ఎస్టీలు ఎంతవరకు అభివృద్ధి చెందుతున్నారో మీరందరూ ఒకసారి పరిశీలించమని కోరుతున్నాను. మా గ్రామంలో మా ఇంటి ప్రక్కనే దళిత వాడ ఉంది. మా ఇల్లు దళిత వాడను ఆనుకొనే ఉంటుంది. దాదాపు వెయ్యి మంది

షెడ్యూల్డ్ కులాల వారు అక్కడ నివసిస్తున్నారు. ఇప్పటివరకు స్వాతంత్ర్యం వచ్చిన 65 సంవత్సరాలుగా చూస్తే అక్కడ నుండి ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన వాళ్లు ఇద్దరు, ముగ్గురు కూడా లేరు. అదే సందర్భంలో ఒక రకమైన టౌన్‌కు వచ్చి చూస్తే.. ఒక షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి ఉద్యోగస్థుడైతే వారి పిల్లలకు మంచి విద్యా, బుద్ధులు నేర్పించడానికి అవకాశం ఏర్పడి తిరిగి ఆ రిజర్వేషన్ యొక్క ఫలితాలు వాళ్ల పిల్లలకు, వాళ్ల మనవళ్లు, మనుమరాళ్లకు వస్తున్నాయి తప్పితే గ్రామాలలో నివసించే నిజమైన దళిత, బలహీన వర్గాల వారికి దక్కడం లేదు. పరిస్థితి ఈ విధంగా ఉంటే, నిజమైన షెడ్యూల్డ్ కులాల వారికి ఏ విధంగా న్యాయం జరుగుతుంది? కాబట్టి, షెడ్యూల్డ్ కులాల వారికి ఈ సబ్-ప్లాన్‌ను అమలుచేసేటప్పుడు ఈసారైనా ఒక సవరణను తీసుకురావాలని కోరుతున్నాను. అది ఏమిటంటే.. ఎవ్వరైతే షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారు హాస్టల్లో చదువుతున్నారో, ఎవ్వరైతే ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారు దళితవాడలలో నివసిస్తున్నారో వాళ్లకు మాత్రమే ఫలితాలు వచ్చేటట్లు చేస్తే తప్పితే నిజమైన న్యాయమనేది వారికి జరగదని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను.

నేను అంటున్న మాటల వల్ల ఇక్కడ చాలా మందికి బాధ కలగవచ్చు. ఎందుకంటే.. వారిలో చాలా మంది ముందుకు వచ్చిన వాళ్లు, అభివృద్ధి చెందిన వాళ్లు ఆ ఫలితాలు వారికే ఉండాలని, ఇవ్వన్నీ కూడా మేమే అనుభవించాలనే దానిని పేటెంట్‌గా తీసుకొని దాని యొక్క ఫలితాలు రిపీటెడ్‌గా అనుభవిస్తున్నారు. ఈ పరిస్థితి నుండి మనమైనా ఈ చట్ట సభల ద్వారా ఒక మార్పును తీసుకురావలసిన అవసరం ఈరోజు ఎంతైనా ఉంది. ఈ రకంగా పోతుంటే ఒక క్రీమీలేయర్ డెవలప్ అవుతుంది తప్పితే నిజమైన దళితులకు న్యాయం జరగదు. ఇంకా ఎన్ని సంవత్సరాలు రిజర్వేషన్ ఇస్తే వారికి న్యాయం జరుగుతుంది? ఇంతకు ముందు విక్టర్ గారు మాట్లాడుతూ.. చాలా దయనీయమైన పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. దానితో నేను సంపూర్ణంగా ఏకీభవించను కాని, అటువంటి పరిస్థితి అయితే ఈ రోజు లేదు. కాకపోతే, ఈరోజుకు కూడా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలలో చాలా మంది వెనుకబడే ఉన్నారు. దానికి కొంత కారణం, ప్రభుత్వం ఇచ్చినటువంటి ఫండ్స్ దుర్వినియోగం కావడం లేక ఆ ఫండ్స్‌ను దారి మళ్లించడమైతే, ఇంకొక కారణం, అక్కడనే వాళ్లల్లోనే కొంతమంది మాత్రమే లబ్ధిపొందడం వల్ల ఇటువంటివి జరుగుతున్నాయి. కాబట్టి ఇటువంటి వివక్ష లేకుండా ఉండడం కోసం.. ఒకసారి రిజర్వేషన్ ద్వారా ఒకరకమైన హోదా కలిగిన తరువాత, స్వచ్ఛందంగా ఇక నాకు రిజర్వేషన్ వద్దు, నేను బాగుపడ్డాను కాబట్టి దళితవాడలో ఉన్నటువంటి మరొక వ్యక్తికి ఈ రిజర్వేషన్ ద్వారా ఉద్యోగం రావాలని చెప్పే ఆలోచన ఏ రోజైతే వారిలో వస్తుందో ఆ రోజునే నిజంగా గ్రామాలలో నివసిస్తున్న దళితులందరికీ న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

6.10pm

శ్రీ ఎమ్. సుధాకర్‌బాబుః అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళికపై మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. గత 65 సంవత్సరాలుగా దోపిడీకి గురయ్యాము, గురవుతూనే ఉన్నాము. ఈ సబ్‌ప్లాన్ మొత్తాన్ని ప్రభుత్వం లెక్కల ప్రకారం సుమారు రూ.25, 800కోట్ల ఎస్సీ, ఎస్టీ నిధులను దారిమళ్లించినట్లు తెలుస్తోంది. అంటే, మాపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోంది. మాటల్లో చాలామంది ప్రేమ చూపిస్తుంటారు తప్ప చేతల్లో చూపించడం లేదు. ఇన్ని వేల కోట్ల రూపాయల నిధులు దారి మళ్లాయంటేనే అర్థమవుతోంది. రింగ్‌రోడ్లపైన తిరిగేది మేమా? పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టడానికి తీసుకోవడానికి మా వద్ద భూములేమైనా ఉన్నాయా? వాటిని దారి మళ్లిస్తారా? ఈ రోజు వాస్తవ పరిస్థితులను చూసినట్లయితే, గ్రామాలలో దళితులకు స్వాతంత్ర్యం లేదు. గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే, అక్కడ ఉండే అధిపతుల కనుసన్నలలోనే జరగాలి. ఇంతకుముందు మా సోదరుడు మాట్లాడినట్లు, ఎక్కడో ఒకరో, ఇద్దరో తెల్ల బట్టలు వేసుకున్నంత మాత్రాన దళితులందరూ తెల్లబట్టలు వేసుకోలేదు. ఉప ప్రధాని అయిన శ్రీ బాబూ జగ్జీవన్ రాం విగ్రహావిష్కరణ జరిగితే, ఆయన పోయిన తరువాత ఆవు మూత్రంతో శుభ్రం చేసిన దేశమిది. ఆ స్థితి మాకుంది. ఈ రోజు ఒక దళిత కుటుంబం బాగున్నంత మాత్రాన దళితులందరూ బాగున్నట్లు కాదు. మాకు కావలసింది సమానత్వం. మీ రక్తమెటువంటిదో, మా రక్తం అటువంటిదే. ఈ సభ్య సమాజంలో మమ్మల్ని సాటి మనుషులు చూడమని మాత్రమే మేము కోరుతున్నాము. ఈ రకంగా చూడడం లేదు కాబట్టే ఈ అసమానతలు ఉన్నాయి కాబట్టే రిజర్వేషన్ కావాలని కోరుతున్నాము. ఎంత కాలం రిజర్వేషన్ ఇవ్వాలనేది కాదు, ఎంత కాలం మమ్మల్ని దగా చేస్తారో అంత కాలం మాకు రిజర్వేషన్ ఉండాల్సిందే. మాకు కేటాయించిన డబ్బులను మాకోసమే ఖర్చు పెట్టాలి. ఇది మా చెమట రూపంలోనుండి వచ్చిన డబ్బు. శ్రామికులుగా, కర్షకులుగా మేము తయారు చేసిన డబ్బే తప్ప, ఏ.సి రూములలో కూర్చుని తయారు చేసింది కాదు. మాకు ఈ నిధులు కేటాయించినంత మాత్రాన మీకు ఏమి పోదు. మీరు ఆల్రెడీ బాగున్నారు కాబట్టి, బాగాలేని వారికోసం మరిన్ని ప్రయోజనాలు కల్పించాలి. బాగున్న వారికోసం డాక్టర్ అవసరం లేదు. బాగాలేని వారికే డాక్టర్ కావాలి. మేము అనారోగ్యవంతులం, అభాగ్యులం. స్వాంతంత్ర్యం వచ్చి 65 సంవత్సరాలైనా ఈ రోజువరకూ అంటరానివారిగా కొనసాగుతున్నామంటే అభాగ్యులం కాక ఏమవుతాము. ఇంకా సమానత్వం కోరుతున్నాము. ఇంకా మమ్మల్ని మనుషులుగా చూడమని కోరుతున్నాము. గ్రామాలలో ఇంకా కొన్ని చోట్ల రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతున్నది. ఈ నాటికి కొన్ని గ్రామాలలో దేవాలయాలలోకి మమ్మల్ని అడుగు పెట్టనివ్వడం లేదు.

ఒక ఉదాహరణ చెబుతాను. కర్నూలు దగ్గర ఒక చెరువు ఉన్నది. అందులో నీళ్లు పచ్చగా ఉన్నాయి. దాంట్లో పందులు, పశువులు, గ్రామంలోని కుక్కలు అన్నీ తిరుగుతున్నాయి. ఆ పక్కనే ఉంటున్న ఒక దళిత స్త్రీని వాడలోకి రాకుండా నిషేధించారు. ఇంటిముందు నీళ్లు చల్లుకుందామని ఆమె ఎవరూ చూడకుండా ఒక బిందెడు నీళ్లు తీసుకువచ్చింది. అందుకని, ఊరంతా కలిసి చెట్టుకు కట్టేసి ఆ

స్త్రీని కొట్టారట. ఈ సంఘటన తెలిసిన తరువాత మేము అక్కడకి వెళ్లాము. డిఎస్పి గారు, జాయింట్ కలెక్టరు గారు కూడా అక్కడకి వచ్చారు. ఈ సమాజంలో ఇప్పుడు కూడా చెరువు దగ్గరకు దళితులు కాలు పెట్టకూడదు అనే పరిస్థితులు ఉన్నాయి. మేము అక్కడి వారిని అడిగాము – పశువులు, పందులు కూడా దొర్లుతున్నాయి కానీ, దళితులు మాత్రం వెళ్లకూడదు. వెడితే ఊరికి నష్టం, అరిష్టం అని వారన్నారు. ఆ స్థితిలో ఈ దేశం ఉన్నది. సమానత్వం వచ్చేవరకూ, నీరు, నేల ఒక్కటే అన్న భావం వచ్చేవరకు ఈ వ్యత్యాసం ఇలాగే కొనసాగుతూ ఉంటుంది. మేమెంత సేపు అరిచినా అంటరానివారమే. అగ్రకులాలు వెళ్లి అందరికీ నచ్చచెప్పవలిసిన అవసరమున్నది. ఏ స్వామీజీ వచ్చినా, ఏ బాబా వచ్చినా అగ్రకులాలవాళ్లదగ్గరకు వస్తారేగానీ, హరిజనులవద్దకు రారండీ. మమ్మల్ని అంటుకునేవారు, ముట్టుకునేవారు లేరు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారు మా వాడలోకి వస్తే దళిత గోవిందమని పేరు పెట్టారు. ఆయనను కూడా దళితుణ్ణి చేశారు. దళిత వాడలోకి వస్తే వెంకటేశ్వర స్వామి విగ్రహాలను ఎక్కడో మూల పడేశారు. ఎందుకంటే ఆయన దళితవాడలోకి వచ్చాడు కాబట్టి. ఇటువంటి స్థితిలో మేము బ్రతుకుతున్నాము. దయచేసి ఈ సభద్వారా మేము కోరేదేమంటే మమ్మల్ని మనుషులుగా చూడండి. రిజర్వేషన్ వద్దు, డబ్బు వద్దు ఏమీ వద్దు. సాటి మనిషిగా మమ్మల్ని గౌరవించిన రోజు, సమాజంలో మనిషిగా జీవించిన రోజు మాకు చాలు. 65 ఏళ్ల తరువాతైనా ఈ రోజు ఈ సబ్‌ప్లాన్ నిధులను గౌరవ ముఖ్యమంత్రిగారు నిండు సభలో ఒక్క రూపాయి కూడా అన్యాక్రాంతం కాకుండా చూస్తామని, అవసరమైతే ఇదే బడ్జెట్ నుండి 16.23 శాతం మీకోసం ఖర్చు పెడతామని అన్నారు. అవసరమైతే అసెంబ్లీని మళ్లీ సమావేశపరచి చట్టబద్ధత తెస్తామని చెప్పినందుకు మా దళితుల తరపున, గిరిజనుల తరపున ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి, అందుకు మద్దతు ఇచ్చిన మీ అందరకూ ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, నేను ఆలస్యంగా వచ్చినా మన్నించి నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. హౌసింగ్ మంత్రిగారి దగ్గర గుంటూరు జిల్లాకు సంబంధించిన సమీక్షా సమావేశం ఉన్నందువల్ల వెళ్లవలసి వచ్చింది. అందుకని కాస్త ఆలస్యం అయినది.

అధ్యక్షా, జనతా ప్రభుత్వ పాలన తరువాత శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రి అయిన సమయంలో షెడ్యూల్డ్ కులాలు, తెగలకు సంబంధించి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ చూపించి, దళితులను ఏ విధంగా ముందుకు తీసుకురావాలనే ఆలోచనను ఒక క్రమమైన పద్ధతిలో పెట్టాలనే సిద్ధాంతంతో 1980 వ సంవత్సరం మార్చిలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అనేది ప్రప్రథమంగా తీసుకురావడం జరిగింది.అప్పుడు స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ అనేది తయారు చేయించడం జరిగింది. కానీ, తరువాత వచ్చినటువంటి ప్రధానమంత్రులు అంతగా పట్టించుకున్న దాఖలాలు లేవు. 2000వ సంవత్సరం వరకూ హాఫ్ హార్టెడ్ ప్రయత్నంగానే మిగిలిపోయింది, అంటీముట్టనట్లుగానే గడిచిపోయింది. కానీ, కీ.శే. శ్రీ కె.

ఆర్. నారాయణన్ గారు 2000వ సంవత్సరంలో గవర్నర్స్ కమిటీని వేసి అమలు చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో మొదలుపెట్టడం జరిగింది. అప్పుడు కదలిక వేగవంతంగా మొదలయింది. అప్పుడే ఎస్సీ, ఎస్టీలకు 16 శాతం, 7 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే ప్రతిపాదన జరిగింది. ఎస్సీ కమీషన్ కూడా దానిని సపోర్ట్ చేసి ఆమోదించడం జరిగింది.

సా. 6.20

కానీ, 2001 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉందని నేను చెప్పడం లేదు. కానీ అప్పటి ప్రభుత్వం 16%, 7% యివ్వాలని ప్రయత్నం చేసింది. కానీ అది కూడా ఏదో ఆలవోకగా అంటీ ముట్టనట్లుగా ఒక ప్రయత్నం చేసింది గానీ కేటాయింపులు మాత్రం 16%, 7% అనేది జరగలేదు. ప్రణాళికా సంఘం సిపార్సు చేసినట్లు 16%, 7% అనే ప్రయత్నం చేసింది కానీ తెలుగుదేశం ప్రభుత్వానికి ఇది మాండేటరీ కాదు కాబట్టి కంటి తుడుపు చర్యగానే జరిగిందే తప్ప సరైనటువంటి స్పిరిట్‌లో అమలు కాలేదు. కానీ, ఆ తరువాత కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దీనిపై దృష్టిని కేంద్రీకరించి ఆ విధంగానే ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో 2004 వ సంవత్సరం నుంచి తీవ్రమైన ప్రయత్నం చేసి నిధులు మళ్లింపు మురిగిపోవడం కూడదని కేంద్ర ప్రభుత్వంలో కూడా యు.పి.ఎ. గవర్నమెంటు మొట్టమొదటిసారిగా చర్చ మొదలుపెట్టింది కాబట్టి 2006 వ సంవత్సరంలో ప్రణాళికా సంఘం కూడా ఏవైతే నిధులు ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ క్రింద పెడతామో, అవి లాప్స్ కావడం కానీ లేకపోతే మళ్లింపు జరగకూడదనేటటువంటి ప్రణాళికా సంఘం ఆదేశాలతో 2006 వ సంవత్సరం నుంచి మరి కొంత కదలిక మాత్రం వచ్చిందని చెప్పక తప్పదు. అప్పుడే కాంగ్రెసు ప్రభుత్వం అపెక్స్ కమిటీ అని, హైలెవల్ కమిటీ అని, నోడల్ ఏజెన్సీ అనే కమిటీలు తీసుకువచ్చారు కానీ జిల్లా స్థాయిలో కూడా రెవ్యూ జరగాలని ముందుకు తీసుకువచ్చారు కానీ అది కూడా అంత తీవ్రమైన ప్రయత్నం చేశారనేది కనపడదు. ఎందుకంటే అపెక్స్ కమిటీ ఆరు నెలలకొకసారి సమావేశం జరగాలి. కానీ 2007 వ సంవత్సరం నుంచి ఆరు సమావేశాలు మాత్రమే జరిగాయి. అంటే అంత శ్రద్ధ లేదనే విషయం దీని ద్వారా మనకు తెలుస్తుంది. హై లెవల్ కోఆర్డినేషన్ కమిటీ కూడా 2009 వ సంవత్సరం నుంచి 2011 వ సంవత్సరం వరకూ రెండు సార్లు సమావేశాలు జరిగాయి. అంతకంటే ఎక్కువగా మీటింగ్స్ చేసే ప్రయత్నం చేయలేకపోయింది. నోడల్ ఏజెన్సీకి ఎస్.సి., ఎస్.టి. మంత్రులు అధ్యక్షులుగా ఉన్నా కానీ అక్కడ కూడా తీవ్ర ప్రయత్నం అనేది జరగలేదు. ఎందుకంటే 2008 వ సంవత్సరం నుంచి 2011 వ సంవత్సరం వరకూ దాదాపు ఎస్.సి.సబ్ ప్లాన్ గురించి 24 సమావేశాలు జరగవలసి ఉంటే 9 సమావేశాలు, అలాగే ఎస్.టి.సబ్ ప్లాన్ గురించి 24 సమావేశాలు జరగవలసి ఉంటే కేవలం 4 సమావేశాలు మాత్రమే జరిగాయి. బడ్జెట్‌లో అలకేషన్స్ అయితే 2007-08 నుంచి కనీసం 16% వరకూ రాగలిగాము కానీ అమలులో మాత్రం ప్రభుత్వం విఫలమయిందని చెప్పక తప్పదు. ఇది యావరేజ్‌గా

చూసినట్లయితే 2007 వ సంవత్సరం నుంచి 2011-2012 వరకూ దాదాపు 16% అలకేషన్స్, 7% అలకేషన్స్ జరిగాయి కానీ మళ్లింపు మాత్రం జరిగిందనేది నిర్వివాదాంశం.

మన సభ్యులందరూ రూ. 22 కోట్లు, రూ. 23 కోట్లు అని చెబుతున్నారు కానీ రూ. 16 వేల కోట్లు డైవర్ట్ అయిందనేది ప్రభుత్వం వారు యిచ్చినటువంటి లెక్కల ప్రకారం తెలుస్తుంది. ఈ డైవర్షన్ ఎందుకు జరిగిందనే తీవ్రమైన ఆలోచన కానీ , దానిని ఏవిధంగా అమలు చేస్తే బాగుంటుందనేది మాత్రం మన వాళ్లు కొంత శ్రద్ధ కనపరచలేదనేది దీనిలో అర్థం అవుతుంది. ఎందుకంటే ప్లానింగ్ కమీషన్ ఒక డైరక్షన్ యిచ్చింది. డివిజిబుల్ లేనటువంటి వాటికి రోడ్లు మరియు భవనాలు, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్ గానీ యిలాంటి డివిజిబుల్ కానటువంటి పెట్టుబడులులో 5% వరకూ దీనిని ఎస్.సి., ఎస్.టి. ప్లాన్ నుంచి తీసుకోమంది కానీ మిగతా వాటిని మాత్రం డైవర్ట్ చేయవద్దనేది ప్లానింగ్ కమీషన్ స్పష్టంగా చెప్పింది. ఇవన్నీ తీసుకుని జాతీయ సలహా సంఘ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీ వీటికి సంస్కరణలు అవసరమని గుర్తించి ఎస్.సి., ఎస్.టి సబ్ ప్లాన్ అమలులో లోటుపాట్లను వివరిస్తూ ప్రధానమంత్రిగారికి లెటర్ కూడా వ్రాయడం జరిగింది. ఈ నేపథ్యంలో అసలు నోడల్ ఏజె న్సీకి ఏ విధమైనటువంటి అధికారాలు యిస్తే ఈ ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ విజయవంతంగా జరుగుతుందనేది మనం తీవ్రమైన టువంటి ఆలోచన చేయాలి. ఈ ఆలోచనలో భాగంగానే కొంతమంది మేధావులు ఆలోచించి రిటైర్డ్ జస్టిస్ శ్రీరామస్వామిగారు దీనికొక చిత్తు ముసాయిదా తయారుచేశారు. దీనిని మేండేటరీ చేయడానికి చట్ట పరంగా నోడల్ ఏజెన్సీకి అధికారాలు యిచ్చినట్లయితే ఏ విధంగా ఫండ్స్ డైవర్ట్ కాకుండా ఉంటాయనే ఉద్దేశ్యంతో వారు ఒక చిత్తు ముసాయిదా తయారు చేశారు. కానీ దానిని మనం అమలులోకి తీసుకురాలేకపోయాము. ఇది చట్ట బద్ధత కల్పిస్తే తప్ప నోడల్ ఏజెన్సీకి తగినటువంటి అధికారాలు, బలం యిస్తే తప్ప ఈ ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్‌లో ఉన్నటువంటి నిధులు మళ్లింపుకు గురి అవుతాయనేది మనం చెప్పకతప్పదు.

మరొక విషయం చూసుకున్నట్లయితే, కొన్ని విషయాలలో జిల్లా మరియు మండల స్థాయిల్లో మీటింగులే జరగడం లేదు. మరొక ఆశ్చర్యకరమైన విషయం, గుంటూరు జిల్లాలో కొంతమంది అధికారులకు ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ ఉందనే విషయం కూడా తెలియదు. గురజాల నియోజక వర్గంలో భట్రుపాలెం అనే గ్రామంలో 100% ఎస్.టిలు ఉన్నారు. వాళ్లను లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద రెనోవేషన్‌కి రూ. 64 లక్షలతో ఎస్.టి. సబ్ ప్లాన్ క్రింద ప్రపోజల్ పంపమంటే అసలు ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ ఎక్కడ ఉందని అడుగుతున్నారు. అంటే, ఈ ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ గురించి క్రింది స్థాయికి తీవ్రమైన స్థాయిలో చొచ్చుకు వెళ్ల లేదనేది ఈ సందర్భంగా చెప్పవలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని నేను భావిస్తున్నాను.

అలాగే మన మిత్రులు చాలా మంది చెబుతూ ఉన్నారు. ప్రభుత్వ కాలేజీలలో గానీ హాస్టళ్లలో గానీ స్టాండర్డ్స్ లేక ఆ హాస్టళ్లలో సరైనటువంటి వసతులు లేక ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులు మరియు ప్రత్యేకించి విద్యార్థినులు పదవ తరగతి తరువాత స్కూలు డ్రాపవుట్స్ ఎక్కువగా ఉన్నాయి. నేను ఎస్.సి., ఎస్.టి. మంత్రులను ఒక విషయం అడుగుతున్నాను. వారు క్రింది అధికారులతో ఒక డేటాబేస్‌ను ఎందుకు తయారుచేయించకూడదు? ఎస్.,ఎస్.టిలలో ఎంతమంది చదువుకున్నారో విలేజ్ వైజ్, మండల్ వైజ్, డిస్ట్రిక్ట్ వైజ్‌గా సమాచారాన్ని తీసుకువచ్చినట్లయితే ఎక్కడ మనం దృష్టిని కేంద్రీకరించాలి, ఏ విధంగా చేస్తే వాళ్లు తిరిగి చదువుకోవడానికి ఏర్పాటు చేసి ఉద్యోగావకాశాలు కల్పించడానికి తప్పకుండా ప్రయత్నం అనేది జరగాలి. ఆ ప్రయత్నంతో పాటుగా మనం ఆలోచించినట్లయితే 2001 సెన్సస్ ప్రకారం 1,25,00,000 ఎస్.సి., ఎస్.టి. జనాభా ఉందనేది మనకు తెలుసు. కానీ 2011 సెన్సస్ వివరాలు యింకా రాలేదు కాబట్టి ఒక అంచనా ప్రకారం 1,40,00,000 మంది ఎస్.సి.లుంటారు. యిది కుటుంబాల మాదిరిగా డివైడ్ చేస్తే దాదాపు 35 లక్షల ఎస్.సి., ఎస్.టి. కుటుంబాలుంటాయి. ఈ 35 లక్షల ఎస్.సి., ఎస్.టి. కుటుంబాలలో ఎంతమంది ప్రభుత్వ ఉద్యోగాలను పొందారో మన దగ్గర ఏమైనా డేటాబేస్ ఉందా ? ఎందుకు మనం ఆ ప్రయత్నం చేయడం లేదు ?

ఏ గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాన్ని ఎవరు పొందారు? భూమి ఉన్న ఎస్.సి., ఎస్.టి. కుటుంటాలు ఎన్ని? భూమి లేని ఎస్.సి., ఎస్.టి. కుటుంటాలు ఎన్ని? ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నత స్థాయిలో ఉన్న వారు ఎంతమంది? ఈ క్రిమీ లేయర్ గానీ, ఉద్యోగ అవకాశాలు పొందినటువంటి వారిని గానీ, వాళ్లను ఎలిమినేట్ చేయడానికి మనం ఒక తీర్మానం చేసి సభ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించే ప్రతిపాదనను చేసినట్లయితే అట్టడుగు స్థితిలో ఉన్నటువంటి దళిత కుటుంబాలకు మనం ఎంతో సహాయం చేసిన వాళ్లమవుతాం. అలా కాకపోతే ఉద్యోగం వచ్చిన వారికే మళ్లీ ఉద్యోగం, ఆ ఉద్యోగం వచ్చిన వారికే మళ్లీ ఉద్యోగం అంటే తాత, కొడుకు, మవవడు, మునిమనవడు కూడా అంటే అదే విధమైనటువంటి పంథాలో మనం పోతున్నాము. డా. బి.ఆర్.అంబేద్కర్ గారు అట్టడుగు వారికి ఫలాలు అందాలని రిజర్వేషన్లు తీసుకు వచ్చారు. ఆ ఫలాలు అందకుండా ఉద్యోగావకాశాలు పొందిన వారే మళ్లీ పొందుతూ మిగతా వాళ్లకు నిరాశాజనకంగా మనం వాళ్లను బయటకు పంపించే ఏర్పాటు జరుగుతుంది. మరొక విషయం ఏమిటంటే, మనం భూమి ఉన్న వారు, పరిశ్రమ ఉన్నవారు, ఈ రకమైనటువంటి కుటుంబాలను తీసివేసినట్లయితే, దాదాపు 25 లక్షల కుటుంబాలుండవచ్చు. ఆ కుటుంబాలకు మనం ఒక్కొక్క కుటుంబానికి రెండు లక్షలు యిచ్చినట్లయితే రూ. 46,000 కోట్లతో అందరినీ కూడా ల్యాండ్ కలిగిన వారిగా, పరిశ్రమ పెట్టుకోడానికో మనం వారిని ప్రోత్సహించిన వారమవుతాము. వారిని ఒక దారికి తీసుకువచ్చినవారమవుతాము. అంటే, రూ. 46,000 కోట్లు ఒకేసారి చేస్తామని కాదు, ఫేజ్ వైజ్ చేయవచ్చు. మరీ హీన స్థితిలో ఉన్న వారికి మొదటి దశలో సహాయం చేసి, ఆ తరువాత, రెండవ దశ, ఆ తరువాత మూడవ దశ ఈ విధంగా చేసినట్లయితే దళిత కుటుంబాలను ఉద్ధరించినవాళ్లమవుతామని ఈ సందర్భంగా మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ దిగ్విజయ్ సింగ్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక చిన్న ప్రయత్నం చేశారు. అదేమిటంటే, దళితులను పారిశ్రామిక వేత్తలుగా చేయడం జరిగింది. మన ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా చాలా మంది ఇంటలెక్ట్యుయల్స్ వెళ్లి చూశారు. అది భోపాల్ డిక్లరేషన్. ఆ ప్రయత్నం మనం ఎందుకు చేయడంలేదు? ఒక విశాఖ యిండస్ట్రీసో, యింకేదో కొంతమంది పారిశ్రామిక వేత్తలున్నారు గానీ మిగతా వాళ్లను కూడా మనం ఆ దిశగా ప్రోత్సహించడానికి ఒక ఆంధ్రప్రదేశ్ డిక్లరేషన్ అనేది ఎందుకు తీసుకురాకూడదనేది మీ ద్వారా మన ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశం యిచ్చినటువంటి మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నేను శెలవు తీసుకుంటున్నాను.

సా.6.30

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి : అధ్యక్షా, చిన్న సూచన. మనం ప్రణాళికలైతే చేస్తున్నాము. దీనిని అమలుచేయడంలో చిత్తశుద్ధి లోపించింది. ఒకవైపు నిధులను మళ్ళింపు చేయడానికి అవకాశాలను కల్పిస్తూ ఇంకోవైపు నుంచి మళ్ళిస్తున్నారని ఆరోపిస్తున్నాము. ఈ మళ్ళింపుకు అవకాశం లేకుండా చట్టం తీసుకురానంతవరకూ ఇవన్నీ మాట్లాడినా లాభం లేదు. అసలు ఏ రకమైన చట్టం చేస్తే ఈ మళ్ళింపులకు సాధ్యం కాదనేది ముందుగా ఆలోచించి దానికి ఒక రిజల్యూషన్ చేసి పంపించండి. అలాగే ఇంతవరకూ ఎవరైతే ఈ నిధులను మళ్ళింపు చేశారో వారు చిత్తశుద్ధిలోపించి ఎలా మళ్ళించారనేది వెలికితీయండి. రాజకీయ నాయకునికి ఎప్పుడూ నా గుర్తింపు చెడిపోతుందనే భయం ఉంటే తప్ప వారు మళ్ళింపుకు మరలా పూనుకోకుండా ఉంటారు కాబట్టి ఈ రెండు సూచనలు చేసి నేను శెలవు తీసుకుంటున్నాను.

(ప్యానెల్ ఛైర్మన్ శ్రీ మహ్మద్ జానీ అధ్యక్షస్థానం వహించారు)

శ్రీ పాలడుగు వెంకటరావు : అధ్యక్షా, కొంపల్లి యాదవరెడ్డిగారు రాబోయే ప్రమాదాన్ని శంకించి ముందే ఆయన హెచ్చరిక చేయడం జరిగింది. ముఖ్యంగా ఇప్పుడు ఈ నాలుగు, ఐదు రోజులుగా ముఖ్యమంత్రిగారు ఇదే విషయం మీద దృష్టిపెట్టడం, ఇక్కడున్నటువంటి దళిత మిత్రులను, ఎస్.సి, ఎస్.టి మిత్రులను, మంత్రులను, అక్కడ శైలజానాథ్‌గారిని అందర్నీ కూర్చోబెట్టుకొని జరిగిపోయిన గతానికి తిరిగి ఏ రకంగా న్యాయం చేయడాలనే దాని మీద చర్చించడంలో మిత్రులందరూ పాల్గొనడం నేను చూస్తూనే ఉన్నాను. ఆ పనికి పూనుకున్నందుకు ముఖ్యంగా ప్రభుత్వానికి, దీనిలో భాగస్వాములుగా ఉన్న పి.బాలరాజుగారికి, ఎస్.శైలజానాథ్ గారికి, ఇతర మిత్రులు ఎవరైతే ఉన్నారో వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇక్కడ సామాజిక అసమానత అనే సమస్య ఉంది. ఒకసారి తమతో ప్రయాణం చేసినపుడు కూడా ఈ విషయం గురించి మాట్లాడుకున్నాం. పరిస్థితి చూస్తే సిగ్గుతో తలవంచుకునే దిశగా ఉంది. ఆర్థిక వనరుల గురించి, డబ్బుల గురించి కూడా మాట్లాడుకున్నాము. లేకపోతే ఇంకొక పదివేల కోట్లు, నలభై వేలు, యాభైవేలు కోట్లు వచ్చిన తరువాత ఆర్థిక అసమానతలను కొంతవరకు తగ్గించవచ్చేమోగానీ, సామాజిక అసమానతలను ఎలా తగ్గిస్తారు? ఈ భూమి, భారతదేశం, స్వామీజీలు, కుల వ్యవస్థ ఉన్నంత కాలం, అందరిలోనూ మార్పు రానంతవరకు సమాజిక అసమానతలను ఎవరూ తగ్గించలేము. నిజంగా సమసమాజాన్ని ఆర్థికంగా గాకుండా అందరూ సమానమేనని, ఎవరికీ తేడాలేదనీ, అందరూ కలసి కూర్చునే చోటు ఒకటే అనే దానికి ఏమైనా అవకాశం ఉంటుందా అని అడుగుతున్నాను. నేను అనేక సంవత్సరాలుగా ఇదే పనిమీద ఉన్నాను. స్వతంత్ర్యం వస్తుందంటే నాకు కొంత భూమి వస్తుందని మనిషి నమ్మాడు. ఒక కవి జైలులోనే చనిపోయారు. కనీసం నన్ను పాతి పెట్టడానికి ఏడు అడుగుల భూమి లేదని అతను బాధ పడ్డాడు. అతను మీకు తెలుసు.

ప్యానెల్ ఛైర్మన్ ః అతను జాఫర్ సార్.

శ్రీ పాలడుగు వెంకటరావు ః ఈ రోజు ఇన్ని కోట్ల ఎకరాల భూమిలో ఒక్క ఎకరం భూమి కూడా లేనంటువాడిని భారతీయుడని అందామా? ఈ దేశం నాది అని అనుకోవడానికి అవకాశం ఉందా? అనేది నాకు అర్థం కావడంలేదు. నేను చదువుకున్నాను. పెద్ద భూస్వామ్య కుటుంబంలో పుట్టాను. అరవై సంవత్సరాలైనా, డెబ్బై సంవత్సరాలైనా స్వతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి రాజకీయ నాయకులు ద్రోహులుగా కనబడతారు. పోయిన రాజకీయ నాయకులందరూ ద్రోహులుగా, ఈ సంఘాన్ని ఇంకా విడదీసి ఆర్థికంగా, సాంఘికంగా, నైతికంగా నాశనం చేసినటువంటి చరిత్రగా మనల్ని గురించి చరిత్రకారులు రాయబోతున్నారు. ఖచ్చితంగా మనల్ని గురించి రాయబోయే చరిత్ర మామూలు చరిత్రకాదు. మనం ఈ రోజున దళితవాడలలో రు.80000, రు.70000, రు.60000 పెట్టి ఇళ్ళు కడుతున్నాము. కాంగ్రెస్ వాళ్ళు ఉన్నదున్నట్లే ఎస్టాబ్లిష్‌మెంట్‌ను అలాగే చేశారని మనం చనిపోయిన తరువాత ఒక చరిత్రకారుడు రాస్తాడు.

హరిజనవాడలోనే మళ్ళీ ఇళ్ళు కట్టారు. దళితుల నుండి వచ్చే ప్రమాదం తట్టుకోవడానికి, వాళ్ళు ఏడవకుండా, అరవకుండా ఉండడం కోసం ఒక రు.40000 వారి మొహాన పడేశారు ఒక గుడిసె కట్టారని చరిత్రకారులు రాస్తారు. వచ్చే సమాజం ఏమో పది అంతస్తులు. ఒక బాత్‌రూమ్ చూస్తేనే రు.20,00,000 గా ఉంటుంది. బంగారం కుళాయిలు పెట్టుకునే సమాజం ఒక పక్కన ఉంటే, ఈరోజు సామాజిక న్యాయం, ఆర్థిక సహాయం రెండు కలిసి ఉన్న సమాజాన్ని మనం నిర్మించగలిగితే రేపు పొద్దున చరిత్రకారుడు బాగా రాస్తాడు. చరిత్రకారుడు తప్పు రాయడు, కవిలాగా రాయడు. లేనివి, ఉన్నవి

కల్పితాలు చేయడు. చరిత్రకారుడు ఖచ్చితంగా ఉన్నది ఉన్నట్లు రాస్తాడు. అలా రాసినపుడు మన గతి ఏమిటని అడుగుతున్నాను. మనం లేకపోయినా మన బిడ్డలుంటారు.

భవిష్యత్తు సమాజాన్ని ఒకే సారి కాన్షీరాం లాగానో, మదర్ థెరిస్సాలాగానో ఎవరైనా చేతుల్లోకి లాక్కుంటే బాగుండేది. వేల సంవత్సరాల నుంచి చూస్తున్నాను బోయి భీమన్న, జాషువా లాంటి కవుల దగ్గరి నుంచి అందరూ కవిత్వాలు రాశారు. విప్లవాత్మకంగా ఈ సమాజాన్ని మొత్తం మార్చే విధంగా ఎవరూ రాయలేదు. బాగా బలిసిపోయినటువంటి ఫ్యూడల్ వ్యవస్థలోనే "Man born free but found in chains", "మనిషి స్వేచ్ఛగా పుట్టాడు, కానీ పుట్టిన క్షణంలోనే వాడు బందీగా పుట్టాడని'' రూసో చెప్పాడు. రాజులు, రారాజులు గొప్ప వాళ్ళందరూ పోయారు. కానీ మనం నిర్మాణం చేసుకోవాల్సిన సమాజాన్ని నిర్మాణం చేసుకోవడం లేదు. నేను మన్మోహన్ సింగ్ గారిని గానీ, కిరణ్‌కుమార్ రెడ్డిగారిని కానీ తప్పు పట్టడం లేదు. కానీ ఇలాంటి సమస్య వచ్చిన రోజైనా మాట్లాడలేకపోతే చరిత్రలో మాట్లాడినవాడిగా కూడా నేను మిగలను. అందుకే మనవి చేస్తున్నాను. ఈ వ్యవస్థలో ఉన్న భాగస్వాములు ఎవరు. ఎందుకు సమాజం మొత్తంగా ఇళ్ళు ఒకచోట ఉండవు.

సా.6.40

వీటికి సంబంధించి శ్రీ దాసరి నారాయణరావుగారు ఒక పద్యం వ్రాశారు, 'నీ తోక – రెడ్డి ' అని, 'నీ తోక రావు ' అని ఎందుకు అన్నారు...

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి ః రావు గారు, చౌదరి గారు, మీ పేర్ల చివర ఈ తోకలెందుకు, ఊరి బయట మన పాకలెందుకు ...

(సభ్యుల నవ్వులు)

శ్రీ పాలడుగు వెంకట్రావు ః మొత్తం మీద ఇలాంటి తోకలన్నింటికి సంబంధించి మన సమాజంలోనే ఒక కవి అన్న మాటలు ఇవి. నేను అందుకనే ఆయన కవి అని చెప్పాను. అందువలన మేము అడిగిన వాటికి సమాధానాలు లేవు. మీరు ఎందుకు రూ.50,000, రూ.70,000లతో ఇక్కడ ఉంటూ, పల్లెల్లో కూడా ఇళ్లు ఎందుకు కడుతున్నారో అర్థం కావడం లేదు. ఒక drastic step ను భారత జాతీయ కాంగ్రెస్ కానీ, మన రాజ్యాంగం కానీ, రాష్ట్రంలో ఉన్న పెద్దలు గానీ అందరం కలిసి ఒకచోట సమానంగా ఉండాలి. ఆ రోజున కరెంటు సౌకర్యాలు కానీ, మంచి నీరు మొదలైన సౌకర్యాలన్నీ అందరికీ సమకూరుతాయి. పిల్లలందరూ ఒక చోటే ఉండడానికి అవకాశం ఉంటుంది. అధ్యక్షా, నేను గత 50 సంవత్సరాల నుండి ఈ సమాజాన్ని పరిశీలిస్తున్నాను. దళితులకు, భూమి లేని పేదవారికి ఎంత

అన్యాయం జరుగుతోందో అందరికీ తెలిసిన విషయమే. ఆ దౌర్జన్యవాదాన్ని, ఆ నాడే కారల్ మార్క్స్‌గారు ఎప్పుడో అనుకున్నారు కానీ, వాటిని నేను ఇప్పుడే చూశాను. వాటికోసం ఎన్నో కష్టాలు వారందరూ పడవలసి వచ్చింది, కానీ నేనే సక్సెస్ అయ్యాను. దళితులకు సంబంధించి మంత్రిగారు సుమారు 30 వేల కోట్ల రూపాయల వరకూ నిధులను కేటాయించారు, వారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ, ఈ వచ్చే సాంఘిక అసమానతలను మనం ఏ విధంగా తీర్చిదిద్దుతాము. దీనికి సంబంధించి మీకు ఒక సంఘటన చెపుతాను.

పశ్చిమగోదావరి జిల్లాలోని కొవ్వూరు పట్టణంలో ఆ ఊరి ప్రెసిడెంటు ఇంటి దగ్గర సాయంత్రం పూట నుంచున్నాను. ఈ లోపు ఒక తల్లి, చెట్టు క్రింద బిడ్డకు స్నానం చేయిస్తూ, అతనికి సబ్బుతోముతోంది. ఇంత పేదరికంలో ఉన్న ఆ అమ్మాయి ఏ సబ్బుతో తోముతోంది, ఆ సబ్బు ఏమిటో చూద్దామని అక్కడకు వెళ్ళాను. అది బట్టలు ఉతికే రిన్ సబ్బు. ఒక కడవెడు నీళ్ళతో భర్త స్నానం చేస్తున్నాడు, పిల్లవాడికి కూడా స్నానం చేయిస్తోంది. మొత్తం కలిపి నాలుగు చెంబుల నీళ్లు. అప్పుడు నేను అనుకున్నాను, భారతదేశంలో తన బిడ్డకు కూడా గౌరవం ఉందనుకుని, సబ్బుతో మురికిపోతుందని అనుకుని, బట్టల సబ్బుతో అతని మురికిని పోగొట్టింది ఆ తల్లి. ఈ దేశాన్ని నేను ఏ రకంగా ముందుకు తీసుకువెళ్ళగలనా అని అనుకున్నాను? కానీ, చెట్టుక్రింద ఇళ్ళు లేని తల్లి ఆ బిడ్డకు బట్టలు ఉతికే సబ్బుతో స్నానం చేయిస్తే, ఇదా నా భారతదేశమా అనుకున్నాను.

అందుకే మీ అందరికీ మనవి చేసేదేమిటంటే, సభలో ఎంతమంది ఉన్నాము అనేది కాదు, ఇది అందరూ తెలుసుకోవలసిన అంశం. న్యాయంగా అందరూ ఉండి, విని తీరవలసిన సబ్జక్టు ఇది. దాని గురించి నేను ఎవరినీ ఏమీ కామెంట్ చేయడం లేదు...

ప్యానెల్ ఛైర్మన్ ః ఇంకా సభ్యులు , ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడాలి, లేటవుతోంది. త్వరగా కానివ్వండి, ...

శ్రీ పాలడుగు వెంకట్రావు ః అధ్యక్షా, గత 50 సంవత్సరాలుగా మేము అనుభవిస్తున్న బాధ ఏదైతే ఉందో, దానిని మీ ముందు కనీసం చెప్పుకోవడానికైనా అవకాశం వస్తుందని ఇప్పటివరకూ కూర్చున్నాను. ఇది నా వ్యక్తిగతమైనది కాదు. ఒక తండ్రి తన కొడుకుతో చెప్పాడు – "పోరాడగలిగితే కూలోడా, ఈరాజ్యమే నీది కూలోడా " అన్నారు. ఈ విషయం మా నాన్నగారు కూడా చెబుతూనే ఉంటారు. కానీ, నేను మిమ్మల్ని అడుగుతున్నాను, ఇందులో పోరాడగలిగే వారు ఎవరు? ఒకరు ఎం.ఎల్.సి అయ్యారు, ఒకరిని మున్సిపల్ ఛైర్మన్‌ను చేశారు. ఇందులో కేవలం పదవులకోసం పోరాటమే తప్ప ప్రయోజనం ఏమీ ఉండడం లేదు. గ్రామాలలో భూముల దగ్గర ఏం జరుగుతోంది? ఎన్ని లక్షల ఎకరాల భూమి ఎవరి

దగ్గరకు వెడుతోంది? ఏనాడైనా ఆ భూమి వారికి దక్కుతుందా, లేదా? ఎన్నాళ్ళకైతే మీరు ఈ సమాజంలో సాంఘికంగా ఉన్న అడ్డంకులు తొలగించగలమా తొలగించగలరు? ఈ సమాజాన్ని ఎప్పుడు ప్రకాశవంతంగా తీర్చిదిద్దుతారు? ఎవరికైనా అటువంటి ప్రయత్నం చేసే దమ్ము ఉందా, ఉంటే వచ్చి చేతులు కలపండి.

అసలు నక్సలైట్లు ఎందుకు పోరాడాలి? వారు ఎందుకు చనిపోవాలి? సమస్యలు ఏమిటి? నక్సలైట్ల దగ్గర ఎటువంటి సమస్యలు ఉన్నాయో, ఆ సమస్యలే మన కళ్ళ ముందు కూడా ఉన్నాయి. ఆ సమస్యలకు పరిష్కారం తీసుకురావలసిన పూచీ మన మీద ఉంది. ఆ నక్సలైట్లు, మన పోలీసులు చనిపోవడం పరిష్కారం కాదు. కానీ, ఈ సమాజంలో సాంఘికంగా మార్పు కోసం మన దగ్గర చేవ ఉండి, ధైర్యం ఉంటే, మన ఆస్థులు ఏమైనా పోతున్నాయా, లేక మన పెళ్ళాం మెడలో నగలు పోతున్నాయా, మన బిడ్డ ఎం.టెక్ చదువుతున్నాడా అనే ఆలోచన చెయ్యం. మనం ఈ సమాజాన్ని గురించి కనుక ఆలోచించగలిగితే మన దగ్గర ఖచ్చితమైనటువంటి నిర్ణయం ఉండాలి. అందులో మన కాంగ్రెస్ పార్టీని ఈ భూమిని రక్తంతో తడిపిన పార్టీ. ఈ రక్త తర్పణ జరిపిన పార్టీనే తిరిగి సమాజ ఉద్ధరణ చేయలేకపోతే మళ్ళీ తిరిగి నేను ఆ మాటలను అనలేను. ఆ మాలపల్లి మాలపల్లే, మాదిగ గూడెం – మాదిగ గూడెమే. ఒక గూడానికి, పల్లెకి తేడా ఏమిటి అని ఒక కవి నన్ను అడిగారు. నాకు ఇప్పటికీ అర్థం కాలేదు. ఆయన ఎందుకు అడిగారో ఇప్పటికీ నాకు అర్థం కాలేదు. అధ్యక్షా, నా ఉద్రేకానికి మీరు ఇచ్చే సమయం సరిపోదు...

శ్రీ నాగపురి రాజలింగం ః కానీ, మాకు ఓపిక లేదు...

శ్రీ పాలడుగు వెంకట్రావు ః మీకు ఓపిక లేదు, కానీ అక్కడ ప్రజలు ఏడుస్తూ పడుకుంటారు. కానీ, నా కళ్ళ ముందు జరుగుతున్న అన్యాయాలను...

శ్రీ జూపూడి ప్రభాకరరావు ః అధ్యక్షా, ఆయనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి...

శ్రీ పాలడుగు వెంకట్రావు ః అధ్యక్షా, రైతులు ఒక ఎకరం కోసం ఎన్ని బాధలు పడాలో, ఎంతమంది అధికారులకు దణ్ణాలు పెట్టాలో, అది న్యాయమా, అన్యాయమా అంటే... సభలో ఒకసారి శ్రీ బొత్సా సత్యనారాయణ గారితో ఒక విషయం అన్నాను ... బొత్సా నీ ప్రక్కన ఎవరికన్నా ఒక ఎకరం స్థలం ఉంటే, వాళ్ళ గుండె ఎంత బలంగా కొట్టుకుంటుందో ఆలోచించావా అడిగాను. పేదవాడి ప్రక్కన పేదవాడి పొలం ఉంటే, వాళ్లు నిద్రపోలేరు... రాత్రి పూట ఆ కుటుంబాల వారి కథ వినగలిగితే, ఎంతో బాధగా ఉంటుంది. అధ్యక్షా, నేను కాంగ్రెస్ పార్టీలో ఉంటున్నాను. కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు రావాలి. ఇది

చరిత్రలో నిలిచిపోతుంది. దీనికి సంబంధించి మంచి చరిత్ర కావాలే తప్ప, ఇటువంటి చరిత్ర నాకు అక్కరలేదు. ఈ డెమోక్రటిక్ సెటప్‌లో ఫలానా ముఖ్యమంత్రి, ఫలానా మంత్రులు అనే తప్ప ఖచ్చితంగా ఐదు వేల సంవత్సరాల నుండీ అణగారిపోయినటువంటి సాంఘిక అసమానతలు ఏవైతే ఉన్నాయో, వాటికి సంబంధించి పెద్దలు అనబడే వారు ఇవన్నీ తప్పు అని చెప్పడం లేదు.

కులవ్యవస్థ తప్పు అని ఆ నాడు మహాత్మాగాంధీ గారు చెప్పారు. ఆయన వంశం నుండి వచ్చిన వాడినే నేను. ఈ రోజు నా పెద్దలు ఎవరైతే ఉన్నారో, వారు కనీసం ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో అటువంటి కులవ్యవస్థ ఉండకూడదని చెబుతున్నారు. మనం అందరం కలిసికట్టుగా ఉంటేనే ఈ భారతదేశానికి గౌరవం ఉంటుందనే మాటను ఎవరూ అనడం లేదు. అందుకే నేను తమ ద్వారా మనవిచేసేదేమిటంటే, ఈ అంశాన్ని మనం సీరియస్‌గా తీసుకుందామా, లేకపోతే మంత్రులు అందరూ కలిసి కష్టపడి దళితులకు సంబంధించిన డబ్బుల గురించి సంతోషపడదామా అంటే, తమకు మనవి చేసేదేమిటంటే నేను విచారంతో ఉన్నాను.

*43-27.03.12/సా. 6.50*
*ఎమ్ఎల్/ విడికె*

(శ్రీ పాలడుగు వెంకట్రావు కం)

I bow my head to whom, to the tradition. ఏదో ఒకనాడు నేను చనిపోయే ముందు అది చూస్తాను అని అనుకోవడం లేదు. నెహ్రూగారు అనుకున్నారు, కానీ చూడకుండానే చనిపోయారు, ఇందిరాగాంధీగారు అనుకున్నారు. అసలు ఆనాడు వారు (శ్రీమతి ఇందిరా గాంధీ) తెచ్చిన రివల్యూషన్లు, ఈ నాడు శ్రీమతి సోనియా గాంధీగారు తెచ్చిన రివల్యూషన్లు మామూలువు కాదు. Food for work, Guarantee for work చిన్నవి కాదు. వీటిని పూర్తి చేసే దమ్ము ఎవరికి ఉంది అని అడుగుతున్నాను. శ్రీమతి సోనియాగాంధీగారు మన్మోహన్ సింగ్ గారిపై ఒత్తిడి చేసి లక్షల కోట్ల రూపాయలు అయినా సరే ఖర్చు పెట్టాలని చెప్పారు. అవి పూర్తి చేసే శక్తి మన ప్రభుత్వానికి ఉందా అంటే, నాకు నమ్మకము లేదు. భవిష్యత్తులో ఎప్పుడైనా కరువొద్దు, కాటక మొద్దు అనే పాట మాదిరిగా..... I feel shy to the society. ఈ సమాజంలో ఉన్నటువంటి పరిస్థితులను చూసి నేనేమీ గర్వ పడటంలేదు. కానీ కాంగ్రెసు వాదిగా పోరాటం చేస్తున్నాననే గర్వం తప్ప మరొకటిలేదని తలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ: అధ్యక్షా! గత రెండు రోజుల నుండి షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమ ఉప ప్రణాళిక చర్చలో గౌరవ ప్రతిపక్ష నాయకులు, సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు గారు, టి.ఆర్.ఎస్ నాయకులు శ్రీ నారదాసు లక్ష్మణ్‌రావు గారు, అలాగే కాంగ్రెసు పార్టీ తరపున ప్రభాకర్ గారు, బి.మోహన్ రెడ్డి గారు, సుధాకర్ బాబు గారు, కృష్ణారెడ్డి గారు, యాదవ రెడ్డి గారు, పాలడుగు వెంకట్రావు గారు, జూపూడి ప్రభాకర రావు గారు, సిపిఎం పార్టీ నుంచి చేరుపల్లి సీతారాములు గారు, జార్జ్ విక్టరు గారు వారి సూచనలను, అభిప్రాయాలను తెలియచేశారు. ప్రధానంగా ఈ నాడు జరిగిన చర్చలో సభ్యులు మాట్లాడిన అంశాలలో ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించిన ఆర్థిక సాంఘిక అసమానతలు, ఈ సమాజంలో వారిని అభ్యున్నత స్థితికి తీసుకు రావడానికి చేసే అలోచనలు, అర్థిక అసమానతలను పూడ్చే కార్యక్రమాలు. వారికి మౌలిక సదుపాయాలు కల్పించే కార్యక్రమాలు, వీటన్నిటి అమలుకు ఏదైతే ప్రామాణికంగా సూచించబడిందో, ఆ సూచనకు అణుగుణంగా, ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు కాలేదని, వేరియేషన్లు ఉన్న మాట వాస్తవమేనని ప్రభుత్వం అంగీకరించి, సభముందు ఉంచిన మాట వాస్తవం .

ఈ అన్ని కార్యక్రమాల మీద సవివరంగా ఒక చట్టబద్ధత తీసుకురావాలనే ఆలోచనను అనేక మంది సభ్యులు వెలిబుచ్చారు. ఇటువంటి పరిస్థితి ఇక ముందు కొన సాగకూడదనే ఆలోచనతో ఈ రోజు ఇంత వివరంగా చర్చను సభ్యులు చేపట్టినందుకు గౌరవ సభ్యులను అభినందిస్తున్నాను. ప్రభుత్వం ఏదైతె సూచనలను చేసిందో, ఆ సూచనలు తప్పకుండా పాటించడానికి ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారు వివరంగా, ఎస్.సి, ఎస్.సి సబ్‌ప్లాన్ విషయంలో పూర్తి స్థాయిలో బాధ్యత తీసుకొని నిధులను కేటాయించి ఖర్చు చేస్తాము. ఈ సమాజ అభివృద్ధికి, జాతి అభివృద్ధికి, కులాల అభివృద్ధికి సమానంగా పెద్ద పీట వేస్తామని, చట్ట సభలో చెప్పడంతో, ఈ నాడు కాంగ్రెసు ప్రభుత్వం ఒక మెట్టు పైకి ఎక్కిందని చెప్పవచ్చు. ఒక నాడు శ్రీమతి ఇందిరాగాంధీగారు 1976వ సంవత్సరంలో షెడ్యూల్డ్ తెగలకు, అలాగే 1979వ సంవత్సరంలో షెడ్యూల్డ్

7.00PM

తద్వారా మాకు వచ్చిన గణాంకాల ప్రకారం 1992-93 నుంచి మాత్రమే మా దగ్గర డాటా ఉంది. 1976 నుంచి ఎస్.టి. లకు సంబంధించి గాని, 1979లో ఎస్.సి. లకు సంబంధించిన ఉన్నా కూడా డాటా మాత్రము ప్రభుత్వం దగ్గర లేదు. 1992-93 డాటా గురించి ఆలోచన చేసినప్పుడు ఈ నాటి వరకు ప్రణాళికా బద్ధంగా ఉన్న వ్యత్యాసాన్ని రూ.11 వేల కోట్లుగా సభ ముందు ఉంచడం జరిగింది. 2005 లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2007-08 నుండి ఒక్కొక్కటిగా పెంచుకునే కార్యక్రమాన్ని చూసినట్లయితే, 2007-08 లో రూ.30,500 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే, ఆ సంవత్సరం రూ.27,170 కోట్ల రూపాయలను ఖర్చు చేసి దానిలో 14.1 శాతాన్ని ఎస్.సి. కులాలకు ఖర్చు చేశామనే విషయాన్ని సభ ముందు ఉంచాము. 2008-09 లో రూ.44,000 కోట్ల ప్రణాళికా బద్ధంగా బడ్జెట్‌లో కేటాయిస్తే, ఆ సంవత్సరం రూ.30,615 కోట్ల రూపాయలను ఖర్చు చేసి దానిలో 11.8 శాతాన్ని ఎస్.సి. కులాలకు సంబంధించినంత వరకు సబ్ ప్లాన్‌లో ఖర్చు చేశామనే విషయాన్ని చెబుతున్నాను. 2009-10 లో రూ.36,636 కోట్లను ప్రణాళికా బద్ధంగా బడ్జెట్‌లో కెటాయిస్తే, ఆ సంవత్సరం రూ.29,391 కోట్ల రూపాయలను ఖర్చు చేసి దానిలో 9.41 శాతాన్ని ఎస్.సి. సబ్ ప్లాన్‌లో ఖర్చు చేయడం జరిగింది. 2010-11లో రూ.36,727 కోట్లను ప్రణాళికా బద్ధంగా బడ్జెట్‌లో కేటాయిస్తే, ఆ సంవత్సరం రూ.32,248 కోట్ల రూపాయలను ఖర్చు చేసి దానిలో 11.6 శాతాన్ని ఎస్.సి. సబ్ ప్లాన్‌లో ఖర్చు చేయడం జరిగింది. 2011-12లో డిసెంబరు నాటికి మాకు ఉండే అంకెల ప్రకారం ఈ సంవత్సరం రూ.43,000కోట్లను ప్రణాళికా బద్ధంగా బడ్జెట్‌లో కెటాయిస్తే, ముగుస్తున్న ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి రూ.25,124 కోట్ల రూపాయలను ఖర్చు చేసి దానిలో 14.16 శాతాన్ని ఎస్.సి. సబ్ ప్లాన్‌లో ఖర్చు చేయడం జరితోంది. ఈ సబ్ ప్లాన్ యొక్క మ్యాన్‌డేటరీ నోడల్ ఏజెన్సీ యొక్క పర్యవేక్షణలో ఉండటం వల్ల కొంత వరకు పూరించగలిగామనే విషయాన్ని సభ ముందు ఉంచదలిచాము.

**(PANEL CHAIRMAN: SRI T.G.V. KRISHNA REDDY IS ON THE CHAIR) 07:07 P.M**

శ్రీ జూపూడి ప్రబాకర రావు ః అధ్యక్షా, మంత్రి గారు ఇందాక అడిగారు కాబట్టి, నేను గవర్నర్ ద్వారా నామినేట్ అయ్యాను. నేను ఇందాక ఇచ్చిన ఫాంప్లెట్‌లో జూపూడి ప్రభకర రావు, ఎం.ఎల్.సి. అని వ్రాసాను గాని పార్టీ వ్రాయలేదు. మా దగ్గర ఉన్నటువంటి లెక్కలు ప్రభుత్వం వారు ఇచ్చినటువంటివి. మంత్రి గారు ఏమి చెబుతున్నారో అర్థం కాలేదు. అంటే అది రూ.23 వేల కోట్లా? రూ.21 వేల కోట్లా? అవి 1992 నుంచి ఉన్న లెక్కలు అధ్యక్షా. ఈ రోజు వరకు డైవర్టు అయినవి ఎంత అని చెప్పట్లేదు. మొత్తము రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించింది ఎంత? ఖర్చు పెట్టేది ఎంత? దానిలో ఎంత శాతం వరకు ఖర్చు పెట్టారు. మీరు ఎందుకు దళితులకి ఖర్చు చేయలేక పోతున్నారు. దానికి సమాధానము రావాలి కదా అధ్యక్షా. దానికి సమాధానము లేకుండా ఇదంతా చెబితే ఏమి లాభము?

**(MR. CHAIRMAN IS ON THE CHAIR) 07:09 P.M**

శ్రీ పితాని సత్యనారాయణ ః అధ్యక్షా, వారు అడిగిన దానికి ప్రభుత్వం తరపున నేను సిద్ధంగా ఉన్నాను. ఖర్చు చేయలేక పోవడానికి కూడా కారణం చెబుతాను. ఏదైతే ప్రణాళికా సంఘం గైడ్ లైన్స్ ఇచ్చిందో దాని ప్రకారం ఎస్.సి. లకు మరియు ఎస్.టి. లకు సంబంధించినంత వరకు ప్రధానంగా వారు బాగస్వాములు కావాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఒక హెడ్ ఆఫ్ ఎకౌంట్ పెట్టడం జరిగింది. ఎస్.సి. లకు 789 అనే హెడ్ ఆఫ్ ఎకౌంట్ ద్వారా ఎక్స్‌పెండీచర్స్‌ని మన ప్రభుత్వం వారి ఖాతాలో వ్రాయడానికి చేపట్టాము. ఎస్.టీ. లకు 697 అనే హెడ్ ఆఫ్ ఎకౌంట్ ద్వారా ఎక్స్‌పెండీచర్స్‌ని నమోదు చేసే కార్యక్రమంగా చేశాము. కారణం ఏమిటంటే కొన్ని పద్దుల్లో ఎస్.సి. లకు సంబంధించినంత వరకు క్లారిటీ ఆఫ్ ఎకౌంట్ లేకపోతే, ఫలానా డబ్బుని ఖర్చు చేస్తున్నామని చెప్పకపోతే, ఆ హెడ్ ఆఫ్ ఎకౌంట్స్‌లో వ్రాయడానికి వీలు లేని పరిస్థితుల్లో, డబ్బు ఖర్చు కాకపోవడం వల్ల కొంత మళ్లింపులని చేయడం వల్ల ఈ శాతాల వ్యత్యాసమని ప్రధాన భూమిక అని చెప్పదలచుకున్నాను. ఈ యొక్క వ్యత్యాసం వల్లనే షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు సంబంధించినంత వరకు సబ్ ప్లాన్, ఉప సంఘాన్ని, నోడల్ ఏజెన్సీని పెట్టడం వల్ల, ఈ నోడల్ ఏజెన్సీల్లో ప్రధానంగా ఎం.ఎల్.సి.లు ఎం.ఎల్.ఏ.లు ఉన్నారు, 48 శాఖల యొక్క అధికారులు ఉండి కూడా ప్రజాప్రతినిధులు ఉన్నారు, అధికారులు ఉన్నారు, నేను మంత్రి అయిన తరువాత మూడు పర్యాయాలు ఒక రెవ్యూ చేసినా కూడా ఈ కార్యక్రమంలో సత్ఫలితాలు రాలేదు. ఆ విషయాన్ని కూడా ముఖ్య మంత్రి గారు చెప్పడం జరిగింది. ఫైనాన్స్ డిపార్ట్‌మెంటులో కూడా ఒక మీటింగ్ పెట్టారు, మీటింగ్‌లో కూడా నేను చెప్పాను. ఈ యొక్క సంఘానికి ఛైర్మన్‌గా ఉండి, ఎక్స్‌పెండీచర్స్‌ని సరైన రీతిలో ఖర్చు చేయలేక పోతున్నాము, ఈ సమాజానికి న్యాయం చేయలేక పోతున్నామనేది చెప్పాను. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఒక హెడ్ ఆఫ్ ఎకౌంటులో ఈ ఎక్స్‌పెండిచర్‌ని నమోదు చేసే ఒక ప్రక్రియని, ఒక ట్రాన్స్‌ఫరెంటుని తీసుకురావాలని, ట్రాన్స్‌ఫరెన్సీ ద్వారా ప్రజలకు జవాబుదారి తనాన్ని తీసుకురావాలనే తపనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాము. ముఖ్యమంత్రి గారికి గైడ్ చేశాము. ఇందాక పెద్దలు పాలడుగు వెంకట రావు గారు సిగ్గు చేటు అని మాట్లాడారు, సిగ్గుతో తల వంచుకుంటున్నానని మాట్లాడారు. అలాగే గౌరవ సభ్యులు జార్జీ విక్టర్ గారు కూడా పూర్వం మా తల్లి, మా తండ్రి అని మాట్లాడారు. మార్పు వచ్చిన మాట వాస్తవమే కాని, అనుకున్నంతగా రాలేదనే విషయం ఈరోజు సమాజంలో మనము ఒప్పుకోవాలి. పాలడుగు వెంకటరావు విషయంలో వ్యతిరేకిస్తున్నాను.

సామాజిక స్పృహ రాలేదనేది నేను ఒప్పుకుంటున్నాను. సమాజంలో నైతికంగా మార్పు రావాలంటే రాదు. ఆర్థికంగా బలపడినప్పుడే అసమర్థులు పోతారని నమ్మిన వాడిని నేను.

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, శ్రీలంకలో ఇన్ని లక్షల మంది ఎందుకు చనిపోవాల్సి వచ్చిందంటే సాంఘిక అసమానతలు, రాజకీయ అసమానతలు. కారణం ఏమిటంటే, బౌద్దులు, హిందువులు ఉండడం వల్ల మతాల మధ్య ఘర్షణ. బ్రహ్మాండమైనటువంటి రాజ్యాన్ని యుగోస్లావియా సృష్టిస్తే, రెండు కులాల మధ్య తగాదాతో ప్రెసిడెంట్ మిలాయక్‌ను తీసుకువెళ్లి డైరెక్ట్ కోర్టులో పెడితే అక్కడే చనిపోయాడు. అంటే, సాంఘిక అసమానతలు ఎంత ప్రమాదకరమైనవో తమరికి మనవి చేస్తున్నాను.

7.10 pm.

శ్రీ పితాని సత్యనారాయణ : నేను కాదనడం లేదు. ఆర్థికంగా వెసులుబాటు వస్తే తప్ప ఇండి విడ్యువాలిటీ రాదని నమ్మే వ్యక్తిని నేను. ఆర్థికంగా వెసులుబాటు వస్తే, సంపద వస్తే సమాజంలో స్పృహ మారిన కార్యక్రమాలను నేను చూశాను. ఇవన్నీ కూడా డిబేటబుల్ సబ్జెక్ట్స్ . మనందరి ఆలోచన ఒకటే. షెడ్యూల్ కులాలకు సంబంధించి ఏదైతే socially, economically backwardness ఉందో అది తొలగించి వారిని uplifit చేయాలనే ప్రధానాంశంగా చర్చిస్తున్నాం . ఈ కార్యక్రమాలలో అందరూ పాలు పంచుకున్న మాట వాస్తవం . ఈ సమాజంలో వున్న వ్యత్యాసాలను సరిజేయడానికి మనమందరమూ కలిసికట్టుగా పని చేయాలని, అన్ని పార్టీలలో వుండే ప్రజాప్రతినిధులు, సమాజంలో వుండే యన్‌జీఓలు, ఈ సామాజిక స్పృహ తీసుకరావాలనే లక్ష్యంగా ప్రయత్నం చేయడం జరిగిందని చెప్పదలుచుకున్నాం . ఇంతకు ముందు ప్రభాకర్‌గారు మాట్లాడుతూ కొన్ని విషయాలపై క్లారిటీ అడిగారు. 2010-11 నాటికి నేను ఇచ్చిన డేటా 11451. ఈ సంవత్సరానికి సంబంధించి we can not arrive a figure now. By the end of the year, we will arrive at the total figure.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి: ప్రభాకర్ గారు అడిగింది అది కాదు. Let me put it in a straight way. వాళ్లు అడిగిందేమంటే unspent amount or diverted amount గురించి .

శ్రీ పితాని సత్యనారాయణ: I will come to that. This is one of the debatable subjects today. SCSP, TSP కి సంబంధించినంత వరకు ఏదైతే రూ.11వేల కోట్లని అనుకున్నామో అది not divertable, not lapsable … this is one word used by the Planning Commission.

Sri T.G.V.Krishna Reddy: That is from 2006. What is before the year 2006? ప్రణాళికా సంఘం ఏమి చెప్పింది .. 2006 నుంచి అది మురిగిపోయేది లేదు, అది డైవర్ట్ అయ్యేది లేదు.

శ్రీ పితాని సత్యనారాయణః 2007 నుంచి మాత్రమే ఈ బాడీస్ రావడం జరిగింది. ఎపెక్స్ బాడీ గానీ, హైలెవల్ కమిటీ గానీ, నోడల్ ఏజన్సీ గానీ, డిస్ట్రిక్ట్ లెవెల్ బాడీ గానీ .. but I have given the figures from 1992 to 2010-11. This is the figure that we have arrived.

గౌరవ సభ్యులు ప్రభాకర్‌గారు మాట్లాడుతున్నపుడు హాస్టల్స్‌కు సంబంధించి మెస్ ఛార్జీలు అనుకున్న రీతిలో పెరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 2004-05 తర్వాత ఆనాటి వరకు వుండే రూ.270 లను రూ.330లు చేశాం . తర్వాత రూ.330 నుంచి రూ.412లు చేశాం . 2008లో రూ. 330 నుంచి రూ.412లు, తదుపరి రూ.412ల నుంచి రూ.5365లు చేయగలిగాం . నిన్న ఇంకొ విషయాన్ని ప్రభాకర్‌గారు లేవనెత్తారు. హాస్టల్ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయింది, కావాలని రూ.30కోట్లు సేవ్ చేయాలనే ఆలోచనతో యస్సీ విద్యార్థులను హాస్టల్ నుంచి తగ్గించారని ఆయన అన్నారు. ఇది యథార్థం కాదనే విషయాన్ని నేను సభ ముందు ఉంచదలుచుకున్నాను. 2004-05లో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 2005-06 లో వుండే మా హాస్టల్ విద్యార్థుల సంఖ్య 247228 మంది . 2006-07లో 249792 మంది విద్యార్థులున్నారు . 2007-08లో 248024 మంది విద్యార్థులు, 2008-09లో 245274 మంది విద్యార్థులు, 2009-10లో 248324 మంది విద్యార్థులు, 2010-11 లో 226652 మంది విద్యార్థులు, 2011-12లో 196798 మంది హాస్టల్ విద్యార్థులున్నారు. నేను మంత్రి అయింది 2010, డిసెంబర్‌లో.

SRI JUPUDI PRABHAKAR RAO: Now, you are Minister. You are answerable. మీరు మంత్రి కాకముందు ఏమి జరిగిందో మీకు సంబంధం లేకపోవచ్చు. Now, you are answerable.

SRI PITANI SATYANARAYANA: I am not deviating. I am confining to the government policy. I am totally transparent. Whatever the government has done, I am telling that. Let me clarify the government policy. Let me clarify what the government has done. నేను 2010-11 లో ఈ శాఖామంత్రి అయ్యాను. Let me tell the truths of the society, truths of the realities. I have to tell them in the Council. 2010 తర్వాత ఈ సాంఘిక సంక్షేమ హాస్టల్స్ అంటే బోగస్ హాస్టల్స్ అని, బోగస్ అటెండెన్స్ అని, సమాజంలో గౌరవం లేని వ్యవస్థ అంటుంటే మంత్రిగా నాకు సిగ్గేసింది. Then I have asked all my Heads of departments to come together, work together, మనం పని చేస్తున్న వ్యవస్థకు మంచి పేరు తీసుకరావాలని , ఈ వ్యవస్థలో మంచి అలవాట్లు తీసుకురావాలని, ఈ వ్యవస్థలో మంచి మార్పులు తీసుకురావాలనే ఆలోచనతో మా హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్‌తో .. ప్రిన్సిపల్ సెక్రటరీ, కమీషనర్, అన్ని జిల్లాల జాయింట్ డైరెక్టర్స్, అన్ని జిల్లాల సంక్షేమాధికారులు, అందరమూ కలిసి we have sit together and we have

taken oath of it. దీంట్లో క్వాలిటీ పెంచాలి, శాఖలో ఈ వ్యవస్థపై గౌరవం పెంచాలనే ఆలోచనతో ప్రయత్నం చేయాలి, అందరి ఆమోద ముద్రతో, సహకారంతో చేసిన ప్రయత్నం వల్ల సత్ఫలితాలు వస్తాయనే నమ్మకంతో పని చేస్తున్నామని మంత్రిగా గర్వంగా చెబుతున్నాను. 2010-11 లో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా బోగస్ అటెండెన్స్ ఎక్కడైనా వుంటే we will take severe action on it, we will take stringent action against any one, we can not tolerate any one అని చెప్పిన తర్వాత, అధికారులకు ప్రత్యేకంగా voluntary disclosure కూడా ఇచ్చాం . ఐ.టి. బేస్‌తో టోటల్ అటెండెన్స్ తీసుకున్నాం .

రా. 7.20

ఉదాహరణకు, ఎవరైనా అటెండన్స్ విషయంలో తప్పు చేస్తే సెల్‌ఫోన్ అటెండెన్స్ యిస్తామని పెట్టాము. సెల్ ఫోన్ అటెండెన్స్‌లో ఈ రోజు వంద మంది వచ్చారంటే, we are not differing it. ఆ వంద మందిలో సాంపిల్‌కు పది శాతాన్ని తీసుకుని ఆ సెల్‌లో మళ్లీ వారియొక్క ఫొటో ఐడెంటిటీని బ్యాక్ చేయమని ఆ కంప్యూటర్‌ని ఆధునీకరణ చేశాము. అది ఈ నాడు ఆ సంఖ్య తగ్గడానికి ప్రధాన కారణం అయింది. It is a bogus attendance going on in the department. I am trying to rectify it totally. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు లేక హాస్టళ్లలో ఉండే ఏ వర్గానికి సంబంధించిన ఒక్క విద్యార్థి కూడా అసౌకర్యానికి గురి కావడం లేదనే విషయాన్ని సభాముఖంగా నేను హామీ యివ్వదలచుకున్నాను. అంతేగాని బోగస్ అటెండెన్సును మేము సపోర్ట్ చేయడానికి సిద్ధంగా లేము. ఈ వ్యవస్థలో మంచి పేరు మరియు మార్పు తీసుకురావడానికి ప్రయత్నం జరిగితే we are not eliminating the Scheduled Castes and I can assure you on the Floor of this august House.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, బడ్జెటు పేపర్‌లో రూ. 30 కోట్లు మిగల్చడం కోసం 36,000 మంది విద్యార్థులను 2,48,000 నుంచి 1,96,000 లకు ప్రభుత్వం అటెండన్సు ద్వారా తగ్గిస్తే ఒక సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగా మీరు ఎంతమందిని సస్పెండ్ చేశారు? ప్రిన్సిపల్ సెక్రటరీతో సహా ఎంతమంది వార్డెన్‌లను, డిడిలను ఇళ్లకు పంపించారు? 36,000 మంది దళిత విద్యార్థులు ఇంట్లో అన్నం లేక చదువుకోవడానికి హాస్టళ్లకు వస్తే మీరు టెలిఫోన్ల ద్వారా వీడియో కాన్ఫరెన్సులను నిర్వహించి 36,000 మంది దళిత విద్యార్థులను ఇంటికి పంపడాన్ని ఈ రోజు సమర్థించుకుంటారా? ఇదేనా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం? ఇదేనా కాంగ్రెసు ప్రభుత్వం చెబుతున్నది? ఇదేనా సభ్యులు శ్రీ పాలడుగు వెంకట్రావు గారు అడిగిన బ్లడ్‌షెడ్ అయినటువంటి ఈ నేల?

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చాలా కృషి చేస్తున్నారు. వారి సభలో చెబుతున్న జవాబు వింటుంటే ఏమీ తప్పు జరగలేదనే కంక్లూజన్‌కి వస్తున్నాము. నా ఊరు నవాబ్‌పేట

హెడ్‌క్వార్టర్స్, యిక్కడకి ఒక గంట ప్రయాణం మాత్రమే. అక్కడ ఉన్న ప్రభుత్వ హాస్టల్ కండిషన్‌ను ఎప్పుడు అవకాశం వస్తే అపుడు మనం వెళ్లి చూద్దాం. నేను మంత్రిగారి కృషిని తక్కువ చేసి మాట్లాడడం లేదు. మీరు కృషి చేస్తుండవచ్చు. కానీ, ప్రభుత్వ హాస్టళ్ల యొక్క ఎగ్జిస్టింగ్ కండిషన్ చూస్తే మనకు అసలు నిద్ర కూడా రాదు. చాలా ఘోరంగా ఉంది.

శ్రీ పితాని సత్యనారాయణ : శ్రీ కొంపల్లి యాదవరెడ్డిగారూ, I am not confront with the infrastructure. హాస్టళ్ల కండిషన్ బాగుందని నేను చెప్పలేదు. I am coming to that also. I have given clarification. I am not deviating from the issue. I have given the same figures. ఈ రోజు కూడా మా అధికారులతో మీటింగ్ పెడతాను. ఈ రోజు సభా సంఘాన్ని వేయండి. I am also responsible for that. నేను మా అధికారులను మీ ఎదురుగా పెడతాము. ఎటువంటి ఫోర్స్ చేసి విద్యార్థులను హాస్టళ్లనుండి బయటకు పంపించామని చెబితే I will resign from the post. ఎందుకంటే ఇటువంటి ప్రయత్నం మేము చేయలేదని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. కారణం ఏమంటే వాలంటరీ డిస్క్లోజర్ అయిన తర్వాత మా దగ్గర కంప్యూటర్‌లో డేటా ఉంటుంది. ఏరోజుకు ఎంత తగ్గించారో, వాలంటరీ డిస్క్లోజర్ యిచ్చిన తర్వాత వారం, పదిరోజులలో ఎంత అటెండెన్సు తగ్గిందో మీరు చెప్పమంటే 22,000 తగ్గిందని చెప్పగలను. If we give a bogus attendance, any vigilance Monitory Committee found it then the Official concerned will be suspended. They themselves have voluntarily disclosed. అంతే తప్ప మా ప్రిన్సిపల్ సెక్రటరీ గానీ, మా కమీషనర్ గానీ మంత్రిగా ఉండే మేము చండశాసనులుగా లేము. we are totally committed for the welfare of the downtrodden. పేద విద్యార్థులు ఎవరైతే ఉన్నారో, ఆ విద్యార్థులకు పౌష్టికాహారం పెట్టాలనే ఆలోచనతో నేను రిఫార్మ్స్ తెచ్చాను. కారణం ఏమిటంటే ఏ నాటి నుంచో ఆ డిమాండు ఉంది. బిలో పావర్టీ లైను క్రింద పేద కుటుంబాలకు బియ్యం, గోదుమ, ఆయిల్, పప్పుదినుసులు, పంచదార యిస్తున్నారో, పేద విద్యార్థులకు కూడా ముఖ్యమంత్రిగారితో బియ్యం, గోదుమ, ఆయిల్, పప్పుదినుసులు,పంచదార సబ్సిడీలపై యిప్పించే ఘనత మాది. We have reduced the expenditure. We have given quality food to the students. హాస్టల్స్‌లో ఉన్న విద్యార్థులు గానీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు సంబంధించిగానీ మా ఒక్క శాఖ మాత్రమే కాదు, గిరిజన సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగతుల శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలోకి వచ్చే విద్యార్థులకు not only Social Welfare Department, but also Tribal Welfare, B.C. Welfare and for minority students, we have taken a policy in the Civil Supplies Department. సివిల్ సప్లై శాఖ ద్వారా సప్లై చేశాము. గతంలో ఒక జిల్లాలో రూ. 100 లు, మరో జిల్లాలో రూ. 120 లు, మరో జిల్లాలో రూ. 140 లు ధరల్లో ఈ రకమైన వ్యత్యాసాలు లేకుండా ఈ రోజు రాష్ట్రమంతా ఒక ధరనే only one price in the entire State the product is issued by the Civil Supplies Department. But, not by me. We have given to the third party. నేడు మా డిపార్టుమెంటు ప్రొక్యూర్ చేయడం లేదు. కేవలం

కూరగాయలు, గుడ్లు, పాలు ఇటువంటి అత్యవసర పరిస్థితుల్లో చేసుకునే కార్యక్రమం ఈ ప్రభుత్వం తీసుకువచ్చింది.

పేద విద్యార్థులకు సంబంధించిన నిధులను డెవర్ట్ చేసి వెనుకకు తీసుకురావడం లేదు. విద్యార్థులకు సంబంధించిన మెస్ ఛార్జీలకోసం యిచ్చిన నిధులలో, ఏ ఒక్క విద్యార్థికి సంబంధించిన డబ్బును ఆదా చేసి తిరిగి మా సంక్షేమ శాఖ ఖాతాలోకి జమ చేయడం లేదు. వారికి సంబంధించినంతవరకూ వారికి యింకా పౌష్టికాహారం యిచ్చే కార్యక్రమాన్ని మేము చేపడుతున్నాము.

అదే కాకుండా మధ్యాహ్న భోజన పథకం విషయంలో విద్యార్థులు పాఠశాలనుంచి హాస్టల్‌కు మధ్యాహ్న భోజనం కోసం రావడం వల్ల ట్రావెలింగ్ తగ్గించడం కూడా చేస్తున్నాము. దీనిపై కూడా మా శాఖపై విమర్శలు ఉన్నాయి. మధ్యాహ్న భోజనం మీరు పెట్టడంలేదు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన హాస్టల్స్ ఒక చోట ఉంటుంది, స్కూలు ఒక చోట ఉంటుందనే విమర్శ ఉంది. It is a mandatory on the part of the Government also. మధ్యాహ్న భోజన పథకం మేము చేస్తున్నాం కనుక దానికి సంబంధించిన సేవింగ్స్ కూడా విద్యార్థులకు యిచ్చే పౌష్టికాహారంకోసం ఖర్చు చేయడం అనే కార్యక్రమం కూడా మా శాఖ ద్వారా జరుగుతుంది. This is a total transparent and you can go and verify also. ఇటువంటి కార్యక్రమాలు కూడా చేయగలిగామనే విషయాన్ని కూడా తమరి ద్వారా సభ ముందుంచుతున్నాను.

ప్రతిపక్ష నాయకులు శ్రీ దాడి వీరభద్రరావు గారు బుక్ బ్యాంక్ గురించి మాట్లాడారు. బుక్ బ్యాంక్ అనేది నేటివరకూ మెడికల్ విద్యార్థులకు మాత్రమే కొనసాగిస్తున్నాము. అది ఆగిపోయిందని ప్రతిపక్ష నాయకులు శ్రీ దాడి వీరభద్రరావు గారు చెప్పిన విషయాన్ని సభ ముందుంచుతున్నాను. ఇది కొనసాగిస్తున్నామన్న విషయాన్ని సభ ముందుంచుతున్నాను. శ్రీ దాడి వీరభద్రరావు గారు బ్యాంకుల అప్పుల గురించి కూడా మాట్లాడారు. బ్యాంకులు ఎస్.సి. లకు సంబంధించినంత వరకూ సెక్యూరిటీ లేని అప్పులు యివ్వమని అడిగినప్పుడు వారు యివ్వడం లేదనే మాట వాస్తవం, కొంత లాప్స్ ఉన్న మాట వాస్తవం. దానిపై మా డిపార్టుమెంటులన్నీ కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నా, లోనింగ్ విషయంలో ఎస్.సి.లకు సంబంధించిన సెల్ఫ్ ఎంప్లాయిమెంటు పథకంలో గానీ యితర సౌకర్యాలలో యిబ్బందుల గురించి యింకా వేగవంతమైన పర్యవేక్షణ చేస్తామని సభాముఖంగా హామీ యిస్తున్నాను. దీనికి సంబంధించినంతవరకూ వాటిని రెక్టిఫై చేసే కార్యక్రమాలను కూడా మా శాఖా పరంగా చేస్తామనే విషయాన్ని కూడా చెబుతున్నాను.

తదుపరి, ఈ డిస్ట్రిక్ట్ లెవల్ కమిటీలు కూడా పనిచేయడం లేదనే విషయాన్ని సభ్యులు చెప్పారు. అది కూడా మేము వెరిఫై చేశాము. ఏదైతే పాత కమిటీలు ఉన్నాయో వాటిని రీకాన్‌స్టిట్యూట్ చేయడానికి ఒక డైరక్షన్ కూడా యిచ్చాము. అది గవర్నమెంటు సర్క్యులేషన్ లో ఉంది. అది వచ్చిన వెంటనే ఏవైతే బాడీస్ సరిగా పనిచేయడం లేదని అంటున్నారో వాటిని తప్పకుండా రీకాన్‌స్టిట్యూట్ చేయడానికి డిస్ట్రిక్ట్ లెవల్ లోనూ, మండల్ లెవల్ లోనూ కూడా తగిన చర్యలు తీసుకుంటాము. జిల్లాల్లో పర్యవేక్షణ సరిగా జరగడం లేదనే విషయాన్ని సభ్యులు శ్రీ కచ్చా జార్జ్ విక్టర్ చెప్పారు. అది వాస్తవం.

రా. 7.30

ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా అన్ని శాఖలూ కూడా ఎస్.సి.లకు గానీ ఎస్.టి.లకు గానీ సంబంధించినంతవరకూ జిల్లాస్థాయిలోనూ మరియు మండల స్థాయిలోనూ సంస్కరణలు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నాము. We have taken a step on this.

ఎస్.సి.లకి సంబంధించిన బరియల్ గ్రౌండ్స్ గురించి గౌరవ సభ్యులు అడిగారు. The Government will take an action on this. సబ్ ప్లానుకు సంబంధించిన యాక్షన్స్ ను భవిష్యత్తులో తగిన చర్యలు తీసుకుంటాము. కాబినెట్ సబ్ కమిటీ కూడా ఈ రోజు అనౌన్స్ చేయడం జరిగింది. శాసన పరిషత్తు సభ్యుల యొక్క సూచనలు ఏవైతే వచ్చాయో తప్పకుండా వాటన్నింటినీ కేబినెట్ సబ్ కమిటీ ముందుంచుతాను. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి మరియు గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి సమాజం ఏమి ఆశిస్తుందో, ఎక్కడైతే సమాజం యొక్క ఆలోచనలతో అవసరాలు తీర్చాలో లాంటివన్నీ చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకరరావు కూడా కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. మౌలిక సదుపాయాలు గురించి గానీ, ఎడ్యుకేషన్ శాఖకు సంబంధించి గానీ, కోచింగ్ సెంటర్లు గురించి గానీ, అంబేద్కర్ భవనాలు గురించి మొదలగు విషయాలన్నీ కేబినెట్ సబ్ కమిటీ ముందుంచి, షెడ్యూలు కులాలు, తెగలకు సంబంధించిన మౌలిక సదుపాయాలతోపాటు వారి జీవన అభ్యున్నతికి ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయంతో తప్పకుండా వారిలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందనే విషయాలను కూడా చెప్పదలచుకున్నాను.

సభ్యులు శ్రీ జార్జి విక్టర్ ఎన్.ఆర్.ఇ.జి. పథకం గురించి మాట్లాడారు. ఆ పథకంలో ఏమైతే లాప్సెస్ ఉన్నాయో డిపార్టుమెంటుకు సంబంధించినంత వరకూ ఎక్కడైనా తప్పులు జరిగి ఉంటే వాటిని తప్పకుండా పరిశీలించి, వారికి డిపార్టుమెంటల్‌గా కూడా గైడ్ చేస్తామని చెబుతున్నాను.

షెడ్యూలు కులాలకు, షెడ్యూలు తెగలకు సంబంధించినంత వరకూ ఈ రాష్ట్ర కాంగ్రెసు ప్రభుత్వం మండలానికొక గ్రామం సి.సి. రోడ్డులతో పాటు డ్రైనేజి సౌకర్యాలు కూడా ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఎస్.సి., ఎస్.టి. కి చెందిన రైతుల వ్యవసాయానికి సంబంధించినంత వరకూ ఇందిర జల ప్రభ అనే కార్యక్రమం ద్వారా కూడా వారి అభ్యున్నతికోసం ఈ రాష్ట్రంలోని కాంగ్రెసు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది, వారిలో జీవన మార్పులు తీసుకురావడానికి కూడా ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది.

శ్రీ భోపాల్ డిక్లరేషన్ గురించి సభ్యులు శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. Definitely, this issue will also be taken up in the Cabinet Sub Committee. షెడ్యూలు కులాలకు సంబంధించినంతవరకూ మార్పు దిశగా ఏవైతే సభ్యులిచ్చిన ఆలోచనలు, సూచనలున్నాయో వారి జీవన శైలిని మార్చడానికి వాటన్నింటినీ కేబినెట్ సబ్ కమిటీ దృష్టికి తీసుకువెళాతానని చెబుతున్నాను. ఈనాడు ముఖ్యమంత్రిగారు సభ ముందు ఉంచిన విషయాలు తప్పకుండా కేబినెట్ సబ్ కమిటీ దృష్టి కి తీసుకువెళతాను. అవసరమయితే ఈ నోడల్ ఏజెన్సీకి కొన్ని అధికారాలు యిచ్చి దానికి సంబంధించిన అమలులో గానీ, మార్పులలో కానీ శాఖాపరమైన నిర్ణయాలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుంది. ఏదయితే ఆర్థిక శాఖ, లేబర్ శాఖకు సంబంధించినంతవరకూ చట్టపరమైన ఫ్రేమ్ వర్క్‌ను చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రిగారు ఈ రోజు సభలో చెప్పిన కార్యక్రమం ద్వారా తప్పకుండా మాప్రభుత్వం షెడ్యూలుకులాలకు, తెగలకు సంబంధించిన సబ్ ప్లాన్‌కు సంబంధించినంతవరకూ భవిష్యత్తులో జరగవలసిన కార్యక్రమాలను ఒక ప్రణాళికా బద్ధంగా, కమిటెడ్‌గా చేస్తామని సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి: అధ్యక్షా, నోడల్ ఏజెన్సీకి చట్టబద్ధమైనటువంటి అధికారాలను అప్పజెప్పడం గురించి జస్టిస్ రామస్వామి గారు చిత్తు ముసాయిదా అని ఒకటి వ్రాశారు. దాని గురించి మంత్రిగారు క్లారిఫికేషన్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే, ఆ ముసాయిదాను మోడల్‌గా తీసుకుని మనం ఏ విధంగా చట్టం తయారుచేస్తే నోడల్ ఏజెన్సీకి అధికారాలు తీసుకువచ్చి ఈ ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌లో ఉన్నటువంటి నిధులను డైవర్ట్ చేయకుండా లేదా లాప్సెస్ కాకుండా చేయడానికి ఏ విధంగా చేయగలుగుతాము ?

రెండవది, డేటాబేస్. ఎస్.సి., ఎస్.టి.లలో అసలు చదువుకున్న పిల్లలు ఎంతమంది, నిరుద్యోగులు ఎంతమంది, ఉద్యోగులు ఎంతమంది, తాతా, తండ్రి, మనవడు, మునిమనవడు దగ్గర నుంచి ఉద్యోగాలు పొందిన వారు ఎంతమందనే విషయాలపై ఒక డేటా బేస్ కూడా తయారు చేయమని కోరాము. ఒక ఏకగ్రీవ తీర్మానం మన సభ ద్వారా ఎవరైతే ద్వారా ఒకసారి రిజర్వేషన్ల ద్వారా గవర్నమెంటు ఉద్యోగం పొందారో వారిని క్రిమీ లేయర్‌నుంచి తీసివేసి దానికి ఒక తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టమని క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, మంత్రిగారు మేము కొంత అమౌంట్ ఖర్చు పెట్టలేకపోయామని మాత్రమే చెబుతున్నారు గానీ ఎంత మొత్తం మీరు డైవర్ట్ చేశారు ? నేను గవర్నమెంటు యిచ్చిన లెక్కలనే చెప్పడం జరిగింది. దాదాపు రూ. 23,000 కోట్లు డైవర్టు అయినట్లు లెక్కలు చెబుతున్నాయి. మీరు డైవర్ట చేసిన విషయం చెప్పకుండా మేము ఖర్చు పెట్టలేకపోయామంటున్నారు. ఈ డైవర్ట్ అయిన మొత్తాన్ని ముఖ్యమంత్రిగారు ఆ సభలో ప్రకటించారు. మేము మళ్లీ మంత్రుల కమిటీ ద్వారా రీఅప్రాప్రియేట్ చేయడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. అది యింకా అనౌన్స్ చేయాలనుకుంటాను. ఒక వేళ యిది చేయలేకపోతే యిది తక్కువ అమౌంట్ కాదు. This is a huge amount as far as the weaker sections of the society are concerned. దీనిపై ఒక సభా సంఘాన్ని గానీ లేదా సి.బి.ఐ. ఎంక్వైరీ గానీ వేయడానికి సిద్ధంగా ఉన్నారా ?

రెండవది, హాస్టళ్లలో ఉన్న 36,000 మందిని ఒక తప్పుడు అటెండెన్సు ద్వారా మీరు తీసివేసి రూ. 30 కోట్లు మిగిలించామని ప్రత్యక్షంగా బడ్జెటు పేపర్‌లోనే చెబుతున్నారు. మంత్రిగారు వారు వచ్చిన తరువాత చేసిన రిఫార్మ్స్‌లో ఇదొక భాగమని ఒప్పుకుంటున్నారు. మధ్యాహ్న భోజనం మీరు పెట్టడం, న్యూట్రిషస్ ఫుడ్‌ను పిల్లలకివ్వడం మేము కాదనడం లేదు. మీరు చూపిస్తున్న ప్రేమకు నిజంగా ధన్యవాదాలు. పిల్లలందరూ పౌష్టికాహారంతో బాగా చదువుకుని విజ్ఞానవంతులవుతారు. కానీ అంతకు ముందున్నటువంటి అటెండెన్సులో ఉన్న ఈ 36,000 మందిని మళ్లీ బడికి తీసుకువచ్చి వాళ్లకి విద్యనివ్వగలరా? అసలు 36000 మంది లేకుండానే ఇంతకాలం ఇదంతా కొంతమంది తినేసినట్లయితే, మీకు తప్పుడు లెక్కలు చూపించినట్లయితే మీరు తీసుకున్నటువంటి చర్యలు, గతంలో సభకు గానీ లేక మీ శాఖలకు గానీ మీరెందుకు చెప్పలేకపోయారు ? దయచేసి నాకు సమాధానం తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

7.40pm

శ్రీ కచ్చా జార్జి విక్టర్ ః అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారిని రెండు విషయాలలో క్లారిఫికేషన్ కోరుతున్నాము. పదకొండువేల కోట్లు ఒక్కసారే ఇమ్మని మేము అడగడం లేదు. దశలవారీగా కొంత సొమ్ము తిరిగి సబ్‌ప్లాన్‌కు అందించగలరా? రెండవది – జిల్లాలలోనూ మండలాలలోనూ కమిటీలు వేశామని అన్నారు.

శ్రీ పితాని సత్యనారాయణః పాతవి ఉన్నాయి, రిఫామ్స్ చేస్తామని చెప్పాము.

శ్రీ కచ్చా జార్జి విక్టర్ ః మాకు సంబంధించిన జిల్లాలలో ఎక్కడా వీటికి సంబంధించి సమావేశాలు జరగడం లేదు. కొత్తవి వేయండి. దాంట్లో దళిత ఎమ్.ఎల్.ఏలను, దళిత ఎమ్.ఎల్.సిలను భాగస్వాములను చేయండి.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి ః మాలాగా ఇంట్రెస్ట్ ఉన్నవాళ్ల పరిస్థితి ఏమిటి సార్?

శ్రీ కచ్చా జార్జి విక్టర్ ః మీ ఇంట్రెస్ట్‌కు మేము అభినందిస్తున్నాము, ఆహ్వానిస్తున్నాము సార్. నోడల్ ఏజెన్సీలకు చట్టబద్ధత కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా? ఎప్పటిలోగా తయారు చేయగలరో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణః నోడల్ ఏజెన్సీ ముసాయిదా గురించి ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పారు. అయితే, అందులో ఏమున్నదో నాకు తెలియదు. కృష్ణారెడ్డి గారు మాట్లాడినప్పుడు జస్టిస్ రామస్వామిగారు వివరించిన కార్యక్రమం గురించి చెప్పారు. జస్టిస్ రామస్వామిగారు కూడా మా గురువుగారు. వారితో కూడా మాట్లాడి ముసాయిదాకు సంబంధించినంతవరకూ దానిని తెప్పించి సబ్‌కమిటీముందు ఉంచుతాను. This is also useful for the guidance of the Cabinet Sub-Committee in formulating the guidelines.

శ్రీ జూపూడి ప్రభాకర రావుః ఒక కాపీ ముఖ్యమంత్రిగారికి ఇదివరకే ఇచ్చారు.

శ్రీ పితాని సత్యనారాయణః నాకు కూడా ఇచ్చారు. కానీ, మళ్లీ నేనే వెళ్లి ఒకసారి వారిని కలిసి ఆ కాపీని తీసుకుంటాను. సంబంధిత శాఖ మంత్రిగా ఉన్నాను కాబట్టి, అందులో మెంబరుగా ఉంటాను. Definitely we will look into it. డేటా-బేస్ కు సంబంధించినంతవరకూ కొన్ని రిపోర్ట్స్ డిపార్ట్‌మెంట్‌వైజ్‌గా ఉన్నాయి. బోగస్ అటెండెన్స్ గురించి శ్రీ జూపూడి ప్రభాకర రావుగారు చెప్పారు. 9 నెలల క్రితం డిపార్ట్‌మెంట్ వైజ్‌గా ఒక సర్వే నిర్వహించడం జరిగింది. దానికి సంబంధించినంతవరకూ డ్రాపౌట్స్ ఉన్న మాట వాస్తవం. వాటిని రెక్టిఫై చేయడానికి మా శాఖలో చర్చించడం జరుగుతోంది.

ఇంతకు ముందు సభ్యులు శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డిగారు క్రిమిలేయర్ గురించి మాట్లాడారు. This is a debatable subject at the National level, not here. This is not concerned with the State. Hence, I am not able to clarify this. జూపూడి ప్రభాకర రావు గారు అన్‌స్పెంట్ గురించి మాట్లాడారు. దీనికి సంబంధించినంతవరకూ సబ్‌కమిటీ ముందు ఉంచుతాము.

SRI T.G.V. KRISHNA REDDY: Place it before the Sub-Committee Sir.

శ్రీ పితాని సత్యనారాయణః తప్పకుండా తీసుకెళతాను. ఈ క్రీమీ లేయర్ అనేది స్టేట్ పాలసీకాదు. State cannot discuss this subject. As a whole ఏదైనా అభిప్రాయం చెప్పొచ్చేమోగాని, it is debatable at the National Level. ఒక కులాన్ని చేర్చాలన్నా it is not in my purview. It cannot be done at the State Level. It is a Central affair. Definitely, we take your views. It is an answerable subject for me on the Floor of the House. 36వేల విద్యార్థుల అటెండెన్స్ గురించి సభ్యులు మాట్లాడారు. విద్యార్థులే లేరు అన్నప్పుడు దీని గురించి మాట్లాడడం భావ్యం కాదు. విషయాన్ని కేవలం రాజకీయం చేస్తున్నట్లు నాకు అనిపిస్తున్నది. కారణమేమంటే – విద్యార్థులకు సంబంధించినంతవరకూ మొత్తం పారదర్శకంగా ఉండేవిధంగా తీసుకువచ్చాము. I have backed with a totally transparent setup and a data base. Within one week 22,000 మంది విద్యార్థులు.... It is a recorded evidence. I don't want to criticise my own Department. నేను దీనిని క్లీన్ చేయాలని అనుకుంటున్నాను, పరిశుద్ధం చేయాలనుకుంటున్నాను. ఒక మంచి పేరు తీసుకురావాలనే ఆలోచనతో పనిచేస్తున్నాము. stringent action తో భయపెట్టి పనిచేయడానికి ప్రయత్నం చేస్తున్నాను.

(శ్రీ జూపూడి ప్రభాకర రావు వైపు నుండి అంతరాయం)

శ్రీ పితాని సత్యనారాయణః విషయాన్ని రాజకీయం చేయవద్దు. నేను ట్రాన్స్‌పరెంట్‌గా చేస్తున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావుః మీరే రాజకీయం చేస్తున్నారు.

శ్రీ పితాని సత్యనారాయణః మేము ఎక్కడా ఏ విషయాన్ని హైడ్ చేయలేదు. You are also aware of it.

శ్రీ జూపూడి ప్రభాకర రావుః (బడ్జెట్ పుస్తకం చూపిస్తూ) మీ డిపార్ట్‌మెంట్ ఏం చేస్తోంది. ఎంతమంది అధికారుల మీద చర్యలు తీసుకుని ఇంటికి పంపించారు? అవినీతి.....

శ్రీ పితాని సత్యనారాయణః ఎవరినీ ఇంటికి పంపించాలనే ఉద్దేశం నాకు లేదు. ఏ ప్రభుత్వాధికారిని ఇంటికి పంపించడానికి ఉద్దేశంతో మా శాఖ సిద్ధంగా లేదని నేను చెప్పదల్చుకున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః ఎవరి మీద యాక్షన్ తీసుకోకపోతే న్యాయం కోసం ఎక్కడికి వెళ్లాలి? I am not disputing with you..

SRI PITHANI SATYANARAYANA: I am not also disputing with you also. మీరు ఎవరిని కాపాడాలనుకుంటున్నారో నాకు తెలియదు కానీ...

శ్రీ జూపూడి ప్రభాకర రావుః నేను ఎవరిని తీసుకురాలేదు, నాకా ఇంట్రెస్ట్ లేదు.

శ్రీ పితాని సత్యనారాయణః బడ్జెట్ పుస్తకంలో ఇచ్చారంటే అది మొత్తం పారదర్శకంగానే ఉంటుంది. I am totally transparent. It is a budget book...

JUPUDI PRABHAKAR RAO: Then tell me what action you have taken?

శ్రీ పితాని సత్యనారాయణః సార్, మా శాఖలో దీనిపై విజిలెన్స్ వింగ్ ఉన్నది. స్క్వాడ్ వెళ్లి కొన్ని హాస్టళ్లను తనిఖీ చేయడం జరిగింది. కొన్ని విషయాలు చెప్పడానికి సిగ్గు పడుతున్నాము. హాస్టళ్లలో వార్డెన్స్ వదిలేసి తాళాలు వెయ్యడం జరిగింది. అటువంటి సందర్భాలలో పది వార్డెన్‌లను సస్పెండ్ చేయడం జరిగింది. ఆ విషయం పేపర్లో కూడా వచ్చింది. ఎందుకంటే కొన్ని విషయాలు మాట్లాడకూడదు. ఎందుచేతనంటే – we have to make them totally responsible to the society. మన వెనక ఉండే నోరు లేని పేద విద్యార్థులకు సంబంధించిన సమస్య ఇది. We are very delicate to handle these issues. We are totally transparent to these issues. నేను ధైర్యంగా ఎందుకు చెబుతున్నానంటే, we are monitoring to the ground level. ఒక మంత్రిగా ఉండి మీటింగ్ పెట్టుకుని అధికారుల మీద వదిలేసి నేను చెప్పడం లేదు. I am involved totally to the ground level also. అందుచేత ఈ వ్యవస్థలో మార్పు తీసుకురావాలి. పేద కుటుంబాలనుండి ఈ హాస్టళ్లకు చదువుకోవడానికి పిల్లలు వస్తున్నారు. రిక్షావాళ్ల పిల్లలు, లారీ డ్రైవర్ పిల్లలో అక్కడికి చదువుకోవడానికి వస్తున్నారు. I have interacted with each and every student. 95 శాతం పిల్లలు పేద విద్యార్థులు. ఇదివరకు హాస్టల్స్ లో ఉండి చదువుకోవడానికి గర్వంగా ఉండేది. ఏ కాస్త ఫీజులు కట్టే స్తోమత ఉన్నా ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో చదువుకోవడానికి వచ్చేవారు poorest of the poor of the society. ... వాళ్లకు సంబంధించినంతవరకూ we have to take responsibility.. ఈ శాఖలో పనిచేయడానికి నేను గర్విస్తున్నాను. ఈ శాఖలో సంతృప్తిగా పనిచేస్తున్నాను. ఈ శాఖలో ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటూ అవినీతి జరగకూడదు, మంచి జరగాలి అనే ఉద్దేశంతో పనిచేస్తున్నాము.

రా.7.50

ఈ రోజు శాఖలో చేస్తున్న కార్యక్రమాలలో మార్పుతీసుకురావాలనే ఆలోచనతో, అవినీతి జరగకూడదు, మంచి జరగాలి, పేద విద్యార్థులకు భోజన వసతి, ఇతర వసతులు కల్పించాలన్నదే మా ధ్యేయం. ఆ దిశగా రానున్న రెండళ్లలో ఇంటిగ్రేటెడ్ వసతి గృహాలను ఏర్పాటు చేయాలని

సంకల్పించాము. అంతేగాకుండా శిథిలావస్థలోను, మరుగుదొడ్ల సౌకర్యం లేని వసతి గృహాల విషయంలో కొంతమంది జిల్లా కలెక్టర్లు స్వంతంగా కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ తీసుకుని, దాని కింద ఫండ్స్ సేకరించి ఆయా వసతులు కల్పిస్తున్నారు. ఆ విధంగా సాధ్యమైనంత వరకు మేము కృషి చేస్తున్నాము. ఈ ఎస్.సి., ఎస్.టి. ఉప ప్రణాళిక విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని ఒక అవకాశంగా తీసుకొని వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల విషయంలోనూ, ఎస్.సి., ఎస్.టి. తరగతులవారి జీవన సరళిలో మంచి మార్పు తీసుకొనిరావడానికి, ముఖ్యమంత్రి కిరణ్ కూమార్ రెడ్డిగారి నేతృత్వంలోని మా ప్రభుత్వం పనిచేస్తుందని హామీ ఇస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.బాలరాజు ః అధ్యక్షా, ముందుగా మీకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సమాజంలో అట్టడుగు వర్గాలైనటువంటి దళిత గిరిజనుల అభ్యున్నతి కోసం ఒక ప్రత్యేకమైనటువంటి చర్చ జరగాలని కృషి చేసిన గౌరవ సభ్యులకు, మరియు పెద్దల సభలో ఈ చర్చ జరగడానికి అనుమతించినందుకు మీకు ధన్యవాదాలు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఇంత మంచి చర్చ జరగడం, ఆ చర్చలో గిరిజన వర్గం నుండి వచ్చిన ఒక వ్యక్తిగా, ఒక మంత్రిగా సంతోషిస్తున్నాను. ఆ వర్గాల అభ్యున్నతి కోసం, బాగు కోసం, వారు సమ సమాజంలోకి రావడానికి అందించాల్సిన సహాయం గురించి కొంతమంది ఆందోళనతో మాట్లాడారు, వాటిని ఆచరణలో చూపాలని మరికొందరు సలహాలు, సూచనలు చేయడం నాకు ఆనందంగా ఉంది. ఆ చర్చల సారాంశాన్ని వినడంతోబాటు, రెండు మాటలు మాట్లాడే అవకాశం నాకు కలిగినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ఎస్.సి, ఎస్.టి వర్గాలకు సంబంధించిన ఈ లఘు చర్చలో సుమారుగా పన్నెండు మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. వారు పేర్కొన్న అంశాలపై మా సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పితాని సత్యనారాయణగారు సుధీర్ఘమైన సమాధానం ఇచ్చారు.

మిస్టర్ ఛైర్మెన్ ః ఈ సభ సుదీర్ఘంగా పది గంటలు చర్చించింది.

శ్రీ పి.బాలరాజు ః అధ్యక్షా, అందుకోసమే నేను సుధీర్ఘమైన ప్రసంగం ఇవ్వకుండా, ఈ అవకాశాన్ని ఆ వర్గం నుండి వచ్చిన వ్యక్తిని కాబట్టి...

మిస్టర్ ఛైర్మెన్ ః పెద్దల సభ. Sitting late in the night working for the last ten hours.

శ్రీ పి.బాలరాజు ః అధ్యక్షా, ప్రధానంగా ఈ ఎస్.సి, ఎస్.టి ఉప ప్రణాళిక గురించి, అలాగే ప్రణాళికా బద్ధంగా రాష్ట్ర బడ్జెట్‌లో వారికి సక్రమమైన పద్ధతులలో నిధులను కేటాయించడం గానీ, ఖర్చు పెట్టడం గానీ లేదనే ఈ చర్చ మొదలు పెట్టడం జరిగింది. అందుకు సంబంధించినంతవరకు ఎస్.టి ఉప ప్రణాళిక ఖర్చులకు, కేటాయింపులకు సబంధించి వివరంగా నోట్‌ను గౌరవ సభ్యులకు ఇవ్వడం జరిగింది. మీరు అనుమతిస్తే నేను ఆ వివరాలలోకి వెళ్ళి గతంకన్నా ఈ ప్రభుత్వం మెరుగైన పద్ధతిలో ఆ వర్గాల

కోసం పనిచేస్తుందని చెప్పడానికి నేను ధైర్యంగా ముందుకు వస్తాను. గత ప్రభుత్వాలు ఈ వర్గాలను ఏ విధంగా నిర్లక్ష్యం చేశాయి? మేము ఆ వర్గాల నుండి వచ్చినటువంటి వాళ్ళము. ఆ వర్గాలకు చేయాల్సిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎంత నిర్లక్ష్యం చేయబడ్డాయనే విషయాలను లెక్కల రూపంగా చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు.

శ్రీమతి ఇందిరాగాంధిగారు ఈ ప్రణాళికలు తయారుచేస్తున్నపుడు, ఉప ప్రణాళికను తీసుకురావడానికి ఎంతో చిత్తశుద్ధిగా పనిచేశారనీ, ఇప్పుడు అవి నిర్లక్ష్యానికి గురవుతోందనే విషయాన్ని యు.పి.ఎ ఛైర్‌పర్సన్ గారు నేషనల్ అడ్వయిజరీ కౌన్సిల్‌కు లేఖ రాయగా, ఈ రోజున ముఖ్యమంత్రిగారు శాసనసభలో ఈ వర్గాల అభివృద్ధికి సంబంధించి ఒక ప్రత్యేకమైన కేబినెట్ సబ్ కమిటీ కూడా వేయడం జరిగింది. ఎస్.సి, ఎస్.టి వర్గాలకు కేటాయించిన ప్రతి రూపాయి కూడా వారి అభ్యున్ననతికే ఖర్చు చేసి వారి జీవితాలు మెరుగుపరిచే విధంగా, వారి అభివృద్ధికి అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మానిటరింగ్ చేయడానికి అవసరమైన సూచనలు చేస్తూ ఈ రోజు శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రసంగం ద్వారా చేసినటువంటి ప్రకటన చూస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వర్గాల అభ్యున్నతి కోసం ఏ రకంగా కట్టుబడి ఉన్నదనే విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

గడచిన రెండు సంవత్సరాలుగా పరిశీలిస్తే, 2010-11 సంవత్సరంలో రు.2529.20 కోట్లు కేటాయింపులు చేయగా, ఖర్చు చేసినది రు.1576.78 కోట్లు అంటే 5.10 శాతం. 2011-12 సంవత్సరంలో రు.2973.13 కేటాయింపులు చేయగా, రు.1681.33 కోట్లు, అంటే 6.63 శాతం ఖర్చు చేశారు. 2012-13 ఆర్థిక సంవత్సరానికి మొత్తం రాష్ట్ర ప్రణాళిక కింద రు.48934.90 కేటాయిస్తే, అందులో గిరిజన ఉప ప్రణాళిక కింద రు.3591.39 కోట్లు కేటాయింపు చేయడం జరిగింది. అంటే ఉన్న జనాభా కన్నా, దామాషా ప్రాతిపదిక కన్నా ఎక్కువగానే నిధులను కేటాయించడం జరిగింది. అలాగే 7.34 శాతం నిధులు ఖర్చు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో విద్య, వైద్యం, గృహనిర్మాణం, త్రాగునీరు, వ్యవసాయం, స్కాలర్‌షిప్స్ ఇలా ఏ కార్యక్రమం తీసుకున్నా అవి సాచ్యురేషన్ పద్ధతిలో ఈ వర్గాలన్నీ కూడా వాటిని లబ్ధి పొందుతున్నాయనే విషయాన్ని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇవేగాకుండా ప్రత్యేకంగా ఆ వర్గాల అభ్యున్నతి కోసం 2009 సంవత్సరం నుండి అనేక ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. అందులో ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం 'గిరిజన సాధికారిత' అనే అంశం ద్వారా మంచి కార్యక్రమాలు చేపట్టి, వారిని ఆర్థికంగా ముందుకు తీసుకువెళ్ళడానికి అవసరమైన విధానాలను తయారుచేస్తూ ఒక మంచి పరిపాలన అందించే విధానాన్ని

తీసుకోవడం జరిగింది. వాటితోపాటుగా కేంద్ర ప్రభుత్వం అటవీ భూముల చట్టాన్ని కూడా తీసుకురావడం జరిగింది. దాని కింద దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా, మన రాష్ట్రంలో ఇప్పటివరకూ 1,69,000 కుటుంబాల వరకూ పధ్నాలుగు లక్షల ఎకరాల భూమిని ఇటు వ్యక్తి పరంగాను, కమ్యూనిటీ పరంగాను పంపిణీ చేయడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతోంది. ఆ భూమిని అభివృద్ధి చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' కింద పంటలకు కావలసిన రుణ సదుపాయం, ఆర్థిక సహాయం అందజేయడం, అవసరమైన నీటి సదుపాయం కలుగచేయడంతోబాటు గౌరవ ముఖ్యమంత్రిగారు ఇందిరా 'జలప్రభ' అనే కొత్త కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది.

రా.8.00

అందులో అత్యధిక భాగం గిరిజనులకు లబ్ధి చేకూరే విధంగా బోర్లు వేసి, భూములను మరమ్మత్తులను చేసి, వారికి కావలసిన పండ్ల తోటలకు కావలసిన ఆర్థిక సహాయం అందజేయడానికి సుమారు రూ.16,000 కోట్లను లక్ష ఎకరాలను అభివృద్ధి చేయాలనే ఒక లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఈ సందర్భంగా తమ ద్వారా తెలియజేస్తున్నాను. అదేకాకుండా, ఎస్.సి., ఎస్.పి., టి.ఎస్.పిలో దళిత వర్గాల కోసం ఈ నాలుగు కమిటీలతో పాటుగా మేము కూడా పనిచేస్తున్నప్పటికీ కూడా ప్రత్యేకంగా గిరిజనుల కోసం చెంచు ప్రాజెక్టులు, ఐటిడిఏ ద్వారా అత్యధిక జిల్లాలలో ఉన్న గిరిజనులను గుర్తించి సుమారు 10 జిల్లాలలో ఈ ప్రాజెక్టుల ద్వారా ఆ కార్యక్రమాలను కూడా బాగా ఫలితాలు వచ్చే విధంగా ఆ కార్యక్రమాలను రూపొందించి అమలు చేయడం జరుగుతుందనే విషయాన్ని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా స్కాలర్‌షిపులు, ఇతర ఆర్థిక పరమైన అంశాలను అన్నింటినీ కూడా గౌరవ మంత్రివర్యులు తమ సమాధానంలో చెప్పడం జరిగింది. ఇవన్నీ చూసి, గౌరవ సభ్యులు, ఇతర మంత్రివర్గం వారు, లేక ఇతర వర్గాల వారి నుండి వస్తున్నటువంటి ఆందోళనలను, ఆవేదనలను చూసి, ఇటీవలి కాలంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి సభ్యులు, మంత్రులుగా మేము, మిగిలిన సహచర సభ్యులందరూ ముఖ్యమంత్రిగారి దృష్టికి ఒక డెలిగేషన్‌గా తీసుకువెళ్ళడం జరిగింది. వెంటనే వారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, మేము చెప్పినటువంటి అంశాలన్నింటినీ కూడా వారు క్షుణ్ణంగా పరిశీలన చేసి, దళిత, గిరిజన వర్గాల అభ్యున్నతికోసం ఈ ఉప ప్రణాళికలో కేటాయిస్తున్న నిధులను సక్రమమైన పద్ధతిలో ఖర్చుపెట్టడానికి ఒకప్రత్యేకమైన కార్యక్రమాలను రూపొందించడంతోబాటుగా వారికి గైడ్‌లైన్లు ఇస్తూ, ఒక ప్రకటన చేయడం జరిగింది. ఆ యొక్క క్యాబినెట్ సబ్‌కమిటీ ద్వారా వచ్చే సూచనలను గానీ, ఏ కార్యక్రమాలను మనం చూసుకోవలసిన అవసరం ఉంటుందనే సూచనలు కానీ, ఏఏ

డిపార్టుమెంట్లకు మనం అత్యధిక ప్రాధాన్యతలను ఇవ్వాలనే అంశాలను, చట్టబద్ధంగానూ, ప్రణాళికాబద్ధంగానూ, ఆర్థికపరమైన అంశాలను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా ఒక రిపోర్టును సబ్‌మిట్ చేయమని చెప్పి వారు టైం బాండ్‌గా కూడా పెట్టడం జరిగింది. ఇవన్నీ చేస్తూనే వారు ఒక మాట కూడా ఖచ్చితంగా చెప్పడం జరిగింది. అవసరం అయితే, మనం ఒక ప్రత్యేకమైన సెషన్‌ను కూడా ఏర్పాటు చేసి, ఈ వర్గాల తాలూకు అభ్యున్నతి కోసం మనం సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసుకుని, అందులో చర్చించుకునే ప్రయత్నం చేస్తామని ఒక నిబద్ధతతో ఆయన కట్టుబడి ఒక ప్రకటన చేసిన సందర్భంగా, ఒక దళిత, గిరిజన తెగల నుండి వచ్చిన వ్యక్తిగా, ఆ శాఖ మంత్రిగా వారికి, ప్రభుత్వానికి కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మరొకసారి మీకు ఇంత సమయం తీసుకుని ఆ వర్గాల అభ్యున్నతి కోసం ఇటీవల అరకు ప్రాంతంలో ప్రత్యేకమైన పరిస్థితులలో గిరిజనుల కష్టనష్టాలను పరిశీలన చేసి, వారికి కావలసినటువంటి నిధుల కేటాయింపుకు తగిన ప్రయత్నాలు చేస్తామని మీరు, శాసన సభాపతి తగు ప్రయత్నాలు చేస్తామని చెప్పినందుకు మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

కొంతమంది సభ్యులు ఎవరైతే ఆందోళన చెంది, ఆవేదన వ్యక్తం చేశారో, వారికి కూడా ప్రత్యేకమైన కేటాయింపులు చేశారో, అందుకు ప్రత్యేకంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ జైరాం రమేష్ గారు పార్లమెంటు సభ్యులుగా వారికి వస్తున్న నిధులను పార్లమెంటు నియోజక వర్గంలో ఖర్చు పెట్టడానికి వచ్చిన సుమారు రూ.5 కోట్ల నిధులను కూడా ప్రత్యేకించి గిరిజనుల తాలూకు అభ్యున్నతి కోసం, వారి అభివృద్ధి కోసం ఖర్చు పెట్టడం జరుగుతోంది. ఆ రకంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయడానికి తగిన ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, గౌరవ శాసన మండలి సభ్యులందరూ కూడా, ఎవరైతే ఆందోళన చెంది, సలహాలు, ఇచ్చి, వారి అభివృద్ధికి అన్ని రకాలుగా తమ వంతు ప్రయత్నం చేసి, అందరూ సహకరించవలసిందిగా అందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు దళితులకు సంబంధించి ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నందుకు వారికి కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజే స్తూ, తమకు కూడా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కచ్చా జార్జి విక్టర్ ః అధ్యక్షా, ఇందులో చిన్న క్లారిఫికేషన్ కావాలి...

శ్రీ జూపూడి ప్రభాకరరావు ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కమిటీ వేశారు అన్నారు, దానికి సంబంధించిన వివరాలను మంత్రివర్యులు చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. ఆ కమిటీకి

సంబంధించిన నివేదికను సభకు వినిపించవలసిందిగా కోరుతున్నాను. అందులో రహస్యం ఏమైనా ఉందా?

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, ఇందులో రహస్యం ఏమీ లేదు. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సభలో ప్రకటన చేయడం జరిగింది. ఇందులో ఉన్న అంశాలకు సంబంధించి ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేసి, ఆ నివేదికలను పరిశీలించి, వాటికి చట్టబద్ధత కల్పించడానికి, అందులో న్యాయపరమైన అంశాలను పరిశీలించి వాటిని అమలు చేయడానికి ప్రయత్నిస్తామని ఆయన ప్రకటన చేయడం జరిగింది.

శ్రీ కచ్చా జార్జి విక్టర్ : అధ్యక్షా, మాకు ఉన్న రెండు జిల్లాలలోని ఏజన్సీ ప్రాంతంలో అనేక నిధులు మిస్ అప్రాప్రియేషన్ జరుగుతున్నాయి. రంపచోడవరం లోని మారేడు మిల్లిలో ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూషన్ ఒకటి పెట్టారు. దానికి సుమారు రూ.40 లక్షలు నిధులు వచ్చాయి. కానీ ఒక్క పైసా కూడా అకౌంటులో పడకుండా ఖర్చు అయిపోయింది. రెండవది – మైనర్ ఇరిగేషన్ శాఖలో సుమారు కోటీ, నలభై లక్షల రూపాయలు మిస్ అప్రాప్రియేషన్ జరిగింది. అది కూడా ఇప్పటివరకూ ఏమీ తేలలేదు. అలాగే వెస్ట్ గోదావరిలో కూడా రోడ్లు కూడా వేయకుండానే వేశామని చెప్పారు. ఈ విషయాన్ని మేము డిఆర్‌సి మీటింగ్‌ల్లోనూ, మంత్రిగారికి కూడా చెప్పడం జరిగింది. వీటన్నింటి మీద మంత్రిగారు దర్యాప్తు చేయిస్తే, వాస్తవాలు బయటకు వస్తాయి. ఎందుకంటే, కొంతమంది అధికారులు సొమ్ము సంపాదనే లక్ష్యంగా వారు ఐటిడిఏలకు వెడుతున్నారు. వారి లక్ష్యం అదే. అలాంటి వారిని కంట్రోలు చేయడానికి మీరు ఒక విజిలెన్సు ఏమైనా చేస్తారా?

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలో రబ్బరు ప్లాంట్లకు సంబంధించి ఒక రిపోర్టు రావడం జరిగింది. దాని మీద తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. సభ్యులు చెప్పిన అంశానికి సంబంధించి మా దగ్గర ఎటువంటి సమాచారం లేదు. ఒక వేళ సభ్యుల వద్ద కనుక అటువంటి సమాచారం ఉన్నట్లయితే, ఎక్కడైనా అటువంటి మిస్ అప్రాప్రియేషన్ జరిగినా కూడా వాటిపై దర్యాప్తు చేయించి, వాటిని పరిశీలన చేసి, అధికారులను పంపించి వచ్చిన నివేదికల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవడానికి ఎప్పుడూ వెనకాడేది లేదని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, ఒక చారిత్రాత్మక నేపథ్యంలో మీరు ఈ సభలో చర్చకు అనుమతించారు. ఈ చర్చను బయట ప్రజలు కూడా చూసిన తరువాత ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకుని రిపోర్టు ఇచ్చారు. ప్రస్తుతం సభలో మంత్రులు ఉన్నారు. చర్చ జరిగిన చోట వారి నిర్ణయం

చెప్పకపోతే, ఈ సభను ఇన్‌సల్టు చేసినట్లుగా నేను అయితే భావిస్తాను. ఆ నివేదిక సారాంశాన్ని చెప్పడంలో మంత్రులు ఎందుకు సిగ్గుపడుతున్నారో అర్ధం కావడం లేదు.

శ్రీ పితాని సత్యనారాయణ ః అధ్యక్షా, ఇది ధైర్యంగా చేసిన ఒక ప్రక్రియ. ధైర్యంగా ఉండే కార్యక్రమాన్ని ఎప్పుడూ దాచవలసిన పని లేదు. కారణం ఏమిటంటే, ఈ రోజు ముఖ్యమంత్రిగారు చదవవలసిన కార్యక్రమం ఇది. ఈ రోజు సభ ఆలశ్యం కావడం వలన ముఖ్యమంత్రిగారు రాలేకపోయారు. ఆయన ఈ అంశాన్ని చదివితే, ఆ అంశానికి ఒక గౌరవం, శాన్‌క్టిటీ ఉంటుందన్న ఉద్దేశ్యంతో దానిని మేము ఒక పవిత్ర గ్రంధంగా చూస్తున్నామే తప్ప, దానిని వేరే ఉద్దేశ్యంతో చూసే ఆలోచన మాకు లేదు.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః రేపయినా చెపుతారా...

శ్రీ పితాని సత్యనారాయణ ః రేపు సభలో ముఖ్యమంత్రిగారు ఈ అంశాన్ని చదువుతారు...

MR. CHAIRMAN: The House is adjourned to meet at 10.00 a.m., tomorrow.

(Then the House adjourned at 08:09 P.M., to meet again at 10.00 A.M.,
On Wednesday, the 28th March, 2012.)